# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, డిశంబరు 14, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VII నంబరు --6

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 23

**TUESDAY, THE 14th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VII No. - 6**

23 - Agrahayan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాష్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( రెండవ సమావేశపు ఆరవ రోజు )

## మంగళవారము, డిశంబరు 14, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**14-12-2004**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానము గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. సంతాప ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పైలా అప్పల నాయుడు గారి మృతి పట్ల
ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె.ఆర్. హనుమంత రెడ్డి గారి మృతి పట్ల
ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె.కె.వి. సత్యనారాయణ రాజు గారి మృతి పట్ల

5. 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము
ఇందిరా ప్రభ పథకమును ప్రారంభించుటను గురించి

6. సహకార శాఖామాత్యుల ప్రకటన
ప్రూడెన్షియల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సికింద్రాబాద్ గురించి

7. లఘుచర్చ
రాష్ట్రంలోని నీటి పారుదల ప్రజెక్టులను పూర్తిచేయుట, వాటికి సంబంధించిన టెండర్ల గురించి

(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానము గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri Yanamala Ramakrishnudu and others regarding agitation among the farmers for want of minimum support price to the Cotton and connivance of C.C.I brokers is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding the proposal of the Government to privatize the Government Text Book Press and thereby the employees working in the Press since 1958 are agitating is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy and others regarding the Government proposal to close down the only A.P. Text Book Press, Hyderabad and thereby the employees working in the Press are feeling insecure is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding the need to discuss problems of employees and workers working in various Corporations, Boards, Private and Public Undertakings, Co-operative Banks etc., is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding the need to sanction Degree and P.G. Colleges in Kathlapur, Medipalli, Mallapur, Ibrahimpatnam Mandals in Metpalli Constituency is disallowed.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): ఇది గవర్నమెంటు ప్రింటింగు ప్రెస్‌కి సంబంధించింది అధ్యక్షా.

MR. SPEAKER: We have a lot of agenda today. I request the Members to use other options so that we can go to Question-Hour. Now, we have received five adjournment motions.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా ..

MR. SPEAKER: You use other options and you can approach me. We have a lot of agenda today. Please use different rule and come in different form.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా ..

MR. SPEAKER: All issues are serious. Try to understand. Time is constraint now. ప్రతి సమస్యా ప్రాధాన్యత కలిగినదే. సమయం ఇబ్బందికరంగా ఉంది. ఎజెండా చాలా ఉంది. వేరే

రూలు కింద వస్తే we will look into it. Kindly co-operate.

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి): టెక్స్ట్ బుక్స్‌కి సంబంధించింది అధ్యక్షా. ఇది ఎప్పటినుంచో పని చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్ : 5 అడ్జర్నుమెంటు మోషన్సులో 4 డిఫరెంట్ సబ్జెక్టులువి ఉన్నాయి. మీరు డిఫరెంట్ రూలు కిందకు వస్తే I will examine. Please take your seats.

( 'ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కావాలి', ' ప్రతి రైతును ఆదుకోవాలి.' అనే నినాదాలు కలిగిన ప్ల కార్డులను తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రదర్శించారు.)

MR. SPEAKER: Please take your seats. Anything from the Government? Diwakara Reddy garu.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, సభ్యుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుంది. ఇంతకు ముందే ముఖ్యమంత్రి గారు అక్కడున్న మంత్రి వాఘేలా గారితో మాట్లాడటం జరిగింది. గతంలో 10 శాతం సిసిఐ కొనడం జరిగేది. అది ఇప్పుడు 40 శాతానికి వచ్చింది. ప్రభుత్వానికి రైతుల ఇక్కట్ల గురించి తెలుసు. తమరు అనుమతిస్తే ప్రభుత్వం వివరణలతో ఒక స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

MR. SPEAKER: Yes. The Government has come forward to make a statement. సమయం నేను నిర్ణయిస్తాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): సభ దృష్టికి తేవాలి కదా అధ్యక్షా?

MR. SPEAKER: I will direct the Government suitably.

(Interruptions)

MR. SPEAKER: Q.No. 1802. The Government is going to make statement. Please take your seats. ఫరదర్‌గా ఏమైనా అడగాలంటే స్టేట్‌మెంటు తర్వాత I will give you opportunity to seek clarifications. The Government has come forward to make a statement. You should be satisfied with that reply. I will give you opportunity for seeking clarifications.

(Interruptions)

Yes. I will decide. Q. No. 1802. The matter is closed. Now, we are in Question-Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### విశాఖ సహకార డెయిరీలో అవినీతి చర్యలు

ప్రశ్న నెం .51(1802)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, కె. లక్ష్మణ మూర్తి(నాగూరు), ఎమ్.ఎ. గఫూర్(కర్నూలు), పాటూరు రామయ్య (నిడుమోలు), టి. వీరభద్రం (ఖమ్మం), సున్నం రాజయ్య(భద్రాచలం), జె.రంగారెడ్డి(మిర్యాలగుడ), కె. వెంకట నరసయ్య (మధిర)– గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) విశాఖ సహకార డైరీ ఛైర్మన్ అవినీతి చర్యలపై ప్రభుత్వానికి ఏదైనా విజ్ఞాపన అందిందా?

బి) అయితే, ఆ వివరాలు ఏమిటి? బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

సి) సదరు డైరీ సభ్యుల ప్రయోజనాలను కాపాడడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ( జి.సూర్యారావు ) :**

ఎ) అవునండీ. విశాఖ సహకార యూనియన్ పని తీరుపై , దాని ఛైర్మన్‌పై అవకతవకలను ఆరోపిస్తూ విజ్ఞాపనలు అందాయి.

బి) క్రింది వారి నుండి విజ్ఞాపనలు అందాయి:–

1) విశాఖ సహకార డైరీ ఉద్యోగుల యూనియన్, తేది. 23-7-2004.

2) శ్రీ విజయ విశాఖ సహకార డైరీ సిబ్బంది, వర్కర్ల యూనియన్, తేది.30-7-2004.

3) ఇండియన్స్ ట్రేడ్ యూనియన్ సెంటర్ అధ్యక్షుడు , తేది. 20-7-2004 .

4) రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, తేది. 28-9-2004.

సదరు విజ్ఞాపనలలో ఈ కింద ఆరోపణలు చేయడం జరిగింది.

ఎ) యంత్రాలు, పరికరాలు, భూమి, వాహనాల కొనుగోలులో అవకతవకలు.

బి) భవన నిర్మాణంలో అవకతవకలు.

సి) కాంట్రాక్టు పద్ధతిపై నియామకాలలో, సిబ్బందికి వి.ఆర్.ఎస్. ఇవ్వడంలో అవకతవకలు.

డి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను కొనసాగించే విషయంలో ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ పదవీ విరమణ చేసిన వారిని సీనియరు అధికారులుగా కొనసాగించడం .

ఇ. నిధుల దుర్వినియోగం .

ఎఫ్. రవాణా కాంట్రాక్టులలో అవకతవకలు.

జి. కంపెనీల చట్టం కింద యూనియన్‌ను రిజిష్టరు చేయడానికి ప్రయత్నాలు.

సి) 1995 ఆంధ్ర ప్రదేశ్ పరస్పర సహాయం సహకార సంఘాల చట్టం విచారణను నిర్వహించే అధికారాన్ని సహకార కమీషనరు, సహ కార సంఘాల రిజిస్ట్రారుకు ఇబ్బంది. అందువల్ల పై ఆరోపణలపై విచారణ జరిపి, తీసుకున్న తదుపరి చర్యను తెలిపే నివేదికను సమర్పించాలని 6-10-2004 తేదీగల మెమో నెం .3494/డైరి .II /2004 -2 లో సహకార కమీషనరు, సహకార సంఘాల రిజిస్ట్రారును కోరడమైనది. ఈ నివేదిక అందవలసి ఉంది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఈ వ్యవసాయానికి అనుబంధమైన పరిశ్రమలకు సంబంధించి చాలా ప్రాధాన్యత ఉంది. మంత్రి గారు సమాధానంలో కొంత స్పష్టత తీసుకువచ్చినప్పటికీ, సి – ప్రశ్నకు సమాధానంలో విచారణ జరుపుతున్నాం, రిపోర్టు తీసుకుంటాము అంటున్నారు. ఎప్పటి వరకూ రిపోర్టు వస్తుంది? అది ఏ రకమైన పద్ధతులలో ఉంటుంది?

రెండవది, రెండున్నర రూపాయల పాలకు సంబంధించిన ధరను తగ్గించి, కావాలని ఆ పాల ఉత్పత్తిదారులకు తక్కువ ధర ఇచ్చారు. ఆ రకంగా రైతాంగం ఆదాయానికి గండి కొట్టి, దోపిడీ చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారా? గతంలో రాజుల సొమ్ము రాళ్ల పాలు అనే వారు. కాని ఈ రోజు రాబందుల పాలు అవుతోంది. ఈ విధంగా రైతులను ఆత్మహత్యలకు పురి గొల్పిన కిరాతకుల వ్యవహారం గతం నుంచి వచ్చింది. ఇది ఈ రోజు ఈ డైరీకి ఉన్న పరిస్థితి.

ఉ 8 . 40

అధ్యక్షా, ఆ సొమ్మంతా మేసినవారికి అజీర్ణం వచ్చింది, ఇంకా జీర్ణం కాలేదు . దీనిమీద ఎప్పటివరకు ఎంక్వయిరీ రిపోర్టు పెడతారు ? దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వున్నారా లేదా ? దీనికి సంబంధించినంతవరకు రైతులకు కనీసధర ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురి అయ్యారు . ఉద్యోగుల సొమ్ము తిన్నారు . భవన నిర్మాణంలో సొమ్ములు తిన్నారు . అనేక రకాలైన ఇబ్బందులకు గురిచేశారు . దీనిపై ఎప్పటివరకు రిపోర్టు ఇస్తారు . దీనిపై పూర్తిగా పరిశీలన చేశాము కాబట్టి , చిత్తూరు డైరీ మూశారు . పెద్దల డైరీలు నడుస్తున్నాయి . రోజుకు 14 లక్షల లీటర్లు, దాదాపు రు 30 లక్షలు రైతులు చిత్తూరు జిల్లాలో కోల్పోతున్నారు . ఈ పరిస్థితే విశాఖపట్నంలో కూడా ఉంది . దయచేసి నేను కోరేది మంత్రిగారు దీనిపై పూర్తి జోక్యం తీసుకుని, అవకతవకలు జరిగిన దాని విషయంలో, మూసివేసిన డైరీల విషయంలో విశాఖ డైరీ విషయంలో ప్రత్యేకమైన క్రిమినల్ చర్య తీసుకోకుంటే, చిత్తూరులో డైరీ మూసివేయడానికి కూడా కారణం ఇదే .

ఈ రకమైన దగా చేయడం వలన మూసివేశారు . దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనవలసిన అవసరం ఉంది . లేకపోతే మొత్తం రైతాంగానికి ఈ ఉపవృత్తులు మిగలవు . అనేకరకలుగా మధ్య దళారుల దోపిడీ జరుగుతోంది . దీనిపై స్పష్టత రావాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎం . ఏ గఫూర్ : అధ్యక్షా, విశాఖ డైరీకి సంబంధించి మాత్రమే మాట్లాడుతాను . మినిస్టరుగారు ఒక విషయంలో వాస్తవాన్ని అంగీకరించారు . రైతు సంఘాలు, కార్మిక సంఘాలు కంప్లైంట్ చేశాయని చెప్పారు . ఇక్కడ అవినీతి పెచ్చరిల్లిపోతున్నది . ఇక్కడ ఛైర్మన్‌గా వుండే వ్యక్తి రిటైర్డ్ అఫీషియల్స్‌ను పెట్టుకుని కోపరేటివ్ డైరీని స్వంత డైరీగా మార్చుకునే కుటిలయత్నం జరుగుతున్నది . ఇలా జరుగుతోంది కాబట్టి కోపరేటివ్ రిజిస్ట్రార్ ఎంక్వయిరీ చేస్తారు అని చెబుతున్నారు . మ్యాచ్ చట్టం క్రింద ఆ ఎంక్వయిరీ చేయడం తరువాత సంగతి . మ్యాచ్ చట్టం క్రింద మారడమే అవినీతి . కోపరేటివ్ యూనియన్ క్రింద రైతుల డబ్బు, గవర్నమెంట్ డబ్బు, కార్మికుల డబ్బు, ఈ డబ్బుతో సొసైటీగా అయిన తరువాత మ్యాచ్ చట్టం క్రింద తమ స్వంత జాగీరుగా ఎట్లా మార్చుకుంటారు ? 2003 లో మేనేజింగ్ డైరెక్టర్, ఎ. పి డైరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్‌కు సంబంధించి వారు మ్యాక్స్ చట్టం క్రింద మార్చుకున్నంత మాత్రాన ఆ సంస్థ మీద అధికారం రాదని చాలా స్పష్టంగా 2003 లో రాశారు . మ్యాక్స్ చట్టం క్రింద మార్చుకున్నంత మాత్రాన వ్యాపారం చేయడానికి ఉంది గానీ ఆస్థులేవీ మీవి కావు అని చెప్పారు . అక్కడ ఒక ట్రస్టు ఉంది . సార్, ఇక్కడ దాటవేసే పద్ధతి కనిపిస్తున్నది . ఆ ట్రస్టు తోకను తల ఆడిస్తున్నది . ఈ ట్రస్టులో పాల ఉత్పత్తిదార్ల నుండి, వర్కర్ల నుండి బలవంతంగా ట్రస్టు పేరుతో రు 9 కోట్లు వసూలు చేశారు . సొసైటీ యాక్ట్ క్రింద ట్రస్టు ఏర్పాటుచేసి ఈ విధంగా కోట్లు వసూలు చేసి ఖర్చు, జమ లేని పరిస్థితి ఉంది . ఈ డైరీలో చాలా అవినీతి ఉంది . ఛైర్మన్‌గా రిటైర్డ్ ఎండి ఉన్నారు . రిటైర్డ్ అఫీషియల్స్‌తో కలిసి తమ జాగీరుగా మార్చుకుని, ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు, కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నది . రుజువు చేస్తాను, మాదగ్గర ఆధారాలున్నాయి . ట్రస్టు పేరుతో జీవితకాలం ఛైర్మన్‌గా అతనే ఉండి ఎవరికీ జవాబుదారీ తనం లేకుండా ప్రభుత్వ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు . ఇటువంటి అవినీతిపై సమూలంగా ఎంక్వయిరీ జరపడానికి సహకార సంఘ రిజిస్ట్రార్‌కు అప్పగించడానికి వీలులేదు . ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మ్యాక్స్ చట్టం రద్దుచేసి, డైరీ డెవలప్‌మెంట్ క్రింద తీసుకుని, హౌస్‌కమిటీ వేసి ఈ అవినీతిపై ఎంక్వయిరీ జరపాలి .

శ్రీ కె . ధర్మశ్రీ (మాడుగుల): అధ్యక్షా, ఈ విశాఖ డైరీని తమ స్వంత జాగీరుగా మార్చుకుని , డైరీ ఆస్థులను వినియోగించి, అదేసొమ్ముతో ట్రస్టు ఏర్పాటుచేసి, దానికి శాశ్వత ఛైర్మన్‌గా తనను, తన కుటుంబసభ్యులను వినియోగించుకోవడం వాస్తవమేనా ? సంబంధిత మంత్రిగారు చెప్పాలి . దీనిపై తీసుకున్న చర్యలు ఏమిటి ? 95 యాక్ట్ ప్రకారం ప్రభుత్వ ఆస్థులు అనుభవించడం గానీ, ఆధీనంలోకి తీసుకోవడం గానీ చట్టరీత్యా నేరం . 64 యాక్ట్‌ను 95 యాక్ట్‌గా మార్చి, అదే డైరీ ఆస్థులను అనుభవించడం తగునా ? డైరీ లాభాలను నష్టాల క్రింద చూపించి ట్రస్టు లాభాలుగా చూపించడం రవాణా సంబంధిత వాహనాలను ట్రస్టు పేరుతో నమోదు చేసి ఎక్కువ కిరాయిలు చెల్లించినట్లు ప్రైవేటువ్యక్తుల నుండి లీజుకు తీసుకున్నట్లు చూపించి, తన స్వంత వాహనాలను తిప్పడంతో పాటు , తెలుగుదేశం పార్టీలో వారి బంధువుల వాహనాలు లీజుకు తీసుకున్నట్లుగా క్రియేట్ చేసి అధికధరలు చెల్లించడం ఎంతవరకు సబబు ? ఇందులో నిజానిజాలు రుజువు చేయాలి . 95 యాక్ట్‌ను కంపెనీ యాక్ట్ క్రింద మార్చుకోవడం కోసం, జనరల్ బాడీ మీటింగ్ నడిపినట్లు, సభ్యులు ఉన్నట్లు రికార్డులలో చూపించి తీర్మానం చేసినట్లు చూపించడం సమంజసమా ? 64 యాక్ట్ కూడా 95 యాక్ట్‌గా మార్చినపుడు మంత్రిగారు కండిషన్స్ తెలపాలి . 95 యాక్ట్ ప్రకారం దీంట్లో చాలా అవకతవకలు జరిగాయి . 95 యాక్ట్ ప్రకారం ఈ సొసైటీ లాభనష్టాలు లెక్కలు ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం స్పష్టంగా చూపాలి . ఆయన స్వంత సొసైటీ అయిన యలమంచిలి సొసైటీలో కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు . వైజాగ్ డైరీ వేరే సంస్థగా ఏర్పాటుచేసినపుడు అది వేరేగా ఉండాలి గానీ స్వంత ట్రస్టు క్రింద కుటుంబసభ్యులను, ప్రైవేటు వ్యక్తులను ట్రస్టు డైరెక్టర్లుగా నియమిస్తారా ? సొసైటీ సొమ్మును లీటరుకు 50 పైసల

చొప్పున తీసుకుని అదే ట్రస్టుకు మళ్లించి సొసైటీ తాలూకు పాల సఘాల అధ్యక్షులుగా, ఉద్యోగులుగా వున్నవారికి ట్రస్ట్ ద్వారా జీతాలు చెల్లిస్తున్నారు . ఇదేకాకుండా ............

శ్రీ బి . కృష్ణార్జున చౌదరి(ఆలమూరు) : అధ్యక్షా, విశాఖ డైరీ వారు , మా గోదావరి డైరీ, రాజమండ్రి చాలా ప్రసిద్ధి గాంచింది, చాలా లాభాలు గడించింది . వైజాగ్ డైరీవారు మా జిల్లాకు వచ్చి వారికి ఇచ్చిన పరిమితి దాటి వ్యాపారం చేస్తున్నారు . 1996 లో తునివరకు వచ్చారు, 2000 లో కాకినాడ వరకు వచ్చారు . ఇప్పుడు రాయవరం, నా నియోజకవర్గంలో కూడా అధికారం లేకున్నా ప్రొక్యూర్‌మెంట్, సేల్స్ కూడా చేస్తున్నారు . మంత్రిగారికి ఈ విషయం తెలియజేయడం జరిగింది . వారు మా గోదావరి రైతులకు రు 50 లక్షలు బకాయి వున్నారు . అయినా సరే ప్రస్తుతం రోజుకు 400 నుండి 7 వేల లీటర్ల వరకు ప్రొక్యూర్మంట్ ఇస్తున్నారు . ఇంత బకాయి వున్నాకూడా రైతులు ప్రభుత్వం మీద నమ్మకంతో పాలు పోస్తున్నారు . చివరకు ఈ విశాఖ డైరీ వారు బ్రిటిష్‌వారు దేశాన్ని కబ్జా చేసిన విధంగా మా తూర్పు గోదావరి జిల్లాను కబ్జా చేస్తున్నారు . కాబట్టి మా జిల్లా పాల ఉత్పత్తిదార్లకు తక్షణ సహాయంగా రు 25 లక్షలు విడుదల చేసి తక్షణ సదుపాయం కలిగించాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నకు సంబంధించి అడిగితేనే జవాబు వస్తుంది . ఇది వైజాగ్ డైరీకి సంబంధించిన ప్రశ్న . వేరే అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పడానికి అవకాశం ఉండదు . కాబట్టి రిలవెంట్ ఉంటేనే అడగండి .

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (విశాఖపట్నం – 1): అధ్యక్షా, విశాఖ డైరీ చాలా చారిత్రాత్మకమైనది . వెనుకబడిన మూడు జిల్లాల రైతాంగానికి సంబంధించి సహకార వ్యవస్థలో స్థాపించబడింది . రాను రాను స్వంత జాగీరు క్రింద భావించి, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చాలా విజ్ఞప్తులు అందాయని అన్నారు . విజ్ఞప్తులు అందిన తరువాత చేసిన విచారణ ఏమిటి ? బ్రతికి వున్నంతవరకు ఇప్పుడు ఉన్న అధ్యక్షుడు తానే అధ్యకుడుగా కొనసాగే విధంగా 95 సెక్షన్‌లో రూల్ మార్చుకుని ఇష్టం వచ్చిన అధికారిని ఎన్నికల అధికారిగా నియమించుకునే అధికారం తనకే పెట్టుకుని కేవలం తన స్వంత వ్యాపారంగా మారుస్తున్నారనే విషయం అనేక సందర్భాలలో ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? విచారణ చేశారా ? చేస్తే నివేదిక అందిందా ఇప్పుడయినా విచారణ చేయించి ఇందులో వున్న అవకతవకలను సరిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అని అడుగుతున్నాను .

ఉ.8.50

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 5 విజ్ఞాపన పత్రాలు ఈ విషయం మీద అందాయని చెప్పారు. అయితే, ఈ 5 విజ్ఞాపన పత్రాలూ 7వ నెలలో అందాయని వారు చెప్పారు. మరి 7వ నెలలోనే విజ్ఞాపన పత్రాలు అందితే, ఇంతవరకూ వాటిపైన ఎందుకు విచారణ జరపలేదో చెప్పవలసిన అవసరం వుంది. 1995 యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి ఎంక్వైరీ చేసే అవకాశం వుందా లేదా అనేది మంత్రిగారు స్పష్టం చేయాలి. ఇప్పుడు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు. కారణం ఏమిటంటే, 2 నెలల క్రితం ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఐదుగురు శాసన సభ్యులు, స్థానిక శాసన సభ్యుని సోదరుడు ఇందులో పార్టిసిపేట్ చేసి ఎన్నికలు కాకుండా ఆపు చేయించడం జరిగింది. ఎంక్వైరీ జరగకుండా ఆపు చేయించారు. ఇది వాస్తవం. అయితే మేము దానిపై కోర్టుకు వెళ్లాము. అప్పుడు వున్న గవర్నరు గారిని కలిసి చెప్పాము. కోర్టుకు వెళ్లి ఎన్నికలు జరిపించాము. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వారు చాలా ఘోరంగా ఓడిపోవడం జరిగింది. అక్కడ రాజకీయంగా ఎదుర్కోలేక ఈ రోజు అసెంబ్లీలో ఆరోపణలు చేస్తున్నారు.

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

( తెలుగుదేశం శాశన సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ జి.దేముడు (చింతపల్లి)ః సర్, విశాఖ డెయిరీలో చాలా కాలం నుంచి చాలా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది. ......

( తిరిగి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు కూర్చోండి. మీరు ప్రశ్న వేసారు, మినిస్టర్ గారు దానికి ఆన్సర్ చెప్పాలి. మినిస్టర్ గారు జవాబు చెప్పిన తరువాత, after that I will allow you. Kindly take your seats. This is not correct.

( తెలుగుదేశం శాశన సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ జి.దేముడు ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని ఒక విషయం అడగ దలుచుకున్నాను. ఈ డెయిరీలో జరిగిన అవినీతిపై సమగ్రమైన నివేదిక మా దగ్గర వుంది. వివిధ ప్రజా సంఘాలు .......

( తిరిగి అంతరాయం )

MR.SPEAKER: Let him complete. The Minister will reply. Then I will come back to you.

( తిరిగి అంతరాయం )

మీకు తగిన సమయం ఇచ్చిన తరువాత ఈవిధంగా చేస్తే ఎట్లా ? I gave you an opportunity. If you want to make any allegations, you have to give a notice. క్వశ్చన్ అవర్‌లో కాంట్రావర్సీ ఎందుకండీ ? మీకు అవకాశం ఇచ్చాను, మీరు అడిగారు. మినిస్టర్ గారు జవాబు చెప్పిన తరువాత , if the reply is not satisfactory, then you can raise. ప్రతివారూ మేము చెప్పేది చెప్పేస్తాము అంటే ఎట్లాగ ? How to run the House then? మీ పేరు కూడా లేదు, అయినా కాని, I gave you an opportunity. క్వశ్చన్ అవర్‌లో ఈవిధంగా చేయడం బాగుండదు. It is a very bad practice. I request the senior members of the party to advise the members.

( తిరిగి అంతరాయం )

This is not proper. మీరు సప్లిమెంటరీ అడిగారు, మినిస్టర్ గారు జవాబు ఇంకా చెప్పాలి. I request the senior members of the party to advise their members. మీరు చెప్పిన దాని మీద మినిస్టర్‌గారు జవాబు చెప్పిన తరువాత మీరు చెప్పేది వుంటే మీకు అవకాశం వస్తుంది కాని ఇట్లా అయితే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

శ్రీ జి.దేముడు ః సర్, విశాఖ డెయిరీలో కోట్లాది రూపాయల అవినీతి జరిగింది. దీనికి సంబంధించి వివిధ ప్రజా సంఘాలు కంప్లయింట్ చేసాయి కూడా. అవినీతి జరగలేదని అంటున్నారు. జరిగిన అవినీతిని మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ' మాక్స్ ' చట్టం నుంచి తొలగించారా లేదా ? అదే విధంగా రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తారా లేదా ? ఈ విషయం మీద మీరు హౌజ్ కమిటీని వేస్తే మేము ప్రూవ్ చేస్తాము. మా దగ్గర అందుకు సంబంధించిన సాక్ష్యాలు వున్నాయి.

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

( తెలుగుదేశం శాశన సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: This is not proper. మినిస్టర్‌గారు రిప్లయ్ ఇచ్చిన తరువాత ఏమైనా వుంటే అడగండి .

( తిరిగి అంతరాయం )

శ్రీ జి.సూర్యారావు : స్పీకర్ సర్, గౌరవ సభ్యులు చాలా స్పష్టంగానే అడిగారు, ఎక్కడా ఏ విధమైన అర్థం కాని భాషలో వారి యొక్క ప్రశ్నలు కాని, ఉప ప్రశ్నలు కాని లేవు. చాలా స్పష్టంగా, నిర్దిష్టంగా ఆ 4 జిల్లాలలో వున్న రైతులు, రైతుల మీద ఆధారపడిన రైతు కూలీలు, అతి ముఖ్యంగా పాల ఉత్పత్తి ద్వారా బ్రతుకుతున్న ప్రజల కష్టాలు, ఇబ్బందులు తెలుసుకున్న తరువాత, వారు ఇచ్చిన అనేక ప్రశ్నలు ఇవి. 7, 8 మాసాలలో వారు ఇచ్చిన కంప్లయింట్స్‌ను మేము రిసీవ్ చేసుకున్నామని మీకు తెలియజేసాను.

( తిరిగి అంతరాయం )

ఎన్నికలకు, ఎన్నికల తరువాత పరిపాలనా విధానాలకూ ఏ మాత్రమూ సంబంధం లేదు. ఎన్నికలలో ఒకరు ఓడవచ్చు, ఒకరు గెలవవచ్చు. అంత మాత్రం చేత ఎవరో ఒక వ్యక్తినో, ఒక సంస్థనో దృష్టిలో పెట్టుకుని వేసిన ప్రశ్నలు కావవి. అక్కడ వున్న ప్రజల జీవన స్రవంతిలో ఏర్పడిన, మిల్క్ డెయిరీలో ఏర్పడిన అనేక ఇబ్బందుల మీద వారు వేసిన ప్రశ్నలు. విజ్ఞాపన పత్రాలు కాని, ఫిర్యాదులు కాని, ఇవన్నీ తీసుకున్న తరువాత మా అధికారుల ద్వారా కొంత మేరకు ఎంక్వైరీ చేయించిన తరువాత, ఆ విజ్ఞాపన పత్రాలలో కాని ఫిర్యాదులలో కాని తీవ్రమైన ఆరోపణలు వున్నాయి, వాటి మీద ఎంక్వైరీ ఇంకా జరిపించాలనే ఉద్దేశ్యంతో 10వ నెలలో రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్‌ని ఎంక్వైరీ ఆఫీసర్‌గా వేయడం జరిగింది. వారు ఇంకా రిపోర్ట్ ఇవ్వాల్సిన అవసరం వుంది.

సంబంధిత అధికారులకూ, ఆ వ్యవస్థకూ నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. ఆ నోటీసులకు వారు సమాధానం చెప్పాలి. ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిన తరువాత ఈ సభకు ఏ విధమైన నిర్ణయం తీసుకున్నామో తెలియజేస్తాము.

( తిరిగి అంతరాయం )

శ్రీ జి.బాబ్జి (పరవాడ): అధ్యక్షా, ' మాక్స్ ' ద్వారా డెయిరీ ఏర్పడిందని చెబుతున్నారు. విశాఖ డెయిరీ యొక్క అవినీతి ఆరోపణలకు సంబంధించిన అన్ని వివరాలూ మా దగ్గర వున్నాయి, మీరు అనుమతిస్తే మేము ప్రూవ్ చేస్తాము. ఎంత అమౌంట్ మిస్-అప్రాప్రియేట్ అయిందో, ఆ లెక్కలు కూడా మాకు తెలుసు. అదే కాకుండా 75 లీటర్లు దాటితే సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ కావాలి. మరి ఆ విధమైన పర్మిషన్ లేకుండా ఎట్లా అమ్ముతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. గత 5, 6 ఏళ్ల నుంచీ ఎక్సైజ్ డ్యూటీకి కూడా ఎగ్జెంప్షన్ వస్తోంది. ప్రభుత్వం వారు ఇంత వరకూ యాక్షన్ తీసుకోలేదు. దీని మీద హౌజ్ కమిటీని వేయమని కోరుతున్నాను.

ఉ.9.00

శ్రీ యం.ఏ. గఫూర్: అధ్యక్షా, ఇదంతా గత తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం యొక్క ఆశీస్సులతోనే జరిగాయి. అందుకే ఈ అక్రమాల గురించి చెబుతున్నాము. ఇక్కడ రిజిస్ట్రార్ ఆఫ్ ఎంక్వయిరీస్ ద్వారా న్యాయం జరగదు. ఎందుకంటే ఇతను చాలా

బలవంతుడు. ఐ.ఏ.ఎస్ అధికారులను కూడా మాన్యుపులేట్, మ్యానేజ్ చేయగలడు. మా వద్ద అనేక ఆధారాలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఉత్తర్వు నెం:619ని జారీ చేయడం జరిగింది. రిటైర్డ్ అధికారులను యం.డిలుగా, జి.యంలుగా, ఇతర అధికారులుగా నియమించడానికి వీలులేదని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేస్తే, ఈయన యం.డిగా రిటైర్డ్ అధికారిని పెట్టుకోవడం కాకుండా, 15 మంది రిటైర్డ్ అధికారులను పెట్టుకోవడం జరిగింది. ఈయన ప్రభుత్వాన్ని లెక్క చేయరు. ఈ ప్రభుత్వం తన పరిధిలోకి రాదట. సూప్రీమ్ గవర్నమెంట్ ఎక్కడ ఉందో నాకు తెలియదు. అధికారులను లెక్క చేయడు. ఈ ప్రభుత్వాన్ని లెక్క చేయడు. కోట్ల రూపాయల అవినీతిని మేము రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. పారదర్శకతతో వాస్తవాలన్నీ బయటకు రావాలని అందుకుగాను హౌజ్ కమిటిని వేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రిటైర్డ్ అధికారులను తీసివేయాలి. ఈ రెండూ జరగకుండా, న్యాయం జరగదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం): తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, 95 యాక్ట్ వచ్చిన తరువాత యాక్ట్‌లో వచ్చిన సొసైటీలు లాభాలతో నడుస్తున్నాయా, ఆ సొసైటీల్లో విశాఖ డెయిరీ ఉందా అనేది స్పష్టంగా చెప్పాలి. ఇంతకుముందున్న గవర్నర్ బర్నాలాగారు విశాఖపట్టణం వచ్చి సొసైటీని చూసిన తరువాత భారతదేశంలో నంబర్ వన్ సొసైటీగా కితాబు ఇచ్చిన సంగతి వాస్తవం కాదాఅనేది చెప్పవలసిన అవసరం ఉంది. దీని ద్వారా సదరు రైతుల పిల్లలకుకానీ, రైతులకుకానీ విద్యా, వైద్య సదుపాయాలు కల్పించడం కోసం పాఠశాలను, ఆసుపత్రిని బ్రహ్మాండంగా కట్టించారు. అటువంటి డెయిరీ మీద లేని పోని అపోహలు వేయడం వాస్తవం కాదు. మంచిది కాదు. ఈరోజు రైతులు కరువుతో ఉన్నారు. కరువుతో ఉన్న రైతులకు ఆధారం కల్పించే డెయిరీలను ఈవిధంగా చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేయడం సభ్యులకు సభ్యత కాదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి ఏ అధికారం ఉందో, ఆ అధికారాన్ని ఉపయోగించుకొని ఎంక్వయిరీ చేయించి సదరు రిపోర్ట్‌ను హౌజ్‌లో పెట్టవలసిందిగా తమ ద్వారా మేము ఛాలెంజ్ చేస్తున్నాము.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో 'బి' ప్రశ్నకు ఇచ్చిన సమాధానం చూసినట్లయితే, దీనిలో ట్రేడ్ యూనియన్స్‌వారు, సెక్రటరి-ఏ.పి. రైతు సంఘంవారు ఇచ్చారని చెప్పారు. తమ ద్వారా మంత్రిగారిని సూటిగా అడిగేదేమంటే, ఆ సొసైటీలో ఉండే డైరెక్టర్‌కానీ, మెంబర్లుకానీ ఎవరయినా అవకతవకలు జరుగుతున్నాయని రిప్రజెంటేషన్స్ ఇచ్చారా? దాని మీద ఏమయినా ఎంక్వయిరీ చేస్తున్నారా? లేకపోతే మినిస్టర్ సమాధానం చెప్పిన ఐదారు క్యాటగిరీస్ వారు ఇచ్చిన రిప్రజెంటేషన్స్ మీద ఎంక్వయిరీ చేస్తున్నారా? ఈ మ్యాక్స్ యాక్ట్ ఈ శాసన సభలో అందరూ యునానిమస్‌గా సపోర్ట్ చేశారు. ఎవరూ వ్యతిరేకంగా పాస్ చేసింది కాదు. ఈ యాక్ట్ సదుద్దేశ్యం ఏమంటే, సొసైటీస్ సెల్ఫ్ రిలయం ట్‌గా ఉండాలనీ, ఇండిపెండెంట్‌గా ఉండాలని ఆ రోజు అందరూ దీని మీద మాట్లాడారు. అన్ని పార్టీలు దీనిని మెచ్చుకున్నాయి. ఈ యాక్ట్ క్రింద అన్ని సొసైటీలు తీసుకురావడానికి అవకాశం ఉంది. ఇప్పుడు ప్రభుత్వం ఎంక్వయిరీ చేయమంటే, అసలు ఈ యాక్ట్ క్రింద ఎంక్వయిరీ చేయడానికి రిజిస్ట్రార్‌కి ఏ విధమైన హక్కు ఉందో వారిని చెప్పమనండి. రిజిస్ట్రార్‌కి ఏ సెక్షన్ క్రింద ఎంక్వయిరీ చేయడానికి అధికారం ఉంది? రిజిస్ట్రార్ ఎంక్వయిరీ చేయాలంటే ఎవరెవరు కంప్లయింట్స్ ఇవ్వాలి? ఎందుకంటే ఇది టోటల్‌గా ఇండిపెండెంట్ సొసైటీ కింద ఉంది. ఆ విధంగా మ్యాక్స్ యాక్ట్ చేయడం జరిగింది. మనం అసెంబ్లీలో పాస్ చేశాము. మ్యాక్స్ యాక్ట్ క్రింద రిజిస్ట్రార్‌కి ఏ సెక్షన్ క్రింద ఎంక్వయిరీ చేయడానికి అవకాశం ఉంది. ఈ సొసైటీల ప్రోగ్రెస్ రిపోర్ట్ మ్యాక్స్ చట్టానికి ముందు ఏ విధంగా ఉంది, మ్యాక్స్ చట్టం వచ్చిన తరువాత ఏ విధంగా యాక్టివిటి ఉందనేది చెప్పాలి. క్రియేటివ్‌నెస్ వర్సస్ మేనేజ్‌మెంట్ జరుగుతున్నట్లు ఉంది తప్ప దీనిలో వేరే విధంగా కనిపించడం లేదు. ప్రభుత్వానికి ఏమి హక్కు ఉంది. ఈ మ్యాక్స్ యాక్ట్ క్రింద రిజిస్ట్రార్‌కి ఏమి హక్కు ఉంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి(ఖైరతాబాద్): రామకృష్ణుడుగారు గత ప్రభుత్వంలో స్పీకర్‌గా ఉన్నారు. అప్పుడు మేము ప్రతిపక్షంలో ఉన్నాము. ఈ మ్యాక్స్ చట్టాన్ని యునానిమస్‌గా ఒప్పుకోవడం జరిగిందని వారన్నారు. అప్పుడు మేము దీనిని ఖండించడం

జరిగింది. ఇది సరయినది కాదని చెప్పడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ 1964లో కోఆపరేటివ్ సొసైటీస్ చట్టం క్రింద రిజిస్టర్ అయింది. ఈ చట్టం తరువాత క్రింద రిజిస్టర్ అయిన తరువాత ఆ యా జిల్లాలో ప్రభుత్వ ఆస్తులను ఇవ్వడం జరిగింది. ఈ జిల్లాలో ఆస్తులు ప్రభుత్వం ఆ విధంగా సొసైటీకి ఇచ్చింది. అ విధంగా మ్యాక్స్ చట్టంలో కవర్ అయి వారికి ఆ ఆస్తులను ఇవ్వడం జరిగింది. కోఆపరేటివ్ సొసైటీ ఉన్నప్పుడు రిజిస్ట్రార్ అయినప్పుడు ప్రభుత్వం ఆస్తులు ఉన్నప్పుడు మ్యాక్స్‌చట్టం ఆ ఆస్తులతో పోవచ్చా? ఇది చట్టం ప్రకారంగా కరెక్టాఅని మనవిచేస్తున్నాను. కంప్లయింట్ ఇచ్చిన వారు ఎవరంటే, కోఆపరేటివ్ సొసైటీలలో, గ్రామాలలో సొసైటీలలో ఉన్నవారు 90 మంది వరకూ ఇచ్చారు. వారి కోసం హాస్పిటల్, స్కూల్ కట్టించారంటే, ముడుపులు పొందడానికి ఇవన్నీ కట్టారని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఇది ముఖ్యంగా చిత్తూరు డెయిరీ, కడప డెయిరీ మొదలైన హెరిటేజ్ ఫుడ్స్‌కి సపోర్ట్ చేయాలని అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి సంబంధం ఉన్న హెరిటేజ్ ఫుడ్ ఉంది.

మిస్టర్ స్పీకర్ః యు కాంట్., నోటీస్ లేకుండా నేను అలౌ చేయను..

శ్రీ పి . జనార్ధనరెడ్డిః ఈ సమస్యని బలహీనం చేసి మ్యాక్స్ చట్టం తీసుకురావడం జరిగింది. ఇందులో జరిగిన అవకతవకలను తప్పకుండా నిరూపిస్తాము. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, హౌజ్ కమిటిని వేయమనండి. కార్మికులుగా కాంట్రాక్ట్ లేబర్‌ని పెట్టుకుంటున్నారు. వి.ఆర్.ఎస్‌తో పర్మనెంట్ వర్కర్స్‌ని తీసివేస్తున్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌ని పెట్టుకుంటున్నారు. ఈ అధికారులు ఎంత వరకూ ఎన్నికల్లో డబ్బులు ఇచ్చారు ? మొన్న డెయిరీ ఎన్నికల్లో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కాబట్టి తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే హౌజ్ కమిటిని వేయమనండి. నిజానిజాలు బయట పడతాయి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఈ ప్రశ్న ద్వారా తెలుగుదేశం అసలు నిజ స్వరూపం బయట పడింది. ఇంతకన్నా దౌర్జన్యం లేదు. అయితే రామకృష్ణుడుగారు అన్నారు. It is a fight between union and management అని అన్నారు. ఒక అవినీతిని కప్పి పుచ్చడానికి ఆయన తెలిసీ ప్రయత్నం చేస్తూ ఉంటే, అయ్యన్నపాత్రుడుగారు అంటారు, ఎన్నికల్లో తెలుగుదేశం పోటీ చేసింది, కాంగ్రెస్ ఓడి పోయింది కాబట్టి అవినీతి జరగలేదని అంటారు. వీరిద్దరిని సమర్ధించడానికి మొత్తం దౌర్జన్యంగా పోడియం దగ్గరకు రావడం ఈరాష్ట్రంలో ఇంతకన్నా దౌర్జన్యం ఏమి కావాలి ? 1995లో చట్టం అయ్యిందేమో, కానీ సహకార శాఖా మంత్రిగా ఆ చట్టాన్ని తయారుచేసింది నేను.
ఉ.9.10

ఎట్లా అంటే I am on record. బ్రహ్మ ప్రకాష్ కమిటిని ఉద్దేశ్యంలో పెట్టుకొని, మూడు రోజుల పాటు భారతదేశంలోని సహకార నిపుణులందర్నీ పిలిచి జూబ్లీహాలులో వర్క్‌షాప్ ఏర్పాటు చేశాము. ఆ వర్క్‌షాప్ ప్రొసీడింగ్సే 95 యాక్ట్‌గా వచ్చాయి. ఆనాడు చట్టం తెచ్చేముందు ఈ శాసనసభలో నేనే మాట్లాడాను. రామకృష్ణుడు గారు మీకు గుర్తు ఉండే ఉంటుంది, ఆనాడు మీరు స్పీకర్‌గా ఉన్నారు. మంచి చట్టం తయారుచేశాము. 1995వ సంవత్సరంలో రొటీన్‌గా చట్టమైంది. దాని ముసుగులోనే రామకృష్ణుడు గారు ఇప్పుడు అడుగుతున్నారు. కో-ఆపరేటీవ్ యూనియన్ వారు మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ సభ్యులు ఇచ్చిన ఆరోపణలపై యిన్క్వైరీ వేయించడం జరిగింది. ఇది కో-ఆపరేటీవ్ చట్టం క్రింద వస్తుంది. కాబట్టి వారు నాకు కూడా రిప్రజంటేషన్ ఇచ్చారు. That I want to clarify. చట్ట ప్రకారంగా రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటీవ్ సొసైటీస్‌కి ఎంక్వైరీ చేసే అధికారం ఉంది. అవినీతి ఆరోపణలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. కాకపోతే, అప్పట్లో చట్టం సరిగా చేయకుండా, ఫైనల్ చేసుకోకుండా చట్టం పాస్ చేసిన సందర్భం అది. పది సంవత్సరాల తరువాత చట్టంలో ఉన్న లొసుగులను అడ్డుపెట్టుకొని రైతులను దోస్తున్నారు. After 10 years ఆ దోపిడిని ఒక గొడుగు క్రింద రక్షించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకా ఇటువంటి దోపిడీదార్లు రాష్ట్రాన్ని భక్షిస్తుంటే,

ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. చట్టంలో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని, ఈ రకమైన దౌర్జన్యం చేయడం, వాస్తవాలను కప్పిపుచ్చడం సబబు కాదు. వాస్తవాలు ఎక్కడికీ పోవు, యింక్వైరీ రిపోర్టు రాగానే సరైన చర్య తీసుకొంటాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఈ రోజు సభలో జరుగుతున్న ప్రొసీడింగ్స్ చూడండి. ఒకరేమో మేము అపోజ్ చేశామంటున్నారు. మరొకరు మేమే చేశామని అంటున్నారు. అధ్యక్షా, ఈ మ్యాక్స్ యాక్ట్‌ని తయారు చేసిన పైలెట్‌ని నేను. 1995వ సంవత్సరంలో నేను, ఆనాటి సెక్రెటరీ సంపత్ గారు ప్రతి వర్డ్‌ని మేము డ్రాఫ్ట్ చేశాము. హౌజ్‌లో ప్రవేశపెట్టే అవకాశం కో-ఆపరేటివ్ మంత్రిగా నాకు దక్కింది. ఈ సభ యునానిమస్‌గా చట్టాన్ని పాస్ చేసింది. ఆనాడు శ్రీ రాజేశ్వరరావు గారు ఒక్కరే మాట్లాడారు. ఇంత బ్రహ్మాండమైన చట్టాన్ని తెచ్చినందుకు అందరూ పొగిడారు. కురియన్ గారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.టి.రామారావు గారితోబాటు నాకు కూడా సన్మానం చేశారు. కురియన్‌గారు మాట్లాడుతూ, ' నేను బ్రతికి ఉండగా ఇంత మంచి చట్టం వస్తుందని అనుకోలేదని' అన్నారు. ఈ చట్టం భారతదేశంలోనే ఒక మోడల్ చట్టంగా పరిగణించబడుతోంది. భారతదేశంలోనే కాక శ్రీలంక, బాంగ్లాదేష్ లు కూడా ఈ యాక్ట్‌ని కాపీ చేసుకొంటున్నారు. ఈ యాక్టుని రివర్స్ చేస్తామని మంత్రిగారు అంటున్నారంటే, ఇంతకంటే .......... ఇదే హౌజ్‌లో జరిగిన దాన్ని వక్రీకరిస్తే ఎమి చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ చట్టం చేశారు. నేను చట్టంలో లోపం ఉందనడం లేదు. చట్టాన్ని ప్రక్కన పెట్టి 'మేత మేస్తున్నారు' అని చెపుతున్నాను. ఈ విషయం అడుగుతుంటే సైడ్ ట్రాక్ ఎందుకు చేస్తున్నారు. రామకృష్ణుడు గారు పెద్దలు, మంచి అనుభవం ఉన్న వారు. వారిని మీ ద్వారా స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. రైతులు పాలు పోస్తారా? లేక డైరెక్టర్లు, ఛైర్మన్‌లు పాలు పోస్తారా? రైతు సంఘంలో రైతులు ఉన్నారనే ఆలోచన లేకపోతే ఎట్లా ? 'మ్యాక్స్' సొసైటీ చేసిన తరువాత, వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించినప్పుడు, ఈచట్ట సభకి అధికారం ఉందా, లేదా? ఈ విషయమై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను. ఎవరో ఒకసారి చేశారు, కాబట్టి బైబిలో, కురానో అనుకొని ముట్టుకొంటే ఏదో అయిపోతుందని కాదు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వారు చెపుతున్నారు. చనిపోయిన ఉద్యోగి తాలూక వారు ఏదైనా క్లెయిమ్ చేసుకోడానికి వెయ్యి రూపాయల లంచం ఇవ్వాల్సి వస్తోందన్న మాట వాస్తవమా? కాదా. గ్రామం, సొసైటీ లు జాయింట్ సెక్యూరిటీతో జాయింట్ మెంబర్‌గా పెట్టరు ఔనా, కాదా. రిటైరైన ఉద్యోగులు అక్కడ ఉండి కోట్లాది రూపాయలు తింటున్నారు. వారి సర్వీసెస్ మనం వద్దన్న తరువాత కూడా వారు ప్రభుత్వానికి, ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా చేయడానికి వీలు ఉందా? లేదా.

మిస్టర్ స్పీకర్ :- మీ డిమాండ్ ఏమిటో స్పష్టంగా చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- రిటైర్ అయిన ఆఫీసర్లను తీసివేయాలి. 'మ్యాక్స్ సొసైటీ ' రద్దు చేయాలి. దీనికి సంబంధించి హౌస్ కమిటి వేయాలి. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో మంచి క్లారిటీ రావాలి.

శ్రీ జి. సూర్యారావు :- అధ్యక్షా, నేను ఎలాబరేట్‌గా సమాధానం చెప్పదలచుకో లేదు. 'మ్యాక్స్' మహత్తరమైన వ్యవస్థ అని అంటున్నారు. నేను కాదనడం లేదు. కానీ మహత్తరమైన వ్యవస్థలో ఆస్థి పాస్థులు, మిషనరీ, ఉద్యోగస్థులు, ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ప్రభుత్వానివి. ప్రభుత్వ ఆస్థులను మ్యాక్స్ పేరుతో, మ్యాక్స్ క్రింద కన్‌వర్ట్ చేసుకొన్నాము. ప్రభుత్వమే కన్‌వర్ట్ చేసింది. ఈ ఆంధ్ర రాష్ట్రంలో మ్యాక్స్ క్రింద ఏ ప్రైవేటు వ్యక్తికి, ఏ మిల్క్ డెయిరీలో, ఎక్కడా ఏ సొసైటీలు లేవు. ఎక్కడైనా ఉంటే, వారు

స్వతంత్రంగా బ్రతుకుతున్నారు. లాభాలు గడిస్తున్నారు. వ్యాపారాలు చేసుకొంటున్నారు. అందరిచేత ప్రశంసలు పొందుతున్నారు. ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ మెషనరీతో ......

(అంతరాయం )

ఇటువంటి ప్రభుత్వ ఆస్థులతో ఇది డెవలప్ అయింది. ఇది 1963వ సంవత్సరం నుండి, ఆనాడు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రులు, మంత్రుల యొక్క దూరదృష్టితో, గ్రామీణ వాతావరణంలో ఉన్న పేద వర్గాల రైతులను, రైతులపై ఆధారపడిన వారిని, ప్రభుత్వ పరంగా లైవ్ స్టాక్ పై ఆధారపడిన ప్రజలను బలపరచాలని, వారికి ఆర్థికంగా చేయూత ఇవ్వాలన్న సత్ సంకల్పంతో, లక్ష్యంతో ఈ మిల్క్ డెయిరీలను, మిల్క్ యూనియన్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అవి 1995వ సంవత్సరం వరకు చక్కగా జరిగాయి. ఆంధ్ర రాష్ట్రంలో మిల్క్ ఫ్యాక్టరీలకు, మిల్క్ యూనియన్స్ లాభాల వైపు ప్రయాణం చేశాయి. సంవత్సరానికి సగటున 300 కోట్ల రూపాయలు ఈ కార్పోరేషన్స్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేవిగా ఉండేవి. రైతులు స్వతంత్రంగా, గౌరవ ప్రదంగా బ్రతికేవారు. ఈ మహత్తర మ్యాక్స్ వ్యవస్థను ఎవరైతే తీసుకు వచ్చారో ఈ ప్రభుత్వ ఆస్థలన్నింటిని, ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 8 మందికి ధారాదత్తం చేశారు. వారు చాలా సందర్భాలో బాధను వ్యక్తం చేశారు. ఇబ్బంది పడ్డారు. వారు కూడా విసుగు చెందిన పరిస్థితులు ఉన్నాయి. కానీ, ఈనాడు, అదృష్ట వశాత్తు ఏ డైరెక్టరుకు ఇవ్వలేదు. మనందరం శాసనసభ్యులం. ఏదైనా ఈ వ్యవస్థలో లోపాలు ఉంటే, మనం తీర్మానం పెట్టుకొందాం. మన తీరు తెన్నులను ప్రజలు గమనిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు, అక్కడ ఉన్న రైతులు, ఆందోళన చేస్తున్న కార్మికులు, కర్షకులు అక్కడ జరుగుతున్న వ్యవహారాలను గమనించే, అందులో పనిచేస్తున్న యూనియన్ వారు రిప్రజంటేషన్ ఇచ్చారు. దాన్ని బేస్ చేసుకొని నిజానిజాలను కూలంకషంగా తెలుసుకోడానికి, మూడు మాసాలు అందుబాటులో ఉన్న ఏజన్సీ ద్వారా యిన్క్వైరీ చేయించాను. చేసిన తరువాత, ఇక తప్పదని, ఇందులో ఇంటర్‌ఫియర్ కాకపోతే ప్రభుత్వ లక్ష్యం దెబ్బ తింటుందని, ప్రభుత్వ ఆస్థులు పోవడం జరుగుతుందని........

(అంతరాయం )

డీటేల్డ్‌గా చెప్పాలని నా ఉద్ధేశ్యం కాదు. సూక్ష్మంగానే చెప్పాలని అనుకొంటున్నాను. ఏ ఉద్ధేశ్యంతో పాల సంఘాలు, పాల సహకార వ్యవస్థలు ఏర్పడ్డాయి, దరిమల, ఎవర్ని కాపాడడానికి, ఏ పాల ఉత్పత్తి సంఘాలను, ఏ ఇండస్ట్రీని కాపాడడానికి లక్ష్యం ఉందో తెలియదు కానీ ఈ వ్యవస్థ అంతటిని నిర్వీర్యం చేశారు. నిద్రావస్తలోకి వెళ్లింది. గత నాలుగున్నర సంవత్సరాల నుండి ఆంధ్ర రాష్ట్రంలోని గ్రామాల్లో కరువు రాక్షసిలా పట్టి పీడిస్తోంది.

**ఉ. 9.20**

కరువు రాక్షసిలా పట్టి పీడిస్తూ ఉంటే నేను మొన్న చిత్తూరు జిల్లా, అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లా వెళ్లాను. అక్కడ వారంతా కేవలం మేము ఇంకా బ్రతికి మనుషులుగా ఉన్నామంటే , ఆ మూగ జీవులు ఆవులు, గేదెలే కారణమనీ , అవే మమ్మల్ని బ్రతికించాయని చెబుతున్నారు. అలాంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ నాడు ఆంధ్ర రాష్ట్రంలో ప్రజానీకం కరువుకాటకాలలో కూడా మనం బ్రతికి ఉండగలిగామంటే, మనుషులుగా ఉన్నామంటే కేవలం ఈ పాల ఉత్పత్తి, ఈ పశు సంపదే కారణమన్న మాట వారు చెబుతూ ఉంటే దానికి ప్రాధాన్యం ఉంది. ఆ ప్రాధాన్యాన్ని కాపాడాలి, విలువను కాపాడాలి. ఆ ఇండస్ట్రీని బ్రతికించాలన్న ఉద్ధేశ్యంతో ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అనతి కాలంలోనే ఈ వ్యవస్థను మనం రిస్టోర్ చేయాలని, ఎన్.డి.డి.పి .ద్వారా రూ. 200 కోట్ల అప్పు తీసుకొనడానికి కూడా ఈ ప్రభుత్వం అంగీకరించింది.

అందుచేత సభ్యులందరికి మనవి చేస్తున్నాను దీని తీవ్రతను మీరందరూ అర్థం చేసుకుకొని, ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంది. ఈ మ్యాక్స్ యాక్ట్‌ను రద్దు చేయడం అన్నదాని గురించి ఏమిటి అన్న విధంగా గౌరవ సభ్యులందరి నోటి

వెంట రావలసిన ప్రశ్న కాదు.  నేను వారికి సమాధానం చెప్పడానికి గాను, నా మనసు అంగీకరించడం లేదు.  కానీ , సమస్త వ్యవస్థల మీద ప్రభుత్వం అధికారం కలిగి ఉంటుంది.  ఈ మ్యాక్స్ అనేది ఒక్క మన ఆధిపత్యంలో, మన కనుసన్నలలో బ్రతికి బట్టకట్టాలి.  దానికి కావలసిన జీవ జలాలను మనం పోయాలి.  దానిని మనం బలపరచాలి.  అలాంటి సర్వ అధికారాలూ ఈ ప్రభుత్వానికి ఉన్నాయి.

ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ యాజమాన్యంలో, ప్రభుత్వ ఆస్తులతో ప్రభుత్వానికి లోబడిన ఉద్యోగుల నేతృత్వంలో నడుస్తున్నటువంటి ప్రతి మ్యాక్స్ సొసైటీ కూడా ఈ ప్రభుత్వానిదే.  అందుచేత దయచేసి ప్రభుత్వానికి దీనిపై హక్కు లేదు, అధికారం లేదు అనేటటువంటి మాట సత్యదూరం .  కాబట్టి  దయచేసి విజ్ఞులు దీనిని అర్థం చేసుకోవాలి.  దీని మీద నాకు అధికారం ఉంది  మ్యాక్స్ చట్టంలో గౌరవ సభ్యులు ఆనాడు నేనే తయారు చేశాను అంటున్నారు.  తయారు చేసి ఉంటే మీరే రాశారు.  మ్యాక్స్ యాక్టులో 29-36లో ఉంది.  సర్వ అధికారాలూ ప్రభుత్వానికి ఉన్నాయి.  కోపరేటివ్ రిజిస్ట్రార్ ఎప్పుడైనా ఇందులో ఎక్కడైనా అవకతవకలు జరిగితే ఇంటర్‌ఫియర్ కావచ్చు, పర్యవేక్షించ వచ్చు, పరిశీలించవచ్చు, లేదా యాక్షన్ తీసుకోవచ్చు అనేటటువంటి ప్రొవిజన్స్‌ను మనం ఇందులో క్రియేట్ చేసుకున్నాము.  అందుచేత్  now inquiry is going on.  తప్పకుండా డీ టెయిల్డ్ రిపోర్టు ఇస్తారు.  తప్పకుండా గౌరవ సభ్యులు will understand us.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :  అధ్యక్షా..

శ్రీ జి. సూర్యారావు :  గఫూర్ గారూ,  మీ ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను.  మీ బాధను అర్థం చేసుకున్నాను.  అడుగడుగునా అక్కడ అవినీతి ఉంది. ఈ శాఖకు సంబంధించిన  మంత్రిగా, నా నోటితో నేను ఆ విధంగా చెప్పడానికి చాలా బాధ పడుతున్నాను.  అన్ని రకాలైన కోణాలనుంచి , అక్కడి అధికారులను గానీ , లేదా అక్కడ ఉన్నటువంటి పాలక పక్షాన్ని లేదా ఎవరైతే ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్‌లు ఉన్నారో  వారిని కూడా అదుపులో పెట్టవలసిన అవసరం ఉంది.  అధికారులను కూడా నియంత్రించ వలసిన అవసరం ఉంది.

ముఖ్యంగా , రిటైర్డ్ అధికారులను తొలగించవలసిందిగా ముఖ్యమంత్రి గారు పదే పదే చెప్పినప్పటికీ, తొలగించని మంత్రి ఎవరు?  ఈ ప్రభుత్వానికి, మాకు సంబంధం లేదు అనేటువంటి విషయాలు కూడా మా నోటీసుకు వచ్చాయి.  ఎవరైతే రిటైర్ అయిన అధికారులు ఉన్నారో వారిని తొలగించాలని ఒక ప్రత్యేకమైన జి.ఓ. ను కూడా మేము ఇక్కడ ఇవ్వడం జరిగింది.  ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మ్యాక్స్ యాక్ట్ ద్వారా ఎంక్వయిరీ రిపోర్టు పంపవలసిందిగా కోరడం జరిగింది. ఎంక్వయిరీ రిపోర్టు రానీయండి.  అది వచ్చిన తర్వాత ఏ విధమైన యాక్షను తీసుకోవడం జరుగుతుందో  అది మీ అందరికీ చెప్పి తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా నేను సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER  : The Government has directed an inquiry.  Then what is that you want ? What else do you want ?

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : అధ్యక్షా, సమస్య ఏమిటంటే, సభ్యులు ఒక మాట చెప్పడం జరిగింది.  ఆ చట్టాన్ని అడ్డు పెట్టుకుని కొంత మంది ప్రభుత్వ ఆస్తులను తమ ఇష్టం వచ్చినట్లు కొల్లగొడుతున్నారు.  ఇప్పుడు ట్రస్ట్ పేరుతో ధనాన్ని కొల్లగొడుతున్నారు.  ఎంత అన్యాయమండీ.  ఇద్దరు, ముగ్గురు గ్రూప్‌లు కలిసి రూ. 10 కోట్లు విలువ గల సివిల్ వర్క్స్ జరిగితే కొత్త కన్‌స్ట్రక్షన్ ఒక్కటి కూడా అందులో రాలేదు.  ఆ తర్వాత ఆటో నగర్‌లో తెలుగుదేశానికి సంబంధించిన వారు .....

MR. SPEAKER  : The Government has already ordered an inquiry.

శ్రీ ఎమ్.ఏ.గఫూర్ : అధ్యక్షా, ఎంక్వయిరీలో ఇవన్నీ బయటకు రావాలంటే దయచేసి హౌస్ కమిటీ వేయండి. ఆస్ట్రేలియా నుండి ఆస్ట్రేలియన్ సెకెండ్ హ్యాండ్ యంత్రాన్ని తీసుకురావడానికి రూ. 2.70 కోట్లు ఎవరిని అడిగి కట్టారు సార్? పాల ఉత్పత్తిదారులు, ఉత్పత్తి చేసిన , పేద రైతుల ధనం సార్. డబ్బు ఈ విధంగా కొల్లగొడతారా? కాబట్టి మేము అడిగేది హౌస్ కమిటీ వేయండి. దాని ద్వారా ఎంక్వయిరీ వేయించండి. ఆగస్టులో రిటైయిర్ అయిన అధికారులను తీసి వేయాలని గవర్నమెంట్ జి.ఓ. జారీ చేసింది. దానిని వారు లెక్క చేయడం లేదు. ఈ రోజు మనం డిసెంబర్‌లో ఉన్నాం . ఈ రిటైర్డ్ ఆఫీసర్లను ఎప్పటిలోగా తీసి వేస్తారు? మ్యాక్స్ చట్టం నుంచి బయటకు తీసుకు వస్తారా లేదా? ఈ మూడు ప్రశ్నలకూ స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు(సిరిసిల్ల) : అధ్యక్షా, తమ అనుమతితో మొదటి విషయం . ఈ మ్యాక్స్ చట్టం యొక్క ప్రాధాన్యత గురించి, ఈ శాసన సభలో చర్చించడం జరిగింది. నేను కూడా అందులో పాల్గొన్నాను. ఈ 64 కోపరేటివ్ చట్టం వచ్చినప్పుడు ఇక్కడ మాగ్జిమమ్ అటానమీ, స్వాతంత్ర్యం సొసైటీలకు ఇచ్చారు. చక్కగా ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా అవకాశం ఇచ్చాము. అలాంటి దానిని ఈ రోజు రద్దు చేయడానికి మ్యాక్స్ చట్టం ఉంటే అటానమీని, స్వాతంత్ర్యాన్ని ... ....

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వర రావు గారూ, ప్రత్యేకంగా మాట్లాడేటప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : అధ్యక్షా, వారు మాట్లాడుతూ, ఇదేదో హెరిటేజ్‌కు సంబంధించింది అంటున్నారు. హెరిటేజ్ వ్యాపారం రెండు మూడు రాష్ట్రాలు కలసి చేసుకోవచ్చు. ఈ రాష్ట్రంలో పాల ఉత్పత్తికి చట్టం ఉంది. మ్యాక్స్ ఉంది, ఉన్నా ఇతరత్రా ఉన్నా కానీ వ్యాపారం చేసుకునేందుకు వారికి సర్వ స్వతంత్ర అధికారాలు ఉన్నాయి. మన శాసన సభ కూడా చర్చించే అధికారం ఉంది . అయితే అవినీతి పేరు పెట్టి అనవసరంగా దీనిని రద్దు చేస్తామన్నారు.

MR. SPEAKER : A demand was made with regard to constitution of a House Committee. What is your opinion on that ?

శ్రీ సిహెచ్. రాజేశ్వర్ రావు : అధ్యక్షా, ప్రభుత్వానికి మన శాసన సభకు సర్వసత్తాక అధికారం ఉంది. అవినీతినిగానీ, దుర్మార్గాన్నిగానీ, చట్ట వ్యతిరేక చర్యలను గాని తొలగించడానికి, ఖండించడానికి, పరిశీలించడానికి, సర్వ అధికారాలూ మనకు ఉన్నాయి. దాన్ని గురించి మాట్లాడటం లేదు. మ్యాక్స్ చట్టాన్ని రద్దు చేయాలని ఈ రోజు గౌరవ సభ్యులు చెప్పారు. దీనిని అడ్డు పెట్టుకుని ఎవరో తమ స్వంత పేర్లతో లాభపడుతున్నారు, దీని వల్ల వ్యక్తులు లాభపడుతున్నారనే పద్ధతిలో మాట్లాడటం దానికి వ్యతిరేకమైన చట్టం ఇది. ఇది ఎవరి ప్రయోజనం కొరకు? రైతాంగం కొరకు. కోపరేటివ్ యొక్క సర్వ సత్తాక అధికారాలకు వ్యతిరేకంగా ఈ రోజు ఎవరో మాట్లాడిన మాటలను మేము వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి (పెందుర్తి): అధ్యక్షా, విశాఖ డెయిరీ నా నియోజక వర్గంలో ఉంది. ఇదేమన్నా ప్రయివేటు సంస్థా? దీనికి ఏమైనా అనుబంధంగా ట్రస్ట్‌లు ఉన్నాయా? విశాఖ డెయిరీ గవర్నమెంటుకు సంబంధించింది అవునా కాదా? ఈ ట్రస్ట్ పేరు పెట్టి ట్రస్ట్ ఛైర్మన్ గారి కూతురు ఆ ట్రస్ట్‌కు ఛైర్మన్‌గా ఉండి అందులో సుమారు రూ. 10 కోట్లు ఎస్సెట్ దాని మీద పెట్టి, ప్రయివేట్ వెహికిల్స్ ద్వారా ట్రస్ట్ ద్వారా విశాఖ డెయిరీకి సప్లై చేసి కొన్ని వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. ఇది కేవలం నా నియోజక వర్గంలో ఉంది. దీనిలో జరిగిన అవినీతి గురించి రాజేశ్వర రావుగారు మనవి చేశారు. కేవలం సభను తప్పు తోవ పట్టించారు. ఇది సత్య దూరం . ఎందుకంటే దీని మీద హౌస్ కమిటీ వేయమని కూడా చెబుతున్నాను.
ఉ.9.30

శ్రీ జి.సూర్యారావు:అధ్యక్షా, గఫూర్‌గారు మూడు పాయింట్సు అడిగారు. ఈ మ్యాక్స్ అనేది ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్నది. ఏమైనా లోపాలు వుంటే తప్పకుండా స్ట్రెంథన్ చేసుకుందాము. పగడ్బందీగా చేసుకుందాము. ప్రయివేటు ఆస్తులు కాదు. మ్యాక్స్ వ్యవస్థ ప్రభుత్వంలో ఉన్న వ్యవస్థ, దానిని రద్దు చేసుకొనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ధనం దుర్వినియోగం అంటున్నారు, ఎంక్వైరీ వేశాము. ఎంక్వైరీలో తెలుస్తుంది. I cannot make out now. అది జరిగింది జరగలేదని నేను చెప్పలేను. రిటైర్డు అధికారులను ఎప్పటిలోపల తొలగిస్తారని అన్నారు. పోయిన అసెంబ్లీ సెషన్‌లో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆయన నన్ను దగ్గరకు పిల్చి సూర్యారావు క్వొశ్చన్ వచ్చింది విన్నావు. సంబంధించిన అధికారులను అందరిని తీసివేయమని చెప్పడం జరిగింది. వీళ్లు మమ్ములను ఖాతరు చేయడం లేదు. మరల వెంటనే ఇవాళ ఇక్కడనే జరిగిన విషయాలను సంబంధింత అధికారుల దృష్టిలోకి తీసుకొనివెళ్లి వాళ్లను తొలగించడానికి ప్రయత్నం చేస్తాము, ఎప్పుడు అనేది స్పష్టంగా అయితే నేను చెప్పలేను. అవసరం అయితే వారం, 10 రోజుల్లో యానిమల్ హజ్‌బెండరీ డిపార్టుమెంటుకు సంబంధించిన రిటైర్ అధికారులందరిని తిరిగి పంపించే ఏర్పాటు చేస్తాను. ఈ వ్యవస్థ చాలా మంచిది ఈ వ్యవస్థని రద్దు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. ఎంక్వైరి ఆర్డరు వేశాను ఎంక్వైరీ రిపోర్టు రానీయండీ గౌరవ సభ్యులందరిని కోరుతున్నాను. ప్రభుత్వం మీద విశ్వాసం ఉంచండి, 6,7 మాసాల్లో వచ్చిన అవినీతి కాదు. గత అనేక సంవత్సరాలుగా ఒక పథకం ప్రకారంగా వీటిని నిర్వీర్యం చేయడం ఒకటి. ఈ వ్యవస్థ ద్వారా కొన్ని వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టుకొని పోతున్నటువంటి సందర్భం 6 మాసాల్లో ఉత్పన్నమైనది కాదు. గత 5,6 సంవత్సరాలుగా వున్నది. ఎంక్వైరీ రిపోర్టు రానియండి, వచ్చిన తరువాత అందులో సరైన న్యాయం జరగకపోతే తప్పకుండా అప్పుడు పరిశీలిద్దాము. ఇప్పుడు దయచేసి హౌస్ కమిటి మీద పెద్ద ఒత్తిడి చేయవద్దు మీ ద్వారా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం .సత్యనారాయణరావు: అధ్యక్షా, ఈ కొశ్చన్ మొద లై గంట అయినది. దీని మీద ఎంతో ఇంపార్టెంటు ఉన్నట్టు కనిపిస్తున్నది. నా రిక్వెస్టు ఏమంటే హౌస్ కమిటి వేసి దాని ద్వారా ఎంక్వైరీ చేయండని నా అభిప్రాయం .

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మామూలుగా మంత్రిగారు మొట్టమొదటగా చెబుతూవచ్చారు. నేను విచారణకు ఆదేశించాను. విచారణ అంతాచూసిన తరువాత అవసరం అయితే ఆలోచిస్తానని పెద్దలు సత్యనారాయణరావు గారు కూడా వాతావరణం అంతా చూసిన తరువాత చాలా తీవ్రమైనటువంటి ఆరోపణలు అటు, ఇటు వైపు నుంచి వస్తున్నాయి కోట్ల రూపాయలు ట్రస్టుగా మార్చారని ఏవేవో వస్తున్నాయి. ప్రభుత్వం తరుపున మేము ఒకటి చెప్పదల్చుకున్నాము. దోషులు ఏవరైనా కూడా పరోక్షంగా కాని ప్రత్యక్షంగా కాని రక్షించడం ప్రయత్నం చేయదు ఈ ప్రభుత్వం కూడా విచారణ చాలదని సభ భావిస్తున్నారు కాబట్టి హౌస్ కమిటికి అంగీకరిస్తున్నాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, మాకు రైట్సు ఉన్నాయి అవకాశాలు మీరు ఇవ్వాలి. ముఖ్యంగా హౌస్ కమిటి వేస్తున్నాము అన్నారు వీటి అన్నీటికి చెప్పాలంటే చాలా బాధాకరం .బాగా పనిచేసే సంస్థలను ఫినిష్ చేయాలని ఇది ఒకటి. ఇదే కాదు. విశాఖపట్టణం డైరీ ఎన్నికల్లో 2/3 మెజారిటీ ఉన్నా కాంగ్రేస్ పార్టీ కావాలని అక్కడ ఎంఎల్ఏలు అంతా ఎన్నిక జరగనీయకుండా చేయడం, దానిపైన కోర్టుకు పోవడం, కోర్టుకు పోయిన తరువాత చాలా క్లియర్‌గా డైరక్షన్ ఇవ్వడం . సహకార ఎన్నికలు మ్యాక్స్ చట్టం క్రింద ఎన్నికలు జరుపుకోవాలన్నా ప్రజాస్వామ్యాన్ని ఏవిధాంగ అపహాస్యం చేస్తున్నారో విశాఖపట్టణం డైరీ ఎన్నికలే ఒక ఉదాహరణ. ఆ తరువాత అందరు కూడా హైద్రాబాదు వచ్చి గవర్నరును కలిసి ఆ విధాంగ ఒత్తిడి తీసుకొని వస్తే ఎన్నికలు పెట్టారు. ఈ రోజు పెర్‌పార్మన్సు మీరు చూస్తే ఇండియాలో చాల డైరీ కోపరేటివ్స్ ఉన్నాయి, మీరు ఒకసారి కంపేర్

చేయండి. ఈ చట్టం తీసుకొని వచ్చినప్పుడు, ఇక్కడ వాళ్లు అందరు ఉన్నారు. ఇక్కడ వాళ్లు చట్టం మ్యాక్స్ చాలా బాగుందని అందరు అప్రిషియేట్ చేశారు. భారతదేశం మొత్తం మ్యాక్స్ చట్టాన్ని ముందుకుపోయే పరిస్థితులో...............

(అంతరాయం)

వాళ్లకు ఎందుకు ఇచ్చారు. వాళ్లు ఒక గంట మాట్లాడారు. నేను మాట్లాడకూడదా.....................

మిష్టర్ స్పీకర్: సభ ముందు ప్రశ్న చట్టాన్ని తీసుకొచ్చారు. ఆ చట్టం గురించి సమస్య కాదు. అక్కడ జరిగిన అవకతవకలపైన ఎంక్వైరీ కావాలని కాదు హౌస్ కమిటి కావాలని డిమాండ్. Let the Government clarify.

శ్రీ జి.సూర్యారావు: అధ్యక్షా, మా గౌరవ సీనియర్ మంత్రిగారు హౌస్‌కమిటికి అంగీకరించడం నాకు కూడా వ్యక్తిగతంగా నేను కూడా సంతోషిస్తున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు ఈ యొక్క వ్యవస్థ గురించి చట్టం గురించి పాల ఉత్పత్తి గురించి ఆయన ఆలోచనలు వ్యక్తం చేశారు. కాని ఒక మాట చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 23 జిల్లాలు ఉన్నాయి, 23 జిల్లాలు వుంటే 8గా విభజించి 8మందికి మాత్రమే, వాళ్లకి సంబంధించిన నాయకులకు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మిల్క్ డైరీలన్నీ అప్పచెప్పింది . ఒక పద్ధతి ప్రకారం దోచుకుతినడానికి అవకాశం కల్పించిన వాళ్లు ప్రపంచంలోనే కాదు ఈ చట్టం విశ్వం అంతా కూడా మంచిదే, కాదనడం లేదు. కాని 8 మందినే 23 జిల్లాలను మ్యాక్స్ క్రింద ఈ 23 జిల్లాలను ఎందుకు మీరు డెవలప్ చేయలేదు. 23 జిల్లాలో కావలసిన ఇన్‌ఫ్రాష్ట్రక్చర్ ఉన్నది, 23 జిల్లాలో అధికారులు ఉన్నారు. ఈ 23 జిల్లాల్లో గేదెలు,ఆవులు, మేకలు ఉన్నాయి. కేవలం 8 జిల్లాలో పెట్టి 8 మందినే రక్షించి అందరు బలవంతులను , అవసరం వచ్చినప్పుడు కావలసినప్పుడు మనకు డబ్బు కావాలి, నేను చెప్పాలని నా ఉద్దేశ్యంకాదు. నేను ఎవ్వరిని ఉద్దేశించి అనడం లేదు. ఇది ఒక మాట ముఖ్యమంత్రిగారు నాకు ఈ శాఖ ఇచ్చినప్పుడు నేను ఆంధోళన చెందాను. తరువాత నిజంగానే ఆంధోళనగా ఉన్నాను. ఇవాళ హౌస్ కమిటి వేయడం మూలంగా నాకు రిలీఫ్‌గా వున్నది. అవినీతి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉన్నది అనుకొంటే నిజంగా నేను చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. నాయొక్క మిల్క్ డైరీలోనే అవినీతి ఉన్నది. దీనిని అరికట్టాలి, పెద్దలు సహకరిస్తారని నేను భావిస్తున్నాను. దయచేసి ఇంటితో ఫుల్‌స్టాప్ పెట్టండి అని నేను కోరుతున్నాను. హౌస్ కమిటికి మేము అంగీకరిస్తున్నాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం 1998-99 మ్యాక్స్ చట్టం రాకమునుపు పెరఫార్మేన్సు ఎలా వున్నది 2003-04 లో మ్యాక్స్ చట్టం వల్ల ఎంత పెరపార్మన్సు వచ్చింది చూస్తే మొత్తం టర్నోవర్ 114 కోట్ల రూపాయలు నుంచి 210 కోట్ల రూపాయలకు పెంచడం అదే మాదిరి లాభం 15 కోట్ల 70 లక్షల నుంచి 26 కోట్ల 86 లక్షలకు తీసుకురావడం, రైతులకు అన్ని విధాల ఇన్‌సెన్‌టీవస్ ఇవ్వడం కోపరేటివ్ శిష్టమ్‌లో ఏ విధంగా మనం చేస్తాము అన్ని విధాలుగా రైతులకు హెల్తు ఇన్‌సూరెన్సు, వ్యవసాయం అన్ని అభివృద్ధి చేయడం అనేపరిస్థితి వచ్చింది. ఈ రోజు అక్కడ మేనేజ్‌మెంటు స్ట్రాంగ్‌గా వున్నది. వీళ్లకి ఇష్టం లేదు. దానిపైన ఏదో ఒక ఆరోపణలు పెట్టి మ్యాక్స్‌ని పూర్తిగా విచ్ఛన్నం చేయాలని, కుట్ర చేయాలని మొన్న ఎన్నికల్లో ప్రయత్నం చేశారు. వీళ్ల వల్ల కాలేదు ఆ విధ ంగా ప్రయత్నం చేసి ఈరోజు మళ్లీ వచ్చి కావాలని ఆరోపణలు పెట్టి ఆ విధంగా సంస్థని దెబ్బ తీయాలని కుట్ర తప్ప ఇంకొకటి లేదు మీకు తెలియచేస్తున్నాను.
ఉ.9.40

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ సర్పంచ్‌లపైన, సహకారసంఘాలలో ఉండే వ్యక్తులపైన, ఫెయిర్‌ప్రైస్ షాప్స్‌వారిపైన, ప్రతి ఒక్కరిపైన .................

(అంతరాయం)

ఇది మంచిది కాదు. కక్ష సాధింపు చర్యలు చేయటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. అధికారం ఉండవచ్చు. ఆ అధికారాన్ని మీ స్వలాభం కోసం, మీ స్వార్థం కోసం పనిచేయించటం మంచిది కాదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు): సర్, ఇప్పుడు విశాఖ డైరీమీద వీరు చూపిస్తున్న ప్రేమ మా చిత్తూరు డైరీపైన కూడా అప్పుడు చూపించి ఉంటే బాగుండేది. పేపర్‌లో వచ్చినవి కొన్ని హెడ్డింగ్స్ చెబుతున్నాను, ''చంద్రబాబునాయుడు పాల ఫ్యాక్టరీలో చితికిపోయిన చిత్తూరు డైరీ.'' 3 లక్షల లీటర్ల కెపాసిటి ఉండే చిత్తూరు డైరీని మీ నిర్వాకంవల్ల మూసివేయటం జరిగింది. ఇప్పుడు మీరు అంత ప్రేమ ఎందుకు చూపిస్తున్నారు? హౌస్ కమిటి వేశారు కాబట్టి హౌస్ కమిటి దానిలోకి పోయి చూస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నా రిఫరెన్స్ తీసుకువచ్చారు కాబట్టి నాకు అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER: The House Committee will look into the issue.

(అంతరాయం)

మిగిలిన ప్రశ్నలు చూద్దాము. I am not allowing anybody. Kindly understand. I have closed the issue. మిగతా ప్రశ్నలకు పోదాము. అటునుండిగాని, ఇటునుండిగాని డీవియేషన్స్ ఉండకూడదు. Now Question No.930, Minister for Revenue.

శ్రీ పి. కేశవ్: స్పీకర్ సర్, ...........

(అంతరాయం)

శ్రీ కె. సుబ్బారాయుడు(నరసాపూర్): మైక్ ఇవ్వండి సర్.

మిస్టర్ స్పీకర్: ఇస్యూ క్లోజ్ అయినది. గౌరవసభ్యులు ఎవరూ సబ్జక్ట్‌నుండి డీవియేట్ అవ్వవద్దు. The Government has agreed for constituting a House Committee. Now Question No.930, Minister for revenue.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం.............

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ...........

(అంతరాయం)

శ్రీ బి.సి. గోవిందప్ప: స్పీకర్ సర్, .............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే గంటన్నర సమయం అయిపోయింది. There has to be a limit for allegations and counter allegations. దయచేసి కూర్చోండి. Don't you want a House Committee to be constituted? Please take your seat.

శ్రీ బి.సి. గోవిందప్ప: సభాసంఘానికి మేము వ్యతిరేకం కాదు. మా నాయకుడికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. మేము చెప్పేది కూడా వినాలి కదా?

మిస్టర్ స్పీకర్: మీరు చెప్పేది మీరు చెబుతున్నారు, వారు చెప్పేది వారు చెబుతున్నారు. ఏ మాటలైతే ప్రాపర్‌గా లేవో వాటిని రికార్డ్సునుండి తొలగిస్తున్నాను. The issue is closed.

(అంతరాయం)

{Addressing Sri N. Chandrababu Naidu} If you want to express your protest, I will give you an opportunity. Chandrababu Naidu Garu, you can register your protest.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లోనే మీరు చూశారు. మా పార్టీమీద ఇప్పటికి 12, 13 ఎంక్వైరీలు వేశారు. ఇప్పుడు 14వ ఎంక్వైరీ వేశారు. మేమేమీ బాధపడటంలేదు. హౌస్ కమిటి వేయండి, తప్పులు ఉంటే ఎస్టాబ్లిష్ చేయండి, మేమేమీ బాధపడటంలేదు. మీరు చాలా ఎంక్వైరీస్ వేస్తున్నారు. ఎంక్వైరీస్‌పై మేము భయపడటంలేదు. మీరు ఎంక్వైరీస్ వేసి మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయలేరు. మనం చూస్తున్నాము. ఏదైనా ఇష్యూ వస్తే హెరిటేజ్ డైరీని తీసుకువస్తున్నారు. హెరిటేజ్ డైరీ చట్టప్రకారం చేస్తుందా, చట్టాన్ని అతిక్రమించి చేస్తుందా? చట్టాన్ని అతిక్రమిస్తే మీరెందుకు యాక్షన్ తీసుకోవటంలేదు? దానిపైన ఏమి చేయాలో అన్నీ చేయటానికి మీరు ప్రయత్నం చేశారు. ఏదీ లేదు కాబట్టి మీరేమీ చేయలేకపోతున్నారు. మీ ముఖ్యమంత్రిగారు, మీ మంత్రులు హైడల్ పవర్ జనరేషన్ ప్లాంట్స్ పెట్టుకున్నారు. ఎన్నో రాష్ట్రాల్లో ఆవిధమైన ప్లాంట్స్ పెట్టుకున్నారు. దేనికోసం పెట్టుకున్నారు? మీరు వ్యాపారం చేసుకుంటున్నారు. మేము ఆ విషయాలు మాట్లాడటంలేదు. మీ ముఖ్యమంత్రిగారి మాదిరిగా బెరైటీస్ అన్నీ దొంగతనంగా త్రవ్విపోలేదు. మేము చట్టపరంగా చేస్తున్నాము. కొన్ని వందల, వేల కోట్ల రూపాయల పవర్‌బిల్లు కట్టకుండా మీరు పోయారు. అవన్నీ మాట్లాడకుండా ప్రతి ఒక్క రోజు హెరిటేజ్ సంస్థను తీసుకువస్తున్నారు. ఎందుకు ఆవిధంగా తీసుకువస్తున్నారు? నేను ఒక్క విషయం ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీకు ధైర్యం ఉంటే, ఆ సంస్థలో తప్పులు ఏమైనా ఉంటే ఏ చర్య అయినా తీసుకునేవిధంగా ముందుకుపోవాలి. ప్రతిరోజు బ్లాక్‌మెయిల్ చేయలేరు. ఆవిధంగా చేయటానికి వీలు కాదు. ఇదే చిత్తూరుగురించి మాట్లాడారు. హెరిటేజ్ డైరీకి ధీటుగా మరొక డైరీ ఎస్టాబ్లిష్ చేస్తామని, పాత డైరీని రివైవ్ చేస్తామని ఎన్నికల్లో చెప్పారు. ఎందుకు రివైవ్ చేయలేదని సభాముఖంగా డిమాండ్ చేస్తున్నాను. ఆవిధంగా ఒక పద్ధతి ప్రకారం పోవాలిగాని రాజకీయ కక్ష్యసాధింపు చర్యతో నామీద బురదచల్లాలని అనుకుంటున్నారు. నామీద మీరు బురదచల్లలేరు. మీరు ఏ చర్య కావాలో తీసుకోండి. మీకు ఇంకా ఏదైనా ఉంటే, నన్ను జైల్లో పెట్టటానికి మీకు ధైర్యం ఉంటే పెట్టుకోండని డిమాండ్ చేస్తున్నాను తప్పితే భయపడే పరిస్థితి లేదు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని జెన్యూన్‌గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ఇదే హౌస్‌లో ఎన్నోసార్లు అడిగాము. చిత్తూరు డైరీపై ఎంక్వైరీ పెట్టమని మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అడిగాము. మీరు పెట్టలేదు. మీరు అప్పుడు ఎంక్వైరీ పెట్టి ఉన్నట్లయితే ఏమి చేసి ఉండేవారమో చెప్పి ఉండేవారము. మేము బురదచల్లవలసిన అవసరం లేదు. చిత్తూరు జిల్లాలో రెండు ఎలక్షన్స్‌లో ప్రజలు మీపైనే బురదచల్లారు. దేనివల్ల చల్లారు? He is ready for an enquiry. చిత్తూరు డైరీని కూడా ఇప్పుడు వేసిన హౌస్ కమిటి టర్మ్స్‌లోకి తీసుకురావాలని నేను గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: ఆరోపణలు వచ్చాయి. చాలావరకు విచారణ జరుగుతోంది కాబట్టి హౌస్ కమిటి అవసరంలేదనే భావనను మంత్రిగారు వ్యక్తంచేస్తూ వచ్చారు. ముఖ్యమంత్రిగారు కూడా అదే ఆలోచనలో ఉండి మొట్టమొదట దీనిపై హౌస్ కమిటి అవసరంలేదని భావించాము. కాని సభలో అనేకమంది సభ్యులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. మ్యాక్స్ సొసైటి

బ్రహ్మాండమైనది, దేశంలోనే ఆదర్శవంతమైనది, శ్రీలంక కూడా మన చట్టాన్ని గౌరవించి అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తోందనే మాట వారు చెప్పారు.

ఉ.9.50

మరొకవైపు ఇటీవల విశాఖ డెయిరీని ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా కన్వర్ట్ చేసే విధంగా చట్టాన్ని మార్చడానికి ఒక ప్రతిపాదనను జనరల్ బాడీలో పెట్టి నట్లు తెలుస్తున్నది. మరి లాభాలతోబ్రహ్మాండంగా నడుస్తున్న ఆ డెయిరీని ఎందుకు ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలన్న ఆలోచన వచ్చిందో? ఇక్కడున్న చంద్రబాబు గారికి అంత ఆగ్రహం రావడం న్యాయం కాదు. సహజంగా పాలిటిక్స్‌లో వున్నప్పుడు వారి హెరిటేజ్ కంపెనీ లాభాలలో నడవడానికి వారి శక్తి సామర్థ్యాలు, కృషి పట్టుదలలు కారణం కావచ్చు. కాని వారి పక్కనే వున్న, పైగా అంతకు ముందునుంచీ స్థాపించబడి వున్న చిత్తూరు డెయిరీ క్రమక్రమంగా దిగజారుతూ వచ్చింది. వాళ్ల హెరిటేజ్ డెయిరిగ్రాఫ్ పెరుగుతూ వస్తుంటే చిత్తూరు డెయిరీ గ్రాఫ్ రోజు రోజుకూ డౌన్ కావడానికి కారణం ఎవరు? వాళ్ల హెరిటేజ్ డెయిరీ బాగా లాభాలు సంపాదిస్తే ఎవరైనా ఈ ర్ష పడడం తప్పు కాదేమో. కాని మేము పడలేదు. వాళ్ల డెయిరీ లాభాలు సంపాదించుకుంటే తప్పు లేదు.దాన్ని మేము తప్పు పట్టడం లేదు. వ్యక్తిగత వ్యాపారాలు చేసుకోవడం తప్పు అనడం లేదు కాని ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వాళ్ల డెయిరీ బ్రహాండంగా నడుస్తూ పక్కనున్న చిత్తూరు డెయిరీ రోజు రోజుకూ దిగజారి పోతుంటే అణగారి పోతుంటే దానిని పట్టించుకోనవసరం లేదా? ముఖ్యమంత్రిగా దానిని కూడా ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం లేదా? ఈ విషయంలో ఒకసారివారి ఆత్మను అడిగి తెలుసుకోమనండి. మా తప్పుంటే జైల్లో పెట్టుకొమ్మనికోపంతో అంటున్నారు. వారిని జైల్లో పెట్టి మర్యాదలు చేయడానికి మాకు వేరే పని లేదా? వారు ఎందుకు అంత దూరం పోతున్నారు?ఏం పని ఇది అధ్యక్షా? మాకు సంబంధించినంత వరకు తప్పు ఎక్కడైనాదొర్లివుంటే అందరం కలిసి దానిని సరిదిద్దే ప్రయత్నం చేయాలనే మా ఆలోచన. కాని తప్పు వుందా లేదా అని తెల్సుకునే అవకాశమే లేకుండాఎవరేమంటున్నా పట్టించుకోనట్లు చెవిలో దూది పెట్టుకుని నడిచి వెళ్లిపోవడం ప్రభుత్వానికిసరియైన లక్షణం కాదు. ఆ ఉద్దేశంతోనే దీనిపైన విచారణ చేద్దామంటున్నాము.సభ్యులు చిత్తూరుడెయిరీగురించి అడుగుతున్నారు. ఒంగోలు డెయిరీగురించి కూడా అడుగుతున్నారు. ఒ .కె. తప్పులు జరిగాయా లేదా అన్న ఒక అంశం కోసమే కాకుండా వాటి పునరుద్ధరణకు తీసుకోవలసిన చర్యల గురించి ,రైతాంగాన్ని ఆదుకోవలసిన విషయం గురించికూడా టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో చేరుస్తామని మనవి చేస్తున్నాను.

## భూమిలేని పేదలకు భూముల పంపిణీ

ప్రశ్న నెం. 53( 930)

సర్వశ్రీ జి. కిషన్ రెడ్డి, జి. ఎస్. ఎస్. శివాజి, దేవినేని ఉమా మహేశ్వర రావు,శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రిందిసమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రంలో తీవ్రవాద సమస్య వల్ల సారవంతమైన, వ్యవసాయ యోగ్యమైన వేలాది ఎకరాల భూములు బీడు భూములుగా వుండిపోయిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, అట్టి భూమిని సేకరించి సంబంధిత ప్రాంతాలలోని భూమిలేని పేదలకు పంపిణీ చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

**రెవిన్యూ శాఖ మంత్రి(శ్రీ ధర్మాన ప్రసాద రావు)ః**

అ. లేదండీ. తీవ్ర వాద సమస్య వల్ల కరీంనగర్, నిజామాబాద్‌లలో మాత్రమే స్వల్ప విస్తీర్ణం గల భూములను బీడు భూములుగా వుంచాల్సివచ్చిందని నివేదించడమయింది.

ఆ. అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాబోయే జనవరి 26వ తేదీనాడు లక్ష ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా మిగులు భూములు, బంజరు భూములు, ఇనాం భూములు, భూదానోద్యమ భూములు, అటవీ భూములుఅదేవిధంగా అటవీ బంజరు భూములు జాగీర్దార్ భూములు, లీజ్ భూములు, పోరంబోకు భూములు, పరం భూములు గ్రామ కంతాలు లాంటి 38 రకాల భూములున్నాయి. ఈ రోజు ప్రధానంగా తెలంగాణా ప్రాంతంలో తీవ్రవాద సమస్య కారణంగా అనేక గ్రామాలలో సన్న, చిన్నకారు రైతులు మరియు మధ్య తరహా రైతులకు చెందినభూములు గ్రామాలను వదిలి వలసలు పోవడం వల్ల వాళ్ల భూములు సాగు చేయబడకుండా బీడుగా మారిపోయిందన్నది మన కళ్లముందున్న నగ్న సత్యం.ఇలాంటి పరిస్థితుల్లో ఆ రైతులు తమ భూములను ఎవరికైనా సరే అమ్మడానికి సిద్ధంగా వున్నారు.కాని వాటినికొనడానికి ప్రైవేటు వ్యక్తులు కూడా ముందుకు రావడం లేదు. ప్రభుత్వం పేదలకు భూములను పంపిణీ చేయబోతున్న కారణంగా సాగులో లేకుండా బీడుగా వుండిపోయిన ఇలాంటి చిన్న, సన్న కారు రైతుల భూములను మార్కెట్ రేట్‌కు కొనుగోలు చేసి పేద రైతులకు పంపిణీ చేయవలసిన అవసరముంది. కాని మంత్రి గారు అటువంటి ప్రదిపాదన లేదని చెప్పడం విచారకరం. ఈనాడు ప్రభుత్వం బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజానీకానికిపంపిణ చేయడం కోసం ఎస్. కార్పోరేషన్ ద్వారా రు.500 కోట్లతో భూముల కొనుగోలు పథకం చేపట్టి అమలు చేస్తున్నది. అయితే మన రాష్ట్రంలో 1973వ సంవత్సరం నుండి చేపట్టిన భూసంస్కరణల చట్టం ద్వారా ఇంతవరకు పేదలకు భూపంపిణీ కార్యక్రమం పూర్తి కాలేదు.ఇటువంటి పరిస్థితుల్లో పేద ప్రజలకు భూమిని పంపిణీ చేయడం కోసం కొత్తగా భూములను కొనుగోలు చేయకుండా సన్న, చిన్న కారు రైతుల వద్ద సాగులో లేకుండా నిరుపయోగంగా వున్న భూములను కొనుగోలు చేసి వాటిని పేద ప్రజల పంపిణీ కోసం ఉపయోగించాలని మంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, క్వశ్చన్ ఏమిటంటే పేద ప్రజలకు భూమి పంపిణీ చేయడం గురించి. దాని కోసం అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ భూములను ఏవిధంగా పంపిణీ కోసం ఉపయోగించుకోవచ్చునన్న విషయాల గురించి ఇప్పటికే ఒక అవగాహనకు రావడం జరిగింది. అదేవిధంగా పేదలకు ఇచ్చిన భూములను ఎవరైనా ఆక్రమించుకుని వుంటే, వారు కూడా భూమి పంపిణీకి అర్హులై వుంటే వారి విషయంలో తీసుకోవలసిన చర్యలు తీసుకోబడుతాయి. ఇందులోసాగులో లేకుండా నిరుపయోగంగా వుండే భూములను కొనే అవకాశం లేదు. ఆ విధంగా సాగులో లేకుండా నిరుపయోగంగా వుండడానికి రకరకాల కారణాలుంటాయి. అవి సేద్య యోగ్యం కానివి వుండవచ్చు. లేదా తగిన పెట్టుబడి లేనందువల్ల కొంతమంది నిరుపయోగంగా వుంచవచ్చు లేదా గిట్టుబాటు లేదని భావించి కొంతమందిసాగు చేయకుండావృథాగా వుంచవచ్చు. అందువల్ల అలాంటి నిరుపయోగ భూములను పేద ప్రజానీకానికి పంపిణీ చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి . కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈనాడు తెలంగాణా జిల్లాలలోని చిన్న, సన్నకారు మరియు మధ్యతరగతి రైతులు కొంతమంది నక్సల్బరీ ఉద్యమం కారణంగా తమ భూములు సాగుచేసుకోలేని స్థితిలో వున్నారు. అటువంటి పరిస్థితుల్లో వాళ్ల

తమ గ్రామాలను వదిలి వలసలు వెళ్లిపోవడం జరిగింది. అలాంటి కొంతమంది రైతుల భూములను ఇతరులు ఆక్రమించుకోవడం, జండాలు పాతడం కూడా జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో వాళ్లు తమ భూమును అమ్ముకోవడానికి సిద్ధంగా వున్నప్పటికీ కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు కాబట్టి ప్రభుత్వం అలాంటి వాళ్ల భూములను మార్కెట్ రేట్లకే కొనుగోలు చేసి పేద ప్రజలకు పంపిణీ చేయవలసిన అవసరముందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.10.00

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఈ రాష్ట్రంలో రెండు ప్రోగ్రాముల క్రింద భూమి కొనే కార్యక్రమం జరుగుతోంది. ఒకటి – ఎస్.సి. కార్పోరేషన్ భూమి కొంటుంది. అది ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో టార్గెట్స్ ఫిక్స్ చేసుకుని ఆ పరిధిలో కొనడం జరుగుతుంది రెండవది – ఇందిరప్రభ కార్యక్రమం క్రింద రూ. 100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టి రానున్న రెండు సంవత్సరాలలో కొంత భూమి కొనడం జరుగుతుంది. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. యోగ్యమైన భూమి కొనడం జరుగుతుంది. తీవ్రవాద సమస్య వల్ల ఎక్కడైనా భూమి నిరుపయోగంగా వుంటే దానికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. చాలా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం, గత పది సంవత్సరాల నుంచి జరగని కార్యక్రమం ఈనాడు రాష్ట్రంలో జరుగుతోంది. కొంత ప్రశాంత వాతావరణం రాష్ట్రంలో ఎస్టాబ్లిష్ అయింది. రక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అది డిఫరెంట్ యాస్పెక్ట్ . దాని కోసం విశేషమైన కృషి జరుగుతోంది. మంచి ఫలితాలు వస్తాయని మనమందరమూ ఆశిద్దాం .

MR. SPEAKER: Question No. 1320 postponed at the request of the Member.

Now Question No.1249.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం . ఎందుకంటే ఈ ప్రశ్న 9.30 కంటె ముందు వస్తుందని అనుకున్నాం, కాని 9.30 తర్వాత వచ్చింది. రేపటికిగాని, ఎల్లుండికి గాని పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే దీనికి సంబంధించి చాలా ఇన్ఫర్మేషన్ కావాలి.

MR. SPEAKER: If you want to postpone it, I will try. I cannot assure you. There is a lot of pressure. Now, the Minister for Major Irrigation.

## దేవాదుల ఎత్తిపోతల నీటి పారుదల ప్రాజెక్టు

ప్రశ్న నెం.55(1249)

Sri Yanamala Ramakrishnudu, E. Dayakar Rao(Waradannapet), V. Narender Reddy(Mahabubabad), Devineni Rajasekhar(Kankipadu) & B. Vedavyas (Malleswaram) - Will the Minister for Major Irrigation be pleased to state:

(a) the total cost of Devadula Lift Irrigation Project; and
(b) the allocations made during 2005-05.

**MINISTER FOR MAJOR IRRIGATION(SRI P. LAKSHMAIAH):**

(a) The total cost of Phase-I of Devadula Lift Irrigation Project now renamed as Sri Chokka Rao Godavari Lift Irrigation Project is Rs. 783.00 crores.
(b) The allocation made in the Budget for the year 2004-05 is Rs. 400.82 crores.

శ్రీ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఈ క్వశ్చన్‌కు సంబంధించి చాలా ఇన్ఫర్మేషన్ కావాలి. మీరేమో అడగముంటున్నారు. మళ్లీ ఈప్రశ్న రాదని అంటున్నారు కాబట్టి కొంత ఎక్కువ టైము ఇస్తే మినిష్టర్‌గారిని స్పెసిఫిక్‌గా కొన్ని ప్రశ్నలు అడుగుతాను. మీరు చేసిన కేటగిరీ-1 టెండర్స్ అన్నీ కూడా యూనిఫార్మ్‌గా వున్నాయని, ఇక్కడ నుంచి ఇపిసి తీసుకున్నామని చెబుతున్నారు. కాని దేవాదుల విషయం డిఫరెంట్. ఎందుకంటే ఇక్కడ ఇపిసిలో మీరు చేసిన కేటగిరి-1 లో చూస్తే డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారుచేయలేదు, whereas దేవాదుల విషయంలో డిపిఆర్ ఇచ్చి వెబ్‌కాస్ ప్రిపేర్ చేశారు. టెండర్ డాక్యుమెంట్ ప్రిపరేషన్ వెబ్‌కాస్ చేశారు. ఇది వాస్తవమా? అదే మాదిరిగా ఈ డాక్యుమెంటు ప్రిపేర్ చేయడంలో హై పవర్ కమిటీ కూడా కూర్చొంది, దాన్ని చీఫ్ సెక్రటరీ ప్రెసైడ్ చేశారు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా గ్లోబల్ టెండర్స్ పిలిచారు. ప్రీక్వాలిఫికేషన్ ఇక్కడ సెలెక్ట్ చేయలేదు. ఎవరైనా అప్లై చేసుకోవచ్చు . ఎ.పి. రిజిస్ట్రేషన్ గాని, ఐఎస్‌ఓ సర్టిఫికేట్ గాని ఈ రెండింటినీ ఇన్‌సిస్ట్ చేయలేదు. మీరు ఒకసారి టెండర్స్ పిలిచిన తర్వాత టెక్నికల్ ప్రపోజల్స్ ఇవ్వడానికి 75 రోజులు ఇచ్చారు. కాని ఇక్కడ 30రోజులు మాత్రమే ఇచ్చారు. అదేమాదిరిగా ఫస్ట్ బిడ్ సెక్యూరిటీ వెరిఫై చేశారు. సెకండ్ స్టేజీలో ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నికల్ ప్రపోజల్స్ వెరిఫై చేశారు. థర్డ్ స్టేజీలో ప్రైస్ ఫిక్స్ చేసి మొత్తం అన్నీ కూడా కరెక్ట్‌గా వుంటేనే ఇచ్చిన మాట వాస్తవమేనా? అదేమాదిరిగా ఇక్కడ ఇన్ని రెకమెండేషన్స్ చేసిన తర్వాత హైపవర్ కమిటి ఫైనలైజ్ చేయడం జరిగింది. టెండర్స్ ప్రొసీజర్‌లోనో కొన్ని లోపాలున్నాయి. కేటగిరీ-1లో రూ. 400కోట్లు పెట్టి 5 సంవత్సరాలని పెడితే, దేవాదుల విషయంలో రూ. 500 కోట్లు పెట్టి two financial years during five years అని పెట్టారు. రూ. 100 కోట్లు in the last five financial years similar work చేయాలని మీరు పెట్టారు. ఇపిసి గాని బిఓటి గాని for the last five years పెట్టి ఆవిధంగా రూ. 250 కోట్లు తగ్గించారు. ఇక్కడ నెట్‌వర్త్ రూ. 100 కోట్లు పెట్టారు. అక్కడ మూడు సంవత్సరాలో క్యాష్ ఫ్లో పాజిటివ్‌గా వుంటే సరిపోతుందని పెట్టారు. అదే విధంగా ఇంకొక ప్రక్క చూస్తే one quarter should have 400 crores category - I. కేటగిరీ-1లో రూ. 400 కోట్లకు ముగ్గురు కాకుండా ఒక్కరే వుండాలని పెట్టారు. రూ. 400 కోట్ల టర్నోవర్ పెట్టి ఒక వ్యక్తినే పెట్టారు. అక్కడ క్లియర్‌గా రూ. 50 కోట్లు each person సరిపోతుందని పెట్టారు. అంటే అక్కడ కాంపిటిషన్ ఎక్కువగా పెట్టడం జరిగింది. ఇక్కడ కాంపిటిషన్ బాగా రెడ్యూస్ చేసే ప్రయత్నం చేశారు. Total turn over of JV Groups not less than 500 crores వుంటే ఇక్కడ రూ. 400 కోట్లు పెట్టారు. అదే విధంగా మీరు escalation clause కూడా పెట్టారు. సిమెంటు, స్టీల్ ధరలు పెరిగితే మళ్లీ ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందనే క్లాజు పెట్టారు. ఈ క్లాజు అక్కడ పెట్టలేదు. దీన్నిబట్టి చూస్తే రూ. 45వేల కోట్ల విలువ చేసే అన్ని ప్రాజెక్టుల పనుల కోసం కేటగిరి-1లో ప్రీక్వాలిఫై చేసి మీరు 9మందికే రీస్ట్రిక్ట్ చేశారు. అక్కడ ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ప్రపంచం మొత్తం మీద ఎవరు కావాలంటే వారు తీసుకునే అవకాశం ఇచ్చాయి. ఆ అవకాశాన్ని ఇక్కడ ఇవ్వలేదు. దీన్ని మీరు ఏవిధంగా జస్టిఫై చేస్తారో, దానికి దీనికి కంపేరిజన్ చెప్పాలని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాం .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ప్రతిపక్షనాయకులంటే నాకు చాలా గౌరవం . అయితే వారు పదేపదే ఒకే అంశం గురించే మాట్లాడుతున్నారు. వారు అడిగిన ఒక్కొక్క దానికి సమాధానం చెబుతూ మిగతా వాటికి వస్తాను. రూ. 46వేల కోట్ల పనులు తొమ్మిది మందికే ఇస్తున్నారని ప్రచారం చేయడమంటే – నేతి బీరకాయలో నెయ్యి ఎంత వుంటుందో ఆ మాటల్లో కూడా అంతే నిజం ఉంటుందని నేను అంటున్నాను. స్పష్టంగా చెబుతున్నాను. రూ. 46వేల కోట్లు, తొమ్మిది మంది, రూ. 46వేల కోట్లు, తొమ్మిది మంది, రూ. 46వేల కోట్లు, నవగ్రహాలు – ఈ రకంగా ప్రచారం చేయడంలో ఏమైనా యథార్థం వుందా అని అడుగుతున్నాను. వీళ్ల కేటగిరీ-1 కోసం ఎంపిక చేసిన తొమ్మిది మంది. కేటగిరీ-2 లో నోటిఫికేషన్ ఇచ్చాం, దీంట్లో ఇప్పటివరకు 46 మంది సెలెక్ట్ అయ్యారు . రెండవసారి నోటిఫికేషన్ ఇస్తే అది ఎవాల్యుయేషన్‌లో వుంది. పది మంది వస్తారో, 16 మంది వస్తారో తెలియదు. కేటగిరీ-1 లో రూ. 100 కోట్ల పై చిలుకు విలువ గల వర్క్సుకు, ఇది గాకుండా రాష్ట్రంలో వున్న రిజిస్టర్ చేయబడ్డ వందలాది మంది కి రూ. 50 కోట్ల లోపుండే ప్రాజెక్టు పనులు ఇవ్వడానికి మేము సంసిద్ధంగా వున్నాం . కాని దురదృష్టకరం, ప్రతిసారి , ప్రతి చోటా ' రూ. 46 వేల కోట్లు- 9మంది' అని ప్రచారం చేయడం మంచిది కాదండీ. ఇది యథార్థం కాదు.

అదే విధంగా ఇపిసి సిస్టం గురించి, దేవాదుల టెండర్ల గురించి, కేటగిరి-1 క్లాసిఫికేషన్ గురించి వారుమాట్లాడారు. అయ్యా, మీరు ఒకేఒక దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి ప్రైస్ బిడ్లు, టెక్నికల్ బిడ్లు ఆహ్వానించారు. మేము రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా పెండింగులో వున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, గోదావరి జలాలను వినియోగించుకునే విధంగా ఒక సమగ్రమైన కార్యాచరణ పథకాన్ని తీసుకుని, ఆ పథకాన్ని అమలు చేయడానికి, కేటగిరి-1, కేటగిరి- 2, కేటగిరి- 3 ఈవిధంగా ఎంపిక చేసి ముందుకు పోతున్నాం . మీరు రూ. 843 కోట్లకు టెండర్లు పిలిచి రూ. 500 కోట్లు పెట్టారు. కాని ఇక్కడ అనేక దశల వారీగా వంద కోట్ల పై చిలుకు నుంచి రూ.400 కోట్ల వరకు వుంది కాబట్టి ఒక అంచనా చేసి రూ. 400 కోట్లు టర్నోవర్ అని, రూ. 100 కోట్ల సిమిలర్ వర్క్స్ చేసిన రెండు సంవత్సరాల అనుభవం వుండాలని, అలాగే రూ. 100 కోట్ల నెట్‌వర్త్ వుండాలని చెబుతూ ఈ కార్యక్రమం చేపట్టాలని ముందుకెళ్లాం . ఒక పద్ధతిని ఎంచుకున్నాం, ఈ పద్ధతిని హైకోర్టు కూడా స్పష్టంగా అంగీకరించింది. దీని లోపలికి వెళ్లవలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది. మీకెటువంటి అనుమానాలు అవసరం లేదని మనవి చేస్తున్నాను. సబ్జెక్ట్ వచ్చింది కాబట్టి చెప్పవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. చీఫ్ సెక్రటరీకి సంబంధించి పేపర్ స్టేట్‌మెంటు ఏదో వచ్చిందని ప్రతిపక్షనాయకులు చదివారు. కాని ఈ విషయం ఆరోజు మాట్లాడినపుడు గుర్తుకు రాలేదు. ఇదే దేవాదులకు సంబంధించి అదే చీఫ్ సెక్రటరీ ఏరకంగా సంతకం చేసి అప్రూవ్ చేశారని మేము అడిగితే దానికి సమాధానం రాదు. ఈరోజు రాజకీయాల కోసం ప్రాజెక్టు నిర్మాణాలను అడ్డుకోవడానికి దుష్ప్రచారం చేయడం, అందులో ఇంత గౌరవప్రదమైన చట్టసభలో చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.
ఉ.10.10

అది వాస్తవము. It is on record. He can verify the record. It is not proper. I have respect to him. వాస్తవాలను వక్రీకరించి చెబితే మంచిది కాదు.

/అంతరాయం/

MR. SPEAKER: I am not allowing anyone.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మొత్తం ప్రాజెక్టు ప్యాకేజీలకు అనుగుణంగా ఈ నియమ నిబంధనలు రు.400 కోట్లు, రు.100 కోట్లు టర్నోవరు కార్యక్రమం తీసుకున్నాము. గతంలో ఇచ్చిన పని త్వరగా పూర్తి చేసే విధంగా ఉండాలి. గతంలో నిబంధనలను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన వాటికి సవరణలు చేయవలసిన అవసరం ఉంది. దేవాదుల ప్రాజెక్టులో అప్పుడు అగ్రిమెంట్ చేసుకున్న రోజు స్టీలు ధర రు.16 వేలు ఉండేది. ఇప్పుడది రు.32 వేలకు పెరిగింది. How do we expect the Contractor to finish it? It is not proper. That's why we have revised it to facilitate completion of the project in time with the requisite quality.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా అడిగాను. దేవాదుల, క్యాటగిరీ-1 కి సంబందించి అదే ఫాలో అయ్యారా? అక్కడ ప్రీ క్వాలిఫైడ్ ఉంది, ఇపిసి ఉంది. ఇపిసి ఫాలో అయ్యామని అన్నారు. ఇపిసి అక్కడ ఒక పద్ధతి ప్రకారం పిలిచారు. ప్రీ క్వాలిఫైడ్ లేదు. గ్లోబల్ టెండర్ పిలిచారు. టైమ్ ఇచ్చారు. అక్కడ డిపిఆర్ ఉంది. ఇక్కడ డిపిఆర్ లేదు. అక్కడ టెండర్ పిలిచిన తరువాత కూడా పద్ధతి ప్రకారం ముందుకు వెళ్లారు. ఇక్కడ టెండర్ పిలిచిన తరువాత మార్పులు, చేర్పులు చేస్తూ వచ్చారు. ఇద్దరు వచ్చారని, మరల ఏడు మంది రావాలని ఎక్స్టెన్షన్స్ ఇస్తూ వెళ్లారు. ఫైనల్‌గా టర్న్‌కీ క్రింద ఎంత కోడ్ చేశారో అదే కన్ఫైన్ చేశారు. అందుకని రు.18 వేలు మెట్రిక్ టన్ను ఉంటే రు.27 వేలు అయిందని చెబుతున్నారు. 18 నెలల లోపు పూర్తి చేయమని స్పష్టంగా చెప్పాము. స్టీలు కాని, సిమెంట్ కాని ఎస్కలేషన్ కాస్ట్ పెట్టారు. ఏ విధంగా దీనికి పొంతన ఉంది? ఆ విధంగా సమర్థించుకుంటారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గత దేవాదుల టెండర్ విషయం కాని ఇప్పుడు అలకేట్ చేసిన టెండర్సు విషయంలో కాని స్పష్టమైన వైఖరి అవలంబించాము. అందులో ఇ-ప్రొక్యూర్‌మెంట్ అంటున్నారు. ఈ పొకేజిలన్నీ టెండర్ షెడ్యూల్స్ అన్ని ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పెట్టాము. త్వరితగతిన పూర్తి చేయడానికి నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా మా పద్ధతులు మేము నిర్ణయించాము. ఈ పద్ధతులను హైకోర్టు సమర్థించింది. ఆ విధంగా మేము ముందుకు పోతున్నాము.

/అంతరాయం/

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను ఒక ప్రశ్న అడిగాను. క్యాటగిరీ-1, క్యాటగిరి-2కి దేవాదులకు తేడాలేమి ఉన్నాయి? మీరు అనేక సందర్భాలలో క్యాటగిరీ-1, దేవాదుల రెండూ ఒకటే అని, రెండు ఇపిసిలు ఇచ్చామని చెబుతున్నారు. రెండూ ఒకటేనా? లేక రెండూ వేరు, వేరా? అనే విషయం చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఈ రెండు టెండర్ పాలసీలలో ఒకే ఒక తేడా ఉంది. దేవాదులలో ప్రీ క్వాలిఫికేషన్ లేకుండా టెక్నికల్ బిడ్స్ ప్రైస్ బిడ్స్ ఆహ్వానించి టెక్నికల్ బిడ్స్ ఎవాల్యుయేట్ చేస్తే ఇద్దరు వచ్చారు. ప్రీ క్వాలిఫికేషన్‌తో మొత్తం కాంట్రాక్టర్సు ఎంపిక చేసి, తరువాత వర్క్సును ప్రైస్ బిడ్సుకు ఆహ్వానించారు. That is the only difference.

## వైద్యుల పదవుల భర్తీ

ప్రశ్న నెం .56(1412)

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి, సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి, కె.వెంకట రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, పి.శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), పాటూరు రామయ్య, నోముల నరసింహయ్య, ఎం .ఎ.గఫూర్, సున్నం రాజయ్య, టి.వీరభద్రం , ఎం నరసింహ(ఇబ్రహీంపట్నం), కె. వెంకట నరసయ్య-(నల్గొండ), కె.లక్ష్మణ మూర్తి -గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టరు పదవుల ఖాళీలను భర్తీ చెసేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా?
ఆ. అయితే గ్రామాలు ఏజెన్సీ ప్రాంతాలలో డాక్టర్లను పోస్ట్ చేసేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని కొనసాగించడం అవుతుందా?

**ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖామాత్యులు (శ్రీ కె.రోశయ్య)ః**

అ.అవునండీ.
ఆ. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ఎపిఇఆర్‌పి క్రింద డాక్టర్లకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. వీటిని కొనసాగించడం జరుగుతుంది.

శ్రీ ఆనం వివేకానం రెడ్డిః గత ప్రభుత్వం యొక్క నీలి నీడలు ఈ ప్రభుత్వం మీద చాలా దట్టంగా అలుముకున్నాయి. ఉద్యోగాలు ఖాళీ, భాండారం ఖాళీ. నిజాయితీ ఖాళీ, నిబద్ధత ఖాళీ అన్ని ఖాళీలే. ఒక్కొక్క ఖాళీని ఈ రోజు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వాన ఉన్న ప్రభుత్వం భర్తీ చేసుకుంటూ వస్తున్న ప్రక్రియలో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పడం సంతోషదాయకమైన విషయం . జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రారంభించి ముందు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించే ముందు కొత్త ఉద్యోగాలను భర్తీ చేసే ముందు మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. అసలు పిహెచ్‌సిలలో డాక్టర్లు ఉండడం లేదు. వారందరూ జన్మభూమి డాక్టర్లు. మూడు నెలలకు ఒకసారి వచ్చి వెళతారు. వారిపై సరైన చర్య తీసుకోవలసిన అవసరం

ఉంది. డాక్టర్లు లేరు కాబట్టి పేరా మెడికల్ స్టాఫ్ కూడా రారు. రాత్రిపూట ఎమర్జెన్సీ వచ్చినా కనీసం ప్రిస్క్రిప్షన్ వ్రాసే అవకాశం కూడా లేదు. ఉదయం 10.00 గంటలకు వారు బయలుదేరి ఉ.12.00 గంటలకు వస్తారు. భోజనం చేసి మరల వెనుకకు వెళతారు. ఆ విధంగా మూడు రోజు వస్తారు. టూర్ అని పెట్టుకుంటారు. కడుపునొప్పి వచ్చినా, పిహెచ్‌సికి వెళితే అక్కడ డాక్టర్లు ఉండరు. పారా మెడికల్ స్టాఫ్ ఉండరు. ఆ కడుపునొప్పి కోసం కార్పోరేట్ హాస్పిటల్‌కు వెళితే స్కానింగ్ అని, ఎక్స్‌రే అని తీసి వెయ్యి రూపాయలు అవుతుంది. అటువంటి వారిపై కఠినమైన చర్య తీసుకుంటుందా, లేదా? స్ట్రైకులని, నిరసనలని భయ పెడితే వీలయ్యే పరిస్థితి లేదు. అప్రకటితంగా స్ట్రైక్ చేస్తున్నారు. వారు రావడం లేదు. కాబట్టి అది కూడా స్ట్రైకు కింద లెక్కే. డిఎమ్ అండ్‌హెచ్‌ఒలను , డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. వీరిపై ఖచ్చితమైన చర్య తీసుకునే అవకాశం ఉందా?

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో పిహెచ్‌సిలలో డాక్టర్లు సరిగా ఉండడం లేదనే మాట సత్యం . చాలా కాలంగా ఇటువంటి పరిస్థితి ఉంటే మార్పులు చేయడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆలోచన చేస్తుంది. డాక్టర్ల సంఘాలతో మాట్లాడినప్పుడు రిక్రూట్ అయిన మొదటి రెండు సంవత్సరాలు రూరల్ సర్వీసు చేయమని చెప్పడానికి ప్రయత్నం చేసినా అంతంత మాత్రంగా ఉంది. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వెయ్యి డాక్టరు పోస్టులను సాధ్యమైనంత త్వరలో రెగ్యులర్ బేసిస్ మీద రిక్రూట్ చేయాలని చూస్తున్నాము. రిక్రూట్‌మెంట్‌లోనె సామూహికంగా ఏజన్సీ ఏరియాలో కూడా వేకెన్సీ ఉంది. ఎక్కడ అవసరమో దాని ప్రాతిపదికన తీసుకొని ఏజన్సీ ఏరియాలో, తరువాత రూరల్ ఏరియాలలో రిక్రూట్ చేయాలని ఆలోచనలో ఉన్నాము. కొత్త డాక్టర్లను రిక్రూట్ చేసేటప్పుడు నియామకపు ఉత్తర్వులలో ఈ కండిషన్ పెట్టి, మీకు ఎంపిక చేసిన చోట కనీసం రెండు సంవత్సరాలు పనిచేయాలనే నిబంధన చేర్చాలని చూస్తున్నాము.
ఉ.10.20

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, ఇప్పుడు దాదాపు మూడు వేల పోస్టుల వేకెన్సీస్ వున్నాయి. డాక్టర్ల పోస్టులు మూడువేల వేకెన్సీస్ వున్నాయి. స్టాఫ్ నర్సెస్ 1800 వున్నాయి. పారా మెడికల్ స్టాఫ్ 7,197 వున్నాయి. వీటిలో ఎన్నింటిని భర్తీ చేయబోతున్నారు? వీటికి బడ్జెట్ ఏమైనా కేటాయించడం జరిగిందా, లేదా? లేకపోతే మందులు, హాస్పిటల్స్ కోసం ఇచ్చిన బడ్జెట్ అంతా వీళ్ల జీతాలకే సరిపోతుంది. మనం వాళ్లకు జీతాలు ఇచ్చేది అప్పుగానో, దానంగానో కాదు. పనిచేయించుకోడానికి ఇస్తున్నాము. వీళ్లకే సరిపోతే మందులేమవుతాయని మీద్వారా నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, డాక్టర్లకు సంబంధించినంత వరకు క్లియర్ వేకెన్సీస్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్‌లో 602, డియంఇ., వారి పర్యవేక్షణలో 144, వైద్య విధాన పరిషత్ క్రింద 251 మొత్తం కలిపితే 997 రెగ్యులర్ వేకెన్సీస్ వున్నాయి. ఇవి కాకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేసేవి కూడా కలుపుకుంటే టోటల్‌గా ఈ రోజున అన్ని రకాలుగా కలుపుకుంటే 2,173 వేకెంట్‌గా వున్నాయి. వీటిని భర్తీ చేయాలని అనుకుంటున్నాము. స్టాఫ్ నర్సెస్‌కి సంబంధించినంత వరకు మొత్తం కలిపి 1806 వేకెన్సీలు వున్నాయి. పారా మెడికల్ వేకెన్సీస్ 7,822 వున్నాయి. ఇప్పుడు ఇమ్మీడియట్‌గా ఒక వెయ్యి మంది డాక్టర్స్‌ను రెగ్యులర్‌గా రిక్రూట్ చేయాలనేది ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మిగిలిన వేకెన్సీస్ కాంట్రాక్ట్ బేసిస్ మీద చేయడానికి ఆలోచన చేస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI( Chandrayana): There is an agitation going on in the Charminar Hospital. I request the Hon'ble Minister to send a Representative to resolve the issue.

SRI K. ROSAIAH: He had already told me yesterday. I have been in touch with the Department. We will see that the agitation for enhancement of the setas from 10 to 20 is sorted out. I will send some officer to discuss with them. We are trying our best to get permission for enhancement of the seats. The examination date will also be postponed.

# హైదరాబాద్‌లో పార్కుల అభివృద్ధి

ప్రశ్న నెం.57 (1375)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్), శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి(పరిగి), శ్రీ పి. కేశవ్ – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఇమ్లీబన్, షముకుంట, సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం, సికిందరాబాదు క్లాక్ టవరు, ఫిరోజ్ గాంధి పార్కులను అభివృద్ధి పరచాలని హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా అభివృద్ధి పరుస్తారు?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

అ) అవునండీ.
ఆ) శ్యామలకుంట పార్కులో పని పూర్తయింది. ఇమ్లీబన్ పార్కులో 2005, జూన్ నాటికి పని పూర్తవుతుంది. సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంత పార్కులో 2005 మార్చి నాటికి పని పూర్తవుతుంది. సికిందరాబాదు క్లాక్‌టవర్ పార్కులో 31.12.2004 నాటికి పనిపూర్తవుతుంది. ఫిరోద్‌గాంధీ పార్కులో లెవెలింగ్ చేసే పని పూర్తయింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, యంసిహెచ్ హుడా పరిధిలో మొత్తం ఎన్ని పార్కులు వున్నాయి? యన్‌టిఆర్., గార్డెన్స్ కాని, జలగం వెంగళరావు పార్కు, కాసు బ్రహ్మానందరెడ్డి పార్కుల పరిరక్షణ కోసం ఏమి జాగ్రత్తలు, ఏమి చర్యలు తీసుకుంటారు? పట్టణం నడిబొడ్డులో పబ్లిక్ గార్డెన్స్ వుంది. 56 ఎకరాలలో ఈ రోజున 25 ఎకరాలు మిగిలి వుంది. పబ్లిక్ గార్డెన్స్ పరిరక్షణ కోసం, దీని అభివృద్ధి కోసం రాబోయే రోజులలో మీరు ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? దానిని ఏ విధంగా అభివృద్ధి చేయబోతున్నారు? ఈ పార్కులు అన్యాక్రాంతము కాకుండా మీరు ఏమి జాగ్రత్తలు తీసుకున్నారు? ఈ రోజున హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో ఎన్ని పార్కులు అన్యాక్రాంతము అయినవి? భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ప్రస్తుతం ఐదు పార్కులను మేము డెవలప్ చేస్తున్నాము. ఐదు పార్కులలో ఇమ్లీబన్ పార్కు, షముకుంట పార్కు, సనత్‌నగర్ పార్కు, సనత్‌నగర్ ఇండస్ట్రియల్ పార్కు, సికిందరాబాదు క్లాక్ టవర్ పార్కు, ఫిరోద్‌గాంధీ పార్కులో పనులు పూర్తి కావచ్చినవి. ఇవన్నీ కూడా 2005లో తప్పకుండా పూర్తి చేసి, వాటిని ప్రారంభించడానికి సిద్ధముగా వున్నాయి. పబ్లిక్ గార్డెన్స్‌లో వున్నవన్నీ మా డిపార్టుమెంట్ క్రిందకి రాదు. పబ్లిక్‌గార్డెన్స్ వారే చేస్తారు. రెండవదేమిటంటే ఇంకా కొన్ని పార్కులు వున్నాయి. వాటి పని ఇంకా టేకప్ చేయలేదు. ఈ పార్కుల రక్షణ చేయడానికి మునిసిపల్ కార్పోరేషన్ తగినటువంటి చర్యలు తీసుకుంటుంది. ఈ పార్కుల యొక్క విలువ, ఇప్పుడు పూర్తి చేసినటువంటి పార్కుల విలువ తొమ్మిది కోట్ల రూపాయల పైన వుంటుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు ః అధ్యక్షా, పబ్లిక్ గార్డెన్స్ ఉద్యానవన శాఖ పరిధిలో వుంది. అయినప్పటికీ కూడా మంత్రిగారు ఆ డిపార్టుమెంట్‌తో మాట్లాడి నగరం నడిబొడ్డులో వుంది కాబట్టి ఆ పబ్లిక్ గార్డెన్స్‌ను కూడా అభివృద్ధి చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, ఇది హార్టికల్చర్ కంట్రోల్‌లో వుంది. వారు మాత్రమే జాగ్రత్త చేస్తారు. మునిసిపల్ పరిధిలో వున్నప్పటికీ వేరే సపరేట్ డిపార్టుమెంట్ కంట్రోల్‌లో వుంది. అందుచేత వారే దీని అజమాయిషీ చూసుకుంటారు.

## గృహనిర్మాణ రంగంలో అవకతవకలు

ప్రశ్న నెం.58 (1329)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి(సర్వేపల్లి), శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో 1988 నుండి 2003 వరకు గృహ నిర్మాణ రంగంలో అనేక అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి గారి తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.యస్. రెడ్యానాయక్ )ః**

అ) అవునండీ, రాష్ట్రంలో బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వివిధ అవకతవకలు జరిగాయి.
ఆ) కొందరు ఉద్యోగులను సస్పెన్షనులో వుంచడంతోపాటు, తప్పు చేసిన సిబ్బంది అందరిపై సంబంధిత నియమావళి ప్రకారం క్రమశిక్షణా చర్యలను తీసుకోవడమయింది. ఈ చర్యల ఫలితంగా, ఆరోపణల తీవ్రతను ఆధారంగా చేసుకొని మేజర్, మైనర్ శిక్షలను విధించడమయింది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః అధ్యక్షా, మీద్వారా నేను మంత్రిగారిని అడిగేదేమంటే ప్రధానమంత్రి గ్రామోదయ యోజన క్రింద 2002-03 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి 64 కోట్ల రూపాయలు విడుదలయింది వాస్తవమేనా? గ్రామీణ శాశ్విత గృహ నిర్మాణం నిర్మించిన ఇళ్లను ఈ పథకం క్రింద కట్టినట్లు అంటే ప్రధానమంత్రి గ్రామోదయ యోజన క్రింద కట్టినట్లు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపింది కూడా వాస్తవమేనా అని అడుగుతున్నాను. వాంబే పథకం క్రింద 2001-02, 2003లో కేంద్ర ప్రభుత్వం నుండి 26,268 ఇళ్లు మంజూరు చేసింది. అదే విధంగా64 కోట్ల రూపాయల వాటా రాష్ట్ర ప్రభుత్వానికి చేసింది కూడా వాస్తవమేనా? 972 మాత్రమే అరకొరగా కట్టడం, దానిలో 762 ఇళ్లు వేరే పథకానివి ఈ వాంబే లెక్కలలో గత ప్రభుత్వం చూపించిన మాట కూడా వాస్తవమేనా అని మిమ్ములను అడుగుతున్నాను. పది సంవత్సరాలకు పూర్వం కట్టినటువంటి ఇళ్లు ఈ రోజున వాటన్నింటికీ రిపేర్లు వచ్చాయి. వాటికి ఏదైనా మీద్వారా ఇచ్చేటటువంటి అవకాశం వుందా?అయితే మంత్రిగారు ఒకటి ఒప్పుకున్నారు. గతంలో చాలా తప్పులు జరిగాయి. ఓడిపోయిన వాళ్లకు కోటాలు, దోచుకునే వాళ్లకు వాటాలు ఇవ్వడమనేది చూస్తే ఆ దోచుకొనేది ఎవరో మనకు అర్థమవుతుంది. కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.,లు వున్న చోట బాగా చేశారు, లేనిచోట తినడం మొదలుపెట్టారు, వున్న వాళ్లకు ఇళ్లు ఇచ్చారు. ఈ విధంగా చేసినందువల్ల దీనిమీద కాంప్రెహెన్సివ్ ఎంక్వయిరీ ఏదైనా వుందా అని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను

ఉ.10.30

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ఈ ఇర్రెగ్యులారిటీస్ మీద గత అసెంబ్లీలో చాలా సమయం చర్చ జరిగింది. దీని మీద అప్పుడు గౌరవసభ్యులందరూ కూడా గత ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాల గృహ నిర్మాణంలో వందలాది, వేలాది ఇళ్లను మిస్ యుటిలైజ్ చేశారని అన్నారు. కోట్లాది రూపాయలను మిస్ యుటిలైజ్ చేశారు. అందుకోసం, దీని మీద అప్పుడు ఎంక్వయిరీ వెయ్యాలని గౌరవసభ్యులు అడిగారు. ఈ విషయం మీద కమీషనర్ ల్యాండ్ రెవెన్యూ గారిని ఎంక్వయిరీ చేయమని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంక్వయిరీ కూడా జరుగుతుంది. ఎంక్వయిరీలో పూర్తి వివరాలు రావడానికి అవకాశం ఉంది. కాబట్టి గతంలో జరిగిన దాని మీద ఎంక్వయిరీ జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## దేవాలయాలు, చర్చిలు, మసీదుల నిర్మాణము

ప్రశ్న నెం.59( 1232 )

శ్రీ కె. నగేష్ – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. పట్టణీకరణ వేగవంతంగా జరుగుతున్నటి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో దేవాలయాలు/చర్చిలు/మసీదుల నిర్మాణం కోసం ప్రభుత్వం అనుమతులను ఇస్తున్నదా,

ఆ. ఏదేని మతానికి సంబంధించిన 30 కుటుంబాలు నివసిస్తున్నట్టి ఏదేని బస్తీలో అట్టి నిర్మాణాలను అనుమతించ వచ్చునన్న మేరకు ఏదైనా నిబంధన ఉందా,

ఇ. అయితే, మైనారిటీ వర్గాలకు ఏవైనా ప్రత్యేక మినహాయింపులు ఉన్నాయా,

ఈ. మతసామరస్యాన్ని కాపాడటంలో దేవాలయాలు/చర్చిలు/మసీదుల పాత్ర ఏమిటి?

**మున్సిపల్ శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు):**

అ. అవునండీ. జిల్లా కలెక్టర్లు ఎన్.ఓ.సి జారీ చేసిన తరువాత, స్థానిక సంస్థలు భవన నిర్మాణ అనుమతులను ఇస్తున్నాయి.

ఆ. లేదండీ

ఇ. లేదండీ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ. అట్టి మతపరమైన కేంద్రాలు ఉండడం ద్వారా, అవి సానుకూల మార్గంలో పనిచేస్తున్నట్లయితే, మత సామరస్యాన్ని ఆశించవచ్చును.

శ్రీ కె. నగేష్: అధ్యక్షా, మా ప్రశ్నలో బి, భాగంలో మంత్రి గారు సమాధానం లేదని చెప్పారు. కాని ఇది 2002లో పెద్ద మందడి మండలం, వనపర్తి దగ్గర మహబూబ్ నగర్ జిల్లా అక్కడ ఒక్క క్రైస్తవుడు చర్చి కట్టుకుంటానంటే అక్కడ యం.ఆర్.ఓ నిరాకరించారు. నిరాకరించి, 25 నుండి 30 కుటుంబాల ఇళ్లు ఉంటే తప్ప ఇవ్వలేనని చెప్పి సర్వే చేయించాడు. సర్వే చేయించి అతను ఒక్కడే ఉన్నాడని చెప్పి చర్చి కట్టుకోడానికి నిరాకరించాడు. ఆ తరువాత మూడు నెలల క్రితం జూలైలో అతని ఇంటి ముందు ఏసు శిలువ పెట్టుకుంటే మళ్లీ ఆ యం.ఆర్.ఓ వచ్చి శిలువ తీసి వెయ్యాలని నోటీసు ఇచ్చి చెప్పాడు. 25 నుండి 30 ఇళ్లు ఉండాలని, రాజ్యాంగ బద్ధంగా, ఆర్టికల్ 14లో ఇది ఉందని వాళ్లు చెప్పడం జరిగింది. మంత్రి గారి సమాధానంలో మాత్రం లేదని చెప్పారు. అదే విధంగా దీనికి కాంట్రాస్ట్‌గా హైదరాబాద్, కంటోన్మెంట్ వార్డ్ నెం. 4, గణేష్ కాలనీ, ప్లాట్ నెం. 16, 17లో అక్కడ దాదాపు 66 హిందూ కుటుంబాలు ఉన్నాయి. అక్కడికి ఒక కేరళాకి చెందిన ఒక వ్యక్తి వచ్చి అక్కడ రెసిడెన్షియల్ ప్లాట్‌గా పెట్టి ప్రేయర్ హాల్‌గా కన్వర్ట్ చేసాడు. తరువాత జూలై 12,13, 14వ తేదీలలో వరుసగా గొడవలు జరిగాయి. దానిని కన్వర్ట్ చేయడానికి వాళ్లు ప్రతి ఆదివారం 600 నుండి వెయ్యి మంది దాకా రావడం వల్ల అక్కడ నివసిస్తున్న హిందువుల బాధపడి కంప్లయింట్ చేసారు. జీరో అవర్‌లో కూడా కూడా దీని గురించి అడగడం జరిగింది. ఒక దగ్గరేమో 30 కుటుంబాలు ఉంటే, ఏ

మతమైనా ఫరవా లేదు, చర్చి కాని మసీదు కాని దేవాలయం కాని కట్టుకునే అవకాశం ఉందని చెప్పారు. అదే విధంగా మహబూబ్ నగర్ జిల్లా పెద మందడిలో మాత్రం నిరాకరించారు. ఎందుకు చెబుతున్నానంటే, వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రాజా సంక్షేమం కోసం పరతపించి తపస్సు చేస్తున్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో వారి తపస్సుకు భంగం కలిగించే అవకాశం ఉంది. మత సంఘాలు, వ్యక్తులు, పార్టీలు నిరాకరిస్తే తపస్సు భంగం కలుగుతుంది. దీనికి సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు అడుగుతూ, రంగారెడ్డి సిటీ పరిధిలో ఉన్నటువంటి మసీదులు, దేవాలయాలు, చర్చిల గురించి అడిగారు. వీరు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన ఇన్సిడెంట్స్ గురించి చెప్పారు. ఆ ఇన్సిడెంట్స్ మాకు సంబంధించినవి కావు. పోలీస్ కంప్లయింట్ ఇస్తే వారి మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కాని, ఎన్ని ఇళ్లు ఉంటే అక్కడ పర్మిషన్ ఇస్తారు, అనే దానికి పర్మిషన్ లేదు. వారు చెప్పినట్లుగా ఒక ఇంటి వారికి ప్రార్థనా స్థలం ఉండి, కలెక్టర్ గారి దగ్గర నుండి ఎన్.ఓ.సి తీసుకొని అక్కడ ఉన్నటువంటి స్థానిక సంస్థలు పర్మిషన్ ఇచ్చినట్లయితే తప్పకుండా మేము పర్మిషన్ ఇచ్చి దానిని కట్టుకోడానికి అవకాశం కల్పిస్తాము. వారు ఈ సమాచారాన్ని గురించి పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్లను అడిగితే ఈ వివరాలు వస్తాయని, ఇది సెపరేట్ క్వశ్చన్ అని తమరి ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. నగేష్ : అధక్షా, కంటోన్‌మెంట్ యాక్ట్ 1924 ప్రకారం, సెక్షన్ 181 ప్రకారం లేదంటే సెక్షన్ 185(2) ప్రకారంగా మనం ఎక్స్‌టెండ్ చేసుకునే అవకాశం లేదు. That is also on par with the Article No. 14 కాబట్టి ఈ గణేష్ కాలనీలో క ంటోన్‌మెంట్ రూల్స్ ప్రకారంగా న్యాయం చేయవలసిందిగా, అ కాలనీ వాసులకు ఎలాంటి కష్టం కలిగించకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, మీరు ఆమోదించారు, మాకు వచ్చింది, కాని ఈ ప్రశ్న మాది కానేకాదు. ఇది మా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినది కాదు. ఏదైనా స్థలాలు ఇస్తున్నారంటే మేము సమాధానం చెప్పవచ్చు. దేవాలయ నిర్మాణానికి ఎంత పరిమితి కావాలి, దేవాలయ నిర్మాణానికి డబ్బులు ఇస్తు న్నారా లేదా అనే ప్రశ్నలకు ఎండోమెంట్స్ మినిస్టర్ గారు, మైనారిటీ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు వారిని అడిగితే చెబుతారు.

## జంటనగరాలలో కొత్త ఫ్లై ఓవర్ల నిర్మాణం

ప్రశ్న నెం. 60(1636 )

శ్రీ పి. జనార్థన రెడ్డి – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో క్రొత్త ఫ్లై ఓవర్లను నిర్మించేందుకు ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా,

ఆ. అయితే, ఏయే ప్రదేశాలలో ఫ్లైఓవర్లను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

ఇ. ఈ ఫ్లై ఓవర్ల అంచనా వ్యయం ఎంత, వాటిని ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది.

**మున్సిపల్ పరిపాలన శాఖా మాత్యులు (శ్రీ కోనేరు రంగా రావు):**

అ. అవునండీ.

ఆ. 1వ దశలో క్రింది 5 జంక్షన్‌లలో ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని ఎం.సి.హెచ్ చేపడుతుంది.

1. రాజీవ్ స్టాట్యూ - పంజాగుట్ట - ఎస్ఎఫ్‌సిఎల్ జంక్షన్

2. గ్రీన్ ల్యాండ్స్ జంక్షన్
3. నల్గొండ క్రాస్ రోడ్స్
4. ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
5. చాంద్రాయణ గుట్ట

ఇ. ప్రతిపాదిత ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అంచనా వ్యయం సుమారు రూ. 99.20 కోట్ల మొత్తం అవుతుంది. ఈ 5 ఫ్లై ఓవర్లను 2005 జూలై నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారి జవాబులో రాజీవ్ స్టాట్యూ అని ఉంది. రాజీవ్ గాంధి దేశానికి ప్రాధానిగా ఉన్నారు. రాజీవ్ గాంధీ స్టాట్యూ అని వ్రాయాలి. మాజీ ప్రధాని పేరు రాసేటప్పుడు గౌరవ ప్రదంగా ఉండాలని అధికారులకు చెప్పమనాలి. నేను మనవి చేసేదేమిటంటే, హైదరాబాదు రాష్ట్రానికి రాజధానిగా ఉంది. ఏ రోడ్డుకి వెళ్లినా ట్రాఫిక్ జామ్ ఉంటుంది. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు కూడా హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. దీని వల్ల చాలా మంది అవస్థలు పడుతున్నారు. అదే సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి తొమ్మిది వరకు చాలా అవస్థలు పడుతున్నారు. నేను మనవి చేసేదేమిటంటే, ఇంతకు ముందు ఏవైతే ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు వేసారో, పేరుకు ఫ్లైఓవర్లుగా ఉన్నాయి కాని ఎందుకూ ఉపయోగ పడడం లేదు. అప్పటి రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి గారైన తుమ్మల నాగేశ్వర రావు గారు కూడా ఫ్లై ఓవర్ బ్రిడ్జస్ సరిగ్గా వేయలేకపోయామని చెప్పారు. బేగంపేట రైల్వే క్రాసింగ్ దగ్గర ఒక ఫ్లైఓవర్ బ్రిడ్జ్ ఉంది, దాని పక్కన గ్రీన్ ల్యాండ్స్ దగ్గర ఒకటి ఉంది మళ్లీ కొంత దాటుకొని రాగానే రాజీవ్ గాంధీ స్టాట్యూది ఒకటి ఉంది. ఈ విధంగా అక్కడిక్కడే మూడు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఉన్నాయి. ఇవి ఏ విధంగా వేస్తారు? ఏదైన దూరపు ఆలోచన చేసి ప్రజలకు నిజంగా ట్రాఫిక్ రద్దీ నుండి దూరం చేయాలని ఉందో లేక ఫ్లై ఓవర్లు అట్లాగే ఉండాలని ఉందో నాకు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి గారు, గులాంనబీ ఆజాద్ గారు వచ్చినప్పుడు , ఢిల్లీలో ఏ విధంగా అయితే మెట్రో ట్రెయిన్ సిస్టమ్ ఉందో, ఆ విధంగా ఇంట్రొడ్యూస్ చేయమని చెప్పడం జరిగింది. పది వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అంటున్నారు, ఇప్పుడు 46 వేల కోట్ల రూపాయలు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద వేరు వేరు జిల్లాలలో ఖర్చు పెడుతున్నారు. రంగారెడ్డి మున్సిపాలిటీ హైదరాబాద్ సిటీకి సంబంధించినది. ఒక పది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎందుకు మెట్రో ట్రెయిన్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చెయ్యరు? గత ప్రభుత్వం ఎటూ చేయలేకపోయింది, మనమైనా చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఫ్లై ఓవర్ ప్రాజెక్టులు మూడు ఒక దగ్గరే ఉన్నాయి. దాని వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. దీని గురించి ఏమైనా ఆలోచించారా? అధికారులు చెప్పిన ప్రకారం జవాబులు చెప్పుకుంటూ పోతే ఎట్లా? ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఇమ్మీడియేట్‌గా రెండు మూడు వేస్తే దాని వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల కన్నా మెట్రో ట్రెయిన్ సిస్టమ్ బాగుంటుంది. వంద కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. హైదరాబాద్ సిటీ రంగారెడ్డి మున్సిపాలిటీ సమస్య ఇది. ఈ విధంగా చేస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కొన్ని లక్షలాది జనం వేరే జిల్లాల నుండి ఇక్కడికి రావడం జరుగుతుంది, ట్రాన్స్‌పోర్ట్‌కి ఇబ్బంది అవుతుంది. అండర్ గ్రౌండ్ ట్రెయిన్ సిస్టమ్ తీసుకురావాలని, ఈ ఫ్లై ఓవర్ల వల్ల ఏ విధమైన లాభం ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఇది ట్రాఫిక్ వారు స్టడీ చేసి డిసైడ్ చేసినటువంటి ఫ్లై ఓవర్స్. గౌరవసభ్యులు అడిగినట్లు, మెట్రో ప్రపోజల్ it is also under consideration. తొందరలోనే దీని పైన కూడా డెసిషన్ తీసుకుంటాము. ఈ ఫ్లై ఓవర్లు అనుకూలంగా ఉండవనే ఉద్దేశ్యంతో ఆ నిర్ణయం తీసుకున్నాము. రెండవది, గౌరవసభ్యులు చెప్పినట్లు రాజీవ్ గాంధి స్టాట్యూ అని అంటే బాగుండేది అని అన్నారు, తప్పకుండా దానిని ఆ విధంగా మార్చడానికి అభ్యంతరం లేదు. మెట్రో ప్రపోజల్, ఫేజ్ 2లో హదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో కూడా అవి టేకప్ చేస్తాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధక్షా, మంత్రి గారు సరిగ్గా వింటున్నారో లేదో నాకు అర్థం కావడం లేదు. అధికారులు కూడా సరిగ్గా వింటున్నారో లేదో? రాబోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి రాజీవ్ గాంధి పేరు పెట్టమని నేను అనడం లేదు. ఇప్పుడున్న స్టాట్యూ ఏదైతే ఉందో దానికి రాజీవ్ అని ఉంది, రాజీవ్ గాంధి మాజీ ప్రధాని. ఆయన పేరు రాజీవ్ అని ఉంది రాజీవ్ గాంధి అని పెట్టాలి దానికి తప్పు పేరు పెడితే ఎట్లా?

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, రాజీవ్ గాంధి స్టాట్యూ అని ఈసారి తప్పకుండా దానిని మార్చి పెడతామని చెప్పాను. దానిని వారు తప్పుగా అర్థం చేసుకున్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్ జవాబులో ఏముందంటే, రాజీవ్ స్టాట్యూ పంజాగుట్ట అని ఉంది. రాజీవ్ స్టాట్యూ, పంజాగుట్ట అని ఉండకుండా, రాజీవ్‌గాంధి అని ఉండాలని చెబుతున్నాను. అడుగుతున్నది ఒక్కటి జవాబు చెబుతున్నది ఒక్కటి. నేను మనవి చేసేదేమిటంటే .....

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఈ సమాధానంలో పొరపాటున రాసారు.

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు మినిస్టర్ గారు అంగీకరించారు కదా, మీరు అడగండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, వారిని ఏదైనా పెట్టమంనండి, ఇప్పుడు రాసిన దాంట్లో తప్పు ఉందని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు, మీరు కూర్చోండి. జనార్ధన రెడ్డి గారు మీరు అడగండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, చార్మినార్‌లో కాని సికింద్రాబాద్ కాని రంగారెడ్డి మున్సిపాలిటీ ఏరియాలలో ట్రాఫిక్ జామ్‌తో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కూకట్ పల్లి, రాజేంద్ర నగర్, ఎల్.బి. నగర్, ఉప్పల్, ఘట్‌కేసర్ ఈ ఏరియాలన్నీ ట్రాఫిక్ జామ్‌తో ఉంటున్నాయి. కాబట్టి మెట్రో ట్రెయిన్ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చెయ్యాలని అంటున్నాను. ఈ మూడు ఫ్లైఓవర్లకు గతంలో చాలా డబ్బు ఖర్చు అయ్యింది. ప్రజల డబ్బు కద సార్.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా రంగారెడ్డి జిల్లాలో సెకెండ్ ఫేజ్‌లో తప్పకుండా చేస్తాము. ఫ్లై ఓవర్స్ ఫస్ట్ ఫేజ్‌లో టేకప్ చేశాము. మెట్రో సిస్టమ్‌ని కూడా టేకప్ చేస్తాము. అది కన్సిడరేషన్‌లో ఉంది.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 1697 ....

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సార్, సార్ ...

మిస్టర్ స్పీకర్: మినిస్టరు గారు చెప్పారు కదండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, రాజీవ్ గాంధి స్టాట్యూ దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, తరువాత గ్రీన్‌ల్యాండ్స్ దగ్గర ఒక ఫ్లైఓవర్ బ్రిడ్జి అన్నారు. ఇవన్నీ ట్రాఫిక్ వాళ్లు సర్వే చేశారని చెప్పి అన్నారు. మరి చార్మినార్, పంజాగుట్ట ఇవన్నీ ట్రాఫిక్ వారు సర్వే చేయలేదా?

శ్రీ కోనేరు రంగారావు: అవి మేము చేసినవి కావు. ట్రాఫిక్ వారు స్టడీ చేసి ఇచ్చినటువంటి సలహాల ప్రకారం ఎం.సి.హెచ్ టేకప్ చేయడం జరిగింది. ఓల్డ్ సిటీలో ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ టేకప్ చేశారు. చార్మినార్ దగ్గర, చాంద్రాయణ గుట్ట దగ్గర ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేసారు. సెకెండ్ ఫేజ్‌లో అన్నీ టేకప్ చేస్తామని చెబుతున్నాను.

( అంతరాయం)

MR. SPEAKER: The issue is closed.

## పారిపోతున్న నేరస్తులను పట్టుకొనుటకు నాకబందీ పథకం

ప్రశ్న నెం. 5(1697)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి)– గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రెడ్ అలెర్ట్ సమయంలో పారిపోయే నేరస్తులను పట్టుకోడానికి సైబరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల పోలీసుల ప్రమేయంతో ఒక కొత్త నాకాబందీ పథకాన్ని రూపొందించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానా రెడ్డి):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(అంటూ హోం మినిస్టర్ గారు జవాబు చదవ సాగారు)

శ్రీ పి. జనార్ధన రెడ్డి: సిటీ ఎం.ఎల్.ఏలతో మీటింగ్ పెట్టమనండి.

శ్రీ కోనేరు రంగారావు: ఈరోజు సిటీ ఎం.ఎల్.ఏలతో మీటింగ్ ఉంది. అప్పుడు చర్చించవచ్చు.

## దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు వంట గ్యాసుపై రాయితీ

ప్రశ్న నెం. 39(1727)

Sri Devineni Uma Maheswara Rao and Sri N.Amaranatha Reddy(Punganur) - Will the Minister for Food and Civil Supplies be pleased to state

a) Whether there is any proposal to give subsidy on cookinggas cylinder price to the below poverty line families as a part of women welfare activities; and

b) If so, the quantum of subsidy to be given and the time by which it will be implemented?

**MINISTER FOR CONSUMER AFFAIRS (Dr.G. VIJAYA RAMA RAO):**

a) No Sir.

b) Does not arise.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో దీపం పథకం ద్వారా ఆ నాడు చంద్రబాబు నాయుడు గారు 27 లక్షల మంది పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. ఎన్.డి.ఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలు పెరుగుతాయి, మేము అధికారంలోకి వస్తే ధరలు పెరగవని చెప్పారు. ఈనాడు రెండు సార్లు ఇరవై, ఇరవై రూపాయల చొప్పున నలభై రూపాయలు పెంచడం జరిగింది. అంతేకాకుండా ప్రతి నెల 5 రూపాయలు పెరుగుతాయని చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు నిర్ణీత సంఖ్యలో సిలెండర్‌కు వంద రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తామని చెప్పారు. అంతేకాకుండా ఇనుం ధర పెరిగిందని గ్యాస్ సిలెండర్‌ను ఇవ్వడం మానేశారు. గ్యాస్ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా, పేద వాళ్లకు 23 లీటర్లు ఇచ్చే కిరోసిన్‌ని 19 లీటర్లకు తగ్గించారు. ఈ విధంగా గ్యాస్ ధర పెరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ఇబ్బంది పడుతున్నారు. రవాణా ఛార్జీలు కాని, అమ్మకం పన్ను పెరగడం వల్ల అదే విధంగా 320 రూపాయల నుండి 340 రూపాయల వరకు పెట్టడం వల్ల సిలెండర్ మీద సబ్సిడీ ఇస్తామని చెప్పి ఈనాడు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్నారు. రేట్లు పెరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు గ్యాస్ సిలెండర్లు వాడుకోలేని పరిస్థితులలో ఉన్నారు. ముఖ్యమంత్రి గారు సభలోనే ఉన్నారు. ప్రతి పల్లెకి వెళ్లి మాట చెప్పారు. సిలెండర్‌కి వంద రూపాయలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారు. వీళ్లు పేద మహిళలను మోసం చేసారు.

(అంతరాయం)

దీనికి ఏమి సమాధానం చెబుతారో ! గ్యాస్ ధర తగ్గించే విధంగా, అమ్మకం పన్ను తగ్గించే విధంగా ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రి గారు చెప్పాలి.

ఉ 10.50

డా. జి. విజయరామారావు:- సర్. ఈ మధ్య కాలంలో ఎల్‌పిజి సిలెండర్ ధర పెరిగిన మాట వాస్తవం. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ప్రొడక్ట్స్ ధర పెరగడం వల్ల ఎల్‌పిజి సిలెండర్, పెట్రోలియం ప్రొడక్ట్స్ అన్నీ కూడా ధరలు పెరిగిపోయిన మాట వాస్తవం. ధరలు పెరగడం అనేది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికో ఈ ప్రాంత ప్రజానీకానికో సంబంధించినది కాదు. ఇది మొత్తం భారతదేశ వ్యాప్తంగా అంతర్జాతీయంగా పెరిగిన పరిస్థితి. సబ్సిడీ ఎన్నికలలో ఇస్తాము అన్నారు. మీరు ఇప్పుడు ఇస్తారా, లేదాఅని కూడా గౌరవ సభ్యులు అడుగుతున్నారు. నిజమే – ఎన్నికల సందర్భంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ, మా పార్టీ మ్యానిఫెస్టోలో సిలిండర్‌కు వినియోగదారులకు ఇండివిడ్యుయల్‌గా సబ్సిడీ ఇస్తాము అని చెప్పిన మాట వాస్తవమే. అయితే ఎన్నికలు అయ్యి ప్రభుత్వం అధికారంలోకి రాగానే it does not mean immediately. After assuming office we cannot implement all our assurances. We need some time. మాకు ఇంకా సమయం బాగా ఉంది. మేము నిన్న గాక మొన్న అధికారంలోకి వచ్చాము. భవిష్యత్తులో మేము చేసే అవకాశం ఉంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:- కట్టె పొయ్యిల పొగల నుంచి గ్రామీణ ప్రాంత మహిళలను రక్షించడం కోసం, అంతరించిపోతున్న అడవులను కాపాడడం కోసం గతంలో ఈ ప్రోగ్రామ్ తీసుకు రావడం జరిగింది. జూన్ 15 న రు.20 లు అదే విధంగా ఆగస్టులో రు.20 లు చొప్పున రెండు దఫాలుగా గ్యాస్ ధర పెంచడం జరిగింది. 14.97 శాతం దీని పైన పెంచడం జరిగింది. దీనికీ, దీపం పథకానికి ఏమైనా గ్యాస్ ధరలలో వ్యత్యాసం ఉందా? అదే విధంగా ఈ పెంచిన ధరల వల్ల కేంద్ర ప్రభుత్వానికి వేల కోట్లలో ఆదాయం వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి వందల కోట్లలో ఆదాయం వస్తుంది. దీనిపైన పన్ను మినహాయింపు ఇచ్చే అవకాశం ఉందా? ఈ దీపం పథకం ఉందా అని నేను మంత్రి గారిని నేరుగా అడుగుతున్నాను. మీకు ఈ పథకం పైన పేరు మార్చుకుని సోనియాగాంధీ అనో, ప్రియాంక గాంధీ అనో మార్పు చేసుకుని గ్రామీణ ప్రాంత మహిళలను కాపాడామని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి:-  అధ్యక్షా, గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి గత ప్రభుత్వ హయాములో శాంక్షన్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. అయితే అది ఇంకా మహిళలకు అందనందువల్ల  వారు ఆవేదన పడుతున్నారు.  ఎవరికైతే శాంక్షన్ ప్రొసీడింగ్స్ ఇచ్చారో వారికి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా, లేదా?  గ్యాస్ సిలిండర్స్ పెరిగిన దానికి కేంద్ర ప్రభుత్వం పైన మా పార్టీలు వత్తిడి తెచ్చిన మాట వాస్తవం. టిడిపి సభ్యులు కమ్యూనిస్టు పార్టీలు మాట్లాడడం లేదు అంటున్నారు.  మేము మాట్లాడుతున్నాము, ప్రభుత్వం పైన  వత్తిడి తెస్తున్నాము అని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

డా. జి. విజయరామారావు:- దీపం పథకం పేరు మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు.  ఇదే పేరు మీద ఇప్పటి వరకు కంటిన్యూ అవుతోంది.  మాకు పేరు మార్చే ఆలోచన లేదు.  ధరలు పెరిగాయి.  ధరలు పెరగడం వల్ల కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం అధికంగా వచ్చిందనడంలో యదార్థం లేదు.  ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ధరలు పెరగడం వల్ల ఇవి ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ధరలు.  అధ్యక్షా, తమరు పర్మిషన్ ఇస్తే సభ్యుల సమాచారం కొరకు మన చుట్టుపక్కల ఉన్న దేశాలలో వంట గ్యాస్ ధర ఎలా ఉంది అని సభ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

(అంతరాయం)

ఢిల్లీలో సిలిండర్ రేటు రు.281.60 లు.  కరాచీ లో రు.411.99 లు. ఢాకాలో రు.283.00 లు.  కొలంబోలో రు.372.00 లు.

(అంతరాయం)

ఖాట్మండులో రు.462.00 లు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ప్రొడక్ట్స్ ధరలు పెరగడం వల్ల ఇక్కడ సిలిండర్ ధర పెరిగింది కానీ ప్రభుత్వ ఖ జానాను నింపుకోవడానికో, లేదా ప్రజల పైన లబ్ధిదారులపైన అధిక భారం మోపే ఉద్దేశ్యంతోనో కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ధరలు పెంచలేదు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- సరిగా జవాబు రాలేదు.  ఇది ఎ.పి గవర్నమెంట్ సబ్సిడీ.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- టిఆర్ఎస్ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో లేకపోవచ్చు కానీ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉంది.  మీరు మర్చిపోయారేమోగానీ ఇచ్చిన ఓరల్ ఆన్సర్‌లో ఉంది.  In phased manner అంటున్నారు.  In written  answer does not arise అన్నారు.  మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో కానీ, కాంగ్రెస్ పార్టీ మాట్లాడినప్పుడు కానీ ఎన్నికలలో ఎన్.డి.ఏ తిరిగి అధికారంలోకి వస్తే చమురు ధరలు పెరిగిపోతాయి, గ్యాస్ ధర పెరిగిపోతుంది ఆ విధంగా ధరలు అన్నీ పెరిగిపోతాయి అని సాక్షాత్తు రాజశేఖర రెడ్డి గారు ప్రతి ఒక్క మహిళకు లెటరు రాశారు.  మేము వస్తే గ్యాస్ ధర పెరగదు, ప్రతి ఒక్క సిలిండర్‌కు రు.100 లు సబ్సిడీ ఇస్తాము అని ఆరోజు హామీ ఇచ్చారు.  అదే విధంగా ఈ రోజు చూస్తే ఈ గవర్నమెంట్ వచ్చాక గ్యాస్ దొరికే పరిస్థితి లేదు.  ఆ రోజు రు.1000 లు సబ్సిడీ సిలిండర్‌కు ఇస్తే  దానిని రు.750 లకు తగ్గించారు.  అది కూడా ఎక్కడా ఇవ్వడం లేదు.  కిరోసిన్ కూడా 23 లీటర్లు ఇస్తుంటే దానిని 19 లీటర్లకు తగ్గించారు.  అంతేకాకుండా 27 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఆరోజు ఇస్తే ఈ రోజు మీరు ఎక్కడా గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం లేదు.  అంతేకాకుండా ఈ రోజు ఎక్కడా కూడా గ్యాస్ దొరకడం లేదు.  చాలా కష్టపడుతున్నారు. రీఫిల్లింగ్‌కు 10, 15 రోజులు పడుతోంది.  ఇనుము ధర బాగా పెరిగిందని గ్యాస్ సిలిండర్ ధర పెరిగిపోయి సప్లయ్ కూడా మానేశారు.  ఆ విధంగా ఆలోచిస్తే ఎన్.డి.ఎ గవర్నమెంట్‌లో ఎప్పుడూ కూడా కొరత ఉండేది కాదు.  ఆరోజు చాలావరకు కంట్రోలు చేశాము.  2003 లో రు.8300 ల కోట్ల భారాన్ని భరించి ఆరోజు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది.  ఈ రోజు మీరు లాభాలు ఆర్జిస్తున్నారు.  ఇప్పుడే మంత్రి గారు మాకు ఆదాయం రావడం లేదని చెబుతున్నారు.  గ్యాస్ ధర 40 శాతం పెంచారు.  8 శాతం సేల్స్ టాక్స్ వేస్తున్నారు.  ప్రతి సిలిండర్ మీద రు.5.00 లు ప్రభుత్వానికి అదనంగా ఆదాయం వస్తున్నది.  ఇది ఫ్యాక్ట్.  ఏ విధంగా

ఆలోచించినా ధరలు విపరీతంగా పెరిగాయి. అందుకని మీరు చెప్పిన మాట ప్రకారం గ్యాస్ సిలిండర్‌కి రు.100 లు తగ్గిస్తారా? ఈ రోజు నుంచి ఇస్తారా? ఎందుకంటే ధరలు పెరిగిపోయాయి. ఇటీవల ఈనాడు పేపర్‌లో ఒక ఆర్టికల్ వచ్చింది. వారు సర్వే చేశారు. ధరలు బాగా పెరిగిపోయిన దానికి చాలామంది గ్యాస్ వాడడం లేదు. నిరుపయోగంగా ఉన్నాయి. ఆ విధంగా ఇబ్బందులు వస్తున్నాయి. మీరు చెప్పిన మాట నిలబెట్టుకోలేనందున మహిళలు చాలా అవస్థలు పడుతున్నారు. గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం లేదు. గ్యాస్ దొరకడం లేదు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కనీసం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం గ్రహించి ధరలు తగ్గిస్తామని చెప్పి, మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

డా. జి. విజయరామారావు:- సేల్స్ టాక్స్ ఈ మధ్య కాలంలో ఇంపోజ్ చేసింది కాదు. గత ప్రభుత్వం సేల్స్ టాక్స్ ఏదైతే ఇంపోజ్ చేసిందో అదే కంటిన్యూ అవుతోంది తప్ప కొత్తగా ఈ మధ్య సేల్స్ టాక్స్ సిలిండర్ పైన కానీ ఎక్కడా కూడా విధించబడ లేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ సబ్సిడీ ఇస్తాము అని చెప్పిన మాట వాస్తవమే. కానీ మీ ద్వారా సంక్రమించిన ట్రెజరీ మాకు వెంటనే సబ్సిడీ ఇచ్చేందుకు పర్మిషన్ ఇవ్వడం లేదు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అన్నీ కూడా అధికారంలోకి రాగానే next day న కానీ, ఆరు నెలల్లో కానీ ఇంప్లిమెంట్ అవుతాయి అకుంటే వాస్తవం కాదు. మాకు ఇంకా చాలా సమయం ఉంది. మాకు ఉన్న కాల పరిమితిలో మేము ఇంప్లిమెంట్ చేస్తాము.

ఉ.11.00

(ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: Who is protesting? Please be specific in your protest. ఎలాబరేట్ చేయకుండా క్లుప్తంగా మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: ఆర్థిక పరిస్థితులు బాగా లేవు కాబట్టి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేమని వారు చెప్పారు. ఒక పక్క కరువు రావడం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితి యింకా అధ్వాన్నంగా తయారయింది. మూడు సార్లు పెట్రోలియం ధరలు, రెండు సార్లు గ్యాస్ ధరలు పెంచారు. ఆ విధంగా పెంచుతూ, ప్రజల ఆర్థిక పరిస్థితిని మీరు చూడడం లేదు. కావాలని కుంటిసాకులు చెప్పే పరిస్థితి వుంది. ఈ ప్రభుత్వాన్ని అడిగితే చెప్పలేకపోతున్నారు. రెండుసార్లు రు.20 చొప్పున పెంచారు.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: దయచేసి కోఆపరేట్ చేయండి. నిరసన తెలపాలన్నారు. నిరసన తెలపండి. రిపిటీషన్ వద్దు. మీ ప్రొటెస్ట్‌ను రిజిస్టర్ చేయండి. ఇంకా ప్రశ్నలు వున్నాయి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: రు. 267 వున్న గ్యాస్ రు. 307 అయింది. మహిళలు ఈ గ్యాస్‌ను ఉపయోగించితే వారి ఆరోగ్యం బాగుంటుందని, వంట సులభంగా చేయగలుగుతామని భావించేవారు. ఆ పరిస్థితుల్లో వారు 27 లక్షల గ్యాస్ కనెక్షన్స్ తీసుకున్నారు. భారతదేశంలో యితర రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలోనే గ్యాస్ కనెక్షన్స్ ఎక్కువగా , 82 లక్షల కనెక్షన్స్ వున్నాయి. ధరలు పెంచడం ఒక పక్క, సబ్సిడీ యివ్వక పోవడం మరొక పక్క, యిచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం వల్ల మహిళలు యిబ్బందిపడుతున్నారు. మేము చెప్పినా ఈ ప్రభుత్వం వినడంలేదు. ఇది చాలా దారుణమని తెలియజేస్తున్నాను. ఎన్నికల సందర్భంగా ధరలు పెరగవని, సిలిండర్‌కు రు.100 సబ్సిడీ యిస్తామని చెప్పి పూర్తిగా ఎగనామం పెట్టారు. మీ యొక్క ఈ ప్రవర్తనకు నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ' షేమ్, షేమ్ ' అంటూ కేకలు )

శ్రీ జి. కిషన్ రెడ్డి : గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ వంట గ్యాస్ మీద రాయితీలు యిస్తామని ఎలక్షన్ హామీలలో చాలా స్పష్టంగా ప్రకటించారు. హామీ యిచ్చినప్పుడు వారికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా? మంత్రిగారు ఆర్థిక పరిస్థితి మెరుగుపడ్డప్పుడు యిస్తామని అంటున్నారు. ఐదు సంవత్సరాలు మెరుగుపడదా కాంగ్రెస్ ఆర్థిక పరిస్థితి? ఐదు సంవత్సరాలు సబ్సిడీ యివ్వరా గ్యాస్ సిలిండర్ మీద? 'దీపం' పథకం కొనసాగిస్తారా, లేదా? బస్తీలకు పోతే సిలిండర్స్ ఎప్పుడు యిస్తారని మమ్ములను అడుగుతున్నారు. గతంలో సర్వే చేసి, ప్రాసెస్ చేసి, దీపం పథకం క్రింద సిలిండర్ యివ్వాలని లిస్ట్ చేసిన వారికి కొనసాగిస్తారా? ఈ విషయంలో చెప్పవలసిన బాధ్యత వుంది

డాక్టర్ జి. విజయరామారావు: దీపం పథకం కొనసాగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. ఈ సంవత్సరం కూడా దీపం పథకం క్రింద 5 లక్షల 38 వేల 600 సిలిండర్స్ యివ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

( అధికార పార్టీసభ్యుల నుండి హర్షధ్వానాలు )

ధరలు పెరగడం అనేది నిరంతర ప్రక్రియ. వారి కాలంలోకూడా ఐదుసార్లు గ్యాస్ సిలిండర్స్ ధరలు పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ధరల పెరుగుదలకు అనుగుణంగా మన దేశంలో అనేకమార్లు సిలిండర్ ధర పెరిగిన మాట వాస్తవం . వారి కాలంలోకూడా పెరిగాయి. వారు గమనించకపోవడం చాలా దురదృష్టకరం సర్.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పెట్రోల్, పెట్రోలియం ప్రొడక్ట్స్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం అనేది ఎవరూ కోరుకునేది కాదు. అందరం కూడా ధరల పెరుగుదలను నిరసిస్తున్నాము, ఆందోళన పడుతూ వున్నాము. ఒక్క మాట గుర్తు పెట్టుకోవాలి. కిరోసిన్ ధర గతంలోరు.3 వుండేది. ఈనాడు దాదాపు రు.9 పెరిగింది. ఎవరి కాలంలో పెరిగింది అధ్యక్షా? మీ కాలంలో పెరిగింది కాబట్టి మేము కూడా పెంచుతామని మేము అనడం లేదు. వారికి తమ ద్వారా ఒకటే మనవి చేయాలి. ఆయిల్ పూల్ ఎకౌంట్ నుండి గతంలో ఈ దేశంలో కాంగ్రెస్ పరిపాలన సాగినప్పుడు రేట్స్ పెంపకం జరుగుతే అందులో ఆబ్జార్బ్ చేసుకునే వారము. యన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను 22సార్లు పెంచారు. నేను తమకు గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా వుండగా ఒక సందర్భంలో లీటర్ పెట్రోల్‌కు రూపాయి పెంచుతే పెద్దలు, గౌరవనీయులు వాజ్‌పాయి గారు ఎడ్ల బండిలో పార్లమెంట్‌కు వెళ్లి తమ ప్రొటెస్ట్ రికార్డ్ చేశారు.

( ఇంటరప్షన్స్ )

యన్. టి. రామారావు గారు సైకిల్ వేసుకొని సెక్రటేరియట్‌కు వచ్చారు.

(ఇంటరప్షన్స్ )

మీరు మాట్లాడితే ఫరవాలేదా? అంతా మీ యిష్టమా? సభ మీకు, చంద్రబాబుకేనా?

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, ధరలు పెరిగినప్పుడు నిరసన తెలిపిన వారే అధికారానికి వచ్చిన తరువాత ఎన్నిసార్లు పెంచారు?అధ్యక్షా, ధరల పెరుగుదలను, ఈ రాష్ట్ర ప్రజల ఈతిబాధలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు కేంద్రంతో మాట్లాడి ' పునరాలోచన చేయండి. నెలవారీగా ధరలు పెంచుతే ప్రజలు భరించే పరిస్థితిలో లేరు. పాత సిస్టం పునరుద్ధరించండి' అని కోరడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ రకంగా చనువు తీసుకున్నందువల్ల కొంత పునరాలోచన వచ్చింది. నెలకు రు.5 పెంచేది ప్రస్తుతానికి లేదు. అలా అనే మాట కేంద్రం నుండి రావడానికి కారణం మన రాష్ట్రం తీసుకున్న చొరవ.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మమ్మల్ని మీరు, మిమ్మల్ని మేము అనడం కాదు. ఉన్న పరిస్థితి యిది. దీన్ని భరించగలిగిన పరిస్థితిలో ప్రజలు లేరని మేము అంగీకరిస్తున్నాము. మా ప్రయత్నం మేము చేస్తున్నాము.

( ప్రతిపక్ష పార్టీల సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Already you have expressed your ptoest. What elase do you want? Why did you register your protest? I cannot allow. You hve already registered your protest. I will not allow. Please take your seat. The issue is closed. The Minister for Finance has said. You have to release. You have registered your protest. మీరు నిరసన తెలియజేశారు. మీ నిరసనను రిజిస్టర్ చేశారు.

This is a bad practice. You have registered your protest. I have closed the issue. It is not proper. It is very bad. It is a postponed question. మీరు మీ నిరసన తెలిపారు. వాళ్లు చెప్పేది వాళ్లు చెప్పారు. The subject is closed. మీరు అడిగారు , ప్రభుత్వం చెప్పింది. మీకు సంతృప్తి లేక నిరసన తెలిపారు. నిరసన తరువాత మరలా మాట్లాడడానికి అవకాశం యివ్వము. ఒక సారి నిరసన తెలిపిన తరువాత ఆ సబ్జెక్ట్ క్లోజ్ అవుతుంది.

( ఇంటరప్షన్స్ )

What is this? You have protested. I request the Senior Members of the Party to advise their Members. You have already registered your protest. The Government has said. The issue is closed. You come in different form.

( 'పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి' ' ఎన్నికలకు ముందు యిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి' అని తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

ఉ.11.10

(కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవాలి, ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు )

శ్రీ నోముల నరసింహయ్య : సార్, ఒక్క నిమిషం ఇవ్వండి....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి తీవ్ర అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Both the Short Notice Questions (Question Nos. 60-A and 60-B) are postponed.

Now Tea Break for ten minutes.

(The House adjourned for Tea Break for ten minutes, at 11.11 a.m.)

( తేనీటి విరామం తరువాత ఉ.11.27 గం.లకు సభ తిరిగి సమావేశమైనది.)
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, సమావేశాలు ప్రారంభమై 5 రోజులయ్యాయి. ప్రభుత్వం దాదాపు 4-5 స్టేట్‌మెంట్సు ఇవ్వవలసి ఉంది. ఇస్తామని గవర్నమెంటు ఎష్యూరెన్సు ఇచ్చారు. ఈవేళ ఇస్తే బాగుంటుంది. ఇప్పటికే లేట్ అయిపోయింది.

MR.SPEAKER: We will take them up. Now I am going on to the Condolence Motions.

## సంతాప ప్రతిపాదనలు

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పైలా అప్పల నాయుడు గారి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Sri Paila Appala Naidu, former Member of the Andhra Pradsh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Paila Appala Naidu was a Member of Andhra Pradesh Legislative Assembly from Parvada Assembly Constituency from 1983 to 1984 and 1985 to 1989. He served as Sarpanch, Parvada Gram Panchayat from 1965 to 1983. He also served as Vice-Chairman, Anakapalle Marketing Cooperative Society and also as Member, Zilla Grandhalaya Samstha.

He breathed his last on 10th December, 2004 due to cardiac arrest. He was 58 years.

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె.ఆర్. హనుమంత రెడ్డి గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri K.R.Hanumantha Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri K.R.Hanumantha Reddy was a Member of Andhra Pradesh Legislative Assembly from Yemmiganur Assembly Constituency from 1978-83. He served as Sarpanch Hallaharvi Gram Panchayhat from 1949 to 1978 and as President, Pachayat Samithi, Yemmiganur from 1959 to 1964. He tried his best for the development of farmers in his Constituency.

He breathed his last on 11th December, 2004 due to respiratory problem. He was 89 years.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె.కె.వి. సత్యనారాయణ రాజు గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri K.K.V.Satyanarayana Raju, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri K.K.V.Satyanarayna Raju was a Member of Andhra Pradesh Legislative Assembly from Elamanchili Assembly Constituency from 1972 to 1978 and 1983 to 1984. He served as Panchayat Samithi President, Achuthapuram from 1959 to 1964 and Elamanchili from 1965 to 1970. He strived hard for the upliftment of B.Cs. and S.Cs. of his Constituency.

He passed away on 12th December, 2004 due to cardiac arrest. He was 82 years.

Let us observe two minutes silence as a mark of respect to the departed souls.

(The House observed silence nem con for two minutes)

ఉ. 11 . 30

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

### ఇందిరా ప్రభ పథకమును ప్రారంభించుటను గురించి

శ్రీ డి శ్రీనివాస్ : నవంబరు 19,2004 నాడు రాష్ట్రప్రభుత్వం ' ఇందిరాప్రభ ' పేరుతో సమగ్ర భూ అభివృద్ధి పథకాన్ని రాష్ట్రంలో చేపట్టడం జరిగింది . ఇది ప్రధానంగా ఏండ్ల తరబడి గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజానీకానికి ప్రత్యేకంగా బలహీన, ఎస్సి, ఎస్టి, బిసిలకు వారికి ఇచ్చిన స్థలాలను వారితో పాటు పేద ప్రజానీకానికి సాగు కాని భూములు ఏవయితే వున్నాయో వాటిని సాగులోకి తెచ్చి వారికి జీవనాధారం కల్పించాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది . 22 జిల్లాల్లో 9270 అప్లికేషన్స్‌కు సుమారు 3 లక్షల 94 వేల ఎకరాలు, 2 లక్షల 72 కుటుంబాలకు ఉపయోగపడే రకంగా రు 5000 కోట్ల రుణంతో 3 సంవత్సరాలలో ఈ కార్యక్రమం పూర్తిచేయాలని నిర్ణయం తీసుకోబడింది . ఇందులో రు 500 కోట్లు, ఆర్ ఐ డి ఎఫ్ 9 ద్వారా రు 200 కోట్లు ఆర్ ఐ డి ఎఫ్ 10 ద్వారా రు 300 కోట్లు దీనిమీద వెచ్చించడం జరుగుతుంది . అదేరకంగా ఎడిషనల్ రీసోర్సెస్ ఇతర డిపార్ట్‌మెంట్స్ అంటే ఐటిడిఏ, వెలుగు, ఎస్సి కార్పొరేషన్‌లతో పాటు జిల్లాల్లో ఉన్న బిఎంఎఫ్ ఎవైలబిలిటీ బట్టి వేజ్ ఎంప్లాయిమెంట్ కొరకు ఉన్నవాటిని సమకూర్చుకుని ఇంకా డబ్బులు ఎక్కువ పెట్టించే అవకాశాన్ని కలిగించడం జరిగింది . దీనిని ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ద్వారా రాష్ట్రస్థాయిలో దీనికి ఒక రీసోర్సెస్ కమిటీగా ఫాం చేసి దీంట్లో మన ఆర్గనైజేషన్స్, డిపార్ట్‌మెంట్స్, రూరల్ డెవలప్‌మెంట్‌లో కాకుండా దీంట్లో వెలుగు, ఎస్సి కార్పొరేషన్, ఐ టిడిఏ వీటన్నింటినీ చూసుకుని ఇంప్లిమెంటేషన్‌కు మేనేజ్‌మెంట్ ఏజెన్సీస్‌గా వీటిని గుర్తించడం జరిగింది . అదేరకంగా ఈ కార్యక్రమం ద్వారా దీంట్లో ల్యాండ్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన సాయిల్ అండ్ మాయిశ్చర్ కన్జర్వేషన్ వర్క్స్, సాయిల్ ఎమెండ్‌మెంట్, ఫాంబండ్స్, సిసిపిస్, ప్లాంటేషన్, క్రియేషన్ ఆఫ్ ఇరిగేషన్ పొటెన్షియల్, ఫాం పాండ్స్, హార్టికల్చర్, ఎఫారెస్టేషన్, ఫాడర్ డెవలప్‌మెంట్, కమ్యూనిటీ లైవ్‌లీహుడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంటిగ్రేటెడ్ క్యాటిల్ ఇంప్రూవ్‌మెంట్ సెంటర్, ఫాం సర్వీస్ సెంటర్స్ వీటన్నింటినీ చేపట్టడం జరుగుతుంది . ప్రధానంగా కొన్ని జిల్లాలో ఏ మైగ్రేషన్ అయితే జరుగుతోందో దానిని ఆపడానికి జీవనోపాధి క్రియేట్ చేయడానికి ఎ . పి మైగ్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా ఇందులో కలిపి కాంప్రహెన్సివ్ ల్యాండ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం చేపట్టడం జరిగింది . దీని ఇంప్లిమెంటేషన్‌లో భాగంగా స్టేట్ లెవెల్ రిసోర్సెస్ గ్రూప్ తో పాటు రీసెర్చ్ కార్యక్రమాల నిమిత్తం ఇక్రిశాట్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, లీడింగ్ ఎన్‌జివోస్‌ను కూడా వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రమోషన్‌కు కమీషనర్, రూరల్ డెవలప్‌మెంట్‌ను కన్వీనర్‌గా పెట్టి రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్‌సి ఫాం చేయడం జరిగింది . జిల్లాల్లో జిల్లా కలక్టరు ఛైర్మన్‌గా

జిల్లా స్టీరిగ్ కమిటీని ఫాం చేయడం జరిగింది . మండల స్థాయిలో ఎండిఓ, ఎంఆర్‌వో టీం లీడర్‌గా ఉండి ప్రాజెక్టు ఫెలిసిటేషన్ స్కీము ఫాం చేశాము . అదేవిధగా డ్వామా ( డి డబ్ల్యు ఎం ఏ ) వెలుగు, ఐటిడిఏ, ఎస్‌సి కార్పొరేషన్, కొన్ని కొన్ని బ్లాక్‌లను ఎడాప్షన్‌గా తీసుకుని వారి సూపర్‌విజన్‌లో ఈ కార్యక్రమాలు జరుగుతాయి . ప్రతి గ్రామంలోను, లేక పెద్ద క్షేత్రాలలో గానీ ఇద్దరు ప్యారా ఇంజనీర్లు ఐడెంటిఫై చేసి వారి కో ఆర్డినేషన్‌తో గ్రామస్థులకు గైడెన్స్ ఇచ్చి, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి, లబ్ధిదారులకు లింక్‌గా వారు వ్యవహరించి ఈ కార్యక్రమాలు సద్వినియోగం అయే విధంగా సహాయపడతారు . అదేవిధంగా మానిటరింగ్ మెకానిజం, గ్రామస్థాయి నిర్వహణ సంస్థలు కామన్ ఇంటరేస్ట్ గ్రూపులుగా ఈ ప్రాజెక్టు మానీటర్ చేయడమే కాకుండా గ్రామస్థాయిలో సోషల్ ఆడిట్ ద్వారా రెగ్యులర్ ఆడిట్ జరపడం జరుగుతుంది . ఏ ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టులు చేయబడ్డాయో వాటికి పూర్తిగా సద్వినియోగం చేసి ఉత్పత్తి పెంచి, ఈ రోజు ఉన్న పరిస్థితులలో నీళ్ల లేనిదృష్ట్యా సమగ్రంగా ఏ రకమైన పంటలు పండించాలో ఆన్ ఫాం, ఆఫ్ ఫాం యాక్టివిటీ పెంచుతూ, బలహీనవర్గాల జీవన స్థితిగతులను పెంచడానికి ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది .

డా జి చిన్నారెడ్డి (వనపర్తి)ః అధ్యక్షా, ఇందిరాప్రభ పేరుతో సమగ్ర భూ అభివృద్ధి పథకం ఈనాడు ఇచ్చిన 304నోటీసుకు గౌరవ మంత్రివర్యులు గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు శ్రీ డి శ్రీనివాస్‌గారు ఇచ్చిన వివరణ చాలావరకు అన్ని వివరాలు ప్రస్తావించడం జరిగింది .

ఆధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం . దాదాపు 70 శాతం పైబడి ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగించడం జరుగుతున్నది . ఈ రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 6 లక్షల భూకమతాలు ఉంటే అందులో దాదాపు 80 లక్షల కమతాలు చిన్న, సన్నకారు రైతుల చేతుల్లో ఉన్నాయి .
ఉ.11.40

ఈ రాష్ట్ర జనాభా దాదాపుగా 7.50 కోట్లు అనుకుంటే, ఒక్కొక్క కుటుంబానికి సరాసరి 5 మంది కుటుంబ సభ్యులు అనుకుంటే, 1.50 కోట్ల కుటుంబాలు ఈ రాష్ట్రంలో వుండే సందర్భంలో ఈనాడు భూమి వుండే కుటుంబాలు కేవలం 1.06 కోట్లు మాత్రమే వున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రధాన వృత్తి అయిన వ్యవసాయం పైన ఆధారపడే కుటుంబాలు, ప్రతి కుటుంబానికీ కూడా భూమి ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని మనకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఈనాటి వరకూ కూడా అనేక ప్రభుత్వాలు ప్రయత్నం చేయడం జరుగుతోంది.

స్వాతంత్ర్యం రాక ముందు నుంచీ కూడా ఆనాడు వుండే బ్రిటిష్ ప్రభుత్వం, ప్రభుత్వ పరంగా వుండే సర్‌ప్లస్ ల్యాండ్‌ను, బంజరు భూములను ఈ పేదలకు పంచడానికి అనేక కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఆచార్య వినోబాభావే గారు భూదాన ఉద్యమంలో కూడా అనేక మంది భాగస్వాములై స్వచ్ఛందంగా వారికి వుండే పొలాన్ని దానం చేసి, ఆ దానం చేసిన పొలాన్ని పొలం లేని బీద వారికి పంచడం జరిగింది ఆనాడు.

దాని తరువాత శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధానమంత్రి అయిన తరువాత ఈ దేశంలో సమానత్వం రావాలి, కొంతమంది జమీందార్లు, కొంతమంది భూస్వాములు పూటకు గడవని వారు ఈ దేశంలో వుండడానికి వీలు లేదనే భావనతో భూ సంస్కరణలను తీసుకొచ్చి, భూస్వాముల వద్ద ఎక్కువగా వుండే పొలాన్ని ప్రభుత్వ పరం చేసుకుని, గ్రామీణ ప్రాంతాలలో భూమి లేని బీదవారికి ఈ పొలాన్ని పంచడం జరిగింది. అదే విధంగా వ్యవసాయ కూలీలు ఎక్కడైనా బంజరు పొలాలు, పోరంబోకు పొలాలు, ప్రభుత్వ పొలాలు వుంటే, కొద్దో గొప్పో సాగుకు అనుకూలంగా వుంటే అటువంటి పొలాన్ని దున్నుకుంటున్న బీద, రైతు కూలీలకు ప్రభుత్వ పరంగా అసైన్‌మెంట్ పేరుతో వారు దున్నుకునే పొలాన్ని వారి పేరున పట్టా చేయడం జరుగుతోంది.

ఇటువంటి భూములు ఏవైతే వున్నాయో, చాలా కాలం నుంచి ఈ వ్యవసాయ కూలీలకు మనం ఇస్తున్నా కూడా చాలా మంది వాటిని దున్నుకునే పరిస్థితులలో లేరు. అటువంటి పొలాలు సాగుకు అనుకూలంగా లేకుండా పోయాయి.

అటువంటి సందర్భంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈనాటికి సరిగ్గా 7 మాసాలు అవుతోంది. ఈ 7 మాసాలలో ఈ రాష్ట్రంలో, ఒకనాడు అన్నపూర్ణగా వుండే ఈ రాష్ట్రం, ఈనాడు వ్యవసాయ నిరాదరణకు గురై వ్యవసాయం అంటే భయపడే పరిస్థితులు వచ్చిన సందర్భంలో వ్యవసాయానికి ఒక గొప్ప ఊతం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాటి నుంచీ కూడా వ్యవసాయానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగా గౌరవ మంత్రిగారు మనవి చేసినట్లుగా పోయిన నెల 19వ తారీఖు నాడు పేదల పెన్నిధి అయిన భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారి జన్మదినోత్సవం రోజున అదే పేరుతో 'ఇందిర ప్రభ' అనే పేరుతో ఈ బీదలకు ఇచ్చే పొలాలను అభివృద్ధి చేసే కార్యక్రమంగా భూ సమగ్ర అభివృద్ధి పథకంగా ఈ కార్యక్రమాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి గారు గుంటూరు జిల్లాలో వినుకొండ నియోజక వర్గంలోని గొల్లపల్లి మండలంలోని సరికొండాయపల్లి గ్రామంలో మొదలు పెట్టడం జరిగింది.

ఈ గ్రామాన్నే ఎంచుకోవడానికి గల కారణం ఏమిటంటే, 1928లో బ్రిటిష్ ప్రభుత్వం వుండేది. సరికొండాయపల్లి గ్రామంలో దాదాపుగా 64 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5 ఎకరాల చొప్పున ఆనాడు బ్రిటిష్ పాలకులు అక్కడ వుండే బీదలకు, పొలం లేని వారికీ అప్పజెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా 22 జిల్లాలలో 3.94 లక్షల ఎకరాల భూమిని ఎంపిక చేసుకుని, దాని ద్వారా దాదాపుగా 2.72 లక్షల కుటుంబాలకు మేలు కలిగించాలనే ఉద్దేశ్యంతో మొదలు పెట్టడం జరిగింది. గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా రాబోయే 3 సంవత్సరాలలో రు.500 కోట్లతో ఆర్.ఐ.డి.ఎఫ్.–9 క్రింద రు.200 కోట్లు ఆర్.ఐ.డి.ఎఫ్.–10 క్రింద 300 కోట్లు ఖర్చు పెట్టాలని, ప్రభుత పరంగా ఇచ్చిన భూమిని అభివృద్ధి చేయాలని నిర్ణయించడం ఎంతో హర్షించదగ్గ విషయం. ఇందులో 90 శాతం గ్రాంట్‌గా, మిగతా 10 శాతం ఎవరైతే లబ్ది పొందుతారో, ఆ లబ్దిదారుడు ఆ డబ్బును జమ చేయవలసిన అవసరం లేకుండా వారు శ్రమ దానం చేస్తే సరిపోతుందని చెప్పడం కూడా చాలా హర్షించదగ్గ విషయం.

అదే మాదిరిగా మొత్తం ఎంపిక చేసిన లబ్దిదారులలో 50 శాతం లబ్దిదారులు ఎస్.సి.లైతే, 10 శాతం ఎస్.టి.లుగా వుండాలని, అదే మాదిరిగా శ్రీకాకుళం వంటి జిల్లాలలో ఎక్కడైతే బి.సి.లు ఎక్కువగా వున్నారో, అక్కడ బి.సి.లకు కూడా ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని, గిరిజన ప్రాంతాలలో ఎస్.టి.లు ఎక్కువగా వుంటే, వారికి ఆ ప్రదేశంలో ప్రాధాన్యత నివ్వాలని ఏర్పాట్లు చేయడం, ప్రభుత్వానికి బడుగు, బీద వర్గాల వారిపైన వుండే ప్రేమను వ్యక్తం చేస్తోంది. నేను కోరేది, పోయిన నెల 19వ తారీఖునాడు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొదలు పెట్టినపుడు, నా నియోజక వర్గంలోని పెదమండాడి అన్న మండల హెడ్‌క్వార్టర్స్‌కు నేను కూడా పోవడం జరిగింది. ఆ మండల్ హెడ్‌క్వార్టర్స్‌లో వుండే హరిజనులకు దాదాపు 12 సంవత్సరాల క్రితం ఆ పొలాన్ని అసైన్ చేసినపుడు, భూ సమగ్ర అభివృద్ధి పథకం క్రింద కార్యక్రమాన్ని మొదలు పెట్టినపుడు, అక్కడకు వచ్చిన లబ్దిదారులను ' ఎప్పుడైనా నీకిచ్చిన పొలంలో విత్తనాలు వేసావా ' అని అడిగితే, 'నేను విత్తనాలు వేసాను, నాకు ఎక్కువ ప్రయోజనం కలుగుతోంది'ని చెప్పిన దాఖలాలు లేవు.

ఆ ఇచ్చిన పొలాలలో రాళ్లు, రప్పలు, చెట్లు, చిన్న చిన్న పొదలు వున్నాయి. ఆ పొలాలలో తాను డబ్బు పెట్టి పొలాన్ని అభివృద్ధి చేసి, సాగు చేసే పరిస్థితులు లేవనే మాట వారు చెప్పడం జరుగుతోంది. అటువంటి పరిస్థితులలో కరువు వచ్చినపుడు ఇతర ప్రాంతాలకు వలస పోయి నేను బ్రతికేస్తానని కూడా చెప్పడం జరుగుతోంది. అందుచేత దాదాపు రాబోయే 3 సంవత్సరాలలో రు.500 కోట్లు ఖర్చు పెట్టే ప్రభుత్వం ఈ పేదలకు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తోంది, దాని వల్ల తప్పకుండా సత్ఫలితాలు వస్తాయి.

అదే విధంగా ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా మనకు 40 శాతం పొలానికి మాత్రమే సాగునీరు వుంది. మిగతా 60 శాతం కూడా ఈనాడు మనం మెట్ట వ్యవసాయం చేస్తున్నాము. ముఖ్యంగా తెలంగాణా కాని, రాయలసీమ కాని, కోస్టల్ ఆంధ్రలో కాని వుండే మెట్ట ప్రాంతాలకు ఎక్కడో ఒక చోట 4 శాతం, 5 శాతం, 10 శాతం సాగునీటి అవకాశం వుంది కాని, మిగతా 90 శాతానికి వస్తే, వర్షం మీదే ఆధారపడి మెట్ట వ్యవసాయం చేయడం జరుగుతోంది.

ఉ.11.50

ఈనాడు మెట్ట వ్యవసాయం ఒక పెద్ద జూదంగా మారిందని సవినయంగా మనవిచేస్తున్నాను. మనకు తొలకరి వర్షాలు పడినప్పుడు సంతోషంతో విత్తనాలు వేయడం పంట మధ్యలో వర్షాలు లేకపోవడం వల్ల ఎండిపోవడం, ఆ పెట్టిన పెట్టుబడి రాక ఈనాడు రైతు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంలో తమ ద్వారా నేను కోరేదేమంటే, ఈ మెట్ట వ్యవసాయంలో రైతు పెట్టుబడి పెట్టలేకపోతున్నారు. వ్యవసాయం జూదంగా మారింది కాబట్టి పెట్టుబడి పెట్టినా మళ్లీ మనకు వాపసు వస్తుందనే నమ్మకం లేదు కాబట్టి కేవలం వర్షం పడితే పంట వస్తుంది లేదంటే లేదనే పద్ధతిలో విత్తనాలు వేయడం జరుగుతోంది. దానివల్ల దిగుబడి ఏ మాత్రమూ పెంచుకోలేకపోతున్నాము. ఈనాడు ఎక్కడ నీటి సౌకర్యం ఉందో అక్కడ పొలంలోరైతులు పెట్టుబడికానీ, వ్యవసాయంకానీ పద్ధతి ప్రకారంగా చేయడంవల్ల వారు మంచి లాభాలు పొందడం జరుగుతుంది. కానీ మెట్ట వ్యవసాయంలో ఉండే రైతుకు మాత్రం ఈ వ్యవసాయంలో పెట్టుబడి పెట్టుకున్నా ఉపయోగం లేదు, వారు వ్యవసాయం చేసినా ఏమీ లాభసాటిగా లేదు. మెట్ట వ్యవసాయంలో ప్రధానంగా రెండు విషయాలు పాటించవలసినవి ఉన్నాయి. 1) భూసార సంరక్షణ 2) తేమ సంరక్షణ. ఈరెండూ కానీ మనం ఇంతవరకూ వాటర్‌షెడ్ కార్యక్రమం ద్వారా ఇందిర ప్రభ కార్యక్రమం ద్వారా మనం ఇచ్చిన పొలాల పైన ఆ పొలాలకు ఏటవాలుకు వ్యతిరేకంగా మనం వాలుకట్టలు కట్టాలి. ఈ భూసారాన్ని తేమని మనం సంరక్షించుకొనే పరిస్థితిలో ఉండమని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఈ కార్యక్రమం రు.500 కోట్లతో మొదలుపెట్టింది. ప్రధానంగా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, ఈ సాయిల్ కన్‌జర్వేషన్, మాయిశ్చర్ కన్‌జర్వేషన్ గురించికానీ ఈ పొలాల్లో వాలుకట్టలు వేసుకోవడం ప్రధానంగా గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఒకనాడు వ్యవసాయ డిపార్ట్‌మెంట్ ఈ సాయిల్ కన్‌జర్వేషన్ కార్యక్రమాలను చాలా ముమ్మరంగా చేసేది. ఈనాడు వ్యవసాయ డిపార్ట్‌మెంట్‌లో ఈ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమయిపోయింది. కేవలం వాటర్ షెడ్ కార్యక్రమాలపైన మనం ఆధారపడుతున్నాము. ఇంతవరకూ ఈ పొలం పైన ఉండే సారవంతమైన ఆ పై పొరను కాపాడుకోము. మన పంటల దిగుబడి కూడా పెంచుకోలేమనే మాట మనవిచేస్తున్నాను. కేవలం ఒక అంగుళం సారవంతమైన పొర భూమి మీద ఏర్పాటు చేయడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కానీ ఒక్కోసారి పెద్ద వర్షాలు పడినప్పుడు గత వంద సంవత్సరాల్లో ఏర్పడిన ఈ సారవంతమైన పొర ఒక్కోసారి కొట్టుకుపోయే అవకాశం ఉంది. మనం మడికట్టు ప్రాంతాల్లో ఎక్కడ ప్రాజెక్టుల క్రింద నీటి సౌకర్యం ఉందో ఆ ప్రాంతాల్లో ఈ పొలాలను చదును చేసుకోవడంవల్ల ఈ పొలాలకి గట్టు కట్టుకోవడం వల్ల ఈ పొలాల్లో ఉన్న సారవంతమైన పొర బయటకు పోకుండా ఆపుకోవడం జరుగుతుంది. రైతు ఎంత పెట్టుబడి పెట్టినా ఆ పొలంలో ఇంకిపోవడం జరుగుతుంది. మెట్ట వ్యవసాయంలో ఒండ్రు కొట్టినా, ఎరువు కొట్టినా ఒక పెద్ద వర్షం పడితే మనం ఆ పొలానికి తోలిన ఒండ్రు, ఎరువు మనం పెట్టిన సారం అంతా పొలంలో ఉండకుండా ప్రక్కన ఉన్న చెరువు, గుంటలలో పోవడం సర్వసాధారణం. కాబట్టి మెట్ట వ్యవసాయంలో ప్రధానంగా పాటించవలసినవి ఈ పొలాలకు వాలు కట్టలు వేసుకోవాలని ఈ కార్యక్రమంలో ప్రధానంగా చేసుకోవలసిన అవసరం ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. వాలు కట్టలు ఆ కాంటూర్ వరకు అనుకూలంగా చేసుకుంటే ఆ కట్టలు వేసిన తరువాత, రాళ్లు, రప్పలు పనికిరాని చోట్ల తీసివేయడం ఈ కార్యక్రమానికి అవసరం ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా మనం మూడు, నాలుగు సంవత్సరాలు ఈ పొలం మీద కష్టపడితే ఈనాడు గౌరవ మంత్రిగారు చెప్పినట్లు దానికి ఈరోజు చెరువులు ఉంటే ఒండ్రుమట్టి తోలడంకానీ, ఎరువు తోలడం మొదలైనవి చేస్తే, ఆ పొలం సారవంతమవుతుంది. అటువంటి పొలం లేని నిరుపేదకి మనం ఇచ్చిన పొలం ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంటుందని సవినయంగా మనవిచేస్తున్నాను. వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్నారు. ఆ పడ్డ కొద్ది వర్షం ఆ రైతు ఈ వాలుకట్టలు వేయడం వల్ల ఆ మధ్యలో నీటిని

నిలుపుకోవడం వల్ల భూమిలో తేమ పెంచుకోవడం వల్ల ఆ తేమ అంతా పంటకు అందే అవకాశం ఉంటుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఈనాడు తీసుకున్న ఈ కార్యక్రమం చాలా చక్కటి కార్యక్రమం ఈ కార్యక్రమం ద్వారా సాగుకు అనుకూలం లేని పొలాలు ఉన్నాయో అవి తప్పకుండా సాగులోకి రావాలనీ, ఆ బీద రైతును ఆదుకోవాలనేదే ఉద్దేశ్యము. వచ్చే నెల జనవరి 26 ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున భూమిలేని నిరుపేదలకు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయాలనే కార్యక్రమం నిర్ణయించుకుంది. విప్లవాత్మకమైన కార్యక్రమం ఇది. రేపు వీరిచ్చే లక్ష ఎకరాల భూమికి ఈ కార్యక్రమం వర్తింపచేయాలని తమద్వారా సవినయంగా విన్నవించుకుంటున్నాను. గతంలో దాదాపు 10 సంవత్సరాలు పరిపాలన చేసిన తెలుగుదేశం పార్టీ ఇటువంటి విషయాలపై ఏ మాత్రమూ దృష్టి పెట్టకుండా కేవలం తాత్కాలికమైన కార్యక్రమాలపై దృష్టి పెట్టి కేవలం ఓట్లు గురించి కార్యక్రమాలు చేయడం, ఈ రాష్ట్రానికి అన్నపూర్ణ అయిన వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఈ రోజు రైతు నడ్డి విరిచే పరిస్థితికి తీసుకువచ్చింది. ఈ పరిస్థితిలో ఈనాడు వచ్చిన ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో వ్యవసాయానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ, ప్రాజెక్టులు చేపడుతూ చాలా పెద్ద ఎత్తున వ్యవసాయానికి అండగా మేము ఉన్నామని ధైర్యం చెప్పే విషయం నిజంగా గొప్ప విషయం. మా లక్ష్యం హరితాంధ్ర ప్రదేశ్ సాధించడం. అయితే గత ప్రభుత్వం మేము స్వర్ణాంధ్రప్రదేశ్ని సాధిస్తామని అన్నారు. అయితే హరితం లేకుండా స్వర్ణం లేదు. ఎవరయినా మేము హరితాంధ్ర కాకుండా స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధిస్తామనే మాట చెబితే అది కేవలం ప్రజలను మభ్యపెట్టడమేతప్ప వేరేది కాదు. ఉదాహరణకు వరి తీసుకుంటే, వరి గింజ గట్టిపడే వరకూ వరి చేను ఆకుపచ్చగా ఉంటుంది. ఒక్కసారి గింజ గట్టి పడిన తరువాత వరి చేను రంగు స్వర్ణంగా మారుతుంది. అదే విధంగా మామిడికాయలు తీసుకుంటే, లేత దశలో మామిడికాయ ఆకుపచ్చగా ఉంటుంది. పక్వానికి వచ్చిన తరువాత బంగారు వన్నె సంతరించుకుంటుందని మనవిచేస్తున్నాను. ఈనాడు హరితం లేకుండా స్వర్ణానికి జంప్ చేస్తామంటే దాని వల్ల కాళ్లు విరగడమే తప్ప స్వర్ణం కాదు. గత ప్రభుత్వం స్వర్ణం అంతా వారి పసుపుపచ్చ జేబుల్లో, కార్యకర్తల జేబుల్లో నింపే కార్యక్రమం తప్ప వేరే కార్యక్రమం చేయలేదు. కాబట్టి ఈనాడు తీసుకున్న ఈ కార్యక్రమాల, చర్యలవల్ల తప్పకుండా ఈ ఆంధ్రప్రదేశ్ హరితాంధ్రప్రదేశ్గా అవుతుంది. దాని ద్వారా మనం స్వర్ణాంధ్రప్రదేశ్ని తప్పకుండా చేస్తామని సవినయంగా మనవిచేస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః రాష్ట్ర ప్రభుత్వం ఇందిర ప్రభ పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు ఈ చ ర్చ సంధర్భంగా మంత్రిగారు ఇప్పుడు ప్రకటన ఇచ్చారు. ఇందిర ప్రభ అనేపేరు కొత్తగా ఉండడంవల్ల కొత్త విషయాలు ఉన్నాయోమోఅని చూసాము. గత ప్రభుత్వంలో కూడా వేస్ట్ ల్యాండ్ డెవలప్మెంట్ ఫండ్, సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చేది. రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ 9,10 క్రింద వచ్చేవి. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి కొరకు బలహీనవర్గాలు లేకపోతే నిస్సారమైన భూములను అభివృద్ధి చేయడానికి చేసిన ఆలోచనలో కార్యక్రమాలు, వాటర్ షెడ్ కార్యక్రమాలు చాలా జరుగుతున్నాయి. అయితే ఇబ్బంది ఏమిటంటే, వివిధ కార్యక్రమాల క్రింద అనేక రకాల పేర్లతో కొనసాగే కార్యక్రమాలను ఈ రోజు రు.500 కోట్లతో ఒకచోట పూల్ చేసి ఇందిర ప్రభఅని పేరు పెట్టడం కొత్త విషయం. దీని గురించి ఎవరికి అభ్యంతరం లేదు.

మ. 12.00

అసలు కార్యక్రమం మాత్రం, గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇది, ఈ రాష్ట్రంలో నాలుగైదు వందల కోట్ల రూపాయలతో ప్రారంభించిన కార్యక్రమం. గత 40,50 సంవత్సరాల నుండి బడుగు,బలహీన వర్గాలకు, ప్రభుత్వం భూములను అసైన్ చేస్తూ వస్తోంది. దాదాపు అసైన్ చేయడానికి భూములు మిగిలి లేవన్న విషయం మనందరకు తెలుసు. అటువంటి భూముల్లో, బలహీన వర్గాలకు ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల, పెట్టుబడి పెట్టకపోవడం వల్ల, చదును చేసుకోకపోవడం వల్ల బలహీన వర్గాలు, దళితులు భూములను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోలేక వదిలి పెట్టడం జరిగింది. ఉన్న భూములు చదునుగా లేకపోవడం వల్ల, రాళ్లు రప్పలు ఉండడం వల్ల, వారు నిస్సహాయంగా ఉన్నారు. ఈ పథకం లక్ష్యం

సాధించేందుకు వీలుగా ఉన్నందున నేను అభినందిస్తున్నాను. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదు. మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. గ్రామీణ జనాభా రోజు రోజుకు పెరుగుతోంది. యువతకు ఉపాధి కల్పించేది వ్యవసాయ పరిశ్రమలే అని తెలియజేస్తున్నాను. వ్యవసాయాధారిత పరిశ్రమలను నెలకొల్పాలంటే, వ్యవసాన్ని బాగాఅభివృద్ధి చెందాలి. ఆస్థుల పంపకం విషయంలో, భూ సంస్కరణల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్చలు జరుపుతోంది. కానీ ఈ రోజు దళితుల చేతుల్లో, బలహీన వర్గాల చేతుల్లో సన్న, చిన్నకారు రైతుల భూముల సంఖ్య, మొత్తం భుముల సంఖ్యలో 25,30 శాతం కంటే ఎక్కువగా లేదు. 70శాతం భూములు మధ్యతరగతి, ఆ పై తరగతుల వారి చేతుల్లో ఉండడం వల్ల కొద్దో గొప్పో అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉంది. ఈ వ్యవసాయం అనే పరిశ్రమకు గిట్టుబాటు రాకపోవడం వల్ల, లాభసాటిగా లే క పోవడం వల్ల, ధరావరాలు, గిట్టుబాటు కాకపోవడం వల్ల అనేక బాధలతో ఈనాడు ఆత్మహత్యలు చేసుకొన్న వారిలో చిన్న సన్నకారు రైతులతోబాటు మధ్యతరగతి రైతులు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని మర్చేపోరాదు. వ్యవసాయానికి సమస్య కేవలం డెవలప్‌మెంట్ కాదు. దానితోబాటు, దానికి నీటి సరఫరా చేయడం, మేలు రకమైన ఆధునిక వ్యవసాయం చేయడం, డ్రై ల్యాండ్ కల్టివేషన్‌లో వచ్చిన నూతన ప్రక్రియలను ప్రవేశపెట్టడం, కొత్త కొత్త వంగడాలు పెట్టడం, లాభాలు వస్తే మార్కెట్‌లో ఎన్నో పంటలు పండించి, లాభసాటి గా అధికోత్పత్తిచేసి, అధిక లాభాలు సంపాదించే దిశగా వ్యవసాయాన్ని మార్చాలని అనుకొంటున్నాము. ఈ సందర్భంగా పెద్ద సమస్య, బడుగు బలహీన వర్గాలు, చిన్న సన్నకారు రైతులకు రక్షణ కల్పించడం, వారి భూములను అభివృద్ధి చేయడానికిగాను చేయాల్సిన ప్రయత్నం తగ్గింది. ఈ కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పుడు క్రమబద్ధీకరించి ఒక గొడుగు క్రిందకు తెచ్చిందుకు 'ఇందిరా ప్రభ' పేరు పెట్టి రూ.500 కోట్లు మూడు సంవత్సరాలు ఖర్చు పెట్టడానికి ఆలోచించే విషయాన్ని మనందరం తప్పకుండా ఆలోచించాల్సిన అవసరం ఉంది. నేడు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, ఏ స్థలంలో ఎట్లా ఖర్చు చేశారు, ఏ గట్లు కట్టారు, ఏ ఆనకట్టలు కట్టామో చూసుకొందామంటే, చూసుకోడానికి వీలు ఉన్నా అర్థం కాని పరిస్థితి ఉంది. ఇదే పరిస్థితి గత 40 సంవత్సరాలుగా ఉంది. రాజకీయాలు పెట్టకండి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని దేశాన్ని అనేక సంవత్సరాలు పరిపాలించింది. తెలుగుదేశం పార్టీ పది సంవత్సరాలు మాత్రమే పరిపాలించింది. గ్రామీణ వ్యవస్థలో గూడు కట్టిన స్వార్థం, పెత్తందారి విధానం కారణంగా ప్రభుత్వ పథకాలు ఏ విధంగా క్రింది ప్రజల చేతుల్లోకి వెళ్లడం లేదు. క్రింది ప్రజల చేతుల్లోకి వెళ్లకుండా, దాని వలన ఉద్దేశించిన లక్ష్యం సాధించబడకుండా ఆ డబ్బు వృధా అయిన పద్ధతి ఉంది. రాజీవ్ గాంధీ గారు చెప్పినట్లు, ఎన్నో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుచేస్తున్నా రూపాయికి 15 పైసలు మాత్రమే పేదవారికి అందుతొంది. అభివృద్ధి మాత్రం కావడం లేదు. ఇది మన ముందు ఉన్న సమస్య. ఈ పథకాలన్నింటిని జిల్లాలో 3,94,000 ఎకరాల విస్థీర్ణానికి 2,72,000 ల కుటుంబాలకు ప్రయోజనం జరుగుతుందని చెపుతున్నారు. ఇది సవ్యంగా జరిగితే దీని వల్ల ప్రయోజనం సాధిస్తే, ఈ కార్యక్రమాన్ని మరో 5, 10 సంవత్సరాలు పొడిగిస్తే, ఇంకా డబ్బు ఉంటే, దీన్ని విస్తరిస్తే, రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి సంపూర్ణమైన అవకాశం ఉంటుంది. దీంట్లో సందేహం లేదు. ఈ రోజు దీనిని అమలుపరిచేటప్పుడు నేను తెలుసుకొన్న మేరకు, ఇంతవరకు ఉన్న స్వయంశక్త సంఘాల వారు, వారి కమిటి యొక్క బ్యాంకు అకౌంట్‌కి డబ్బు జమ చేస్తారు. ఇది మంచి పరిణామం అని తెలియజేస్తున్నాను. ఏదో ఎం.ఆర్.ఓ. వంటి అధికారులకు ఇచ్చి ఖర్చు చేయమంటే అనుమానాలు వచ్చేవి. ఈ నాడు మహిళా సంఘాలకు బ్యాంకు అకౌంట్స్‌లో డబ్బుపెట్టి ఖర్చు చేయడం వల్ల, సూపర్‌వైజర్లు సర్వే చేసి ఇన్ని వేల రూపాయలు అయిందని సర్టిఫికెట్ ఇస్తేనే ఆ మహిళా సంఘాల అకౌంట్‌లో ఉన్న డబ్బు తీసి ఖర్చు చేస్తామని అధికారులు చెప్పారు. రేపు ఏమి జరుగుతుందో చెప్పలేము. అలాగే జరిగితే డబ్బు సద్వినియోగం చేయడానికి , దాని వల్ల ఫలితం సాధించడానికి కొద్దిగానైనా మార్పు తేవడానికి అవకాశం ఆస్కారం ఉంటుంది. అమలులో, ఆచరణలో మరింత పర్యవేక్షణ పెంచి, ప్రజా ప్రతినిధుల ప్రమేయం పెంచి, వారి ఆధ్వర్యంలో సరిగా ఖర్చు చేసే పద్ధతిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై చిన్నారెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. మన దేశ పరిస్థితులు, వ్యవసాయంలో వస్తున్న అనేకానేక మార్పులను దృష్టిలో పెట్టుకొని, పెద్దఎత్తున వ్యవసాయోత్పత్తిని పెంచి, భూముల యొక్క ఉత్పాదకత పెంచి, వెనుకబడిన వర్గాల వారు పంటలను పండించి, మార్కెట్ చేయడానికి, లాభం రావడానికి, ఎగుమతి చేయడానికి ఉపయోగ పడే పండ్లు, కూరగాయలు, పూలు వంటి అనేక వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలంటే, తిరిగి వాటిపైన ఆధారపడి వ్యవసాయ పరిశ్రమలు పెట్టుకోవాలంటే వ్యవసాయం

అత్యంత కీలకమైన పరిశ్రమ. ఇది దేశంలో భారీ పరిశ్రమ. కానీ మన దృష్టి దీనిపైకి వెళ్లడం లేదు. ఈనాటికైనా నామ మాత్ర పథకాలు కాదు. మధ్యతరగతి రైతులకు , పేద రైతులందరికి ప్రభుత్వం ఏదో సహాయం అందజేసి సన్న చిన్న కారు రైతులకు ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్ దున్నే వారు కూడా అనేక గ్రామాల్లో వందకాదు, రెండు మూడు వందల ఎకరాలు ఉన్నాయి. కానీ, పది ఎకరాలు వారికి ఉంటేనే తీసుకొంటామని అన్నారు. 1951వ సంవత్సరం నుండి పోరంబోకు, పంచరాయి, హర్దికతా భూములను ఒక్కో గ్రామంలో 500,600 ఎకరాలు పంచి ఇచ్చిన సందర్భాలను నేను చూశాను. అయితే, అనేక కారణాల వల్ల దళితుల భూములు వారి చేతులు మారడం జరిగింది. అనేక మంది దళితులు భూములను అమ్ముకోవడం జరిగింది. అనేక చోట్ల దళితులు కాని వారు కొనుక్కోవడం జరిగింది. ఈనాడు దలితుల చేతుల్లో ఎందుకూ పనికిరాని భూములు మాత్రమే ఉన్నాయి. ఇటువంటి బ్లాకులు రెండు, మూడు మాత్రమే వెళ్లాయి. ఒక ఊళ్లో గవర్నమెంట్ ల్యాండ్ 300 ఎకరాలు ఉంటే, 400 ఎకరాలు ఇదివరకు ఉంటే, ప్రభుత్వ లెఖ్ఖల్లో ఉంది కానీ ఆచరణలో స్థానికంగా దళితుల చేతుల్లో పది ఎకరాలు వరసగా ఉంటే తప్ప.... అంతకంటే తక్కువ ఒంటే తీసుకోవడం లేదు. అటువంట ప్పుడు దీనిని సవరించాల్సిన అవసరం ఉంది. పది ఎకరాల బ్లాకు, 5 ఎకరాల బ్లాకు, మూడు ఎకరాల బ్లాకు అని కాకుండా చేయాలి. విధిలేనప్పుడు, గత్యంతరం లేనప్పుడు, డబ్బు సద్వినియోగం కావాలంటే దళితులకు చెందాలంటే కొన్ని కండిషన్స్ని ప్రాక్టికల్గా కాపాడుతు, అనబంధంగా సంస్కరించాలి. అందుకని, ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి. దీనిని విస్తరింపజేయాలి. ఇంకా విలువలతోబాటు బలహీన వర్గాలకు సంబంధించిన భూములు కలసిమెలసి ఉంటే, ల్యాండ్ గట్లు కట్టే ప్పుడు వాటర్ షెడ్ ఏర్పాటు చేయడానికి ఎకరాల పరిమితి సాధ్యం కాదు.

ఒక ప్రాంతంలో వాటర్ షెడ్ చేయాలంటే, 50,60 ఎకరాలు ఉంటే ఉండ వచ్చు. అందర్ని కలిపి చేస్తే తప్ప, పది ఎకరాలు, 3 ఎకరాలపై ఖర్చు చేస్తేనే గానీ ల్యాండ్ డెవలప్మెంట్ కాదు. ల్యాండ్ డెవలప్ కావాలంటే, విస్తారమైన పరిస్థితి అవసరం. అందుకోసం ప్రాక్టికల్గా పరిశీలించాలి. మరోసారి రెవ్యూ చేసి, ఆరు నెలలైన తరువాత ఒక కమిటిని వేసి, పర్యవేక్షణ చేసి, ఆ లోపు ఎదురైన అనుభవాలను పరిగణలోకి తీసుకొని, ఈ విధానంలో అనేక సవరణలు చేసి, ఈ మంచి పథకాన్ని అమలు చేసి, విస్తరింప చేసి నిధులు కూడా అధికంగా కేటాయించాలి. ఇంతకు ముందే వెలుగు, ఇతరత్రా పథకాల ద్వారా ఉన్న డబ్బు అంతా పోగు చేస్తామని అన్నారు.

మ. 12.10

నిధులు ఇంకా ఎక్కువ కేటాయించాలి. ఇప్పుడే అన్నారు, వెలుగు పథకం గాని, ఇతరత్రా ఉన్న పథకాల కింద డబ్బంతా దీని కింద పోగుచేస్తున్నామన్నారు. మంచిదే ఐడియా. ఆ విధంగా ప్లాను ప్రకారం చేస్తే మంచిదే. కాని, అన్నీ కూడా ఇంకా ఆచరణలో వచ్చే అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, బాగా వ్యాపింపచేసి, వ్యవసాయాభివృద్ధి కొరకు సన్న కారు, చిన్న కారు రైతుల అభివృద్ధికి పాటు పడాలని చెప్పి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన స్టేట్మెంటు, చేసిన ఉపన్యాసం చూస్తే ఇదేదో కొంత మంచిగానే అనిపిస్తున్నట్లుగా ఉంది. కాని దీనిలో, క్లారిటీ అన్నది రాలేదు. రూ.500 కోట్లతో 3 లక్షల 94 వేల ఎకరాల భూమి చేస్తాము అంటే, మీరు ఇచ్చేది ఏ రకమైన భూములు? అన్నీ 50 శాతం ఎస్సిలు, 10 శాతం ఎస్టిలు, 40 శాతం అదర్స్ అంటున్నారు. ఇప్పుడున్న భూము లన్నీ ఈ రకమైన ఎసైన్డ్ ల్యాండ్స్. లేకపోతే మనం పంచిన సర్ప్లస్ ల్యాండ్స్. ఇవి ఇప్పటికే చేసే యోగ్యత లేకుండా నిరుపయోగంగా ఉండే పరిస్థితి ఉంది. దానికి కావలసిన చేసే యోగ్యమైన భూములన్నిటినీ పెద్దలు ఇంతకు ముందే కాజేశారు. వాళ్లకు వచ్చిన వన్నీ సేద్యం కాని భూములు. అందువల్ల దీనిలో క్లారిటీ వచ్చి వుంటే, మీరు ఇచ్చే ఈ రూ.500 కోట్లు ఈ వర్గాల ప్రజల కోసం ఇచ్చేది, ఏ రకమైన పెట్టుబడి పెడతారు? భూమి అభివృద్ధి చేస్తామంటున్నారు. ఎలా చేస్తారు? నీటి వసతుల కోసం బోర్లు వేస్తామంటున్నారు. బోర్లు వేస్తే ఇప్పటికే నీళ్లు రాని పరిస్థితి ఉంది. అందువల్ల దీనిలో క్లారిటీ

వుంటే బాగుండేది. మేము కోరేది, మనకు మండలాల వారీగా జిల్లాల వారీగా తీసుకుంటారా? ఈ భూముల విస్తీర్ణతను నిర్ణయిస్తే, ఆ భూములను ప్రతి మండల, గ్రామ స్థాయిలో వీళ్లు గుర్తించి, కనీసం చెట్లు పెంచుకోవడాని కైనా ప్రయోజనకారి అవుతుంది. అట్టి పట్టాలు ఇవ్వండి. సారవంతమైన భూమిలో చెట్లు పెంచాలి. చెట్లు పెంచాలంటే సారవంతమైన భూమి కావాలి. ఆ ల్యాండ్స్‌లో మామిడి, ఉసిరి, కుంకుడు వంటి చెట్లను పెంచుకోవడానికి పేదవాడికి వీలు ఉంటుంది. ఈ విధమైన ఆలోచన చేసి పేద వానికి ఏ విధంగా చేస్తే ప్రయోజనం కలుగుతుందో చూడాలి . ఏ ఏజెన్సీ ద్వారా అమలు జరుపుతారో ఆ ఏజెన్సీకి చిత్త శుద్ధి కావాలి. దానికి చిత్తశుద్ధి లేకుండా చేస్తే అవి మింగడానికి పనికి వస్తాయి. కనుక ఏ ఏజెన్సీ ద్వారా మీరు అమలు జరిపిస్తారో ఆలోచించాల్సి ఉంది. ఎందుకంటే ఇప్పటికే వాటర్ షెడ్స్‌ను మనం చూశాము. రూ. 1000 కోట్లు అసలు ఎక్కడ ఉన్నాయో, ఎక్కడా కనపడటం లేదు. ఇంకుడు గుంతలకు రూ. 300 కోట్లు పోయాయి. మరి ఇప్పుడు వాటిలోకే ఈ రూ. 500 కోట్లు పోకూడదు. అస్సెట్స్ ఉండాలి. అవి వాస్తవంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప, మరొక రకంగా ఉండ కూడదని మా అభిప్రాయం .

మంత్రి గారిని కోరేది , మీరు భూములలో ఉత్పాదకతను పెంచుతాం, చిన్న రైతులు వలసలను నిరోధిస్తామని అంటున్నారు. అది ఎలా సాధ్యం అవుతుంది? మీ ఆలోచనా విధానం ఏమిటి? మీరు ఏ విధమైన ఆలోచనా విధానంతో దానిని చేయాలనుకుంటున్నారు? ఫలానా పనులు చేయడం వల్ల చిన్న రైతులు వలసలు పోకుండా ఆగుతారు, దళితులకు, పేదలకు సంబంధించిన భూములను ఈ రకంగా చేస్తామని క్లియర్ కట్‌గా చెప్పి ఉంటే ఈ చర్చ కొంత ఉపయోగకరంగా ఉంటుందని నాకు ఉన్న అభిప్రాయం .

ఇక బీడు భూములను శాస్త్రీయంగా సాగు చేస్తాం అంటున్నారు. అంటే ఎలా చేస్తారు? శాస్త్రీయం అంటే ఏమిటి? ఈ రోజు పది ఎకరాల భూమి ఉన్న రైతు కూడా అసలు ఖర్చులు వాళ్లకు రాకపోవడంతో ఆ భూమిని వదలి కూలీలుగా మారి కూలీకు వెళ్లే పరిస్థితులున్నాయి. పేద రైతు ఆ విధంగా భూమిని వదలి బయటకు పోతున్నాడు. మీరు ఇచ్చే అర కొర ఎకరానికి సంబంధించి శాస్త్రీయమైన సాగు అంటే ఏ రకమైన సాగు? గతంలో ఎస్.సి . కమ్యూనిటీ వెల్స్ ఇచ్చారు. అవన్నీ కూడా ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్స్‌కు నోచుకోని పరిస్థితిలో ఉన్నాయి. మోటర్ ఒక దగ్గరకు పోయింది, కనెక్షన్స్ ఇంతవరకూ ఇంకా రాలేదు. మరి ఇప్పుడు మనం బోర్ వెల్స్ ఇస్తాం అంటున్నాము. ఏ విధంగా వారికి బోర్లు ఇచ్చి, వాళ్లు నీరు వాడుకునే విధంగా చేస్తాం ? దీనికి సంబంధించినటువంటి క్లారిటీ ఉంటే బాగుంటుందని మేము తెలియజేస్తున్నాను.

ఇంతకు ముందు రాజేశ్వర రావు గారు తెలియజేశారు. వారు అనుభవజ్ఞులు. భూములన్నీ పెద్దల చేతులలో ఉన్నాయి. పేదల వద్ద ఉన్న భూమి అతి తక్కువ శాతం . ఈ పేదల వద్ద ఉన్న అతి తక్కువ శాతం భూములను శాస్త్రీయంగా మీరు ఏ విధంగా సాగు చేయిస్తారు? అలా చేయించాలంటే మొట్టమొదట ఫీల్డ్ సర్వే చేయాలి. అలా కాకుండా కాగితాల మీద మనం ఎంత ఎక్సర్‌సైజ్ చేసినా దీనికి ప్రయోజనం ఉండదు. మరి ఈ రోజు దళితులయిన పేదలకు ఇచ్చిన అర కొర ఎకరాల భూమిని సేద్యం చేసుకోవడానికి పేదలకు సాధ్యం కాదు. అతను ఈ అర ఎకరం మీద బతకలేడు . ఎక్కడా పని దొరకదు. ఆ గ్రామాలను, ఆ ప్రాంతాన్ని వదలి వేసి, వెళ్లి పోయే పరిస్థితి వస్తుంది. ఇక ఆ అర ఎకరం భూమినీ ఎవరూ సాగు చేయరు. అది అలాగే సాగులేకుండా ఊరికే మిగిలి పోతున్నది. అందువల్ల మీరు ఏ రూపంగా ఫల వృక్షాలను పెంచితే ప్రయోజనం ఉంటుందో, ఆ రకంగా ప్రయత్నం చేసుకోండి. కుంకుడు చెట్టు లాంటి వాటిని పెంచడం వల్ల కొంత ప్రయోజనం వస్తుంది. మరొక విషయం ఒక ఎకరం భూమికి సమానంగా ఉంటుందని ఈ రోజు కాలిక్యులేషన్ చేసినటువంటిది. అసలు బీడును డెవలెప్ చేయడానికి మనం ఏ రకంగా నీళ్లను ఇవ్వగలుగుతాము? కాబట్టి శాస్త్రీయంగా ఏ విధంగా చేయగలుగుతామన్న దానిని గురించి, ఎన్ని కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది అన్న దాని గురించి ఆలోచన చేయాలి. మీ లెక్క ప్రకారం సుమారు 2,72,000 కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది అంటున్నారు. అది మాటలు కాదు. దాదాపుగా ఇప్పుడు మీరు చెప్పినట్లు ఇన్ని

కుటుంబాలు బాగుపడితే , వాళ్ల తలసరి ఆదాయం బాగు పడితే గణనీయమైన ఈ పారిశ్రామిక ఉత్పత్తులు వినియోగంలోకి వస్తాయి. మీరు ప్రాక్టికల్‌గా దీనిని చూడండి. ఏదో ఆదరాబాదరాగా వెళ్లి దీనిని ఏదో పద్ధతిలో చేయడం వల్ల నష్టం వస్తుంది. కాబట్టి ఫీల్డ్ సర్వే చేయండి . దాని వల్ల ప్రయోజనం ఉంటుదని నా అభిప్రాయం . మీరు చెప్పారు. దీని తుది పలుకులలో ఈప్రాజెక్టు కింద చేపట్టే భూములను పూర్తిగా అభివృద్ధి పరచడం చేస్తున్నాము. పశుగణాన్ని అభివృద్ధి చేయడంతో బాటు ఈ భూములను పూర్తిగా వైవిధ్య వ్యవసాయ పద్ధతులలో తీసుకు రావడం జరుగుతోందన్న మాటలను పదేపదే చెబుతున్నారు. ఇక్కడ మాటలు నాకు నోరు తిరుగకుండా ఉన్నాయి. ఏ రకంగా జరుగుతుంది? ప్రాక్టికల్‌గా వచ్చేప్పటికి ఇచ్చేది వీశం చేసేది జానెడు పొడుగు అన్నట్లు ఉంది. మీరు వైవిధ్య భరితంగా ఏ విధంగా చేస్తారు? ఈ ఇచ్చే డబ్బులతో ఎన్ని లక్షల కుటుంబాలు బాగు పడతాయి? అందువల్ల మీరు ప్రాక్టికల్‌గా తీసుకురండి . మీ కలలు ఖచ్చితంగా పండాలని కోరుకునే వాళ్లలో సి.పి.ఎమ్ పార్టీ అగ్రభాగాన ఉంటుంది. దానిని మీరు పూర్తిగా ఫీల్డ్ సర్వే చేయండి. ఏదో ఆదరాబాదరాగా చేస్తున్నాం అంటూ చేస్తే కొంత ప్రాక్టికల్‌గా ఇబ్బంది ఉంటుంది. ఇంతకు ముందు ఇంకుడు గుంటలు రూ. 300 కోట్ల లాగా ఈ రూ. 500 కోట్ల పోకుండా పేదలకు ఉపయోగపడే విధంగా తగిన విధంగా ఆలోచన చేసి , దీనికోసం అందరు ఫ్లోర్ లీడర్స్‌ను, ఆల్ పార్టీ లీడర్స్‌తో ఒక డిస్కషన్ పెట్టండి. దానిలో వచ్చే లోపాలు జిల్లా స్థాయిలో డిస్కషన్ పెట్టండి . రాష్ట్ర స్థాయిలో డిస్కషన్ పెట్టండి . దీనితో వచ్చే అంశాలు పరిగణనలోకి తీసుకోండి. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా , కార్యక్రమాన్ని చేయడం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు, పేద రైతులను అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ రోజున 304 కింద ఈ చర్చ జరుగుతున్నది. ఇందిరా ప్రభ పథకం మొన్న నవంబరు 19వ తేదీన ప్రారంభించాము. అయితే, ఈ పథకం కొంచెం ఆఘమేఘాల మీద హడావుడిగా ప్రారంభించబడిందని నాకు ఉన్న అభిప్రాయం. వాస్తవంగా గత ప్రభుత్వం జిల్లా కలెక్టరును ఉన్న పళంగా వేసి చేసింది. ఇప్పుడు కూడా జిల్లా కలెక్టరుకు ఆదేశాల ఇచ్చారు తప్ప మాకు ఏమీ తెలియవు. అసలు మాకు శాసన సభ సభ్యులకు ఇందిరా ప్రభకు సంబంధించిన అంశాలు ఏమిటో మాకు కొత్త విధానం ఏమిటో అర్థం కాలేదు. ఆ పథకంలో ఉన్న మంచి ఏమిటో, దీనిని ప్రజలకు ఎలా అందజేయాలో అన్నదానిలో మాకు కనీసం కాపీలు సర్క్యులర్లు అం దకుండానే అక్కడ అధికారులు వచ్చి, అయ్యా, ఇందిరా ప్రభ పథకం కింద ప్రోగ్రాము ప్రారంభించండి, అంటే మేము ఆశ్చర్యపోవలసిన పరిస్థితి ఉంది. అందువల్ల ప్రభుత్వం ఆలోచన చేయాలి. శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులను గమనంలోకి తీసుకు రావడం చేయాలి. అప్పుడు అక్కడ యంత్రాంగం పథకం అమలు పరచడానికి అవకాశం ఉంటుంది. అధికార యంత్రాంగంతో మనం మాట్లాడాలి. ఎలాంటి వైఫల్యం ఎదుర్కొంటున్నామో, ఎలాంటి అవినీతి, దుర్మార్గం ఎదుర్కొంటున్నామో వేరే చెప్పనక్కర లేదు. ఈ పథకం మంచి ఆలోచనతో కూడిన పథకమే అని మా భారత కమ్యూనిస్టు పార్టీ భావిస్తున్నది. అయితే, బంజరు భూముల సమగ్ర అభివృద్ధి ప్రయోజనకరంగా ఉండాలి అనేది నా అభిప్రాయం. గతంలో కూడా మనకు తెలుసు. వేస్టు ల్యాండుకు సంబంధించిన పంచుతున్న అనేక పథకాలు ఎన్నో వచ్చాయి. కాని అమలులో అనేక లోపాలు వచ్చాయి. ఆ లోపాలు వుంటే ప్రజలకు రావలసినది రాకుండా పథకాలు వైఫల్యం చెందుతాయి. ప్రజలకు కావలసిన మనం ఇస్తున్న సౌకర్యం అందించాలనే విషయాన్ని నేను ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. బంజరు భూములు అంటే పనికి రాని భూములు. చాలా చోట్ల బంజరు భూముల్లో రాళ్లు ఉన్నటువంటి భూములు. అంటే ఒక రకంగా అవి అక్కరకు రాని భూములు. వాటిని మనం బలహీన వర్గాలకు ఇచ్చాము.
మ.12.20

ఏదో భూమి కావాలని తీసుకున్నారు. అయితే వాటిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి. మనం ఒక ప్రాతిపదికను పెట్టుకోవాలి. వాటిని ఇప్పటికే ఎస్.సి., బి.సి. కార్పొరేషన్ ద్వారా అమలుపరుస్తున్నాము. అయితే అమలులో మనం చూస్తున్నాము మధ్య దళారీల ప్రమేయం . ఇంజనీరింగ్ ఎం .బి. రికార్డు బుక్, వాళ్లకి 5 శాతం, ఇంకొకరికి 3 శాతం, ఇట్లా 8, 10 శాతం పోతే ఆ పథకాలు దారి తప్పాయి. అసలైన లాభోక్తులకు ఆ ల్యాండ్ అందడం లేదు. మధ్య దళారీల ప్రమేయం

లేకుండా లాబోక్తులు ఒక 10 శాతం నిరాళం క్రింద పనిచేసుకుంటే కూడా సరిపోతుంది. అందువల్ల ఆ రకమైన పద్దతుల్లో ఇది అమలు చేయాలి, పథకం మంచిదే, నేను కూడా వాళ్లతో మాట్లాడడం జరిగింది. అక్కరకు రాకుండా ఉన్న భూములను కూడా పరిశీలన చేయడం జరిగింది. అయితే 20 కుంటలు, ఎకరం,2 ఎకరాలు వరకు కూడా వుండే పరిస్థితి వున్నది. ఇది అంతా ఎత్తు, పల్లాలతో కూడుకున్నటువంటి భూమి, మేము స్వయంగా చూశాము అన్ని చిన్నచిన్న రాళ్లు ఉన్నాయి, పెద్ద పెద్ద వట వృక్షాల లాగా ఉన్నాయి, వాటిని కొట్టుకోవడం అంటే కష్టమే. వాటిని తీసివేయడం అంటే కష్టమే. నిజమే తీవ్రమైన కరువు వుంది, కూలీలకు పనిలేదు. అట్లాంటి దశలో వాళ్లకి పని కల్పించవలసిన అవసరం రెండు వైపులా ఉపయోగ పడుతుంది. ఒక రకంగా ఈ పథకం చిత్తశుద్ధితో సక్రమంగా అమలుపర్చడం ద్వారా వారికి తోడ్పడేటట్టుగా కూడా ఉంటుంది. అందువల్ల దీనికి పనికి ఆహారం పథకం కొంత పనిచేసి మనం ఇవాళ 500 కోట్ల రూపాయలతో 3 సంవత్సరాలు చేసేటటువంటి పథకం . 2 లక్షల 72 వేల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే పథకం అని అన్నీ వివరాలు ఇచ్చారు. దీనిని సమగ్రంగా అమలుపర్చే పథ్ధతి ఆలోచనచేయవలసిన అవసరం వున్నది. ఏజెన్సీ అన్నారు, ఎన్.జి.ఓ.లు ద్వారా కూడా అమలు చేస్తామని అన్నారు. ఎన్.జి.ఒ.లు మన రాష్ట్రంలో ఎలా పనిచేస్తున్నారు ఇవి అన్ని పరిగణలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. ఇవాళ స్వచ్ఛంద సంస్థలు అంటే స్వచ్ఛంధగా భోజనం చేసే సంస్థలు కూడా ఉన్నాయి. అందువల్ల స్వచ్ఛంద సంస్థలకుఅప్పచెప్పకుండా లాభోక్తులలో ఐకమత్యం తీసుకొచ్చి పని చేయించే ప్రయత్నం చేస్తే మంచిగా వుంటుంది ఆ విధంగ పరిశీలన చేయమని మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే పశుగణాభివృద్ధికి పశువులను పెంచుకోడానికి లేదా మెట్ట ప్రాంతాలలో ఎత్తు పల్లాలతో కూడుకున్న భూములలో కొంత మార్పు చేసి వాళ్లకి సాంకేతిక వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సలహాలు ఇచ్చి, జీడి చెట్లు పెంచడం అట్లాంటి అనేక పద్దతులో డెవలప్‌మెంటు యాక్టివిటిస్ చేసి బంజర భూముల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం వున్నది. ఇందిరా ప్రభ అని ఇందిరాగాంధీ పేరుపెట్టినారు చాలా సంతోషం . ఇందిరాగాంధీగారు ఎలాంటి త్యాగాలు చేసినారో, ఈ ప్రభుత్వ యంత్రాంగం అలాగే ప్రజాప్రతినిధులు మనందరం కూడా కలసి దారిద్ర్యరేఖకు దిగువున వున్న అణగారిన పేద ప్రజలకుఈపథకాన్ని సక్రమంగా అమలు పర్చడం ద్వారా వారికి న్యాయం చేకూర్చవలసిన అవసరం వున్నది. ఎన్ని మంచి పథకాలు పెట్టిన కాని ఫలితం రాదు. చెప్పుకోడానికి ఉపయోగ పడుతుంది. ఆచరణలో మాత్రం శూన్యంగా చూస్తున్నాము. అయితే ఆచరణలేని పరిస్థితి వుంటే అది కరెక్టు కాదు. అందువల్ల దీనిని సక్రమంగా అమలు పర్చడానికి మరింత లోతుగాచర్చ జరిగి క్రింది స్థాయిలో చర్చ జరిపి మధ్య దళారీలు లేకుండా ఇతరుల ప్రమేయం లేకండా సమగ్రంగా అమలు జరిపే దానికి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.శశిధర్‌రెడ్డి (మెదక్): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు, ఇది పూర్తిగా రైతులకు ఆశాజనకంగా వున్నది. ఈ రాష్ట్రంలో దాదాపుగా 80 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. బంజలు భూములు బంగారం పండే అనేక సరికొత్త రైతులకు సంబంధించిన నిజమైన రైతులకు సమగ్రంగా సమతుల్యంగా ఈ యొక్క రైతు ప్రభుత్వం . గత 9 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ పాలనలో పూర్తిగ రైతులను గాలికి వదిలివేసి రైతుల సమస్యలను పూర్తి పట్టించుకోకుండా వ్యవసాయమే దండుగా అన్నటువంటి ఆ యొక్క ప్రభుత్వంలో రైతుకు పూర్తిగా ఏ మాత్రం కూడా అవకాశం లేని విధంగా ఆ ప్రభుత్వం చేసింది. ఇప్పుడు వచ్చినటువంటి ఈ రాష్ట్రం ముఖ్యమంత్రిగారు రైతు పక్షిపాతి రాజశేఖరరెడ్డిగారి చొరవతో అత్యంత ప్రాధాన్యత ఇందిరాప్రభను ప్రారంబించడం మరీ ముఖ్యంగా గరీబీ హటావో అని నినాదం ఇచ్చిన స్వర్గీయ భారతదేశ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ పేరుతోటి నవంబరు 19వ తారీఖునాడుఎస్.సి., ఎస్.టి., బి.సి. మరియు ఇతరులకు అసైన్‌మెంటు చేసిన భూములను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే దృక్పథంతో కాంప్రహెన్సీవ్ ల్యాండ్ డెవలప్‌మెంటు ప్రోగ్రామును ప్రారంభించడం పూర్తిగా సమర్ధనీయం . దానితోబాటు ఇంకా చాలా గ్రామాల్లో సర్‌ప్లస్ ల్యాండ్ కూడా ఉన్నది. దీనిని భూమిలేని నిరుపేదలు అందరికి కూడా ఈ యొక్క సర్‌ప్లస్ ల్యాండ్ అసైన్‌మెంటు చేసిన భూములన్నిటిని సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రిందకు తీసుకొచ్చి కార్యక్రమాన్ని సంపూర్ణంగా పగడ్బందిగా నడిపించాలని మేము దానిని పూర్తిగా సమర్ధిస్తూ స్వాగతిస్తున్నాను.

శ్రీ ఎల్.రాజారావు(పాడేరు): అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి., అభివృద్ధికి ల్యాండ్ డెవలప్‌మెంటు స్కీమ్ చాలా ఉపయోగ పడుతుంది. ఈ పథకం ప్రారంభించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. ల్యాండ్ డెవలప్‌మెంటు క్రింద 250 కోట్ల రూపాయలు కేటాయించారు. 14 శాతం ఉన్న ఎస్.సిలకు 250 కోట్ల రూపాయలు కేటాయించారు. జనాభాలో 7 శాతం ఉన్న ఎస్.టి.లకు 50 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. జనాభా ప్రకారం చూసినట్లయితే క్యాలిక్లేషన్ చేస్తే 250 కోట్ల రూపాయల్లో సగం నిధులు 125 కోట్ల రూపాయలు కేటాయించవలసిన అవసరం వున్నది. కాని 50 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. అందుచేత ఈ వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరుతున్నాను. ట్రైబుల్ ఏరియాలో బ్లాక్‌న్ యూనిట్‌గా తీసుకున్నారు. 10, 15, 20 ఎకరాలు బ్లాక్‌ను యూనిట్‌గా తీసుకోవడంవల్ల మిగతా ప్రాంతాల్లో ఉన్న రైతులకు నిధులు అందే అవకాశం లేదు. ట్రైబుల్ ఏరియాలో 10 ఎకరాలు కూడా ఒక చోట ఉండే అవకాశం లేదు. ఒక వేళ ల్యాండ్ ఉన్నా కూడా ఎక్కువ నిధులు కొద్దిమందికి మాత్రమే అందడానికి అవకాశం ఉంటుంది. అంతమందికి అందడానికి అవకాశం లేదు. అందుచేత యూనిట్‌గా కాకుండా దీనిని వ్యక్తిగత లబ్దిదారులకు కూడా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది. డ్రైల్యాండ్స్ కొన్ని ఉన్నాయి దానిలో మొక్కల వేయడం వేసిన తరువాత 5,6 సంవత్సరాల తరువాత గాని ఫలసాయం రావడానికి అవకాశం లేదు. అందుచేత ఇప్పుడు సాగులో ఉన్న భూములకు అక్కడ నష్టం జరుగుతుంది. కొన్ని కొన్ని సమయాల్లో భారీవర్షాలు పడతాయి, అక్కడ ఉన్న భూములు కూడా కొట్టుకుపోతున్నాయి. దానిని బాగు చేసుకొనే శక్తి రైతులకు ఉండడం లేదు. అందువల్ల అటువంటి రైతులకు ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం వున్నది. ప్రభుత్వ ప్లాన్ ప్రకారం చూసినట్లయితే నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాకారం అంద చేయడానికి అవకాశం లేదు. రైతులు కూడా ఆ భూములను మరమత్తులు చేసుకోడానికి ఈ పథకం క్రింద నిధులు కేటాయించవలసిన అవసరం వున్నది. ట్రైబల్ ఏరియాల్లో ఎక్కువ దూర ప్రాంతాలు ఉంటాయి, కాలినడకనడవ వలసి వుంటుంది. కొని మెటల్ రోడ్డు ఉన్నాప్రాంతాల్లో వాహన సదుపాయలు లేవు. అందుచేత అధికారులు పర్యవేక్షణ చేయాలంటే మండల్ లెవెల్లో ఉన్న ఎండిఒలు కాని లేదా అక్కడ స్పెషల్ ఆఫీసర్సును అపాయింట్ చేశారు. కాని వాహన సదుపాయలు లేవు. వీటిని పర్యవేక్షించాలి, చూడాలి అంటే చాలా ఇబ్బందికరం . వాళ్లకు వాహన సదుపాయం కల్పించినట్లయితే పర్యవేక్షణ చేయడంవల్ల ఈ నిధులు అన్ని సద్వినియోగం అయ్యే అవకాశం వున్నది. లేదు అంటే నిధులు, నిధులుగానే మిగిలి పోతాయని, పథకం, పథకంగానే మిగిలిపోవడానికి అవకాశం వున్నది. సూపర్‌వైజ్ చేయవలసిన అవసరం వున్నది. సూపర్‌వైజ్ చేయాలంటే వాహన సదుపాయలు ఖచ్చితంగా ఉండాలి. కాలినడకన తిరిగి వాళ్లు పని చేయడానికి అవకాశం లేదు .

మ.12.30

అందుచేత కనీసం రూ.50 కోట్లు, గిరిజన జనాభా ప్రకారం చూస్తే రూ.75 కోట్లు ట్రైబల్ ఏరియాస్‌కు కేటాయించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, సంతోషం. అందరు శాసనసభ్యులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. కొంతమంది సభ్యులు ఈ కార్యక్రమాన్ని హడావుడిగా ప్రారంభిస్తున్నారనే భావన ఎక్స్‌ప్రెస్ చేశారు. ఇది మామూలు కార్యక్రమం కాదు. ఇండిపెండెన్స్ వచ్చిన నాటినుండి కనీసం రూ.50 కోట్లు పంపిణీ చేయటం జరిగింది. పంపిణీ అయితే చేస్తూనే వచ్చాముగాని అభివృద్ధికి కావలసినంత అవకాశంగాని, ట్రస్ట్‌గాని ఇవ్వటం జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డిగారు ప్రత్యేకమైన దృష్టి సారించి బలహీనవర్గాలకు భూములు ఇవ్వటం జరిగినప్పటికీ వారు ఎటువంటి పనిలేకుండా, లైవ్‌లీహుడ్ లేకుండా ఉండిపోతున్నారని, కేవలం భూములు ఇచ్చినంతమాత్రాన సరిపోదు, వాటిని అభివృద్ధిచేయవలసిన అవసరం ఉందనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది.

ఇందిరప్రభ అని పేరు పెట్టటంలో కూడా ఒక ఆంతర్యం ఉన్నది. ఇందిరాగాంధీ చరిత్రను దృష్టిలో ఉంచుకుని, ఆమె తెచ్చిన ల్యాండ్ రిఫామ్స్‌ను, మిగులు భూమి పంపిణీ విషయంలోగాని, బడుగు మరియు బలహీనవర్గాలవారి అభ్యున్నతి కొరకు వారు తీసుకున్న నిర్ణయాలు యావత్ భారతదేశం గర్వించదగిన నిర్ణయాలు కాబట్టి వారి పేరున ఈ కార్యక్రమాన్ని చేపట్టి అంచలంచెలుగా సమగ్ర భూమి అభివృద్ధి చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం తీసుకోవటం జరిగింది. బ్లాక్స్‌చేస్తే బాగుండదు, ఇండివిడ్యువల్‌గా తీసుకోమని చెప్పారు. వర్షాభావం దృష్ట్యా ఈనాడు సాగులో ఉన్న భూములనే మనం సాగుచేసుకోలేని పరిస్థితిలో ఉన్నాము. నీటి ఎద్దడి, వర్షాభావం ఉన్న ఈ పరిస్థితుల్లో 5, 10 లేక 15 ఎకరాలను పెద్దపెద్ద బ్లాక్స్‌గా తీసుకున్నట్లయితే సమగ్రంగా అభివృద్ధిచేయటానికి అవకాశం ఉంటుంది. లోకల్ కండిషన్స్‌నుబట్టి, ల్యాండ్స్‌యొక్క పరిస్థితులనుబట్టి టెక్నికల్ పీపుల్ సహకారంతో, వారియొక్క ఇన్‌వాల్వ్‌మెంట్‌తో దీనిపైన ఫోకస్ చేయటం జరుగుతోంది. దీంట్లో ప్రధానంగా వారికి పని కల్పించటంతోపాటు వారి భూములను అభివృద్ధిచేయాలని నిర్ణయించాము. 90% గ్రాంట్‌గా ఇస్తూ ఈనాడు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకోవటం మామూలు విషయం కాదు. ఋణాలు తీసుకువచ్చి సమగ్ర భూమి అభివృద్ధికోసం ఈ కార్యక్రమాలు చేపట్టటంలో చాలా ధైర్యసాహసాలు కావాలి. అటువంటి ధైర్యసాహసాలతో తీసుకున్న నిర్ణయం ఇది.
దీనిద్వారా రెండు ప్రధానమైన చర్యలు తీసుకోబోతున్నాము. ఒకవైపు వారికి పని కల్పించటమేకాకుండా వారి భూమినే డెవలప్‌చేయటం జరుగుతుంది. చాలామందికి కొన్ని అనుమానాలు వచ్చాయి. అందులో కొన్ని వాస్తవాలు ఉన్నాయి. 50 లక్షల ఎకరాల భూమిని పంపిణీచేస్తే చాలావరకు భూమి వారి కంట్రోల్‌లో లేదని అన్నారు. ఎస్సైనీస్ పొసెషన్‌లో ఉన్న భూములను గుర్తించటం జరుగుతుంది. దాంట్లో ఎటువంటి లిటిగేషన్ ఉన్నా, వేరే వారి కబ్జా ఉన్నా లేదా దానిని వారు అమ్ముకున్నారనే విషయం మా దృష్టికి వచ్చినా చర్యలు తీసుకుంటాము. అటువంటి భూములను రూల్స్ ప్రకారం ఆవిధంగాచేయటానికి వీలులేదు. కలెక్టర్‌గారికి కూడా ఆదేశాలు ఇవ్వటం జరిగింది. అక్కడ ఉన్న శాసనసభ్యులతోపాటు పంచాయితీ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించిన వారిని కూడా ఇన్‌వాల్వ్ చేయాలని, వారిని ఐడెంటిఫై చేయాలని, వారిని కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలని చెప్పటం జరిగింది.

ఈనాడు ప్రతి ల్యాండ్‌ను, ప్రతి బ్లాక్‌ను సర్వేచేసి ల్యాండ్‌ను ఏ రకంగా అభివృద్ధిచేయాలో, ఏ రకమైన ట్రీట్‌మెంట్ ఇవ్వాలో, ఎటువంటి పంటలు పండించగలమో, పంటలు పండే అవకాశం లేకపోతే ఆ భూమిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో తెలియచేస్తూ ఒక జి.ఓ.ను ఇచ్చాము. ఆ జి.ఓ.ను పరిశీలిస్తే descriptive activities అన్నీ 2.4 (1) నుండి 12 పాయింట్స్ ఉన్నాయి. Land declaration, soil and moisture conservation works, creation of irrigation potential, micro irrigation, horti-culture, bio-diesel plantation, productivity enhancement, animal husbandry, marketing infrastructure, vermi compost, palm forestry, dry land agriculture, nursary raising, skill development, animal husbandry and fodder development మొదలైనవి ఉన్నాయి. ఈవిధంగా ల్యాండ్‌ను పరిశీలించి టెక్నికల్‌గా అక్కడ ఏ యాక్టివిటీ చేస్తే బాగుంటుందో ఆ యాక్టివిటీ అక్కడ చేపట్టాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఇది క్రొత్తగా లేదని అన్నారు. ఇదివరకు వివిధ డిపార్ట్‌మెంట్స్‌ద్వారా ల్యాండ్స్ డెవలప్‌చేసిన మాట వాస్తవం. ఆ డెవలప్‌మెంట్ కూడా నామమాత్రంగా ఉండేది, ఎటెన్షన్ ఉండేది కాదు.

ఈనాడు ఉన్న పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన దృష్టి సారించి సుమారు 10 రెవ్యూ మీటింగ్స్ జరిపి రూ.500 కోట్లు డబ్బు కేటాయించటమేకాకుండా వివిధ డిపార్ట్‌మెంట్స్‌ద్వారా, అనగా ఎస్.సి. కార్పొరేషన్, ఐ.టి.డి.ఎ., వెలుగు మొదలగు వేర్వేరు శాఖలను కూడా ఇందులో ఇన్‌వాల్వ్‌చేయటమేకాకుండా ప్రతిష్ట కలిగిన ఎన్.జి.ఓ.లు ఎవరైతే on-farm and off-farm activitiesలో నిమగ్నమై ఉన్నారో వారిని కూడా ఇన్‌వాల్వ్‌చేసి, విలేజ్ ఆర్గనైజేషన్స్, కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్‌ను కూడా ఇన్‌వాల్వ్‌చేసి వాటిద్వారా గ్రామస్థాయిలో మానిటర్ చేయటం జరుగుతుంది. ఇందులో ఒక్క రూపాయైనా వృథాగా పోవటం గవర్నమెంట్‌కు ఇష్టంలేదు. ఇదివరకు వాటర్ కన్జర్వేషన్ పేరు మీద వేల కోట్ల రూపాయలు ఏరకంగా ఎటువంటి రిజల్ట్స్‌రాకుండా పోయాయో మనందరం చూశాము. ఈసారి ఆవిధంగా జరగకుండా ఉండటానికి, అణాకాణి అయినా దుర్వినియోగంకాకుండా

నిధులన్నీ సద్వినియోగం చేయాలనే భావనతో, అధికార అనధికారులతో అన్ని యాస్పెక్ట్స్ కన్సిడరేషన్‌లోకి తీసుకుని ప్రాపర్‌గా సర్వేచేసి రీసెర్చ్ చేసిన తరువాత ఈ అభివృద్ధి కార్యక్రమం తీసుకోవటం జరిగింది. ఎస్.సి.లకు దీంట్లో 50% ఇవ్వటమేకాకుండా ఎస్.టి.లకు మినిమమ్ 10% ఇవ్వాలని, వారి పాప్యులేషన్ ఏరకంగా ఉంటే ఆరకంగా, చాలా లిబరల్‌గా దానిని ఇన్‌క్రీజ్ చేసే అవకాశం కూడా కల్పించటం జరిగింది. కేవలం 10% అన్న మాట కానే కాదు. రాజారావుగారు మాట్లాడుతూ creation of travelling facilities for the officers అని చెప్పారు. ఆ కార్యక్రమం చేపట్టినప్పుడు సూపర్‌విజన్‌కు వారికి కావలసిన ఫెసిలిటీస్ అన్నీ తప్పకుండా ఇవ్వాలనే మాట చెప్పారు. నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ ఒక క్లారిటి ఉండాలని అన్నారు. మీరు జి.ఓ. మొత్తం చూడండి. దీంట్లో ఇంకా క్లారిటి తీసుకురావాలన్నప్పుడు మీరు ఎటువంటి సూచనలు ఇస్తారో చూసి ఆ ప్రకారం చేద్దాము. బేసికల్‌గా ఈనాడు ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ కమిట్‌మెంట్, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన దృష్టి సారించి ఒక స్పెషల్ ఇంట్రెస్ట్‌తో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టటం, బడుగు మరియు బలహీనవర్గాలవారికి, రైతుకూలీలకు లైవ్‌లీహుడ్ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం తీసుకోవటం జరిగింది. ఈ విషయంలో ఏ రకమైన మంచి సూచనలు వచ్చినప్పటికీ తప్పకుండా స్వీకరిస్తాము. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ information should be given to MLAs and Panchayat members అని అన్నారు. కలెక్టర్స్‌కు ఆల్‌రెడి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ప్రజాప్రతినిధులకు తప్పకుండా ఇందులో ప్రమేయం ఉంటుంది. ప్రజాప్రతినిధులు నిజమైన జడ్జెస్ కాబట్టి వారి ప్రమేయం ఉండేవిధంగా తప్పకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. దీనిని కంటిన్యువస్ ప్రాసెస్‌గా మూడు సంవత్సరాలవరకు సుమారు 4 లక్షల ఎకరాలు టార్గెట్ చేసుకుని ముందుకుపోతున్నాము.

అందరియొక్క సహకారంవల్లనే సరైన రిజల్ట్స్ వసాయనే విశ్వాసం మాకు ఉన్నది. ఇంకో రకమైన యాక్టివిటీస్‌కు ఎక్కడా అవకాశం లేకుండా, అవకతవకలకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ వ్యూహంతో దీనిని సూపర్‌వైజ్ చేయటం జరుగుతుంది. దీని ఇంప్లిమెంటేషన్‌కొరకు అన్ని రకాల సహకారం మీ అందరినుండి కావాలి. ఎల్లవేళలా నేను ఎవైలబుల్‌గా ఉంటాను. మీవద్ద ఎటువంటి సూచనలు ఉన్నా ప్రభుత్వానికి తెలియచేయండి. 16 జిల్లాల్లో ఇది ప్రైమరీ స్టేజ్‌లోనే ఉన్నది. ప్రాక్టికల్ ఇంప్లిమెంటేషన్ ఇప్పుడిప్పుడే మొదలవుతుంది. ఇప్పుడు కేవలం ఐడెంటిఫై చేయటం, సర్వే చేయటం, భూములు ఏరకంగా ఉపయోగపడతాయనేది గుర్తించటం జరుగుతోంది. కాబట్టి మీరందరూ ఇందిరాప్రభ కార్యక్రమానికి పెద్ద ఊపు తీసుకురావాలి. ఎసైన్డ్ భూములేకాకుండా పేద, బలహీనవర్గాలవారియొక్క సొంత భూములు అయినప్పటికీ వాటిని కూడా తీసుకుని డెవలప్‌చేయటానికి అవకాశం ఉన్నదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అభినందించినందుకుగాను అన్ని పార్టీలవారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అందచేస్తున్నాను. ఇంప్లిమెంటేషన్‌లో కూడా ఇదే రకమైన సహకారాన్ని అందించాలని, తప్పకుండా మీ సూచనలను తీసుకుని ప్రభుత్వం ముందుకువెళుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఈ భూమిని పంపిణీచేయాలని, పేదలకు పంచాలని ఎప్పటినుండో కమ్యూనిస్ట్‌పార్టీ పోరాటం చేస్తున్నది మీకు తెలిసిన విషయమే. పాతదానికే క్రొత్తపేరు పెట్టారు. ఇందిరాగాంధీగారి పేరు పెట్టారు. మాకు అభ్యంతరం లేదు, అభినందిస్తున్నాము. గతంలో వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు భూమి పంచుతామని చెప్పి కొంతమేరకు పంచారు. పాత దానికి క్రొత్త పేరు పెట్టినప్పటికీ ఇది చాలా మంచి స్కీమ్. గత ప్రభుత్వం చిత్తశుద్ధితో దీనిని అమలుచేయకపోవటంవల్ల కొన్ని అట్లాగే ఉండిపోయాయి. ఇందిరాగాంధీ పేరు పెట్టారు కాబట్టి ఆ పేరు నిలబెట్టటానికి ప్రభుత్వం కృషిచేయాలని, చేస్తుందని భావిస్తున్నాను. ఏజన్సీ ప్రాంతాలలో భూమి ఉంది. చాలా ఎక్కువ భూమి ఉంది, తక్కువ వ్యవసాయం చేస్తున్నారు. 25, 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నారు. అటవీశాఖామంత్రిగారు మా ప్రాంతానికి వచ్చి చూశారు. ఆ ప్రాంతంలో భూములకు పట్టాలు ఇవ్వలేదు. ఆ భూములకు పట్టాలు ఇచ్చి ఇందులో ఇన్‌క్లూడ్ చేస్తారా? ఒక బ్లాక్‌లో 20, 30 ఎకరాలు ఉన్నట్లయితేనే దీనిని ఇంప్లిమెంట్ చేస్తున్నారు. అనివార్య కారణాలవల్ల 1, 2 ఎకరాలు ఉన్న రైతులు వ్యవసాయం చేయలేక వదిలివేశారు. అక్కడక్కడ 1, 2 ఎకరాలు ఉన్నవారు వ్యవసాయం వదిలేశారు. వారిని కూడా ఇందులో ఇన్‌క్లూడ్‌చేస్తారా? ఇండివిడ్యువల్‌గా

చేసుకునేవారికి కూడా ఇస్తారా, లేదా అనేది చెప్పాలి. దళితులకు భూమి పట్టాలు ఇచ్చారు, భూమి ఎక్కడో చూపించలేదు. రెవెన్యూ మంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు వారి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లగా ప్రాబ్లమ్స్ అన్నీ సాల్వ్‌చేసి భూములు అప్పచెబుతామన్నారు. ఈ విషయం డి.డి.ఆర్.సి., జిల్లాపరిషత్ మీటింగ్స్‌లో పెట్టాము. కాని ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు. అటువంటి భూములను ఇమ్మీడియెట్‌గా తీసి ఎస్.సి.లకు అప్పచెప్పి ఆ భూములలో కూడా ఈ స్కీమ్ ఇంప్లిమెంట్ చేస్తారా? భూస్వాముల చేతిలో భూమి ఎక్కువగా ఉన్నది. భూమి పంచి ఇస్తామని అంటున్నారు. భూస్వాములవద్ద గవర్నమెంట్ భూమి ఉంది. వారివద్దనుండి ఆ భూమిని తీసి పేదలకు, ఎస్.సి, ఎస్.టి., ఇ.బి.సి.కు ఇస్తారా? దుక్కి దున్నుకోవటానికి ఎద్దులులేక చాలామంది వ్యవసాయం మానేస్తున్నారు. రూ.20,000 నుండి రూ.25,000 పెడితే తప్ప దుక్కి రావటంలేదు. అలాంటివారికి ఎద్దులు కొని ఇచ్చి వారు కూడా వ్యవసాయం చేసుకోవటానికి సహకారం అందిస్తారా? ఈ విషయాలను స్పష్టంగా చెప్పాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.40

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, ఇది కొత్త స్కీం ఏమీ కాదు. పాతదే. కాకపోతే కొత్త సీసాలోపాత సారా లాగా కొత్త పేరు పెట్టారు. ఇక మంత్రి డి. శ్రీనివాస్ గారి మీద నాకు నమ్మకం వుంది. ఆయన ఏది చేసినా చాలా సిన్సియర్‌గా చేస్తారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమారు 50 లక్షల ఎకరాల భూమి పేదవారికి ఇవ్వడం జరిగిందన్నారు. అది వాస్తవం. అయితే నాకు తెలిసినంతవరకు ఆ 50 లక్షల ఎకరాల భూముల్లో దాదాపు 60, 70 శాతం వరకు ఆ భూముల్లో వేరే వాళ్లు సాగు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చినభూముల విషయంలో సర్వే చేయిస్తే ఈ వాస్తవాలు బయటికి వస్తాయి. కాబట్టి ప్రభుత్వం ఈ సర్వే చేయించాలని కోరుతున్నాను. ఈ పథకాన్ని నిజమైన లబ్దిదారులచేతుల్లోనే భూమి వుండేలాసక్రమమైన చర్యలు తీసుకున్నప్పుడే ఈ పథకం విజయవంతమవుతుంది. ఇంకొక విషయం ఈ పథకాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేయాలని పై నుంచి ఆదేశాలు వచ్చాయని అధికారులు వచ్చి చెప్పేవరకు శాసనసభ్యుడినైన నాకే దీని గురించి తెలియదు. కాబట్టి ఇలాంటి విషయాల గురించి శాసనసభ్యులకు కాని, మండల ప్రెసిడెంట్, జడ్ పి టి సి మరియు స్థానిక సర్పంచ్ వంటి ప్రజా ప్రతినిధులను కూడా ఇన్‌వాల్వ్ చేసినట్లయితే ఇలాంటి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగడానికి అవకాశముంటుంది. కాబట్టి దయచేసి ఈ విషయాన్ని మంత్రి గారు దృష్టిలో వుంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విధంగా రాబోయే జనవరి 26వ తేదీన లక్ష ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది.కాబట్టి దాన్ని కూడా ఈ ఇందిరా ప్రభ పథకం పరిధిలోకి తీసుకువస్తారా? అదేవిధంగా ఈ రోజున సన్న, చిన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్స్ పెట్టుకున్నారు.ఎన్నో సంవత్సరాలు గడచినా ఇంతవరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఇప్పుడు ఇందిరా ప్రభ పేరు మీదపేదలకు ఇవ్వబోయే భూములతో పాటు ఇంతకుముందు దరఖాస్తులు ఇచ్చిన వారికి కూడా కన్సిడర్ చేస్తారా?

శ్రీమతి పి. అరుణ(గజపతి నగరం)ః అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ ఇందిరా ప్రభ గురించిపెద్దలు ఇందాకనే చెప్పినట్లు కొత్త స్కీం ఏమీ కాదు. గతంలో వున్నదే. కాకపోతే ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చింది కాబట్టి పేరు మార్చారు. ముఖ్యంగా మా జిల్లాలో ఇనాం ల్యాండ్స్ ఎక్కువగా వున్నాయి. మెంట్యాడ మండలంలో కూనేరు, ఉన్నంగి మండలాలలో ట్రైబల్స్ అధిక సంఖ్యలో వున్నారు. కాని వారికిచ్చిన భూములన్నీభూస్వాముల ఆకుపేషన్‌లోనే వున్నాయి. అందువల్లఆ భూస్వాములతో పోరాడి 80, 90 ఎకరాల వరకు తిరిగిగిరిజనులకు ఇప్పించడం జరిగింది. కాని ఇప్పుడు పేదలకు భూములు ఇప్పించడంలో అలాంటి వారిని ఐడెంటిఫై చేయడం లేదు. కాబట్టి ఈ పథకాన్ని అమలు చేయడంలో సన్న కారు, చిన్నకారు మరియు బలహీన వర్గాలకు చెందిన రైతులకు జెన్యూన్ పర్సన్స్‌ను ఐడెంటిఫై చేసి వారికి దక్కేలా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఇక్కడ చెబుతున్న మాటలు ఆచరణలో

కనపడడం లేదు. జెన్యూన్ వారికి ఇవ్వకుండా ఎవరో పెద్దలు చెప్పిన వారికి మాత్రమే దక్కుతున్నాయి. అలా కాకుండా జెన్యూన్ పర్సన్స్‌కు ఇచ్చేవిధంగా లోకల్ ఎమ్ ఎల్ ఎ లు ఇచ్చిన రెప్రజెంటేషన్స్ కూడా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. గతంలో ఇచ్చిన ఇనాం ల్యాండ్స్ 40, 50 సంవత్సరాలైనా ఇప్పటివరకు లబ్దిదారుల చేతికి దక్కలేదు కాబట్టి అలాంటి వారిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఈప్రభుత్వం పేదలకు భూములను పంపిణీ చేస్తామంటున్నది చాలా సంతోషం. గత ప్రభుత్వ పాలకులు భూ పంపిణీ విషయాన్ని మరచిపోవడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం చేస్తామంటున్నది. గిరిజన ప్రాంతాలలో భూమి అభివృద్ధి కోసం వంద శాతం తీసుకుంటారా? దీనిని నిర్దిష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే మా ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, భద్రాచలం నియోజకవర్గాలలోని29 మండలాలుంటే టోటల్‌గా ట్రైబల్ ఏరియానే కాబట్టి ఆ గిరిజన ప్రాంతాలలో మొత్తం భూమిని అభివృద్ధి చేస్తారా?
మ12.50

అలాగే బ్లాక్స్ అంటున్నారు, గత ప్రభుత్వంలో ఓల్డ్ సమితులుండేవి, ఆ బ్లాక్సా లేకపోతే ల్యాండ్ డెవలప్‌మెంటుకు సంబంధించిన బ్లాక్సా? స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా ఎన్‌జిఓ లంటున్నారు. ఎన్‌జిఓలకు ఇచ్చే దాంట్లో పారదర్శకత ఉండేలా చూడాలి. ఎందుకంటే ఈ ఎన్‌జిఓ లు కొత్తకొత్తవి చాలా పుట్టుకొస్తున్నాయి. వాస్తవంగా గిరిజనులకు, బడుగు బలహీన వర్గాలకు ఉపయోగకరంగా వుండే ఎన్‌జిఓలను మీరు ధృవీకరించి పెట్టాలి. అలాగే మిగులు భూములు లక్షల ఎకరాలున్నాయి. గిరిజన ప్రాంతాలలో చట్టాలకే తూట్లు పొడిచే పరిస్థితి వుంది. కోర్టుల్లో లిటిగేషన్లున్నాయి . అడ్వకేట్స్ పని చేయడం లేదు, ఎందుకంటే డబ్బున్న వారికే వారు ఎక్కువ శాతం పని చేస్తున్నారు. గిరిజన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. అటువంటి ఎల్‌టిఆర్ కేసులను ఇందులో చేరుస్తారా? జిల్లా కలెక్టర్లను డబ్ల్యుఎంఏ ల ఛైర్మన్లుగా పెట్టారు. ఆ కమిటీలో ఎంఎల్ఏ లను కూడా సభ్యులుగా వేస్తారా, లేదా? స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను. మిగులు భూములు, కోర్టు పెండింగులు ఈవిధంగా చాలా విషయాలున్నాయి. ట్రైబల్ ఏరియాలో వున్న భూములలో పూర్తిగా చెట్లు, పుట్టలు పెరిగాయి. తాతలు, తండ్రులు నుంచి వస్తున్న ఆ భూమికి సంబంధించి మా గిరిజనులకు పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఆ భూములకు సంబంధించి గిరిజనులకు పట్టాలు ఇచ్చి అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం ఏ మేరకు కృషి చేస్తుందో స్పష్టంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట): అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరి మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ గారి పుట్టిన రోజు సందర్భంగా 'ఇందిర ప్రభ' పథకాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషకరం . దీని ద్వారా ల్యాండ్ సీలింగ్ క్రింద లబ్ధి పొంది ప్రతి ఒక్కరూ లాభపడే అవకాశం వుంది. కాకాపోతే ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఒక చిన్న సబ్‌మిషన్ చేయదలుచుకున్నాను. గత ప్రభుత్వం ఎస్‌సి ల్యాండ్ పర్చేజింగ్ స్కీము క్రింద కొన్ని వేల ఎకరాలకు ప్రపోజల్స్ పెట్టి, వాళ్లు అధికారంలో వున్నారు కాబట్టి కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లకే పట్టాలు ఇచ్చి మిగతా వారి విషయం పెండింగులో పెట్టడం జరిగింది. దాంట్లో కొంతమందికి రిజిస్ట్రేషన్ అయిన వాళ్లున్నారు, ఇంకా కొంతమంది పేమెంట్స్ కాని వాళ్లున్నారు. కొంతమందికి అసలు రిజిస్ట్రేషన్ చేయకుండానే భూమిని ఆక్యుపై చేసుకున్న వాళ్లు కూడా వున్నారు. ఈ రకంగా చాలామంది లబ్ధిదారులు, అమ్మిన వారు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆ ల్యాండ్ పర్చేజింగ్ స్కీముకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లన్నింటినీ ప్రభుత్వం ఒకసారి వెరిఫై చేయించి, వాళ్లందరికీ పట్టా సర్టిఫికేట్స్ అందేలా సహకరించి, వాళ్లకు పేమెంటు క్లియర్ చేసి, ఆ ల్యాండ్ పర్చేజ్ స్కీము క్రింద ఇచ్చే భూములను కూడా ఈ ఇందిర ప్రభ పరిధిలోకి తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలలో వాళ్లను ఇన్వాల్వ్ చేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి సబ్‌మిషన్ చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాసులు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. ట్రైబల్ ఏరియాస్‌లో మినిమమ్ పదిశాతం అని పెట్టాం గాని పాప్యులేషన్ బట్టి ఎంతవరకైనా రెయిజ్ కావచ్చు . అక్కడ ఫ్లెక్సిబిలిటీ చాలా లిబరల్‌గా ఇవ్వడం జరిగింది. Individually assigned lands ఒకటి, రెండు, మూడు ఎకరాలను కూడా తీసుకోవాలనే మాట చెప్పారు. ఫస్ట్ ఫేజులో ఈనాడున్న వర్షాభావం గాని, ఇరిగేషన్ ఇబ్బందులు గాని వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని, బ్లాక్స్‌గా ఏర్పాటు చేసుకుని ఒక బోరుతో పది ఎకరాలు పండించే అవకాశం వుండే విధంగా, లేదా వివిధ టెక్నికల్ అడ్వాంటేజెస్ కోసం ఈ రకంగా చేయడం జరిగింది.

రాజయ్యగారు బ్లాక్స్ గురించి అడిగారు, పాత బ్లాక్స్‌తో సంబంధం లేదు. Identified land blocks ఇవి. అదే విధంగా పట్టాలు ఇచ్చిన తర్వాత కొంతమంది అమ్ముకున్నారు, పెత్తందార్ల కంట్రోల్‌లో వున్నాయని చెప్పారు. రూరల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము క్రింద ఐడెంటిఫై చేసిన ల్యాండ్, కేవలం ఒర్జినల్ అసైనీస్ కంట్రోల్‌లో వున్న ల్యాండ్స్ వరకే ఐడెంటిఫై చేయడం జరిగింది. కాంట్రోవర్సీలో వుండే ల్యాండ్స్ విషయం రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్లు కంప్లెయింట్స్, ఇన్ఫర్మేషన్‌ను బట్టి వాళ్లు తీసుకునే చర్యలు వాళ్లు తీసుకుంటారు.

వచ్చే సంవత్సరం జనవరి 26 న రిపబ్లిక్ డే నాడు ముఖ్యమంత్రిగారు ఏదైతే లక్ష ఎకరాలను పంపిణీ చేస్తామని చెప్పారో ఆ ల్యాండును కూడా ఇందిర ప్రభ స్కీము లోకి తీసుకుంటారా అని సభ్యులు కిషన్‌రెడ్డిగారు అడిగారు. అధ్యక్షా, మూడు సంవత్సరాల కోసం ఒక సమగ్ర పథకాన్ని రూపొందించడం జరిగింది. బేసిక్‌గా సాధ్యమైనంత వరకు ల్యాండ్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది కాబట్టి దాన్ని కూడా భవిష్యత్తులో తీసుకునే అవకాశం వుంది. ఎలక్ట్రిసిటీ గురించి అడిగారు. ఈ బ్లాక్స్ ఏవైతే వున్నాయో వాటిని డెవలప్ చేసిన తర్వాత ఎస్.సి., ఎస్.టి., బలహీన వర్గాలకు సంబంధించిన ఈ కనెక్షన్స్‌లో తప్పకుండా ప్రయారిటీ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పెత్తందార్ల కంట్రోల్‌లో గాని, కబ్జాదార్ల కంట్రోల్‌లో వున్న ల్యాండ్‌ను ఐడెంటిఫై చేసే సమస్యే లేదు. కేవలం జన్యుయిన్‌గా వుండే ల్యాండ్‌నే ఐడెంటిఫై చేయడం జరుగుతుంది.

ఎన్‌జీఓ ల గురించి మాట్లాడారు. వారికి అప్పజెప్పేదేమీ లేదు. ఇటువంటి కార్యక్రమాలలో ప్రావీణ్యం వున్న వారి సహాయసహకారాలను మేము ఉపయోగించుకుంటామే తప్ప ఇంప్లిమెంటేషన్ అన్నది కేవలం ప్రజల ఆధ్వర్యంలోనే జరుగుతుంది. సంబంధిత బెనిఫీషియరీస్ ద్వారానే జరుగుతుంది. దానికి సంబంధించి మానీటరింగ్ కమిటీలు కూడా వుంటాయనే విషయాన్ని కూడా ఇంతకు ముందు వివరంగా చెప్పడం జరిగింది. జిల్లా స్థాయిలో డిఆర్‌సి వుంది, డిఆర్‌డిఏ గవర్నింగ్ బాడీ వుంది. దీంట్లో భాగంగా డ్వాక్రా వస్తుంది. అందులో ఆల్‌రెడీ ఎంఎల్ఏ లు సభ్యులుగా వున్నారు. కాబట్టి ఇందులో ఏమీ ఇబ్బంది వుండదు. You will be involved at all levels. కోర్టు కేసులలో పెండింగులో వున్న భూముల గురించి చెప్పారు. అది నా పరిధిలో వున్న అంశం కాదు. దానిపై రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్లు చర్యలు తీసుకోవాల్సి వుంటుంది. అదేవిధంగా సోదరీమణి సురేఖ గారు మాట్లాడుతూ, ల్యాండ్ పర్చేజింగ్ స్కీముకు సంబంధించిన పెండింగ్ ఫైల్స్‌ను ఓపెన్ చేయిస్తారా? అని అడిగారు. ఇక్కడే హౌస్‌లో వున్న ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా అది వచ్చింది కాబట్టి దానిపై వారు నిర్ణయం తీసుకుంటారు. అధ్యక్షా, ఒక విధంగా ఆనందంగా వుంది, వారంతా అభినందించారు, అంతవరకు చాలా సంతోషం . కాని పాత సీసాలో కొత్త సారా, ఇది పాత కార్యక్రమమే అని అనడం బాగోలేదు. ఏనాడైనా, ఏ ప్రభుత్వమైనా ఈవిధంగా చేసిందా? ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టి, రూ. 500 కోట్లు వెచ్చించి, ఇతర డిపార్టుమెంట్లతో కోఆర్డినేట్ చేసి, అవైలబుల్‌గా వున్న బియ్యాన్ని దీనికి టైఅప్ చేసి, ఐడెంటిఫై చేసిన లక్షలాది ఎకరాల ల్యాండును అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వం ఏదైనా వుందా? అని అడుగుతున్నాను. ఈ ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగార్కి రావడానికి కారణం తెలుగుదేశం పార్టీయే. I should complement the Telugu Desam Party. వాళ్లు చేసిన వ్యవహారం వల్ల మా ముఖ్యమంత్రిగార్కి ఈ ఆలోచన వచ్చింది. వేలాది కోట్లు వెచ్చించి water conservation, watersheds అని, అవనీ ఇవనీ చేశారు. కాని final గా result nil. ఈరోజు హౌస్ కమిటీ నడుస్తోంది. వ్యవహారం జరుగుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ఈ డెవలప్‌మెంటు కార్యక్రమం స్పెసిఫిక్‌గా ఐడెంటిఫైడ్ ల్యాండ్స్‌లోనే

చేయడం జరుగుతుంది. తప్పకుండా, పాజిటివ్‌గా Government is open in its mind , we will involve all Public Representatives . ఎంఎల్‌ఏ లను, పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషనల్ రెప్రజెంటేటివ్స్‌ను తప్పకుండా ఇన్వాల్వ్ చేయడం జరుగుతుంది. ఎన్నో త్యాగాలు చేసి, దేశంలో ల్యాండ్ రీఫార్మ్స్ తదితర కార్యక్రమాలను చేపట్టి, ఈరోజు అట్టడుగున వున్న బడుగు ప్రజానీకానికి దశ, దిశా నిర్దేశం చేసిన ఆ మహాతల్లి ఇందిరాగాంధీ గారి పేరు మీద ఈ కార్యక్రమం రూపొందించడం జరిగింది. పేదల పెన్నిధిగా నిలిచి, పేదలకు ల్యాండ్ రీఫార్మ్స్ తీసుకొచ్చి వారికి ల్యాండును పంపిణీ చేయడం, గరీబీ హఠావో అనే నినాదంతో చక్కని కార్యక్రమాలతో ఎవరైతే ముందుకెళ్లారో, ఈ దేశానికి దశ, దిశా నిర్దేశించారో వారి పేరుతో ఈరోజు కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఏదేమైనా ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వం నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ప్రతి ఇంచు భూమిని కూడా సాగులోకి తీసుకరావాలనే కమిట్‌మెంట్ ఈ ప్రభుత్వానికి వుంది. అందరి సహకారంతో రానున్న సంవత్సరాలలో ఇంకా పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతాం . ఎక్కడ లొసుగులున్నా అందరి సహకారంతో రెగ్యులర్‌గా రెవ్యూ చేసి సర్దుబాటు చేసుకుని పకడ్బందీగా ఒక చక్కని వ్యూహ రచనతో ఈ కార్యక్రమాన్ని ఇంప్లిమెంటు చేసే దిశలో ఈ ప్రభుత్వం నడుస్తుందని గౌరవ సభ్యులందరికీ హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని మీరందరూ అభినందించినందుకూ అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

## సహకార శాఖామాత్యుల ప్రకటన
## ప్రూడెన్షియల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సికింద్రాబాద్ గురించి

సహకార శాఖా మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ): ప్రూడెన్షియల్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సికింద్రాబాద్ 1920లో నమోదైంది. అటుపిమ్మట ఈ బ్యాంక్ 1997 ఏప్రిల్ 9న ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం – 1995 క్రిందికి మార్చుకోబడింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశిత నిబంధనలకు లోబడి యాజమాన్యం బ్యాంకింగ్ వ్యాపారం ఖచ్చితంగా చేయవలసి వుంటుంది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం –1949, సెక్షన్ 35 ఏ క్రింద 2003 మార్చ్ 21 నుండి కార్యకలాపాలపై ఆంక్షలు జారీ చేసింది. రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాల మేరకు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎన్నికైన బ్యాంక్ పాలకవర్గ సభ్యులను తొలగించి , బ్యాంక్ కార్యకలాపాలను చూసేందుకు 2003 మార్చ్ 25న ఒక అడ్మినిస్ట్రేటర్‌ను నియమించారు. తరువాత ప్రొఫెషనల్ బ్యాంకర్స్‌తో కూడిన ఒక పాలకవర్గాన్ని నియమించారు. త్వరితగతిన రుణగ్రహీతల నుండి రావలసిన బకాయిల మొత్తాలను వసూలు చేసేందుకు సేల్ ఆఫీసర్లుగా బ్యాంక్‌కు సహకార సిబ్బందిని డిప్యూట్ చేశారు. సేల్ ఆఫీసర్ల అధికారాలు బ్యాంక్ ఉద్యోగులకు రుణాల వసూళ్లను అధికం చేయడానికి దత్తత చేయబడ్డాయి.

బ్యాంకు పునర్నిర్మాణ పథకాన్ని రూపొందించి రిజర్వ్ బ్యాంక్ ఆమోదం కొరకు 2003 అక్టోబర్ 14 న పంపించారు. బ్యాంక్ డిపాజిటర్లకు వారి మొత్తాన్ని చెల్లించేందుకు , బ్యాంకింగ్ వ్యాపారాన్ని మొదలుపెట్టేందుకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం – 1949 యొక్క సెక్షన్ 35 ఏ క్రింద విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని 15.12.2003 న, 16.3.2004 న రిజర్వ్ బ్యాంక్‌ను కోరడం జరిగింది. అయితే రిజర్వ్ బ్యాంక్ పునర్నిర్మాణ పథకాన్ని తిరస్కరించి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో రావలసిందిగా కోరింది.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి, నేను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004 జూలై 9 న కేంద్ర ఆర్థిక శాఖామాత్యులను కొత్తఢిల్లీలో కలిసి బ్యాంకు తన స్వంత నిధులతో కార్యకలాపాలను కొనసాగించేందుకు లేదా భారతీయ స్టేట్ బ్యాంక్ లేదా ఏ యితర బ్యాంక్ అయినా ఈ బ్యాంక్‌ను తీసుకునేలా చూడాలని కోరడం జరిగింది. అయితే యితర బ్యాంకులతో ఈ బ్యాంక్ విలీన ప్రతిపాదన తిరస్కరించబడింది. 2004 జూలై 8న చేసిన రాష్ట్ర ప్రభుత్వ సిఫారసుల మేరకు రిజర్వ్ బ్యాంక్ 2004 ఆగస్ట్ 8వ తేదీ లేఖ ద్వారా డిపాజిట్‌దార్లకు రు. 20 వేలవరకు చెల్లించేందుకు అనుమతించింది. డిపాజిట్ల వివరాలు కింది పట్టికలో పొందుపరచబడ్డాయి.

## డిపాజిట్ల వివరాలు

| వరుస నెంబరు | వివరాలు | ఖాతాల సంఖ్య | మొత్తం రూపాయలు |
|---|---|---|---|
| 1. | ఒక లక్షరూపాయలవరకు | 1,77,958 | 319.97 కోట్లు |
| 2. | ఒకలక్ష పైన రెండు లక్షలకు లోపల | 3,239 | 41.25 కోట్లు |
| 3. | రెండు లక్షలకు పైబడిన డిపాజిట్లు | 810 | 57.70 కోట్లు |
| | మొత్తం | 1,82,007 | 418.92 కోట్లు |

సుమారు 92 వేల డిపాజిటర్లు రు. 20 వేల లోపు నిల్వ వున్నవారున్నారు. రు. 20 వేలు చెల్లించాలని53,952 దరఖాస్తులు బ్యాంకుకు అందాయి. మొత్తం రు. 66.21 కోట్ల మొత్తాన్ని 43,707 మందికి చెల్లించబడింది.

బ్యాంకు యాజమాన్యం కూడా ఖర్చులు తగ్గించేందుకు గత ఏప్రిల్ నుండి 33.3 శాతం నుండి 40 శాతం వరకు బేసిక్ పే తగ్గించడం, ఏడు బ్రాంచీలను దగ్గరున్న బ్రాంచీలకు మార్చడం వంటి చర్యలు గైకొనింది.

రిజర్వు బ్యాంకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం – 1949 యొక్క సెక్షన్ 22 క్రింద ప్రుడెన్షియల్ బ్యాంక్ లైసెన్సు రద్దు నోటీసు 29.9.2004 తేదీతో జారీ చేసింది. అది బ్యాంకుకు 4.10.2004 న అందింది. ఎనిమిది దశాబ్దాల పై చిలుకు సేవలందించిన ప్రుడెన్షియల్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకును, పునర్నిర్మాణ ప్యాకేజీని అనుమతించి కొనసాగించవలసిందిగా 12.10.2004న బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్‌కు సమాధానాన్ని సమర్పించింది.

రిజర్వు బ్యాంకు 3.12.2004 తేదీ ఉత్తర్వులో ప్రుడెన్షియల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ విజ్ఞప్తిని అంగీకరించక, లైసెన్సు రద్దు చేస్తూ రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్‌ను, లిక్విడేటర్‌ను నియమించవలసిందిగా కోరింది. ఈ ఉత్తర్వు 7.12.2004న

రిజిస్ట్రారుకు అందింది. ఈ క్రమంలో రిజిస్ట్రారు లిక్విడేటర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. లిక్విడేటర్ 8.12.2004న పదవీ బాధ్యతలు చేపట్టారు. లిక్విడేటర్ బ్యాంకు బాధ్యతలు ( లయబిలిటీస్ ) చెల్లించేందుకు చర్యలు గైకొనవలసి వుంది.

డిపాజిటర్ల ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. భారత రిజర్వ్ బ్యాంక్ నియంత్రణ క్రింద ఉండే డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (ముంబాయి) నుండి బీమా మొత్తం రాబట్టే ప్రతిపాదనలు పంపేందుకు వెంటనే తగిన చర్యలను లిక్విడేటర్ తీసుకుంటారు.

చైర్మన్ : ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ మరియు టెండర్స్ పై చర్చ తీసుకుందాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్ కావాలి.

చైర్మన్: మంత్రిగారి స్టేట్‌మెంట్ పైన రూల్స్ ప్రకారం క్లారిఫికేషన్స్ వుండవు.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: గతంలో ఎన్నోసార్లు అవకాశం యిచ్చారు.

చైర్మన్: సత్సంప్రదాయాలను నిలబెట్టుకోవాలి, దుస్సంప్రదాయాలను కాదు.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ఇది అన్యాయం సర్.

శ్రీ జి. కిషన్ రెడ్డి: మీలాంటి సీనియర్ సిటిజన్స్ యిందులో యిన్‌వాల్వ్ అయినారు. వారిని ఆదుకోవాలి.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: లక్షల కుటుంబాలకు సంబంధించిన అంశం సర్.

చైర్మన్: ఏ రూల్ ప్రకారం క్లారిఫికేషన్స్ అడుగుతారో చెప్పండి, అవకాశం తప్పకుండా యిస్తాను.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ఈ సభలో కారకులు బాధ్యులు వున్నారు. అవకాశం యివ్వండి, చెబుతాము. సభలో దర్జాగా కూర్చున్నారు.

శ్రీ ఎం . ఎ. గఫూర్: పార్టీకి ఒకరిని అడగమనండి.

( ఇంటరప్షన్స్ )

చైర్మన్: ఇలా అల్లరిపెడితే నేనేమీ చేయలేను. ఏ రూల్ ప్రకారం క్లారిఫికేషన్ అడుగుతారో చెప్పండి. అప్పుడే అనుమతిస్తాను, లేనట్లయితే లేదు.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: సాంప్రదాయాలు వున్నాయి సర్.

చైర్మన్: నాకు తెలిసినంతవరకు సత్సంప్రదాయాలు తప్పకుండా పాటించాలి. సత్సంప్రదాయాలు కాకపోతే పాటించవలసిన అవసరం లేదు. అది నా రూలింగండీ. మంత్రిగారు జవాబు చెబుతానంటే నాకు అభ్యంతరం లేదు. రూల్ పర్మిట్ చేయదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: మీరు ఏమి డైరెక్షన్ యిస్తే దాని ప్రకారం దేనికైనా జవాబు చెప్పడానికి హౌస్‌లో సిద్ధంగా వున్నాను.

చైర్మన్: రూల్స్ ప్రకారం చేద్దాము. నేను రూల్ ప్రకారం పోవాలంటాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: సత్సంప్రదాయం కాదంటే నేను చేయగలిగింది ఏమీ లేదు . మీ నిర్ణయానికి కట్టుబడి వుంటాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా,

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మా లీడర్ మాట్లాడతారు. వారికి అవకాశం యివ్వండి.

చైర్మన్: పార్టీ తరపున మీ లీడర్ మాట్లాడతారు, మీరెందుకండీ?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మన జిల్లా వారు ప్రుడెన్షియల్ బ్యాంక్‌లో రు. 25 కోట్లు భోజనం చేసి హాయిగా కూర్చున్నారు. ఈ రోజు చర్చించకపోతే ఎలా సర్?

చైర్మన్: అడగవద్దని అనలేదు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: మా లీడర్ మాట్లాడతామంటున్నారు అవకాశం యివ్వండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా.

చైర్మన్: జనార్దన్‌రెడ్డిగారూ, మీ లీడర్‌ను నేను పర్మిట్ చేయాలి . మీరు కాదు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: థ్యాంక్స్ సర్. ఇది ఒక లక్షా 80 వేల కుటుంబాలకు సంబంధించిన సమస్య. ఈ రాష్ట్రంలోని ఎంతోమంది రిటైర్డ్ పీపుల్, పౌరులు తమ పిల్లల చదువుల కోసం, పెళ్లిళ్లకోసం, ఇళ్లు కొనడం తదితర అవసరాల కోసం , ఎక్కువ యింటరెస్ట్ వస్తుందనే ఆశతో ఈ బ్యాంకులో తమ డబ్బు దాచుకున్నారు. 80 సంవత్సరాల పైబడిన మంచి చరిత్ర కలిగిన ఈ బ్యాంక్‌ను కొంత మంది దివాలా తీయించడం జరిగింది. అందులో గౌరవ శాసనసభ్యులు కూడా వున్నారు.
మ.1.10

ఇక్కడ వున్న పెద్ద మనుషులకు సంబంధించిన బంధువులు వున్నారు. 50 కోట్లు, 40 కోట్లు, 20 కోట్లు, 15 కోట్లు ఈ విధంగా అప్పులు తీసుకొని ఈ రోజున ఎగనామం పెట్టి, వాళ్ల జీవితాలలో అంధకారం నింపినటువంటి ఈ ప్రూడెన్షియల్ బ్యాంకు

లిక్విడేషన్‌కు పోతుందంటే డిపాజిట్‌దార్ల కుటుంబాలు ఏ పరిస్థితులకు గురవుతాయి? ఎంత బాధ పడుతున్నారు? ప్రతిరోజూ ఏడవని వాళ్లు లేరు. ఇది చాలా తీవ్రమైన విషయం. ఇద్దరు శాసనసభ్యులు మాట్లాడడం నేను నిన్ననే టి.విలో చూశాను. వారిలో ఒకరు కృష్ణారావు. వీరికి 20 కోట్ల పైచిలుకు అప్పు వుంది. ఈనాడు ఆ అప్పును .....

( అంతరాయం )

ఇది సడెన్‌గా వచ్చింది కాబట్టి నోటీసు ఇస్తూనే, రాసుకుంటూనే, సంతకం పెడుతూనే పంపిస్తున్నాను. లిక్విడేషన్‌కు మీరు బాధ్యత వహించాలి. కేంద్రంలో, రాష్ట్రంలో కూడా మీ ప్రభుత్వాలు వున్నాయి. ఈ డిపాజిటర్స్ యొక్క ..........

( అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మూడు రోజుల నుండి స్టేట్‌మెంట్ ఇవ్వలేదని అన్నారు. I am ready with statement since three days. బాధ్యత వహించవలసి వస్తే ముందు మీ మాజీ ముఖ్యమంత్రి గారు వహించాలి, తరువాత మీరు వున్నారు. ఆ తరువాతనే నేను లైన్‌లో వున్నాను.

( అంతరాయం )

ఛైర్మన్ : నాతో మాట్లాడాలి గాని మీరిద్దరూ మాట్లాడుతూ వుంటే నేను ఎందుకు ఇక్కడ?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : బాధ్యత వహించవలసి వస్తే మొదటగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వహించాలి, తరువాత యన్. జనార్ధన రెడ్డి గారు వహించాలి, ఆ తరువాతనే నేను లైన్‌లో వున్నాను. బాధ్యత వహించడానికి ముందు మీ బాధ్యత ఏమిటో చెప్పండి.

( అంతరాయం )

డా. యన్. జనార్ధన రెడ్డి : మేము ఒక్క ప్రూడెన్షియల్ బ్యాంకు అని అనడం లేదు. కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంకు మొదలైనవి వున్నాయి. ఏ బ్యాంకు అయినా ఈనాడు ప్రజల కష్టార్జితమును ......

( అంతరాయం )

CHAIRMAN : Nothing will go on record. మీరు, మీరు మాట్లాడుకుంటుంటే రికార్డులోకి పోదండి, నాతో మాట్లాడితేనే పోతుంది.

డా. యన్. జనార్ధన రెడ్డి : ఈనాడు 1,87,000 కుటుంబాలకు సంబంధించిన దానిని లిక్విడేషన్ చేస్తే ఏ విధంగా వాళ్లకు మేలు జరుగుతుంది. దీనిలో పెద్ద మనుషులు ఎంతో మంది వున్నారు. వాళ్ల బంధువులు వున్నారు. అటువంటప్పుడు లిక్విడేషన్ చేస్తే ఎట్లా? ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా ఆలోచించుకోవాలి. 85,86 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రూడెన్షియల్ బ్యాంకును, ఆ బ్యాంకు డిపాజిట్‌దార్లను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. ఇప్పుడు కృష్ణారావు గారు ఎన్నో మాట్లాడతారు. నోటీసు ఇస్తున్నాము. Under the rules I am sending notice through you to the Hon'ble Member. ఈ రోజున ఆయన ఒక అపార్టుమెంట్ కట్టారు.

( అంతరాయం )

''అప్పులు తీసుకుంది దానికేనయ్యా '' అమీర్‌పేటలో గోల్డ్ స్పాట్ ఎదురుగా షైలీ ఎస్టేట్ అని ఒక అపార్ట్‌మెంట్ కట్టారు. దానిలో ఐదు ఫ్లోర్స్‌కు మాత్రమే ........

ఛైర్మన్ : మెంబర్‌కు నోటీసు ఇవ్వాలి కదా అన్ని చెప్పేటప్పుడు?

డా. యన్. జనార్ధన రెడ్డి : నోటీసు ఇస్తున్నాము, నోటీసు ఇచ్చిన తరువాత మాత్రమే మాట్లాడుతామండి. మొట్టమొదట షైలీ ఎస్టేట్‌లో ఐదు ఫ్లోర్స్‌కు పర్మిషన్ తీసుకున్నారు. ఇంకొక రెండు ఫ్లోర్స్‌లో పర్మిషన్ అడిగే దానికి రెగ్యులరైజ్ కావాలని దానికి కూడా పర్మిషన్ తీసుకున్నారు. యాక్చువల్‌గా ఫౌండేషన్ సరిగా లేకుండా 10 ఫ్లోర్స్ కడితే, ఆ బిల్డింగ్ ఒక్కసారి కొలాప్స్ అయితే అందులో వున్న వారు చనిపోయే పరిస్థితి వుంది. దానిమీద ఈయన ఎన్ని కోట్లు పెట్టాడు? ఈ ఒక్క బ్యాంకు కాదు, ఇతరత్రా బ్యాంకులలో అప్పులు తీసుకున్నట్లు, కోట్ల రూపాయల చేబదులు చేసినట్లు తెలుస్తుంది. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నవారి దగ్గర కూడా డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా వీళ్లకు ఆస్తులు వుండగా, అప్పులు తీసుకొని దుర్వినియోగం చేశారు. రాజీవ్ రెడ్డి గారు వున్నారు. అటువంటి వారి దగ్గర, ఎం.ఎల్.ఏలు అందరూ డబ్బులు చెల్లించే స్థితిలో వుండగా ఈనాడు లిక్విడేషన్ పెట్టడంలో ఉద్దేశ్యం ఏమిటి? వీళ్లకు సమయం ఇస్తే డబ్బు చెల్లించుతామని అంటున్నారు. ఈ డబ్బులు చెల్లించినప్పుడు వీరికి అప్పులు తీర్చవచ్చు. ఈనాడు దాదాపు 185 కోట్ల రూపాయల డబ్బు డిపాజిట్స్‌గా వున్నాయి. భారీ ఆస్తులు, బిల్డింగ్‌లు వున్నప్పుడు లిక్విడేట్ చేయవలసిన అవసరం లేదని గవర్నమెంట్‌ను కోరుకుంటున్నాము. దయచేసి ఈ పెద్ద మనుషులు, ఎం.ఎల్.ఏలు వున్నారు. శశిధర్ రెడ్డి గారు, దామోదర్ రెడ్డి గారు, మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, కృష్ణారావు గారు వున్నారు.

( అంతరాయం )

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. ముఖ్యమంత్రి గారూ, మీరు నవ్వద్దండీ. ఈనాడు మీకు ఆనందముగా అనిపించవచ్చు. మీ బంధువులు రాజీవ్ రెడ్డి గారు వున్నారు. వీళ్లందరి దగ్గరకు వెళ్లి, డబ్బు వసూలు చేయవలసిన అవసరముంది. దానిని మర్చిపోయి ఏవిధంగా మీకు నవ్వు వస్తుందో మాకు అర్థం కావడం లేదు. ఒకవైపున ఈరోజున బాధితులందరూ కూడా టి.వి.ల ముందుకు వెళ్లి కళ్లనీళ్లు పెట్టుకొని ఏడుస్తూ వుంటే ముఖ్యమంత్రి గారికి నవ్వు వస్తుంది. ఏ విధంగానూ ఇటువంటి ముఖ్యమంత్రి గారికి అందరికీ న్యాయం చేయాలనే ఆలోచన లేదు. ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే ఖచ్చితంగా ఈ బ్యాంకును లిక్విడేట్ చేయవద్దు. ప్రూడెన్షియల్ బ్యాంకులోని డిపాజిట్‌దారుల హక్కుల రక్షణకు మనం అండగా నిలవాలి. ప్రభుత్వం వాళ్లకు అండగా నిలవాలి. వాళ్ల ప్రయోజనాలు కాపాడాలి. వారి పిల్లల చదువులు కొనసాగించాలి. వారి పిల్లల పెళ్లిళ్లు అయ్యేట్లు చూడాలి. ఇప్పటికే కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. మిగిలిన వారందరు కూడా ఆత్మహత్యల బారిన పడకుండా కాపాడాలి. ప్రభుత్వం తలచుకుంటే వీళ్లందరి దగ్గరా రికవరీ సులభంగా చేస్తుంది. మొట్టమొదట మీ ఎం.ఎల్.ఏలను, మీ బంధువులను ఆదర్శంగా తీసుకొని వారి దగ్గర తొందరగా రికవరీ చేయండి. బ్యాంకు ఉద్యోగులు కూడా రికవరీ చేయడానికి సిద్ధముగా వున్నారు. దయచేసి నేను స్పీకరు గారికి మనవి చేసేదేమిటంటే ఇది 1,87,000 కుటుంబాలకు సంబంధించినది కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకొని, ఆ కుటుంబాల రక్షణకు మనం నిలవవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు సవినయంగా నమస్కారములు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్ : ఒక విషయం నేను చెప్పదలచుకున్నాను. మీరు మాట్లాడేటప్పుడు నోటీసు స్పీకరు గారి దగ్గరకు పంపిస్తే సరిపోదు, అది సరైన పద్ధతి కాదు. ముందుగా స్పీకరు గారికి పంపించాలి తరువాత మెంబరుకు కూడా పంపించాలి. మీరు ఆ విధంగా పంపించకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే న్యాయం కాదు కదా.

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇది మేము అనుకోలేదు. వేరే సబ్జెక్ట్ తీసుకుంటామని అనుకున్నాము.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఈ విషయం చాలా తీవ్రమైనది. 1,87,000 మంది డిపాజిట్‌దార్లు, వారి భవితవ్యం ఎలా వుందోనని ఆందోళన పడుతున్నారు. దానిలో పనిచేస్తున్న కొన్ని వందల మంది ఉద్యోగులు మా గతి ఏమిటని వారు ఆందోళన పడుతున్నారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది కాని రాజకీయ ప్రయోజనాలను సాధించే దాని కోసం దీనిని అవకాశంగా తీసుకొని ఒకరి మీద ఒకరు మాట్లాడుకుంటున్నారనే ఇంప్రెషన్ బయటకు వెళితే వాళ్లకు మేలు చేయడం కాదు కదా, వాళ్ల మనసులను గాయపరచిన వాళ్లమవుతాము. దయచేసి మీరు మాట్లాడేది సీరియస్‌గా మాట్లాడండి. ఇక్కడ ఎవరైనా సభ్యులు బాకీ పడి వుంటే, మీకు ఇన్‌ఫర్‌మేషన్ వుంటే వారికి గాని, స్పీకరు గారికి గాని తెలియపరచడం బాగుంటుంది గాని అది కాకుండా మొదలు పెట్టడమే డిపాజిట్‌దార్లకు ఇలా జరగలేదు, ఉద్యోగులు ఇలా వున్నారనేది వదిలిపెట్టి మనం రాజకీయ ప్రయోజనాల కోసం కాదు. దయచేసి నేను ఒక్కటే అడుగుతున్నాను. చాలా మెల్లిగా అడుగుతున్నాను. మీరు ఆందోళన పడవలసిన అవసరం లేదు. ఇది మొదటి బ్యాంకు కాదు. మనకు కూడా తెలుసు. కృషి బ్యాంకు దివాలా తీసింది. డిపాజిట్‌దార్లను రక్షించేదాని కోసం మీరు ఏదైనా పద్ధతిని ప్రవేశపెట్టి, చేసి వుంటే ఆ పద్ధతినే దరిమిలా వచ్చినటువంటి వారు కూడా అనుసరించే దానికి వీలు వుంటుంది.

మ. 1.20

అదేం లేకుండా కృషి బ్యాంకుకు సంబంధించిన ఛైర్మన్ సంగతి పత్రికలలో వచ్చింది. '' వారింట్లో ఉన్నారు, వీరింట్లో ఉన్నారు'' ఎక్కడ ఉన్నారో తెలీదు. ఏమయినా కూడా ఈ నాటి వరకూ అతడిని అరెస్టు చెయ్యలేదు. డిపాజిటర్స్‌కు మామూలుగా ఇన్‌స్యూరెన్స్ కవరేజ్ మేరకే వచ్చింది కానీ మిగతాది రాలేదు. దీనిలో రాజకీయం పొందాలనే ప్రయత్నం కాకుండా, ఆ నాడు తెలుగుదేశం వారు చేసిందేమయినా ఉంటే చెప్పమనండి. ఇట్లా ఆదుకోండి అని చెప్పమనండి. అది సబబుగా ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా .........

ఛైర్మన్ః మీరు కూర్చోండి. కొంత డిసిప్లిన్ పాటించండి. రంగారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)ః కోఆపరేటివ్ బ్యాంకులలో ఎంత మంది సభ్యులవయితే డబ్బులు ఉన్నాయో ....

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా , .....

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః జనార్ధన రెడ్డిగారూ రన్నింగ్ కామెంటరీ ఎందుకు? చెప్పేది వినండి. అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు చెప్పినట్లుగా, వారికొక్కరికే సానుభూతి లేదు. మాకు కూడా వారికంటే వంద రెట్లు సానుభూతి ఉంది. ఇంత జరిగిన దానికి కారకులు ఎవరు? ఫొటోలు ప్రక్కన పెట్టుకుని, బ్యాంకులలో ఉండి, బ్యాంకులను ముంచిన పాలక వర్గాలను ఏం చేశారనేది ఆలోచించకుండా, మాటలు చెప్పినంత మాత్రాన సరిపోదు. ఆ నాడు పాలక వర్గాలను పెంచి పోషించి, వారిని దోచుకోమని చెప్పిన ప్రభుత్వంలో ఆ నాడు జనార్ధన రెడ్డిగారు కూడా మంత్రిగా ఉన్నారు. కనీసం ఏ మాత్రమయినా ఆలోచిస్తే, ఈ రోజు వారు మాట్లాడే వారు కాదు. హైదరాబాదు నగరంలో ఒకసారి ఆలోచిస్తే కోఆపరేటివ్ బ్యాంకులకు విపరీతంగా పర్మిషన్స్ ఇచ్చారు. ఆ బ్యాంకులు ఇచ్చినప్పుడు వారు ముఖ్యమంత్రిగారితోనో, మంత్రులతోనో ఆ రోజున బొమ్మలు దించుకుని, జనం నుంచి డిపాజిట్స్

సేకరించి, వారిని ముంచే ప్రయత్నం చేస్తే, ఏ ఒక్క రోజున కూడా మాట్లాడని వారు ఈ రోజున మాట్లాడుతున్నారంటే, ఒక్క సారి అర్థం చేసుకోవాలి. నా పేరు కూడా తీశారు. బ్యాంకులలో అప్పు తీసుకోవడం ఏ మాత్రం తప్పు కాదు. బ్యాంకులలో తీసుకోవాలి. అప్పు తీసుకున్న దానికి డబ్బు చెల్లించవలసిన బాధ్యత కూడా ఉంది. అయితే ఈ బ్యాంకు పాలక వర్గాన్ని గురించి ఒకసారి ఆలోచించాలి. నేను రు. 10 లక్షలు అప్పు తీసుకున్నాను. ఒకటికి పది సార్లు నేను చెప్పేవాడిని. '' డబ్బు అక్కరలేదా, వచ్చి తీసుకుపోరా'' అంటే '' ఇటువంటి కేసులు చాలా ఉన్నాయి, గవర్నమెంట్ నుంచి మాకు ఫోర్స్ ఉంది అడగవద్దని '' అన్నారు. పాలక వర్గాలకు కానీ అధికార యంత్రాంగానికి కానీ ఆ రోజున గుర్తు రాలేదు. పేదల డబ్బు బ్యాంకులలో ఉందనే ఇంగిత జ్ఞానం ఆ నాడు లేదా? కృపి బ్యాంకు విషయం ఒకసారి చూడాలి. వెంకటేశ్వర రావు అనే వ్యక్తి ఆ నాడు డి.జి.పి – పేరు చెప్పను కానీ వారికి సంబంధం కలిగి, వెనకేసుకున్నది మరచి పోయారా అని అడుగుతున్నాను. ఇదంతా ఎవరి వల్ల జరిగింది? ఈ నాడు ఒక్క ప్రుడెన్షియల్ బ్యాంకు గురించే మాట్లాడుతున్నారే. చాలా బ్యాంకులలో లక్షలాది మంది డిపాజిటర్లు అయోమయ పరిస్థితులలో ఉన్నారు. దానికి కారకులెవరు? ఇది ఇంత వరకూ రావడానికి ఆ నాటి ప్రభుత్వం వారు తీసుకున్న చర్యలేమిటి అనేది ఆలోచించకుండా మాట్లాడుతున్నారంటే, ఒక సామెత ఉంది. అది చెబితే జనార్ధన రెడ్డిగారు ఉరి వేసుకుంటారేమోనని చెప్పడం లేదు. ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు ఉరి వేసుకుంటే ఎక్కడ పట్టించుకుంటారు? దొంగతనం చేసిన వారినే పట్టుకోలేదు. నా ఉదాహరణనే చెబుతున్నాను. నేను రు. 10 లక్షలు అప్పు తీసుకున్నాను. డబ్బులు ఇచ్చినా తీసుకుపోని పరిస్థితులలో నేను రు. 23 లక్షలు పే చేశాను. మళ్లీ నిన్న పత్రికలో వచ్చింది. రు. 13 లక్షలు బాకీ ఉన్నట్లు వచ్చింది. బాకీ అని రావడం వల్ల తప్పుందని కానీ భయపడడం కానీ లేదు. అక్కడ గల బ్యాంకులో లెక్కలు సరిగ్గా లేవా? అన్నీ కూడా అదే విధంగా చూపుతున్నారా? బాకీలు లేని వారి మీద కూడా బాకీ ఉందన్నట్లు చూపుతున్నారేమోననే అనుమానం ఉంది. సృష్టిస్తున్నారనే అనుమానం ఉంది. నాకు చెప్పారు. రెండున్నర, మూడు లక్షలు డ్యూ ఉన్నానని చెప్పారు. '' మేము వచ్చి తీసుకుపోతాము, మీకేం ప్రాబ్లమ్ లేదు'' అన్నారు. రు. 13 లక్షలు బాకీ ఉన్నట్లు పత్రికలలో నిన్న వచ్చింది. ఈ రోజున కూడా అధికారులతో మాట్లాడాను. డబ్బు తీసుకుపొండి అంటే '' మా వద్ద స్టాఫ్ లేరు తీసుకుపోవడానికి అంటే నే పంపుతానంటే డబ్బులు కట్టుకునే వారు లేరు'' అన్నారు. ఆ పరిస్థితి ఆ బ్యాంకులో ఉంటే, పరిస్థితి అర్థం చేసుకోవాలి. పాలక వర్గాల వల్లే ఆ పరిస్థితి దాపురించింది. దాని మీద యాక్షన్ తీసుకోక పోగా కథలు చెబితే కుదరదు. ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. లక్షలాది మంది డిపాజిటర్లను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఎవరు ఎంతటి వారయినా, యాక్షన్ తీసుకోవాలి. అనుమానం లేదు. జనార్ధన రెడ్డిగారు చెప్పినట్లు మసిపూసి మారేడు కాయ చేసే అవసరం లేదు. ఏ మాత్రం దీనిలో అనుమానం లేదు. మేము కూడా మా వంతు సహకారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా సరే తప్పకుండా సహకరిస్తాము. జనార్ధన రెడ్డిగారి మనుషులు ఉండి ఉన్నారేమో కానీ ...

( ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డి: .......

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అనవసరంగా ప్రతి దానికి జనార్దన రెడ్డిగారు లేచి అల్లరి చేస్తే '' ఇదంతా నేను ఏదో చేస్తున్నాను'' అని వారు అనుకుంటే పూర్తి తప్పు. చిన్న పిల్లలు, అనుభవం లేని వారు కూడా అట్లా మాట్లాడరు. ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు. ఎవరి గురించయినా తెలుసుకుని మాట్లాడితే మంచిది. ప్రతి దానికీ లేచి హౌస్‌లో హీరోయిజంగా మాట్లాడడం మంచిది కాదు. వెంటనే ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు చెయ్యాలి. కృషి బ్యాంకు వ్యక్తుల మీద ఇప్పటి వరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆ విషయం కూడా ప్రభుత్వం వెంటనే చేపట్టి, తప్పకుండా చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. నేను కట్టవలసిన డబ్బు ఇమీడియెట్‌గా ఇవ్వడానికి తయారుగా ఉన్నాను. బ్యాంకు ముందుకు రాకపోవడంతో ఇబ్బంది అయింది.

మ. 1.30

శ్రీ జూపల్లి కృష్ణారావు(కొల్హాపూర్)ః అధ్యక్షా, నేను రాజకీయాలలోకి రాకముందు షైలీ ఎస్టేట్‌లో ఒక డైరెక్టర్‌ను. ఆస్థి పెట్టి బ్యాంకులో రు. 7 కోట్లు అప్పు తీసుకున్నాము. ఈ నాటికి రు. 4 కోట్ల 25 లక్షలు ఫ్లాట్స్ అమ్మి కట్టాము. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలి. డిపాజిటర్స్‌కు అన్యాయం చెయ్యాలనే ఆలోచనతో కాదు. రాజకీయాలకు వచ్చిన తరువాత 1999 ఎన్నికలలో అప్పటి ప్రభుత్వం వచ్చిన తరువాత, మేము పర్మిషన్స్‌కు అప్లయ్ చేశాము. ఆ పర్మిషన్స్ మిగతా వారికి ఎట్లా ఇచ్చారో, ఆ విధంగా ఇవ్వకుండా చేశారు. బి.ఆర్.ఎస్ స్కీము తెస్తూ, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో 1983 నుంచీ ఇచ్చే అవసరం ఎందుకు వచ్చిందో తెలియదు. వారందరివీ రెగ్యులరైజ్ చేశారు. మేము చట్ట ప్రకారం పర్మిషన్స్ తీసుకున్నాము. బి.ఇర్.ఎస్ క్రింద 10 సంవత్సరాల క్రితం అప్లయ్ చేశాము. అన్ని క్లియరెన్స్‌లను తెచ్చిన తరువాత మా ఒక్క దానిని ఎందుకు పెండింగ్ పెట్టారు? పెండింగ్ పెట్టి, రాద్ధాంతం చేసి, ఇప్పుడు ఎవరయితే మాట్లాడుతున్నారో, వారి బంధువులు మునిసిపల్ కార్పొరేషన్‌లో ఒక సిటీ ప్లానర్‌గా ఉన్నారు, విజిలెన్స్‌లో మా జిల్లాకు చెందిన సభ్యుడి బంధువు ఉన్నారు – వారు ఆ ఫైలు తెప్పించుకుని, అడ్డంగా వ్రాసి, వాస్తవాలను వక్రీకరించి, పర్మిషన్ ఇవ్వకుండా, టి.వి.లో, పత్రికలలో ప్రధానంగా దీనిలో ఏదో కుంభకోణం ఉందని ప్రచారం చెయ్యడం జరిగింది. ఎక్కడి ఫ్లాట్సే అమ్ముడు పోతున్నాయి. పంజగుట్ట వంటి ప్రైమ్ సెంటర్‌లో అమ్ముడు పోకుండా ఉండడానికి పర్మిషన్ ఇవ్వకుండా, రాద్ధాంతం చేసి, మార్కెట్‌లో డీఫేమ్ చేసే కార్యక్రమం చేశారు. దాంతో ఆ ఫ్లాట్స్ అమ్ముడు పోవడం లేట్ కావడంతో ఆలస్యం అయింది. ఈ రోజుకీ ఆస్థి ఉంది. ఆ ఆస్థి అమ్మి కట్టే కార్యక్రమం చేస్తున్నాము. రాజకీయాలలో సత్తా ఉంటే, రాజకీయంగా చూసుకోవాలి. జిల్లా రాజకీయాలలో ఆ నాడు ప్రతిపక్ష సభ్యులుగా ఉండి, ఆ నాడు ప్రభుత్వం చేసిన అవినీతి కార్యక్రమాల మీద కానీ పనికి ఆహారం విషయంలో అడ్డుకున్న కారణంగా , రాజకీయంగా దెబ్బతీయాలనే ఆలోచనతో, తమ ప్రభుత్వం ఉంది కదా అని తప్పుడు ప్రచారం చేసి, ఈ రోజున ఈ పరిస్థితులకు కారణం వారే అయ్యారు కానీ మరొకటి కాదు. ఈ నాడు ఆస్థి పెట్టుకుని తప్పు తీసుకోవడం తప్పు కాదు. నేను అడుగుతున్నాను. ఎటువంటి వ్యాపారాలు చెయ్యకుండా, ఎటువంటి ఆస్థులు లేకుండా, ఆ నాడు రెండు ఎకరాల మాగాణి కూడా లేకుండా, ఈ రోజున కోట్లాది రూపాయలు ఎన్నికలలో వరద లాగా ఖర్చు చేస్తున్నారంటే ఎక్కడి నుంచి వచ్చింది వారికి అంత డబ్బు? మాట్లాడే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి. గతంలో నేను వృత్తి రీత్యా వ్యాపారిని. ప్రవృతి రీత్యా ప్రజా సేవకుడిని. ఉదాహరణకు గతంలో రైతుల గురించి జైలులో ఉండి వచ్చాను. నా వృత్తి గతంలో వ్యాపారం. ఆ రోజు నుంచీ ఈ రోజు వరకూ ఆ ఒక్క వెంచర్ తప్ప మరొక వ్యాపారం లేదు. వారికి మమ్మల్ని అడిగే నైతిక హక్కు లేదు. ఆ డిపాజిటర్స్ మీద మాకు కూడా సానుభూతి ఉంది. గత ఆరు సంవత్సరాలుగా కొన్ని ఫ్లాట్స్ అమ్మి, రు. 3 నుంచి రు. 4 కోట్ల వరకూ చెల్లించాము. చిలువలు, పలువలు చేసి, ఏదో కుంభకోణం చేసినట్లుగా చిత్రీకరించే కార్యక్రమాలు చేస్తున్నారు. బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారు. మాకు అటువంటి ఆలోచన లేదు. గత ప్రభుత్వంలో 15, 20 సంవత్సరాల క్రితం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో బి.ఆర్.ఎస్ ఇచ్చారు. అది కొందరిని కాపాడలనే ఆలోచనతో చేశారు. అటువంటి కార్యక్రమాలు మేము చెయ్యలేదు. ఈ రోజుకీ డిపాజిటర్లకు న్యాయం చెయ్యడానికి మా ఆస్థి అమ్మి కడతాము. లేదా జప్తు చేసుకున్నా, ఎటువంటి అభ్యంతరం లేదు. ఇది వాస్తవం.

ఛైర్మన్ః చంద్రబాబు నాయుడు గారూ మాట్లాడండి.

( ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.ఎ. గఫూర్ః అధ్యక్షా, ఇదేం పద్ధతండీ? ఆ ఛైర్‌లో కూర్చున్న తరువాత ఇదేం పద్ధతి? ..... పార్టీకి ఒకరికి ఇవ్వాలి. అటు ఇస్తారు, ఇటు ఇస్తారు, మా పరిస్థితి ఏమిటి? ఇదేం పద్ధతి?

ఛైర్మన్ః ఎవరి పేరు ఉంటే అదే పిలిచాను. వారినీ, వీరినీ పిలువలేదు. తొందర పడరాదు. సారీ. నేను క్రమ శిక్షణతో పిలుస్తాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ...

ఛైర్మన్ః ఎన్ని సార్లు మాట్లాడతారు? కూర్చోండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః నా పేరు తీశారు.

ఛైర్మన్ః మీకు అవకాశం లేదు. కూర్చోండి. ఐ యాం సారీ. ఇతరులకు అవకాశం లేకుండా చేస్తున్నారు. మీకు చాలా అవకాశం ఇచ్చాను. ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేను. కూర్చోండి. గఫూర్‌గారూ మాట్లాడండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్? నా పేరు తీశారు.

ఛైర్మన్ః ఏ రూల్ ప్రకారం అడుగుతున్నారు? కోట్ చెయ్యండి ముందు.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః 284 క్రింద అడుగుతున్నాను.

ఛైర్మన్ః తరువాత చూద్దాము. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్దన రెడ్డిః అధ్యక్షా, ఒక్క నిమిషం ఇవ్వండి.

ఛైర్మన్ః ఇష్టం ఉంటే అడ్మిట్ చేస్తాను లేకపోతే లేదు. కూర్చోండి. సారీ కూర్చోండి. గఫూర్‌గారూ మాట్లాడండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్ః గవర్నమెంట్ ఇచ్చిన లెక్కల ప్రకారంగానే 1,82,007 మంది డిపాజిటర్స్ ఉన్నారు. 20 లోగా అప్లయ్ చేసుకుంటే 43,707 మందికి చెల్లించారు. అంటే ఇంకా 1,39,000 మంది డిపాజిట్ డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. గైడ్‌లైన్స్ ప్రకారం రు. 20 వేల లోపు ఇస్తామన్నారు. రు. 20 వేలకు పైగా ఉన్న వారు చాలా మంది ఉన్నారు. వీరి భవిష్యత్తు గురించి ఏమిటి? దీనిలో స్పష్టత లేదు. డిపాజిట్ ఇన్స్యూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ నుంచి తెచ్చి ఇస్తామంటున్నారు. వారు కూడా ఇవ్వరు. ఇన్స్యూరెన్స్ గ్యారంటీ వరకే ఇస్తారు. మిగతా వారికి ఏం చెయ్యబోతున్నారు? ఉదయం ఒక చర్చ జరిగింది. ఒక చట్టం గురించి చాలా బ్రహ్మాండంగా శ్రీలంకకు కూడా ఆదర్శం అనే పద్ధతిలో పొగిడారు. 1997 ఏప్రిల్ 9 న మ్యాక్స్ చట్టం క్రింద తెచ్చారు. అంతకు ముందు ఈ పరిస్థితి లేదు. ప్రుడెన్షియల్ కోఆపరేటివ్ బ్యాంక్‌కు చాలా మంచి పేరు ఉంది. ఈ చట్టం క్రిందకు వచ్చిన తరువాత పాలక వర్గం తమ ఇష్టం వచ్చిన పద్ధతిలో, ఎటువంటి క్రమశిక్షణ, నియంత్రణ లేదు కనుక అరాచకాలు జరిగాయి. 2003 నుంచి ఆరు సంవత్సరాలలో మూత పడే పరిస్థిత వచ్చింది. నేను అడుగుతున్నాను. ఈ ప్రుడెన్షియల్ బ్యాంకులో ఎవరయితే డిపాజిట్‌దారులు ఉన్నారో , వారి డబ్బు వారికి చెల్లించేందుకు ఏం చర్యలు తీసుకోబోతున్నారు? చాలా మంది డిపాజిట్‌దారులు రిటైర్ అయిన వారు ఉన్నారు. వడ్డీ ఎక్కువ వస్తుందనే ఆశతో పెట్టుకున్నారు. పెళ్లిళ్లకు పనికి వస్తుందని పెట్టుకున్నారు. మునిగిపోయారు. అల్లాడుతున్నారు. అప్పులు తీసుకున్న వారు ఉన్నారు. పేర్లు నాకు సంబంధం లేదు. ఒకటి,

రెండు శాసన సభ్యుల పేర్లు ఇచ్చారు. దయచేసి వారికి కూడా చెబుతున్నాను. ఈ సాకులతో బయట అవమానంగా చూడబడడం మంచిది కాదు. ఆదర్శంగా ఉంటే మంచిది. బ్యాంకు వారు రాలేదు అన్నారు. మనమే పోయి కట్టవచ్చు కదా? గవర్నమెంట్ లిస్ట్ పబ్లిష్ చెయ్యలేదు. ఎవరెవరు ఉన్నారనేది పబ్లిష్ చెయ్యలేదు. పెద్ద మొత్తాలలో తీసుకున్న వారు కట్టలేదు. వారి మీద ఏం చర్య తీసుకోబోతున్నారు? కోట్ల రూపాయల బాకీ ఉన్న వారిని పెట్టుకుని, రు. 1 లక్ష, రు. 2 లక్షలు గల డిపాజిట్‌దారులను ముంచుతామంటే ఇదేం న్యాయం? అవసరమయితే బాకీలు కట్టవలసిన వారి మీద కఠిన చర్యలు తీసుకోండి. వారి ఆస్థులను జప్తు చెయ్యండి. డిపాజిట్‌దారుల ఇంట్రెస్ట్ కాపాడండి. ఆ విధంగా ప్రభుత్వం డిపాజిట్‌దారుల రెస్క్యూకి రావాలి. డిపాజిట్‌దారులు మునిగి పోయారు. ఉద్యోగస్థులు ఉన్నారు. వారికేం సంబంధం లేదు. దానికేదయినా సొల్యూషన్ ఉందా? లిక్విడేషన్‌లో పోయిన తరువాత జరగబోయేది ఏమంటే ఎంప్లాయిస్‌కు ఏమీ ఉండదు. వారి ఇంట్రెస్ట్‌ను ఏ విధంగా కాపాడగలుగుతారు? తమ స్వంత నిధులతో కార్యకలాపాలు సాగడానికి బ్యాంకు వారు పర్మిషన్ అడిగారు. అంటే అర్థం ఏమిటి? అన్ని నిధులు ఉన్నాయా? స్వంత నిధులతో బ్యాంకును పునఃనిర్మించడానికి అవకాశం ఇవ్వాలని అడిగారు. కానీ రిజర్వ్ బ్యాంకు ఇవ్వలేదు. స్వంత నిధులు అంటూ ఉన్నాయా? అవసరమయితే ఫండ్స్ ఏమయినా పంప్ చేస్తే రివైవ్ అవుతుందా? రిజర్వ్ బ్యాంక్ నార్మ్స్ ప్రకారం అటువంటి రెమిడీ ఉందా? ఆల్టర్నేటివ్ గవర్నమెంట్ ఆలోచిస్తుందా? డిపాజిట్‌దారుల, ఉద్యోగస్థుల ఇంట్రెస్ట్‌ను చూడాలి. వారికేం సంబంధం లేదు. మోసం, దగా, బ్యాంకు దివాలాలతో వారికి సంబంధం లేదు. పాలక వర్గాన్ని జైలులో పెట్టండి. అప్పు తీసుకున్న వారి ఆస్థులను స్వాధీనం చేసుకోండి. డిపాజిట్‌దారులను, ఎంప్లాయిస్‌ను కాపాడాలి. గవర్నమెంట్ వారి రెస్క్యూకి రావాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ బ్యాంకును ఒకసారి చూస్తే, మొత్తం 1,82,007 మంది డిపాజిట్‌దారులు ఉన్నారు. రు. 367 కోట్ల వరకూ లోన్స్ ఉన్నాయి. ఎన్.పి.ఎ, ఇంట్రస్ట్ కానీ రు. 206 కోట్లు ఉంది. అడ్వాన్స్‌ల క్రింద రు. 360 కోట్లు చెల్లించాలి. డిపాజిట్స్ రు. 380 కోట్లు, క్యాష్ ఎవైలబిలిటీ ఫర్ డిస్ట్రిబ్యూషన్ రు. 105 కోట్లు ఉంది. ఇది 21.3.03 నుంచీ ఉంది. 30.11.04కి ఇంప్రూవ్ అయింది. కలెక్షన్స్ బాగా పెరిగాయి. సుమారు రు. 180 కోట్లు కలెక్ట్ చేశారు. దీని వల్ల కొంత కలెక్షన్ వచ్చి, ఇంప్రూవ్ అయ్యే పరిస్థితిలో, ఈ పొజిషన్ రావడం చాలా బాధాకరం. రు. 180.10 కోట్లు కలెక్ట్ చేశారు. ఆ విధంగా కొంత ఇంప్రూవ్ అయింది. ఇదే కాకుండా పత్రికలు కూడా రాస్తున్నాయి. దానిని కూడా కాగ్నిజెన్స్‌కు తీసుకోవాలి. డిపాజిటర్స్, ఉద్యోగస్తులు చొరవ తీసుకుని డబ్బు కొంత కలెక్ట్ చేశారు. డబ్బు కట్టవలసిన వారి ఇళ్లకు పోయి ఘెరావ్ చేశారు. ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు. కడతాం రమ్మన్నా రాలేదన్నారు. బ్యాంకులో డబ్బు తీసుకుంటే మనమే పోయి కట్టాలి తప్ప వారు వచ్చి తీసుకుపోయే పరిస్థితి ఉండదు. ఇంకో విధంగా ఉంటే బాగుంటుంది.

మ 1.40

ఆ విధంగా బాధ్యతారహితంగా వారు రాలేదు కాబట్టి నేను డబ్బులు ఇంటిలో పెట్టుకున్నాను, వారు రాలేదు కాబట్టి నేను కట్టలేదు అనడం మంచిది కాదు. నాకు బాగా గుర్తు. ఆర్టికల్స్ వచ్చాయి. మీరు కూడా పేపర్లలో చూసి ఉంటారు. ఎవరైతే డిపాజిటర్స్ ఉన్నారో వారి ఇళ్లకు పోయి ఘెరావో చేసి ఎంప్లాయీస్ అంతా డబ్బులు కలక్టు చేసిన సందర్భాలు ఉన్నాయి. అది వాస్తవం అని కూడా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా మీరు ఈరోజు చూస్తే ప్రుడెన్షియల్ బ్యాంక్ ఎందుకు క్యాన్సిల్ చేశారు? రు.184 కోట్లు ఉన్నప్పుడు ఎందుకు చేయవలసి వచ్చిందో ఎవరికీ అర్థం కాని పరిస్థితి. నేను అనుకుంటున్నాను. ఆర్.బి.ఐ కూడా దీనిని రివైవ్ చేయకుండా తొందరపడింది అనిపిస్తోంది. చాలా అనుమానాలు ఉన్నాయి. అదే మాదిరిగా దీనికి ప్రధానమైన కారణం దీనిలో కొంతమంది డబ్బులు కట్టలేదు. దీనిలో నవభారత్, ఎ.వి.ఎస్.చౌదరి రు.42.72 కోట్లు, కంట్రీక్లబ్, రాజీవ్ రెడ్డి రు.35.73 కోట్లు, శ్రీ జె. కృష్ణారావు, కొల్లాపూర్ ఎమ్.ఎల్.ఏ రు.20.46 కోట్లు కట్టాలి. రమణా రెడ్డి, కాకతీయ

ఇండస్ట్రీస్ రు.17.60 కోట్లు, ఓడియన్ థియేటర్ రు.17.61 కోట్లు, అట్లాస్ బిల్డర్స్ రు.12.09 కోట్లు, నార్నే ప్రభాకర్ రు.12.97 కోట్లు, నంది ఫ్యాబ్రిక్స్ అగర్వాల్ రు.12.81 కోట్లు, శ్రీనివాస్ రెడ్డి, ట్విన్ సిటీస్ హోటల్స్ రు.7.40 కోట్లు, మెట్రో థియేటర్ రు.8.32 కోట్లు, ఋషి రు.8.27 కోట్లు, సాము నరసింహా రెడ్డి రు.5.48 కోట్లు, భరణి కాంత్ రు.4.81 కోట్లు శ్రీదేవి సుధీర్ రెడ్డి రు.4.79 కోట్లు, శివానీ ఇంజనీరింగ్ రు.4.56 కోట్లు కట్టాలి. వీరు కాకుండా రామిరెడ్డి దామోదర రెడ్డి, తుంగతుర్తి ఎమ్.ఎల్.ఏ రు. 3.28 కోట్లు, శశిధర్ రెడ్డి రు.1.74 కోట్లు, మల్‌రెడ్డి రంగారెడ్డి రు.13 లక్షలు కట్టాలి. నేను ఏమంటున్నానంటే అధ్యక్షా, ---

(అంతరాయం)

అధ్యక్షా, వారిని కావాలంటే మళ్లీ క్లారిఫికేషన్ చెప్పుకోమనండి. నేను వ్యక్తిగతంగా పోలేదు. ఈ సభలో ఫైనాన్స్ మినిస్టర్ గారు, ముఖ్యమంత్రి గారు, గౌరవ శాసన సభ్యులము అందరమూ ఉన్నాము. మనం ఆలోచించుకోవాలి. ఒకసారి డబ్బులు తీసుకున్న తరువాత డబ్బులు తిరిగి కట్టవలసిన బాధ్యత మన పైన ఉంటుంది. మీరు కట్టి ఉంటే ఆ విషయం చెప్పండి. నేను మీ మీద అట్రిబ్యూట్ చేయలేదు. కొన్ని లక్షలమంది డిపాజిటర్స్ ఉన్నారు. వారి ఇంటరెస్ట్ ఏ విధంగా కాపాడాలో ఈ సభ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సభలో ఉన్న 5, 6 మంది సభ్యులే కాదు. నేను విషయం మాట్లాడుతున్నాను. ఏదైనా ఉంటే వారిని డబ్బు కట్టుకోమనండి. చాలా స్పష్టంగా ఉంది. ఎవరైతే బడా బకాయిదారులు ఉన్నారో, ఎవరైతే అప్పులు పెద్ద ఎత్తున తీసుకున్న వారు అంతా డబ్బులు కట్టకుండా ఎగకొట్టి ఈ రోజున లిక్విడేషన్ తీసుకు వచ్చారు. మీకు బాగా తెలుసు. లిక్విడేషన్ వచ్చిందీ అంటే డబ్బులు ఎక్కువ కట్టవలసిన పని లేదు. రు.184 కోట్లు కలక్ట్ చేయగలిగారు. ఈ రోజున ఇందులో ఉన్న వారు అంతా డబ్బులు ఉన్న వారే. సహకార చట్టంలో ఇంకా గట్టిగా పని చేయించి ఈ డబ్బులు కలక్ట్ చేసే అవకాశాలు ఉన్నాయి. అవసరం అయితే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ తీసుకు రండి. ఏ బ్యాంక్ అయినా సరే, ఎవరైనా సరే ఒకసారి డబ్బులు తీసుకున్న తరువాత తిరిగి చెల్లించాలి. పేదవారిని బాధపెట్టే పరిస్థితి వస్తే వారి పైన యాక్షన్ తీసుకోండి. ఇక్కడ బడా బకాయిదారులు ఎవరైతే ఉన్నారో వారు ఒక పన్నాగం పన్ని దీనిని లిక్విడేషన్ క్రింద తీసుకువచ్చి తప్పకుండా ఈ డబ్బు కట్టే అవకాశం లేకుండా తప్పించుకోవచ్చునని పన్నాగం పన్నారు అన్న అభిప్రాయం కలుగుతోంది. ప్రుడెన్షియల్ బ్యాంక్‌ను ఈరోజు లిక్విడేట్ చేస్తారని ఎవరూ ఊహించలేదు. దీనిలో ఈరోజు సహకార సంఘం ఉంది. ఒకసారి లిక్విడేషన్ ఇచ్చిన తరువాత మీరు సెటిల్‌మెంట్ పోవచ్చు. కాన్‌సన్‌ట్రేట్ లేకపోవచ్చు. ఎవరైతే లక్ష రూపాయలకంటే తక్కువ డిపాజిట్ చేశారో వారికి అందరికీ వారికి లక్ష రూపాయల వరకు ఇస్తారు. ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఇస్తుంది. అది ఇచ్చిన తరువాత మిగిలిన వారి దగ్గర డబ్బులు కలక్ట్ చేయడంలో వారే డబ్బులు కలక్ట్ చేసుకోవాలి. దానిలో కాలయాపన జరిగే పరిస్థితి వస్తుంది. ఈ రోజు మనం ఆలోచించుకోవాలి. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. చాలా స్పష్టంగా చెప్పారు. ఆ రోజు చెప్పింది – ఎట్టి పరిస్థితులలోనూ ఈ బ్యాంక్ ఓపెన్ చేస్తాము అన్నారు. బ్యాంక్‌లు అన్నీ ఓపెన్ చేస్తాము అన్నారు. మేము కూడా ఆరోజు కొన్ని చర్యలు తీసుకున్నాము. మీరు ఏమేమి చర్యలు తీసుకున్నారు అని ఈ రోజు రోశయ్య గారు అడిగారు. నేను అవి కూడా చెబుతాను. ఆ చర్యలు మీరూ తీసుకోండి. రివైవ్ చేయండి. 1 లక్షా 80 వేల మంది కన్నీళ్లు పెట్టుకోవడం మంచిది కాదు. వారిని బాధపెట్టడం మంచిది కాదు. మనం ఆలోచిద్దాము. మేము కొని సజెషన్స్ ఇస్తాము. సాధ్యం కాకపోతే చెప్పండి. అంతే కానీ మేము చెప్పేది మీరు వినే పరిస్థితి లేకపోతే కరక్టు కాదు. ఆ రోజు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. అవసరం అయితే బ్యాంక్ ఆస్తులు అమ్మి అయినా సరే మీకు పూర్తిగా డబ్బులు ఇస్తాము అన్నారు. బొంబే వెళ్లి వచ్చిన తరువాత ఎందుకు ఇలా చేశారో నాకు తెలియదు. అవసరం అయితే వారి మీద ప్రెజర్ పెడదాము. ఒక తీర్మానం పెడదాము. దానికి కేంద్ర ప్రభుత్వంలో ప్రొవిజన్ ఉంది. మనం వర్కవుట్ చేసుకోవచ్చు అని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇక్కడ ఇంతకు మునుపు కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ఈ రోజు చూస్తే ప్రుడెన్షియల్ బ్యాంక్, వాసవి, చార్మినార్ బ్యాంక్స్ ఉన్నాయి. ఈ రెండు బ్యాంక్‌ల కంటే ప్రుడెన్షియల్ బ్యాంక్‌లో పెద్ద వారు తీసుకున్నారు. డబ్బు వచ్చే అవకాశం ఉంది. ఏ విధంగా రు.184 కోట్లు కలక్ట్ చేశారో అదే మాదిరిగా మిగిలిన డబ్బు కూడా కలక్ట్ చేసే పరిస్థితి వస్తుంది. మనం ఆలోచించుకోవాలి. మేనేజ్‌మెంట్ ఆ రోజు ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ వేయాలనుకున్నాము. డైరెక్టర్స్ ఎవరూ కూడా డబ్బు బారో చేయకూడదు అనుకున్నాము. అదే విధంగా కో ఆపరేటివ్ చట్టం ప్రకారం అవసరం అయితే ఆస్తులు వేలం వేసి, అవసరం

అయితే వారిని అరెస్ట్ చేసి మొత్తం ప్రాపర్టీస్ రికవరీ చేయాలనుకున్నాము. కొంతమందిని బ్యాంకులలో అరెస్టు చేశాము. దాని వల్ల కొంతవరకు స్ట్రీమ్‌లైన్ ఉంది.

(అంతరాయం)

ఇలా అరవడం అంటే నాకు అర్థం కావడం లేదు. మీరు డిపాజిటర్స్ సైడ్ ఉంటారా? ఎవరైతే ఎగకొడతారో వారి సైడ్ ఉంటారా? నేను కోరేది ఒక్కటే మీరు వసూలు చేయండి.

(శ్రీ వనమా వెంకటేశ్వర రావు లేచి తీవ్ర అభ్యంతరం తెలియజేయసాగారు)

అధ్యక్షా, ఎందుకు వారికి బాధ? ఎవరి విషయం మాట్లాడుతున్నారు? మీరు ఎగగొట్టాలని ప్రయత్నం చేస్తారా? నేను ఒక్కటే అడుగుతున్నాను. నేను ఎవరిని ప్రొవోక్ చేస్తున్నాను? మీ మంత్రి గారే అడిగారు. చర్యలు చెప్పమని. మీరు ఎవరూ తప్పించుకోలేరు.

(అంతరాయం)

అందుకని మీరు ఏమి చేస్తారు? మీరు ఏమీ చేయరా? ఈ హౌస్‌లో ఎట్లా ఉందీ అంటే ఏదైనా చెబితే మీ హయాములో ఏం జరిగింది, మీరు ఏమి చేశారు, మేమూ అదే చేస్తాము అనడం ఇవన్నీ మంచిది కాదు. ఇక్కడ 1 లక్షా, 82 వేల మంది డిపాజిటర్స్ ఉన్నారు. వారిని కాపాడవలసిన అవసరం ఉంది. రు.184 కోట్లు వసూలు అయ్యాయి. ఇంకా డబ్బులు వసూలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ చట్టం వల్ల లిక్విడేషన్ ఏదైతే తెచ్చారో, దాని వల్ల ఎవరైతే అప్పులు తీసుకున్నారో వారు ఎగకొట్టే పరిస్థితి వస్తుంది. గవర్నమెంట్‌కు అపవాదు వచ్చే పరిస్థితి వస్తుంది. అంతే కాకుండా వారి వత్తిడి మీద మీరు ఈ పని చేశారు. మామూలుగా బ్యాంక్ ఉంటే వారు ఎగకొట్టే పరిస్థితి రాదు. ఈ రోజు ఆ విధంగా కాకుండా మీరు ఏదో చేశారని మీకు చెడ్డపేరు వస్తుంది. అందుకని మీరు ఆలోచన చేయాలి. మేము కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. మీరు ఆ ఫైలు ఒకసారి చూడండి. ఆ నిర్ణయాల ప్రకారం చాలా ఫర్మ్‌గా రికవరీ చేసే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా బ్యాంకులు అన్నీ స్ట్రీమ్‌లైన్ చేయాలనుకున్నాము. అర్బన్ బ్యాంక్స్ స్ట్రీమ్‌లైన్ చేస్తే కొంతవరకు ఇంప్రూవ్ చేయగలుగుతాము. ఈ రోజు ప్రభుత్వానికి అధికారం లేక కాదు. మొదట 6 వ తేదీన రిజర్వ్ బ్యాంక్ దీనిని లిక్విడేట్ చేస్తూ ఆర్డర్స్ పంపించారు. 8 వ తేదీన లిక్విడేటర్ వెళ్లి ఛార్జ్ తీసుకున్నారు. అయితే ఈ రోజు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949 ప్రకారం అందులో 22 సెక్షన్ ప్రకారం పేజ్ 33 లో Please see Section 22 on page 33. "Any banking company, aggrieved by the decision of the Reserve Bank, cancelling licence under the section, may within thirty days from the day on which such decision is communicated to it, appeal to the Central Government. A decision of the Central Government, wherein an appeal has been preferred to it under sub-Section 5 or the Reserve Bank, where no such appeal has been preferred, shall be final." నేను ఏమంటున్నానంటే ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ కానీ, డెసిషన్స్ కానీ ఫైనల్ కాదు. ఈ రోజు ఈ చట్టం ప్రకారం బ్యాంకింగ్ రెగ్యులేషన్ 1949 ఉన్నదో దాని ప్రకారం మీరు అపీల్ చేసుకునే అవకాశం ఉంది. సెంట్రల్ గవర్నమెంట్‌కు అపీల్ చేయండి. అపీల్ చేసి బ్యాంక్‌ను రివైవ్ చేయండి. ఎవరైతే డబ్బులు తీసుకున్నారో వారి పేరుతో కోట్ల రూపాయల ఆస్థులు ఉన్నాయి. కో ఆపరేటివ్ చట్టం ఉంది. మీరు అవసరం అయితే రికవరీ చేయవచ్చు. ఆ రకంగా ఆక్షన్‌కి పోవచ్చు. పోతే మొత్తం ప్రాపర్టీస్ వస్తాయి. అందుకని చాలా క్లియర్‌గా నేను ప్రభుత్వానికి ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. ఇంతకు ముందు నోటీసు ఇచ్చాము. రాజీవ్ రెడ్డి గారు ఉన్నారు. రాజీవ్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గారికి బంధువు. ఎవరు ఔను అన్నా, కాదూ అన్నా కాదు. ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. వారు మాకు బంధువు ఔతారని ఒప్పుకున్నారు.

(అంతరాయం)

( సభాపతి గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు )

ఆ రోజు చట్టం ప్రకారం వసూలు చేసుకోమన్నాము.

మ.1.50

( శ్రీ వనమా వెంకటేశ్వరరావు నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: వెంకటేశ్వరరావు గారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: చట్ట ప్రకారం వసూలు చేయండి అంటున్నాము. మేము చేశాము, మీరు కూడా చేయండి అంటున్నాము. మీరు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంక్‌ను లిక్విడేట్ చేయడానికి వీలులేదు. వారిని కాపాడడానికి లిక్విడేట్ చేస్తున్నారు. ఇది మీకు మంచిది కాదు. నేను ఒకటే కోరుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

నేను మాట్లాడవచ్చా, లేదా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్: వారిని కంప్లీట్ చేయనివ్వండి. చంద్రబాబునాయుడు గారూ, ప్లీజ్ కంప్లీట్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: మీరు చట్ట ప్రకారం చర్య తీసుకోవచ్చు. బ్యాంక్‌ను లిక్విడేట్ చేయాలని ఆర్‌బిఐ ఆర్డర్స్ యిచ్చినా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి మరలా ఆర్డర్ తీసుకోవచ్చు. వయబిలిటీ వున్న బ్యాంక్‌ను క్లోజ్ చేయవద్దు. రాజీవ్ రెడ్డి విషయం చెప్పాను. కొంతమంది ఎంఎల్‌ఏలు కూడా వున్నారు. దామోదరరెడ్డిగారు, శశిధర్ రెడ్డి గారు, కృష్ణారావు గారు,మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, వీరందరూ వున్నారు. మనకు అపవాదు, చెడ్డపేరు వస్తుంది. ఈ బ్యాంక్‌ను ఎట్టి పరిస్థితుల్లో అయినా సరే రివైవ్ చేయండి. మీరు లిక్విడేటర్‌ను పెట్టడం కరెక్ట్ కాదు. ఒక స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టండి. స్పెషల్ ఆఫీసర్‌ను పెట్టి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అప్రోచ్ అయి బ్యాంక్‌ను రివైవ్ చేయండి. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌ను యిదే పరిస్థితుల్లో వేరే బ్యాంక్‌తో మెర్జ్ చేశారు. దీనికి అవకాశాలు వున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో అయినా మెర్జ్ చేయవచ్చు. డిపాజిట్స్ , ఎసెట్స్ వున్నాయి. ఆవిధంగా చేస్తే ఒక లక్షా 82 వేలమంది డిపాజిటర్స్ ఆనందపడతారు. దయచేసి కన్సిడర్ చేయండి. ఆ విధంగా ఆలోచన చేసి ఎట్టి పరిస్థితుల్లో అయినా రివైవ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: వారు అప్పు కట్టకపోవడానికి నేను బాధ్యుడినా? నేను చెప్పకపోతే ఎట్లా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా,

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్ )

ఆయన నా పేరు తెచ్చినప్పుడు నాకు అవకాశం యివ్వకపోతే ఎలా సర్?

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి . మంత్రిగారూ, మీరు చెప్పండి. Mr. Janardhana Reddy garu you know the rules. What is this ? I am not allowing any personal opinion. You kindly resume your seat.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR. SPEAKER : Your Point of Order is not allowed. We are in a Statement. Kindly resume your seat. Chandrababu Naidu Garu, you kindly advice your Member. This is a Statement.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: 1997 నుండి సహకార రంగంలో వున్న ప్రాథమిక వ్యవసాయ సంఘాలు గాని, అర్బన్ బ్యాంక్స్ గాని, వీటికి సంబంధించి వీటి పొజిషన్ డిటెరియొరేట్ అయిన విషయం వాస్తవం అధ్యక్షా.

( డాక్టర్ యన్. జనార్దనరెడ్డి నుండి యింటరప్షన్స్ )

మీరు కూర్చోండి, నేను జవాబు చెబుతాను.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: నా మీద దుమ్ము చల్లుతూ వుంటే ఎలా కూర్చుంటాను?

( ఇంటరప్షన్స్ )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా ఆవేదన వ్యక్తం చేశారు. అంతకన్నా ఎక్కువ ఆవేదన ప్రభుత్వానికి వుండబట్టే ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లినప్పుడు ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి యిద్దరినీ కలిసి బ్యాంక్ రివైవల్ పరిస్థితి, బ్యాంక్ రివైవల్‌కు వున్న అనుకూల పరిస్థితులను గురించి సవివరమైన నోట్ యిచ్చి రివైవల్ కోసం రిజర్వ్ బ్యాంక్‌కు డైరెక్ట్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేయడం జరిగింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌ను రెండు సార్లు రిక్వెస్ట్ చేశాము అధ్యక్షా. తెలుగు దేశం పార్టీ నుండి చంద్రబాబునాయుడు గారు కానీ, గౌరవ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు గారు గాని మాట్లాడేది చూస్తూ వుంటే మా చిన్నప్పుడు చూసిన సినిమాలు జ్ఞాపకం వస్తున్నాయి. అప్పటి సినిమాల్లో నాగభూషణం గారి పాత్ర వుండేది. రాత్రి పూట ఒక వ్యక్తిని చంపి పొద్దున్నే దండ తెచ్చి వేసి, అతనిమీద పడి భోరున ఏడ్చిన సంఘటనలు యిప్పుడు గుర్తొస్తున్నాయి అధ్యక్షా.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

నేను ఒకసారి లిక్విడేట్ అయిన కోఆపరేటివ్ సొసైటీస్ లిస్ట్ చదువుతాను.

థానా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, వెస్ట్‌గోదావరి 16.4.03,
పిఠాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, ఈస్ట్ గోదావరి 30.6.03
కొల్లూరు పార్వతి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, గుంటూరు, 16.4.1980
గుజరాల వాసవి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, గుంటూరు, 8.3.1998
నర్సరావుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, గుంటూరు, 16.9.2003,
రాజంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, కడప, 5.7.02
కర్నూల్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, కర్నూల్, 26.7.02
నిజామాబాద్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, నిజామాబాద్, 25.7.02
ఆర్మూర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, నిజామాబాద్, 1.10.02
నీలగిరి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, నల్గొండ, 17.10.03
భాగ్యనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 28.9.2000
కృషి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 16.10.01

శ్రావ్య కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 30.5.02
మెగాసిటి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 13.9.02
సితార కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 24.10.02
మదర్ థెరిసా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 19.10.02
ఆర్యన్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 5.9.02
ఫస్ట్ సిటీ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 31.8.02
మణికంఠ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, 24.7.03
విజయ మహిళా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు,
12.2.04 నారాయణ కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంక్, హైదరాబాదు, 16.2.04
సాయి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, హైదరాబాదు, జూన్, 2004
ప్రజా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి, 20.8.02
స్టార్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి, 24.10.02
శ్రీలక్ష్మి మహిళా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి, 3.10.02
జవహర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి, 19.11.03
ట్రినిటి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి, 18.12.03
వసుంధర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి, 24.10.03
మహలక్ష్మి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, రంగారెడ్డి 3.3.04

అధ్యక్షా, వారు ఈరోజు ప్రతిపక్షంలో వుండి శాసనసభ్యులు లోన్ తీసుకున్నారని అంటున్నారు. దానికి, ముఖ్యమంత్రిగారి బంధువుకు మోటివ్‌ను అట్రిబ్యూట్ చేస్తున్నారు. నేను చంద్రబాబునాయుడు గారిని ఒకటే అడుగుతున్నాను. ఏదో వ్యాపారం చేసుకోవడం కోసం రాజీవ్ రెడ్డి లోన్ తీసుకున్నారు. ఇచ్చిన లోన్ కట్టరనుకుంటే వారు ఎట్లా యిచ్చారు అధ్యక్షా? ఏమి తీసుకొని యిచ్చారు వీరు వారందరికీ. ఇచ్చింది మీరే కదా. ఇది లిక్విడేట్ అయిన తరువాత మీరు ఏమి చేశారు ప్రభుత్వ పరంగా? ఈరోజు సహకార రంగంలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలకు భారతదేశం మొత్తం మీదే ఏరాష్ట్రంలో లేని విధంగా మీ నాయకత్వంలో రు. 700 కోట్లు యింబ్యాలెన్స్ వున్నందుకు మీరు సిగ్గుతో తలవంచుకోవాలి. మీరు సహకార రంగం గురించి మాట్లాడుతూ వుంటే ఏమి చేయాలో అర్థం కావడంలేదు. సిగ్గుతో తల వంచుకోకుండా కాలర్ ఎగరేసి మాట్లాడుతున్నారు అసెంబ్లీలో . బాలకృష్ణ రెండు హత్యలు చేశారు. ఈయన చేయండన్నారా? ఈయన చేయమంటే చేశాడా బాలకృష్ణ రెండు హత్యలు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మీరు క్లారిఫికేషన్ అడిగి వుంటే చెప్పి వుండే వాడిని. మొత్తం ఒక లక్షా 82 వేల 7 మంది డిపాజిటర్స్‌లో రు. 20 వేల వరకు డిపాజిట్స్ వున్నవారు 92 వేల మంది వున్నారు. 1 లక్షా 77 వేల 958 మందికి రు. 1 లక్ష లోపు యిన్సూరెన్స్ కంపెనీనుండి వస్తుంది. 4049 మంది రు. 1 లక్ష పైన డిపాజిట్స్ వున్న వారు వున్నారు. వారు చంద్రబాబు చెప్పిన సలహాను తీసుకొని చేశారా? చట్టంలో అటువంటివి కూడా వున్నాయేమో ప్రయత్నం చేద్దాము.

మ.2.00

నేను వారిని స్ట్రేట్‌గా అడుగుతున్నాను-- ఇదేదో ఇప్పుడే జరిగినట్లుగా మాట్లాడుతున్నారు, కృషి బ్యాంక్ ఛైర్మన్ వెంకటేశ్వరరావును ఆంధ్ర రాష్ట్రం నుండి వదిలించి, ఎక్కడో దాచుకొనేటట్లు చేశారు. ఇప్పటి వరకు దాని గురించి ఏమి చేశారో తెలియదు. అందుకే దానిని కూడా సిబిఐకి అప్పజెప్పాలనుకుంటున్నాము. ఎందుకంటే సిబిసిఐడి వారు ఏమన్నారంటే ఇప్పుడు ఇది రాష్ట్ర పరిధిలో లేదు, ఇంటర్‌పోల్ దర్యాప్తు చేయవలసిన పరిస్థితి వచ్చింది, ఏదైనా కేంద్రప్రభుత్వపు ఏజెన్సీ ఉంటే తప్ప పని కాదని చెప్పారు. అటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విధంగా సహకార వ్యవస్థను ఇక్కడి దాకా తీసుకొని వచ్చి, ఇప్పుడు ఏదో మొసలి కన్నీరు కారుస్తామంటే కాదు. రైట్ .... జరిగింది తప్పే, మీ టైమ్‌లో జరిగింది, ఇప్పుడు జరిగింది కాదు, మా ప్రయత్నం మేము చేశాము, బాధ్యత కల్గిన ప్రభుత్వంగా మా ప్రయత్నం మేము చేశాము. ఇంకా ఏదైనా ప్రయత్నం చేద్దామంటే, రైట్ మీరు నాతోపాటు రండి ఎక్కడికైనా రావడానికి సిద్ధంగా ఉన్నాను ఈ బ్యాంక్‌ను రివైవ్ చేసేందుకు. రెండు రోజుల క్రితం నేను కూడా ఇక్కడ ఉండే ఛీఫ్ జనరల్ మేనేజర్‌ను పర్సనల్‌గా కలిసి మాట్లాడాను. బ్యాంక్ రివైవల్‌కు కావలసిన పరిస్థితులన్నీ ఉన్నాయి, కాబట్టి మీరు దీనిని రివైవ్ చేయాలని చెప్పాను. మా ఆర్.సి.ఎస్. కూడా పర్సనల్‌గా వెళ్లి కలిసి మాట్లాడారు. మీరు కూడా బ్యాంక్ రివైవల్ కొరకు సలహాలు ఉంటే, ఇవ్వండి, బ్యాంక్ డిపాజిట్‌దార్ల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మేము ఈ ఇష్యూని రాజకీయం చేయదలచుకోలేదు. బ్యాంక్‌కు బాకీపడిన శాసనసభ్యులతో విజ్ఞప్తి చేసింది ఏమిటంటే, డబ్బులు కట్టమని. వాళ్ల బిల్డింగులు అమ్ముకోకుండా నేను అడ్డు పడ్డానని ఆరోపణ చేశారు. ఆస్థుల్ని పెట్టి అప్పు తీసుకున్నాను అని చెప్పాడు. మూడు నాలుగు రోజుల కిందట ఆస్థుల్ని అమ్మి కట్టానని చెపుతున్నారు. ఎక్కడ ఆస్థులు అమ్మారు? నిన్న, మొన్న పేపర్లో వచ్చింది ప్రాజెక్టుల టెండర్లో ఏవో పర్సెంటెజ్ వసులు చేసినట్లు, ఆ డబ్బు తప్ప, ఇంకొక డబ్బు లేదు. మల్‌రెడ్డి రంగారెడ్డిగారూ చెప్పారు, డబ్బు కడదామంటే, బ్యాంక్ వాళ్లు ముందుకు వచ్చి డబ్బు తీసుకోలేదని. డబ్బు కట్టకుండా, దీర్ఘోపన్యాసం చేయడం కరెక్టు కాదు. డిపాజిట్‌దార్లను ఆదుకోమని చెప్పుతున్నాను. అది చేయకుండా ఈవేళ మీరు మా మీద ఎందుకు దుమ్మెత్తిపోస్తున్నారు?

(శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి నుండి అంతరాయం)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఈనాడు ప్రూడెన్షియల్ బ్యాంక్ సిక్ అయిపోయింది. గతంలో మహరాష్ట్రలోని మధేపురా బ్యాంక్ ఈ విధంగానే సిక్ అయితే, అప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి కొంత ఫండ్స్‌ను తీసుకుని వచ్చి, ఆ బ్యాంక్‌ను నిలబెట్టారు. అదే విధంగా చంద్రబాబునాయుడుగారు ఛీఫ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, అక్కడ వాజ్‌పేయిగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, చార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్, కృషి బ్యాంక్ అనే కోఆపరేటివ్ బ్యాంకులు సిక్ అయిపోయాయి, వాటిని కూడా ఈ మధేపురా బ్యాంకు మాదిరిగానే కేంద్రం నుండి ఫండ్స్ తెప్పించి, రివైవ్ చేసి ఉన్నట్లయితే, ఇప్పుడు ఈ బ్యాంక్స్ ఈ విధంగా సిక్ అయి ఉండేవి కాదు. ఈమధ్యనే తన అబ్బాయి చనిపోయిందేకు పర్మిషన్ ఇవ్వవలసిందిగా హైకోర్టులో ఒక తల్లి రిట్ పిటీషన్ వేసిన మాదిరిగా, బ్యాంక్ సిక్ అయింది కాబట్టి, దానిని మూసివేస్తామని అంటే డిపాజిట్‌దార్లు ఏమైపోతారో ఒకసారి ఆలోచించండి. గతంలో గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ సిక్ అయినప్పుడు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లో మర్జ్ చేశారు. అదే విధంగా న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియాను, దానికి నేను లాయర్‌గా ఉన్నాను, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో మర్జ్ చేశారు. గవర్నమెంట్‌తో నా రిక్వెస్టు ఏమిటంటే, బ్యాంక్ లిక్విడేషన్ విషయమై పున:పరిశీలన చేసి, ప్రూడెన్షియల్ బ్యాంక్‌ను రివైవ్ చేసినట్లయితే, డిపాజిటర్లను కాపాడినట్లవుతుంది. స్టేట్ గవర్నమెంట్ నుండి కొంత ఫండ్స్, సెంట్రల్ గవర్నమెంట్ నుండి కొంత ఫండ్స్ తీసుకొని వచ్చి ప్రూడెన్షియల్ బ్యాంక్‌ను తిరిగి నిలబెట్టండి. అదే విధంగా డిఫాల్టర్స్ నుండి

డబ్బును తప్పనిసరిగా వసూలు చేయండి. అప్పుడు బ్యాంక్ నడుస్తుంది. బ్యాంక్ నడుస్తుంటే ఉద్యోగస్థులకు కూడా ఇంటరెస్టు వస్తుంది. దయచేసి బ్యాంక్‌ను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, కోఆపరేటివ్ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న ఈ పరిస్థితుల్లో అన్ని రాజకీయ పార్టీల వాళ్లము ఒకరి మీద ఒకరు బురద చల్లుకోకుండా, ఈ వ్యవస్థను పరిరక్షించేందుకు మనమందరం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మిగతా సిక్ బ్యాంక్‌లు లేదా మూతపడిన బ్యాంకులకు, ఈ బ్యాంక్‌కు చాలా తేడా ఉంది. దేశంలో సంక్షోభంలో ఉన్న ఏ బ్యాంక్ కూడా ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేయలేదు. ఈనాడు సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రూడెన్షియల్ బ్యాంక్ 185 కోట్ల రూ.లను వసూలు చేసి, రికార్డు సృష్టించింది. మీకు తెలుసు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో కోఆపరేటివ్ వ్యవస్థ బాగా పనిచేస్తున్నది. గుజరాత్‌లో ఇదే విధంగా బ్యాంక్ మూతపడితే, అక్కడ ఉన్న ప్రభుత్వం ఒక కార్పస్ ఫండ్‌ను పెట్టి, ప్రభుత్వమే రెస్పాన్సిబిలిటీ తీసుకుని డిఫాల్టర్స్ యొక్క మెడలు వంచి, వాళ్ల ఆస్థులను అమ్మి, రికవరీ చేసి, ఆ బ్యాంకును నిలబెట్టిన చరిత్ర గుజరాత్ రాష్ట్రానికి ఉంది. ఇప్పుడే ప్రతిపక్షనాయకుడు చంద్రబాబునాయుడుగారు చెప్పారు. నేను కూడా వాస్తవమే చెపుతున్నా. బ్యాంక్‌ను లిక్విడేట్ చేస్తూ, రిజిస్ట్రార్‌కు లెటర్ రాగానే, రాత్రికి రాత్రి ఆదరాబాదరాగా చేయవలసిన అవసరం ఏముంది? లిక్విడేట్ చేయడానికి 30 రోజుల టైమ్ ఉంటుంది. కాని 7వ తేదీన లెటర్ రాగానే, 8వ తేది కల్లా మురళీధర్‌రావు అనే అతన్ని లిక్విడేటర్‌గా నియమించారు. ఇది చాలా అన్యాయం. మీకు తెలుసు గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి సమక్షంలో నిర్ణయం తీసుకుని గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌ను ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌తో మర్జ్ చేశారు. ఈ రోజున ఈ బ్యాంక్ కూడా మంచి స్థితిలోనే ఉంది. ఆస్థులు ఉన్నాయి. మంచి డిపాజిట్‌దార్లు ఉన్నారు, మంచి ఉద్యోగస్థులు ఉన్నారు. ఈరోజుతో వాళ్ల strike అయిదో రోజుకు చేరుకున్నది. ఉద్యోగస్థులంతా చాలా ఎఫెక్టివ్‌గా పనిచేసి, సంక్షోభం ఏర్పడ్డాక దాదాపు 185 కోట్ల రూ.లు వసూలు చేశారు. కాబట్టి, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌ను ఏ విధంగా అయితే మర్జ్ చేశారో, అదే విధంగా ప్రూడెన్షియల్ బ్యాంక్‌ను కూడా లిక్విడేషన్ నుండి తప్పించి, అవసరమయితే, మరొకసారి ప్రధానమంత్రిగారితో, ఆర్థిక మంత్రితో మాట్లాడి వేరే నేషనలైజ్డ్ బ్యాంక్‌తో మర్జ్ చేసేందుకు ప్రయత్నం చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా డిఫాల్టర్స్ నుండి లోన్స్ వసూలు చేయడంలో ఇంతవరకు ప్రభుత్వం చర్య తీసుకోలేదు. తీసుకోవలసిన అవసరం ఉంది. ఉద్యోగస్థుల విషయం కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. కాబట్టి దయచేసి ప్రభుత్వం లిక్విడేషన్ విషయంలో పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, పోయిన వారం ప్రూడెన్షియల్ బ్యాంక్‌కు సంబంధించి మా పార్టీ అడర్జ్నమెంట్ మోషన్ ఇచ్చింది. అప్పుడు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు. నిన్న తెలుగుదేశం పార్టీ వాళ్లు కూడా ఇచ్చారు. అయితే పరిస్థితి ఎలా ఉందంటే, ఈ బ్యాంక్ డిపాజిటదార్ల ఆవేదనకు సంబంధించి కొంత సమాచారాన్ని, కొంత స్టడీ చేసి, విషయాలు చెప్పాలనుకుంటే, అందరికీ ఇచ్చిన తరువాత ఇప్పుడు ఆఖరులో నాకు అవకాశం ఇచ్చారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది నేను. మంచితనానికి ఫలితం ఇలా ఉంటుందా అన్నదే నాకు ఆవేదనగా ఉంది. ఇప్పుడు ఇక్కడ ఆరోపణలు, ప్రత్యారోపణలు వస్తున్నాయి. సహకార వ్యవస్థ సర్వ నాశనం అయింది అనే మాట మనందరికీ తెలిసిందే. గత ప్రభుత్వం నుండి జరుగుతూ వచ్చింది. గతంలోనే అంతా అయిపోయింది. ఇప్పుడేదో తిరగదోడటం సబబుగా ఉండదు. ప్రూడెన్షియల్ బ్యాంక్ డిపాజిటర్స్ 1,82,007 మంది ఉన్నారు. వారు అనేక ధర్నాలు, ఆందోళనలు చేశారు. అన్ని రాజకీయ పార్టీలను వారు ఆశ్రయించారు. అందరి దగ్గరకు వచ్చారు. కొంత మందికి 20 వేల రూ.ల లోపు పేమెంట్ చేశారు . ఇంకా 1,38,000 మందికి పేమెంట్ చేయవలసిన అవసరం ఉంది. ఈ మధ్యనే ప్రభుత్వం, నన్ను, నోముల నరసింహయ్యగారు, డి.ఎల్. రవీంద్రారెడ్డిగార్లతో ఒక సబ్ కమిటీని వేసింది. మేము కూడా మొన్న ప్రిన్సిపల్ సెక్రటరీగారి ఛాంబర్స్‌లో కూర్చొని చర్చించాము. డిఫాల్టర్స్‌ల్లో కొంత మంది చెల్లించగలిగే వారూ ఉన్నారు. కొంతమంది రాజకీయ పలుకుబడి గల వారూ ఉన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారు అన్నది ఇక్కడ అప్రస్తుతం. ఎవరన్నది అవసరం లేదు. అయితే ఈ విషయంలో కొంత లోతుగా చర్చిద్దాం అనుకున్నాము. డిపాజిటర్లకు న్యాయం చేయాలంటే, మొదటి దశలో బారోయర్స్‌ను ఒకసారి పిలిచి

చర్చించాలనుకుంటున్నాను. రేపు, మూడు బ్యాంకులకు సంబంధించి బ్యాంకుల వారీగా బారోయర్స్‌ను పిలిపించి చర్చించి, ఒక నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నాము. ఏదేమైనా డిపాజిటర్లో చాలా మంది వృద్ధులు, పెన్షనర్స్ ఉన్నారు. వాళ్ల జీవనోపాధి చాలా ఇబ్బందికరంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. కాబట్టి దీనికి సంబంధించి రాజకీయ భేదాభిప్రాయాలకు తావు లేకుండా ప్రూడెన్షియల్ బ్యాంక్‌ను కాపాడి, కొనసాగించడానికి, నడపడానికి, రివైవ్ చేయడానికి చట్ట పరిధిలో ఏ మాత్రం అవకాశం ఉన్నా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. గతంలో ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లి మాట్లాడి వచ్చారు. అవసరమయితే మరోసారి ఢిల్లీ వెళ్లి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏదైతే లైసెన్సును రద్దు చేసిందో, దానిని రివైవ్ చేయడానికి, అవసరమయితే కొంత ఫైనాన్స్ తెచ్చి, తద్వారా బ్యాంక్‌ను నిలబెట్టి, డిపాజిట్‌దార్లకు ఇబ్బంది కలగకుండా, బ్యాంక్‌ను రక్షించవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 2.10

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పేరు. అయితే నాకున్న ఇన్‌ఫర్మేషను ప్రకారం చట్టంలో ఒకసారి లైసెన్సు క్యాన్సిల్ చేశాక స్పెషలాఫీసరును వేయడానికి వీలు లేదు. ఎందుకు హడావుడిగా అర్ధరాత్రి లిక్విడేటరును ఎపాయింట్ చేశారన్నారు. రిజర్వు బ్యాంకు నుంచి వచ్చిన ఒక నోట్ తమరు చూశారనుకుంటాను. ప్రభుత్వం సహకరిస్తే త్వరగా ఇన్సూరెన్సు కంపెనీ నుంచి ఎమౌంటు తీసుకు వచ్చి, డిపాజిటర్సుకు పే చేస్తామని, చర్యలు తీసుకుంటామని 'ఈనాడు'లో రిజర్వు బ్యాంకు నుంచి వచ్చిన నోట్ చూసి ఉంటారు. కాని నాకు ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం ఒకసారి లైసెన్సు క్యాన్సిల్ అయినాక చట్ట ప్రకారం స్పెషలాఫీసరును వేసే ప్రావిజన్ లేదని మా వాళ్లు చెప్పిన మాట. లేకపోతే మరొక మాట మీరు అని వుండే వారు. 1 లక్షా 82 వేల మంది డిపాజిటర్సులో 1 లక్షా 78 వేల మంది డిపాజిటర్సు ఇంట్రెస్టు కాపాడటానికి రిజర్వు బ్యాంకు గైడెన్సు ప్రకారం లిక్విడేటరును ఎపాయింట్ చేయలేకపోయారని అనేవాళ్లు. ఇప్పుడు ఎమ్మెల్యేల సంగతి, రియాక్టు కావడం లేదని అంటే, గత అసెంబ్లీలో నేను ప్రతిపక్షంగా ఉన్నపుడు, ఇప్పుడు మాజీ శాసన సభ్యుడు, అప్పుడు తెలుగుదేశం సభ్యుడు ఒకరు ఎ.పి. సీడ్సు కార్పొరేషనులో అప్పు తీసుకుని ఒకటికి పది సార్లు పత్రికలలో వేసినప్పటికీ, మేము గొడవ పెట్టినప్పటికీ ఇప్పటికీ కట్టలేదు. అది రైతులకు సంబంధించింది. ఇంకా మాట్లాడుతున్నారు. మైకు దొరికితే చాలు, ఇష్టం వచ్చినట్లు మాట్లాడి, ప్రతిదానిలో రాజకీయాన్ని భూతద్దంలో చూసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు మాజీ శాసన సభ్యుడిగా ఉన్న ఆయనకు మొన్న టికెట్ కూడా ఇచ్చారు. ఇప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వం డిపాజిటర్సు ఇంట్రెస్టు కాపాడటం కోసం అన్ని రకాల చర్యలూ తీసుకుంటుంది. చర్యలు తీసుకునే భాగంలో మీరు కూడా సలహాలుంటే చెప్పండి. ఖచ్చితంగా యాక్షను తీసుకుంటాము. ఎంత పెద్ద వారైనా చర్య తీసుకుంటాము. చాలా మందిపై దీనిలో మీరు యాక్షను తీసుకున్న వారున్నారు. చాలా మందిని అరెస్టు చేశారు, చాలా మంది బెయిలు నుంచి బయటకు వచ్చారు. కోర్టు లిటిగేషనులో ఉన్నాయి చాలా. 2003లో ఇది మూత పడింది. అప్పటి నుంచి లీగల్ యాక్షను కూడా తీసుకున్నారు చాలమంది మీద. కోర్టులో లిటిగేషన్సు ఉన్నాయి.

ఖచ్చితంగా రివైవల్‌కి అవకాశం ఉంటే ఇప్పటికీ, చట్టంలో అవకాశం ఉంటే, ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది. గతంలో చేసింది. ఇంకా చేస్తాము. మీరేమి సలహాలు చెప్పినా తీసుకుంటాము.

1 లక్షా 82 వేల మందిలో 1 లక్షా 78 వేల మంది దాకా రూ.లక్ష లోపల చెల్లించాల్సిన డిపాజిటర్సు ఉన్నారు. లక్షకు పైగా ఇవ్వవలసిన వాళ్లు 4 వేల మంది వరకూ ఉన్నారు. అందరి డిపాజిటర్సు యొక్క ఇంట్రెస్టు కాపాడటానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. దానిలో ఏ మాత్రం అనుమానం లేదు.

గ్లోబల్ ట్రస్టు బ్యాంకు గురించి చెప్పారు. గ్లోబల్ ట్రస్టు బ్యాంకు కోఆపరేటివ్ బ్యాంకు కాదు. ప్రైవేటు బ్యాంకు అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇంతకు ముందు మంత్రి గారు చాలా పౌరుషంగా మాట్లాడేరు. కాని దాని జోలికి పోవడం లేదు. వారేం మాట్లాడేరో దానిలోకి పోవడం లేదు. నేను ప్రొవోక్ చేయడం లేదు. దయచేసి వినండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : మీరు ముఖ్యమంత్రి పేరు శాసన సభలో ఎత్తారు. లోన్ ఇచ్చినపుడు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరిచిపోతే గుర్తు చేయాల్సిన అవసరం నాకుంది. పౌరుషం కాదు.

MR. SPEAKER: In the interest of the House, please complete.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, 1 లక్షా 82 వేల మంది డిపాజిటర్సు ఉన్నారు. నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ విషయంలో అందరం కలిసి చేయాలి. ఇందాకా వెంకట రెడ్డి గారు చెప్పారు, పెన్షనర్సు డబ్బు డిపాజిట్ చేసుకున్నారు. పిల్లల చదువుల కోసం డిపాజిట్ చేశారు. పిల్లల పెళ్లిళ్ల కోసం డిపాజిట్ చేసిన వాళ్లున్నారు.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

ఇది రాజకీయమా అధ్యక్షా? అర్థం కావడం లేదు. ఎవరిని అన్నాం? ఈ రోజు ఈ చట్ట సభలో జరిగేది డిపాజిటర్సుగాని, ప్రజలు గాని వాచ్ చేస్తున్నారు. మన సమస్య ఎవరు మాట్లాడుతున్నారని వాచ్ చేస్తున్నారు. వాళ్ల తరపున మాట్లాడే అధికారం మాకు లేదా?

నేను ఈ సభ ద్వారా గవర్నమెంటుకు రిక్వెస్టు చేసేది, ఆర్.బి.ఐ. లైసెన్సు క్యాన్సిల్ చేసి, లిక్విడేటర్‌ని పెట్టమన్నారు. ఆర్.బి.ఐ. చెప్పేక మనకు ఒక స్కోప్ ఉంది. సెంట్రల్ బ్యాంకుకు అపీల్ చేయవచ్చు. వెంకట రెడ్డి గారు చెప్పినట్లు వారిని ముగ్గురుతో ఒక కమిటీగా వేశారు. మేము డిపాజిటర్సును పిలిచి మాట్లాడేము, అవన్నీ వచ్చే డబ్బులే, ఈజీగా వస్తాయంటున్నారు. ఇలాంటి సందర్భంలో లిక్విడేటరును మీరు పెట్టారు. గతంలో మేము ఆల్ పార్టీ మీటింగు పెట్టాము. ఆర్‌బిఐ డెప్యూటీ గవర్నరును పిలిచి డిస్కస్ చేశాము. నేను కోరేది, లక్ష రూపాయలు ఎటూ ఇస్తాము. ఇన్సూరెన్సు కవరవుతుంది. అది ఈ రోజు కాకపోయినా రేపైనా వస్తుంది. It is a matter of days. వారికి ఎలాగూ ఇవ్వవచ్చు.

సబ్జెక్టు డీవియేట్ చేయడం కోసం పాతవి చెప్పేరు. ఎ.పి. సీడ్ కార్పొరేషన్ విషయం చెప్పారు. మీరు యాక్షన్ తీసుకోండి. నేను కోరేది, ఈ బ్యాంకును రివైవ్ చేయడానికి అవకాశం ఉంది. గ్లోబల్ ట్రస్టు బ్యాంకును ఇంకో బ్యాంకులో మెర్జి చేశారు. దీనికి కూడా ఎసెట్సు ఉన్నాయి. డబ్బులున్నాయి. సర్‌ప్లస్ మనీ ఉంది. ఆ విధంగా అందరికీ న్యాయం జరిగే అవకాశం ఉంది. ఈ రోజు గవర్నమెంటును రిక్వెస్టు చేసేది, సెంట్రల్ గవర్నమెంటుకి 30 రోజులలోపు అపీల్ చేసుకోవచ్చు. ఇమీడియెట్‌గా అపీల్ చేయండి. ఆర్‌బిఐ లిక్విడేటరును స్టే చేయించండి . స్పెషలాఫీసరును వేయండి. అవసరమైతే మమ్మల్ని పిలవండి. మేము కూడా సజెస్టు చేస్తాము. అందరం కలిసి ప్రూడెన్షియల్ బ్యాంకును రివైవ్ చేద్దాము. పంతాలకు పోవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, నేను చెప్పాను, నాకున్న సమాచారం ప్రకారం దానికి స్పెషల్ ఆఫీసరును వేయడానికి ప్రొవిజన్ లేదని అన్నారు. అటువంటి ప్రొవిజన్ ఉంటే నేను ఖచ్చితంగా మాట్లాడి, చర్య తీసుకుంటాను. నేను చెబితే రెచ్చగొట్టేనంటారు. అప్పుడున్న హోం మినిస్టరు గారి తమ్ముడి అప్పుల చిట్టా – అక్రమాల పుట్ట అని వచ్చింది. ఇవన్నీ ఎందుకు? We are more concern about the depositors. బ్యాంకుకు సంబంధించి ఎంప్లాయీస్‌ను కాపాడటానికి, ప్రయత్నం

చేద్దామనుకుంటున్నాము. దీనికి సంబంధించింది మీ టైములో జరిగింది. అప్పుడు కొన్ని ప్రయత్నాలు మీరు చేశారు. ఇప్పుడు మేము చేస్తున్నాము. మాకు భేషజాలు లేవు. మీకు ఇంట్రెస్టు లేదని, 95 యాక్టులో మీకు అధికారం ఉందా అని, దీనిలో చూడటానికి కూడా మీకు అధికారం ఉందా అని, పొద్దున్న ఒక మాట అన్నారు. మధ్యాహ్నం మరో మాట చెబుతున్నారు. మేము అన్ని మాటలు చెప్పడం లేదు. మేము చెప్పేది, డిపాజిటర్సు ఇంట్రెస్టు కాపాడటానికి గాని, ఉద్యోగస్తుల సాధక బాధకాలు, ఇంట్రెస్టు కాపాడటానికి గాని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. దీనికి కావలసిన అన్ని చర్యలూ తీసుకోడానికి ప్రయత్నం చేశాం. తీసుకుంటున్నాం. ఇంకా తీసుకోడానికి మీరు ఇచ్చిన సలహాలు వుంటే వాటిని కూడా తీసుకుని we will take up the issue to the Government of India.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : 6వ తేదీన లిక్విడేషనుకు ఆర్డరు ఇచ్చారు. మీరు 8వ తేదీన లిక్విడేటరును ఎపాయింట్ చేశారు. బ్యాంకు రెగ్యులేషన్ యాక్టు 49 ప్రకారం సెక్షన్ 23 సబ్ సెక్షన్ 5 లో చాలా క్లియర్‌గా ఉంది. 30 రోజులలో అపీల్ చేసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం అపీల్ చేస్తారా లేదా? నేను స్ట్రెయిట్ క్వశ్చన్ అడుగుతున్నాను. వారు కాదంటే ఏం చేయాలో ఆలోచిస్తాము. చెప్పమనండి.

ము 2 . 20

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : పూరికే మైండ్‌లో ఏదో పెట్టుకుని మాట్లాడిందే మాట్లాడడం తప్ప అటువంటి చట్టం ఏదన్నా ఉంటే ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుంది అని చాలా క్యాటగరికల్‌గా చెప్పాను . అది వినకుండా మాట్లాడితే ఎట్లా ? వారు ఇది మూడవసారి లేవడం, నేను మూడవసారి చెప్పడం . ఎట్లా సార్ ఇది ? నాకున్న సమాచారం ఇది. వారు చెప్పింది చూచి, అధికారులతో చర్చించి అటువంటి ప్రొవిజన్ ఉంటే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని చెప్పాను .

మిస్టర్ స్పీకర్ : ప్రొవిజన్ ఉంటే చేస్తామని అంటున్నారు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను ఏమన్నాను అంటే, ఏదో మా మైండ్‌లో ఉన్నట్లు, వాళ్ల మైండ్‌లో ఏదీ లేనట్లు మాట్లాడుతున్నారు . మా మైండ్‌లో ఉంది ప్రజలే డిసైడ్ చేస్తారు . మేము దానికి పోవడంలేదు . స్పెసిఫిక్‌గా ఒకటి అడిగాను . చట్టప్రకారం ప్రొవిజన్ ఉంది . లిక్విడేషన్ చేసిన తరువాత , ఇంతవరకు మీ ఆఫీసర్స్ మీకు చెప్పకపోతే దానినిబట్టే అర్థం అవుతుంది . ఒక యాక్ట్ ఉంది . డీ రెగ్యులేషన్ ఏదయితే ఉందో, ఆర్‌బి ఐ లైసెన్సు లిక్విడేషన్ చేశారు . వినండి అధ్యక్షా . ఆర్‌బి ఐ లిక్విడేషన్ కోసం డైరెక్షన్స్ పంపినపుడు ప్రభుత్వ బాధ్యత కాదా ? మనకు ఆప్షన్స్ ఏమి వున్నాయి . మనం గుడ్డిగా లిక్విడేటర్‌ను పెట్టము కదా అధ్యక్షా ? ఇది రివైవ్ చేయగలుగుతామా ? మళ్లీ వత్తిడి తేగలుగుతామా వంటివి ఆలోచించకుండా నేను మూడుసార్లు చదివి వినిపించినా అలాంటిది వుంటే తప్పకుండా చేస్తామని అంటున్నారు . ఇది కరక్టు కాదు .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, చాలాసార్లు రోశయ్యగారు మాట్లాడుతూ చెప్పారు . చంద్రబాబు నాయుడుగారు మాజీ ముఖ్యమంత్రి అయినా ఇంకా ముఖ్యమంత్రే అనుకుంటున్నారు అని . నేను చాలా ఖచ్చితంగా చెప్పాను . ఆ ప్రొవిజన్ ఉంటే నేను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపుతామని క్యాటగరికల్‌గా చెప్పాను . ప్రొవిజన్ ఉంటే ఖచ్చితంగా చేస్తాను .

MR. SPEAKER: If there is a provision, the Minister will consider it. Now, we will get back to the short discussion.

SRI KANNA LAKSHMINARAYANA: If the provision is there, I will take up the issue with the Government of India.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః ఇక్కడ అలాంటిది ఉంటే అనేదానికి స్కోప్ లేదు . ఆఫీసర్స్ ఇక్కడే వున్నారు . గవర్నమెంట్‌కు ఎప్పటికప్పుడు అసిస్ట్ చేస్తారు . ఖచ్చితంగా ప్రొవిజన్, సెక్షన్ ఉంది . దాని ప్రకారం భారతప్రభుత్వానికి అపీల్ చేయడానికి 30 రోజుల టైం ఉంది . ఇప్పటికి వారం మాత్రమే అయింది . ప్రభుత్వం ఎప్పటికప్పుడు దాటవేసే వైఖరి అవలంబిస్తున్నారు . పదే పదే విషయాలు చెప్పాము . ఇందులో అధికార పక్షానికి చెందిన ఎంఎల్ఏలు, ముఖ్యమంత్రిగారి బంధువులు వున్నారు . అలాంటివి వున్నపుడు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది . తిరిగి ఆరోపణలు మాపై పెడుతున్నారు . ప్రభుత్వానికి చాలా స్పష్టంగా చెప్పినా ఏ మాత్రం ముందుకు రావడంలేదు . ఈ బ్యాంకు లిక్విడేట్ చేయించితే ఎవరయితే అప్పులు తీసుకున్నారో వారితో కట్టించే పని ఉండదు , ఆ విధంగా కావాలని తప్పుదారి పట్టించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు, నిజాయతీగా ఎవరయితే డబ్బులు కట్టారో వారినే తిరిగి విమర్శించే పరిస్థితి ఉంది . ఈరోజు వాళ్లు స్టేట్‌మెంట్స్ కూడా చూపిస్తున్నారు . డబ్బులు కట్టినవారిని విమర్శించి, కట్టనివారిని కట్టించుకోకుండా, ఈ ప్రభుత్వం కావాలని, సహకార చట్టం ప్రకారం వీళ్ల దగ్గర కూడా డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది . కావాలని డైల్యూట్ చేస్తున్నారు . ఇది మంచిది కాదు . మీరు సెంట్రల్ గవర్నమెంట్‌కు అపీల్‌చేసి ఈ బ్యాంకును రివైవ్ చేయకుండా పోవడానికి నిరసనగా మాపార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులంతా సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, నేను ముందే చెప్పాను . ఆయన మైండ్‌లో ఒకటి పెట్టుకుని దురుద్దేశ్యంతో మాట్లాడుతున్నారు తప్ప సమస్య మీద నిజంగా కన్సరన్ ఉండి కాదు అని చాలా క్లియర్‌గా చెప్పాను . ఆర్‌బిఐ సెక్షన్ 22 క్రింద 4 . 10 2004 నాడు నోటీసు ఇచ్చింది . బ్యాంకు 12 . 10 . 2004 నాడు బ్యాంకుకు ఉన్న ఫైనాన్సియల్ పొజీషన్ ఇప్పటివరకు ఏదైతే గౌరవ శాసనసభ్యులు చెప్పారో ఇవన్నీ ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ -- " It is therefore, our considered opinion that the interest of the depositors and general public will be well served by allowing the bank, which is in existence for more than eight decades to continue, as it is evident from the restructuring package submitted to you and also considering the above points, the bank has got tremendous potential for sustenance and growth with this revival." 12 . 10 . 2004 నాడు రిజర్వ్ బ్యాంకు నుండి రిప్లయి వచ్చింది . బ్యాంకు పరంగా కోపరేటివ్ స్పెషల్ ఆఫీసర్ ఎవరయితే ఉన్నారో ప్రభుత్వం ఇంటెన్షన్ బ్యాడ్‌గా ఉంటే వెంటనే రియాక్టయి పంపాల్సిన రిప్లయి చూచి బ్యాంకు రివైవ్ కావడానికి అవకాశం ఉంది కాబట్టి చేయాలని కోరిన పరిస్థితి . నేను ముందే చెప్పాను, దురుద్దేశ్యంతో మాట్లాడుతున్నారు, మైండ్‌లో ఒకటి పెట్టుకుని మాట్లాడుతున్నారు అని చెప్పాను . ఆయన చదివిన ప్రొవిజన్ యాక్ట్‌లో ఉంటే ఖచ్చితంగా తీసుకుంటామని ఖచ్చితంగా స్పష్టమైన హామీ ఈ సభకు ఇచ్చిన తరువాత సమస్య పట్ల కాదు . అందుకే వాళ్లకు ప్రజలు బుద్ధి చెప్పారు . చెప్పిన తరువాత కూడా బుద్ధి తెచ్చుకోలేదు అంటే అది ప్రజలే తేల్చుకోవాలి తప్ప ఇంతకంటే నేనేమీ చెప్పలేను .

MR. SPEAKER: Now, no more on this issue. We are going into the short discussion.

## లఘుచర్చ

## రాష్ట్రంలోని నీటి పారుదల ప్రజెక్టులను పూర్తిచేయుట, వాటికి సంబంధించిన టెండర్ల గురించి

(కొనసాగింపు)

SRI KOMIREDDY RAMULU: If some body quotes section of law, he should immediately say whether that section is there or not?

{Interruptions}

MR. SPEAKER: Now, the matter is closed. Please take your seat.

శ్రీ దేవినేని రాజశేఖర్ ( నెహ్రూ ) అధ్యక్షా దాదాపు 6 నెలల కాలం నుండి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర రైతాంగం మొత్తానికి కొత్త ఆశలు చిగురించాయి . దాదాపు రు 46 వేల కోట్లతో రెండు సంవత్సరాలలో పూర్తి అయే ప్రాజెక్టులు గానీ, 5 సంత్సరాలలో పూర్తయే ప్రాజెక్టులు గానీ అదేవిధంగా ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని రైతుబిడ్డగా మొట్టమొదట అధికారంలోకి వచ్చి ఈ ప్రాజెక్టులపై దృష్టి కేంద్రీకరించి మొట్టమొదటి బడ్జెట్‌లోనే రు 46 వేల కోట్లు పెడతామని చెప్పి, రాష్ట్ర రైతాంగం ఆశలకు చేయూత ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిగారిదే అని నేను చెబుతున్నాను. నిన్న సహచర శాసనసభ్యులు శ్రీ తమ్మినేని వీంభద్రంగారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఈ ముఖ్యమంత్రిగారు ఎలాట్ చేసిన రు 46 వేల కోట్ల గురించి మేము అడ్డురాము, మీకు తప్పకుండా సహక రిస్తాము అంటూ, రాష్ట్ర రైతాంగం మొత్తం కూడా డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి మీద ఎన్నో ఆశలు పెట్టుకుంది, అదేవిధంగా ఉంటే ప్రతిపక్ష నాయకుడిని కూడా రాష్మ్ర రైతాంగం గుర్తించేది అన్నారు . కానీ ఆ రోజు వారు ఏ విధమైన ముందడుగు వేయకుండా 9 సంవత్సరాల కాలంలో నీరు మీరు, ఇంకుడు గుంతలు అని కాలక్షేపం చేసి కొన్ని వేల కోట్ల రూపాయల ధారాదత్తం చేసి దాదాపు రు 40 వేల కోట్లు ఎందుకు ఖర్చుపెట్టారో తెలియకుండా రాబోయే భావి తరానికి ఏమీ చూపించకుండా, ఈ రోజు ఈ ప్రాజెక్టులకు అడ్డుపడాలని ఆలోచన చేయడం మంచిది కాదని నేను ఈ సభాముఖగ్రా మీద్వారా తెలియజేస్తున్నాను .
మ.2.30

ఈవాళ నేను చెబుతున్నాను, నేను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుంచీ .........

( శ్రీమతి పి.అరుణచే అంతరాయం )

మీరు 1989 లో వచ్చారు, కాని నేను 1983 నుంచీ శాసన సభ్యుడిగా వుంటున్నాను, మీరు కూర్చోండి. నేను ఈ రాజకీయాలలోకి రాకముందు నుంచీ, మా కృష్ణా డెల్టా రైతాంగమంతా పులిచింతల కట్టాలి, పోలవరం ప్రాజక్ట్ కట్టాలని ఆలోచన చేసే వారం. అన్ని ప్రతిపక్ష పార్టీలూ కూడా కూర్చుని, పులిచింతల కడితే ఎకరానికి బస్తా చొప్పున ఇద్దామని ఒక తీర్మానం చేసాము, దానికి ఈ రోజుకూ కట్టుబడి వున్నాము. ఆ విధంగా ప్రభుత్వానికి సంవత్సరానికి రు.65 కోట్లు వస్తుంది. నాకు తెలియక ముందు, దానికి దామోదరం సంజీవయ్య గారు శంకుస్థాపన చేసారు. నాకు తెలిసీ స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు శంకుస్థాపన చేసారు. ఇప్పుడు శంకుస్థాపన జోలికి వెళ్లకుండా, డైరక్ట్‌గా భూమి పూజ చేసి, అక్కడ వున్న కాంట్రాక్టర్లకు పులిచింతల ప్రాజక్ట్‌ను అప్పగించి ముందుకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నారు మా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు.

కాని గత ప్రభుత్వ నేతలు వారికీ, వీరికీ తగువు పెట్టడమే కాకుండా, దానిని ప్రొలాంగ్ చేసి, వున్న పరిస్థితిని రాష్ట్ర ప్రజలకు తెలియకుండా చేసారు. ఈ రోజున పులిచింతల ప్రాజక్ట్ క్రింద ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముఖ్యమంత్రి గారు కలసి మాట్లాడి, నేను మీ బాధలను తీరుస్తాను, మీకు న్యాయం చేస్తాను, మీరు ఆదుర్దా పడవలసిన అవసరం లేదు, పులిచింతల ప్రాజక్ట్ వల్ల నల్గొండ జిల్లా వారికి, కృష్ణా డెల్టాకు మొత్తం పనికివచ్చే కార్యక్రమాన్ని తీసుకుంటున్నాను, నాకు కోపరేట్ చేయమని ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారంటే ఆయన మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారే. ఈ రోజున పులిచింతల ప్రాజక్ట్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. కృష్ణా డెల్టా గురించి మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రజల యొక్క ప్రయోజనాలను కాపాడేందుకు వెనుకబడిన ప్రాంతాలలో వారికి కావలసినవన్నీ కూడా ఒక సమాన ప్రాతిపదికన కట్టాలి, వారికి అందరికీ సాగునీరు, త్రాగునీరు ఇవ్వాలి, ఈ రాష్ట్ర ప్రజలకు, వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని ఆలోచన చేస్తున్నారు.

నేను ఒకటే చెప్పదలచుకున్నాను. కృష్ణా డెల్టాలోకి వచ్చే నీరు తక్కువ. అందువల్ల కృష్ణా డెల్టాకు గోదావరి నీటిని కనుక అనుసంధానం చేసినట్లయితే చాలా ప్రయోజనకరంగా వుంటుంది. ఆ విధంగా చేయకపోయినట్లయితే, ఒక్క కృష్ణా డెల్టాకే కాదు, తెలంగాణా ప్రాంతాలలో చాలా జిల్లాలలో ఈ నీటి సమస్య తీవ్రంగా ఎదుర్కొనే అవకాశం వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ఒక విన్నపం చేస్తున్నాను. రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకులకు కూడా ఒక విన్నపం చేస్తున్నాను. మహారాష్ట్రలోని మహాబలేశ్వరం దగ్గర కృష్ణా నది ప్రారంభమవుతుంది. అక్కడ కొయినా ప్రాజక్ట్ వుంది. ఆ ప్రాజక్ట్ నుంచి 150 టి.ఎం.సి.ల నీరు వృథాగా అరేబియా సముద్రంలో కలిసిపోతోంది. అదే కాకుండా టాటా హైడల్ ప్రాజక్ట్ కట్టారు. దాని నుంచి 300 టి.ఎం.సి.ల నీరు సముద్రంలోకి వృథాగా కలిసిపోతోంది.

ఒకసారి మనం మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని మరల కృష్ణానదిలోకి వచ్చే విధంగా ఏర్పాటు చేసినట్లయితే, కృష్ణా నదిలో మనకు కావలసిన నీరు వుంటుంది. 1999లో నేను శాసన సభ్యుడిగా వున్నాను. ఆ రోజున ఆల్‌మట్టి ఎత్తు పెంచారని జనార్ధనరెడ్డి గారి నాయకత్వంలో మేము ఆందోళన చేసాము, కాని ప్రభుత్వం దానిని గురించి పట్టించుకోలేదు. దేవెగౌడ ప్రధాన మంత్రిగా వుండగా దాని ఎత్తు 512' నుంచి 519' పెంచుతున్నారు, కృష్ణా డెల్టా సర్వనాశనమవుతుందని అంటే ఆ రోజు 'కిమ్' అనకుండా కూర్చున్నారు. ఆ రోజున సెంట్రల్ గవర్నమెంట్ వారి బలం మీద ఆధారపడి వుంది. కాని వారు పట్టించుకోలేదు. ఈ రోజు కృష్ణా డెల్టాకు ఈ విధమైన ఖర్మ పట్టింది అంటే, అందుకు గత ప్రభుత్వం చేసిన పనులే కారణం.

అంతే కాకుండా, ఆ రోజున ఆల్‌మట్టి ఎత్తు పెంచడం వలన వరద నీరు వస్తే మనకు నీరు వస్తోంది తప్ప, లేకపోతే మనకు చుక్క నీరు రావడంలేదు. అటువంటి పరిస్థితులలో ఎవరూ ఊహించని నిర్ణయాన్ని మన రాష్ట్ర ముఖ్య మంత్రిగారు తీసుకున్నారు. పోలవరం బ్యారేజ్ కట్టాలి, అక్కడ నుంచి 80 టి.ఎం.సి.ల నీటిని ప్రకాశం బ్యారేజ్‌కు కలపాలి, అప్పుడే కృష్ణా డెల్టా ఆయకట్టను స్థిరీకరణ చేసిన వారమవుతామని సంకల్పించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కృష్ణా డెల్టాను స్థిరీకరించి అది ఎడారిగా మారకుండా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు పనులు కల్పించే విధంగా వారు నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా డెల్టా వారందరి తరపునా నేను ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అదే విధంగా దుమ్ముగూడెం ప్రాజక్ట్ నిర్మాణానికి సుమారు రు.6000 కోట్లకు పైన ఖర్చవుతుంది. అది కృష్ణా డెల్టాకే కాదు, తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడ్డ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి, ఆ జిల్లాలనన్నిటినీ సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో ఈ రోజున రాష్ట్ర ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్ర వేసే విధంగా కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దుమ్ముగూడెం ప్రాజక్ట్ అంటే ఒకప్పుడు ఎవరికీ తెలియదు. అటువంటి దుమ్ముగూడెం ప్రాజక్ట్ నిర్మాణాన్ని సంకల్పించి ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన ఘనత మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది.

దుమ్ముగూడెం ప్రాజక్ట్ టెయిల్ పాండ్ ద్వారా 180 టి.ఎం.సి.ల నీటిని తీసుకొచ్చి నాగార్జునసాగర్ వద్ద నిర్మిస్తున్న టెయిల్ పాండ్‌కు అనుసంధానం చేస్తున్నారు. దానివల్ల ఈవాళ నాగార్జునసాగర్ ఆయకట్టలో సాగు చేసుకోవడానికి, లెఫ్ట్, రైట్ కెనాల్స్ ద్వారా సాగునీటి సరఫరాకు, ఖమ్మం జిల్లాలో అధికంగా సాగు చేయబడే ఆయకట్టకు, పశ్చిమ గోదావరి, కృష్ణా డెల్టాలలోని అధిక ఆయకట్టకు సాగునీరు అందించేందుకు వీలవుతుంది. దుమ్ముగూడెం ప్రాజక్ట్ టెయిల్ పాండ్ నుంచి నాగార్జున సాగర్ టెయిల్ పాండ్‌కు అనుసంధానం కనుక చేసి, టెయిల్ పాండ్ ఎత్తు 103 మీటర్లకు పెంచినట్లయితే లిఫ్ట్ ద్వారా నీటిని వినియోగించుకోవచ్చు, ఖర్చు కూడా తగ్గుతుంది. నాగార్జునసాగర్‌లో వున్న 7 రివర్సబుల్ టర్బైన్స్ ద్వారా సాగర్‌లో వుండే నీటిని ఫ్లో చేయవలసిన అవసరం వుంది. దాని ద్వారా నాగార్జునసాగర్ ఆయకట్ట కాని, కృష్ణా డెల్టా ఆయకట్ట కాని, తెలంగాణా

ప్రాంతాలలోని ఖమ్మం, నల్గొండ, కోస్తా ప్రాంతంలోని పశ్చిమ గోదావరి, కృష్ణా డెల్టాలోని ఆయకట్టను స్థిరీకరించడమే కాకుండా కొత్త ఆయకట్టను కూడా సాగులోకి తీసుకురావడానికి అవకాశం వుంటుంది.

అయితే ఈ ప్రాజక్ట్‌లను మనం కట్టడానికి సంకల్పించినపుడు కొంతమంది వారి ముఖాలకు డబ్బులు ఎక్కడ వుడ తాయన్నారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ముందుకు వస్తూంటే, వీరికి పర్మిషన్స్ ఎక్కడ వస్తాయన్నారు. 1983లో తెలుగు గంగ ప్రాజక్ట్ కట్టినపుడు, ఆ రోజున వారికి సి.డబ్ల్యు.సి. పర్మిషన్ రాలేదు, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రాలేదు. కాని ఆ రోజున మన ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ గారి ద్వారా చెక్ అందించిన విషయం మీకందరికీ తెలుసు. దానికి ఈ నాటికీ క్లియరెన్స్ రాలేదు.

గత 9 సంవత్సరాల కాలంగా వారు ఏ ప్రాజక్ట్‌లనైతే నిర్లక్ష్యం చేసారో, దేని గురించైతే రైతాంగానికి వ్యతిరేకులయ్యారో, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్నది. ప్రాజక్ట్‌ల నిర్మాణం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం హృదయాలలో శాశ్వతంగా గూడు కట్టుకున్నది. రైతాంగం అడిగేది టెండర్ల గురించి కాదు, మాకు సాగు నీరు కావాలి, త్రాగు నీరు కావాలని అడుగుతున్నారు. పుట్టిన పిల్లవాడు 6 నెలలలోనే పరుగెత్తలేడు, అందుకు కొంత సమయం కావాలి.
మ.2.40

ఏదైనాకొన్ని రోజుల సమయం కావాలి. వారిని రెండు సంవత్సరాలు ఆగమనండి, ముందుకు ఎలా వెళుతున్నామో అప్పుడు చూడమనండి. ఆ రెండు సంవత్సరాల కాలంలో మేము వేసే అడుగునుబట్టి ఏదైనా లోపం ఉంటే అప్పుడు ప్రశ్నించమనండి. ఏదైనా అన్యాయం జరిగితే చెప్పమనండి. ఇంతవరకూ కాంట్రాక్టర్లను పిలవలేదు. అప్పుడే రు.13,000 కోట్ల కరప్షన్ జరిగిందని చెబుతున్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రజల దృష్టిని మార్చేలా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు. 9 సంవత్సరాల కాలంలో ఎప్పుడైనాసరే, నేను 5 సంవత్సరాలు అందులో భాగస్వామ్యంగా ఉన్నాను. తరువాత 4 సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా ఇటువైపు నుండి ఎవరైనా, కట్టే ప్రాజెక్టుల మీద వారువేసే పునాది రాళ్ల మీద ఆ రోజు ఎవరైనా విమర్శించారాఅని అడుగుతున్నాను. కట్టండని అన్నారే తప్ప మేము అడ్డు పడతాము, మీరు డబ్బులు తింటున్నారని ఆ రోజున శాసన సభలో, బయట ఎవ్వరూ అనలేదు. నేను ఒక్కటే చెప్పదలచాను.

ఆ రోజు రాజశేఖరరెడ్డిగారు, వారు వేసిన పునాది రాళ్ల మీద చెట్లు నాటారుతప్ప మేము కట్టనివ్వమని అడ్డు పడలేదు. నేను ప్రతిపక్షనాయకులకు తమ ద్వారా ఒక్కటే చెప్పదలచాను. అక్కడ ఉన్న వారి అసలు స్టాండ్ ఏమిటనేది తమద్వారా అడుగుతున్నాను. ఈ రాష్ట్ర రైతాంగానికి ఏమి ఇవ్వాలని అనుకుంటున్నారు. భవిష్యత్ తరానికి ఏమి ఇవ్వాలని అనుకుంటున్నారో చెప్పమనండి. ఈ ప్రాజెక్టులు కట్టాలా, లేకుంటే కట్టకుండా అడ్డు పడాలని అనుకుంటున్నారా లేదా ఊరికే అరచేతిలో వైకుంఠం అప్పుడు చూపినట్లుగా ఇప్పుడుకూడా ఆ విధంగా చేయాలని అడ్డు పడాలనే ఉద్ధేశ్యంతో ఉన్నారాఅని తమ ద్వారా అడుగుతున్నాను. వారు రు.40,000 కోట్లు ఖర్చు పెట్టారు. ఒక్కసారి వెనుకకు తిరిగి చూస్తే మేము ఈ ప్రాజెక్ట్ కట్టామని ఒక్కటే ఒక్కటి చూపించమనండి , ఏమి చేశారో చెప్పమనండి. ఆ డబ్బులు ఏమి చేశారో చెప్పమనండి. దేనికి ఖర్చు పెట్టారో చెప్పమనండి? ' నీరు మీరు'అని అన్నారు. ఎక్కడైనా ఇంకుడు గుంటలు ఉన్నాయాఅని అడుగుతున్నాను. నేను మొన్ననే ఎస్టిమేట్స్ కమిటి తరఫున చిత్తూరు జిల్లాకు వెళ్లాను. అక్కడ రు.110 కోట్లు నీరు మీరు క్రింద ఖర్చు పెట్టారని అన్నారు. వాటర్ లెవెల్ ఏమయినా పెరిగిందా, ఏమైనా సాగు చేశారా అంటే ఒక్క ఎకరం కూడా సాగు చేయలేదు. రు.110 కోట్లు దుర్వినియోగం అయింది. ఇంకుడు గుంటలు ఇంకి పోయాయి.

ఈ విధంగా వారు పరిపాలన చేశారు. మేము ఈనాడు ముందుడగు వేయాలని అనుకుంటున్నామో, ఏదయితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు ప్రయోజనాలను ఆశించి ముందుకు వెళ్లాలని అనుకుంటున్నారో, వ్యవసాయ కార్మికులకు పని

కల్పించాలని అనుకుంటున్నారో, ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని అనుకుంటున్నారో, అందుకుగాను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికి చేయుతను ఇవ్వమనండి.

ఒక రెండు సంవత్సరాలు ఓపిక పట్టమనండి ఎంతవరకూ ముందుకు వెళతామో చూడమనండి. ఏ విధంగా ఖర్చు పెడతామో చూడమనండి. ఆనాడు ఒకవేళ ఏమైనా అవినీతి జరిగితే బయట పెట్టమనండి. అసెంబ్లీలో చర్చ చేయమనండి. లేదా బయట చెప్పమనండి. నేను తమ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే, ఉన్న ప్రాజెక్టులకు అనుమతికి స్పెషల్ ఆఫీసర్‌ని వేశారు. తద్వారా స్పీడప్ చేసి రాష్ట్ర ప్రజలకు మొత్తం ఈ ప్రాజెక్టుల్లో కొన్ని ప్రాజెక్టులనయినా ముందుకు తీసుకువెళితే 5 సంవత్సరాల కాలంలో ఆ సగం వరకయినా తీసుకువెళితే ఈ రాష్ట్ర ప్రజలలో శాశ్వత ముద్రను వేసుకుంటారు. రైతాంగం శాశ్వత ముద్ర వేసుకుంటుంది. అదే రాష్ట్ర ప్రజానీకానికి కావలసింది. ఆ రోజున నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు కట్టి ఈరోజు వరకూ రైతుల గుండెల్లో ఎలా ఉన్నామో, రేపు, రాబోయే కాలంలో పులిచింతల, పోలవరం, దుమ్ముగూడెం, దేవాదుల, ఎస్.ఎల్.బి.సి, నెట్టెంపాడు, గాలేరు నగరి, హంద్రీనీవ విషయంలో కూడా ప్రజలలో ఆ విధంగానే ఉంటారు. ముందు చూపుతో ముఖ్యమంత్రిగారు ముందుకు వెళుతున్నారు. వారికి మారల్‌గా సపోర్ట్‌ని ఇవ్వమనండి. ముందుకు రమ్మనమనండి.

వారి నాయకులు చేయని పనిని మా నాయకులు చేస్తున్నందుకు సంతోషించమనండి. ఈ రోజు ప్రజలు టెండర్ల గురించి ఆలోచించడం లేదు. ఏ విధంగా రాష్ట్రాన్ని రక్షిస్తారు, ఎక్కడి నుండి నీరు తీసుకువస్తారు, ఏ విధంగా రాష్ట్ర ప్రయోజనాలను రక్షిస్తారు, ఏ విధంగా రాష్ట్ర రైతాంగాన్ని రక్షిస్తారుఅనే ఆలోచనతో ఉన్నారు. అంతేగాని పొలిటికల్ జిమ్మిక్స్‌ని వారు నమ్మరు. వారంతా మనకన్నా తెలివైనవారు. ఈ రాష్ట్ర ప్రజలు రైతాంగం అంతా తెలిసినవారే. ఎవరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారనేదానికి ఆలోచన చేస్తున్నారు. వారికిప్పుడు 47 సీట్లు వచ్చాయి. వారు ఇదే విధంగా అడ్డు పడుతూ ఉంటే, వారి సంఖ్య ఒక అంకెకు వెళ్లే పరిస్థితి వస్తుంది. కాబట్టి వారి నాయకులకు తమ ద్వారా తెలిపేదేమంటే, ప్రాజెక్టులకు అడ్డం పడవద్దనీ, చేసే కార్యక్రమాలకు సపోర్ట్ ఇవ్వమనండి. మేము ఒకవేళ ఫెయిల్యూర్ అయితే అప్పుడు చెప్పమనండి. ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒకవేళ నేను ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నేనే ప్రజలకు దూరమవుతానని అన్నారు. కాబట్టి మంచి కార్యక్రమాలలో తప్పకుండా వారంతా సహకరిస్తారని, మారల్ సపోర్ట్ ఇస్తారని, ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పూర్తి సహకారాన్ని ఇచ్చి ముందుకు నడుస్తారని ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ జి. ముకుందరెడ్డి(పెద్దపల్లి): అధ్యక్షా, మన రాష్ట్రం వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం. ఈరాష్ట్రం ఆర్థిక వ్యవస్థ మొత్తం కూడా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే 80 శాతం ప్రజానీకం, ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనయానం సాగిస్తున్నారు. అటువంటి సంధర్భంలో గ్రామీణ వ్యవస్థ మీద మన ఆర్థిక ప్రగతి ఈ రాష్ట్ర అభివృద్ధి అంతా కూడా ఆధారపడి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యంగా, వ్యవసాయానికి కావలసింది, ప్రాధాన్యతా రంగంలో మొట్టమొదట నీటి వనరులను సమగ్రంగా వినియోగించుకోవడం. దాని తరువాత విద్యుచ్ఛక్తి. మన రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ముఖ్యంగా 392 లక్షల ఎకరాలు సేధ్యపు భూమి ఈ రాష్ట్రంలో ఉంది.

2,764 టియంసి నీటి సామర్థ్యం ఉన్న పరిస్థితిలో 1,500 టియంసి నీటిని వినియోగించుకొని కేవలం 1,33,00,000 ఎకరాలు మాత్రమే వ్యవసాయానికి ఉపయుక్తంగా వాడుకుంటున్న సందర్భంలో గోదావరి జలాలు 3,000 టియంసి నీరు వృధాగా పోతున్న సందర్భంలో గత అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వ ప్రాధాన్యతా బేధాల వల్ల తారతమ్యాలవల్ల ఈనాడు సాగునీటికి సామర్థ్యం తగ్గి మన రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నీటిపారుదల రంగాన్ని విస్మరించడంవల్ల ముఖ్యంగా పట్టణాలకు, గ్రామాలకు, పరిశ్రమలకు రావలసిన నీటిని మనం వాడుకోలేని పరిస్థితి ఉంది. దీని వల్ల ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం కరువు

పరిస్థితులు ఏర్పడడమే కాకుండా, వెనకబడిన ప్రాంతాలకు తీవ్రమైన దుర్భిక్ష, వర్షాభావ పరిస్థితి ఏర్పడి ఈ కరువు వల్ల ప్రజలందరూ ఆకలి మంటలతో ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.

అదంతా గత 16 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ పాలన దుష్ఫలితాలే. వేలాది మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. ముఖ్యంగా 16 సంవత్సరాలు నీటి గురించి విస్మరించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రతీ ఎన్నికల ముందు, ఎప్పటికప్పుడు వారికి జ్ఞాపకం వచ్చినప్పుడు ప్రజలను ఏ విధంగా వంచించాలని, ప్రజలను ఆకర్షించాలని ప్రజాకర్షణ స్లోగన్స్ తీసుకువచ్చి మభ్య పెట్టడం, అనుత్పాదకత రంగంలో ఖర్చు పెట్టడంతప్ప ప్రాయోజిత పనులను, శాశ్వత పనులను చేపట్టి ప్రజానీకానికి పని కల్పించాలని వారి జీవన పరిస్థితులను మెరుగుపరచాలని వారి ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని వారు కూడా సమాజంలో అన్ని వర్గాల ప్రజలమధ్యన గౌరవ ప్రదంగా ఉండాలనే విధంగా ప్రయత్నం చేయాలని ఆ 16 సంవత్సరాల కాలంలో ఎట్టి ప్రయత్నం చేయకపోవడంవల్ల ఈ రోజు జరిగే పరిణామాలవల్ల నైతికంగా వారు బాధ్యత వహించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈరాష్ట్రంలో గత 16 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో ఈ ప్రాధాన్యతా రంగాలను విస్మరించి 50,000 కోట్ల రుపాయలు అప్పు చేసి కేవలం కొన్ని అప్రధాన్యతా రంగాలను ఎంచుకొని వాటికి ఖర్చు చేశారు. ఇప్పుడే మిత్రులు కూడా వాటి గురించి ప్రస్తావించారు.

మ.2.50

నీరు – మీరు , ఇంకుడు గుంటలు, జన్మభూమి వంటి కార్యక్రమాల సందర్భంగా సంవత్సరానికి రూ.350 నుండి 400 కోట్లు ప్రచార పర్వం నిమిత్తం ఖర్చు చేశారు. ప్రజలు తీవ్రమైన దుర్భిక్ష, వర్షాభావ పరిస్థితులో ఉన్నా, ఆనాటి ప్రభుత్వం ఆదుకోలేని పరిస్థితిలో ఉండేది. ఆనాడు గ్రామీణ రైతాంగం, ప్రజానీకం అనేక కష్టనష్టాలను అనుభవించారు. సాగునీరు, త్రాగు నీటి అవసరాలను తీర్చలేని పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడ్డాయి. మొన్న జరిగిన ఎన్నికల్లో వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే, ప్రాధాన్యతలను సవరించుకొని, రాష్ట్రాన్ని బాగు పరచాలన్న ఉద్ధేశ్యంతో, పేద, బలహీన వర్గాల వారి ఆర్థిక స్థోమతను పెంచాలని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేయాలన్న అంశాన్ని ముందు పెట్టుకొని అనేక చర్యలు చేపడుతోంది. రైతాంగానికి ఉచిత విద్యుత్ నిమిత్తం రూ.1300 కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేసి ఈ ప్రభుత్వం తీసుకొన్న విప్లవాత్మకమైన నిర్ణయం అని తెలియజేస్తున్నాను. బావుల క్రింద వ్యవసాయం చేసుకోడానికి వాడుకున్న కరెంటు ఖర్చు నిమిత్తం సుమారు 400 కోట్ల వ్యయాన్ని మాఫీ చేసి రైతుల పట్ల ఉన్న ఉదారతను ఈ ప్రభుత్వం చాటుకొంది. రానున్న రోజుల్లో చిన్నా భిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి, రాష్ట్ర ప్రజలు అభ్యున్నతిని సాధించాలంటే, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ......

(అంతరాయం )

మీరు చేసిన విషయాలు చెపుతాను. వినండి. కాల వ్యవధిని నిర్ణయించుకొని 26 ప్రాజెక్టుల నిర్మాణం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు 70 లక్షల ఎకరాలతోబాటు 60 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యాలు కల్పించాలి. 36లక్షల ఎకరాలను స్టెబిలైజ్ చేసి, ఒక కోటి 20లక్షల ప్రజలకు మంచి నీటి సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. అనేక సంవత్సరాలుగా కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ ప్రభుత్వం ఒక మంచి నిర్ణయాన్ని తీసుకొని ప్రాజెక్టు పనులను మొదలు పెట్టింది. తెలంగాణా ప్రాంతంలో గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, గుప్తా ఎత్తిపోతల పథకం, శ్రీశైలం ఎడమగట్టు కాలువ, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేజ్ 2, శ్రీరాం సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్, భీమ ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌లను ఒక నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్న మంచి నిర్ణయం తీసుకొన్నారు. ఇవన్నీ వెనుకబడిన ప్రాంతాల ప్రజల ఆశాకిరణాలుగా కనిపిస్తున్నాయి. కానీ, వీటి యింప్లిమెంటేషన్‌లో చాలా ఇబ్బందులు ఉన్న విషయాలు అందరికీ తెలుసు. తెలంగాణా ప్రాంతం లోని 27 లక్షల ఎకరాల భూమికి సాగు నీటిని అందించాలన్న లక్ష్యంతో, ఈ

ప్రయత్నాన్ని ప్రారంభించారు. సంతోషం. కానీ, దీంట్లో ప్రజలకు, రాజకీయ పార్టీలకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం ఏవిధంగా స్పందించి నిర్ణయం తీసుకొంటారో వాటిపైనే నిర్మాణ పనులు ఆధారపడతాయని తెలియజేస్తున్నాను.

నిధుల సమీకరణ గురించి మనందరకు తెలుసు. ప్రభుత్వం ఆశాభావ పరిస్థితుల్లో ఉంది. ఆర్థిక సంస్థలు ముందుకు వచ్చాయి. గత 9 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ, కేంద్రంలో ఏర్పాటైన యు.డి.ఎఫ్.. ఎన్.డి.ఏ. ప్రభుత్వాలతో భాగస్వామ్యం ఉన్నప్పటికి ఒక్క జాతీయ ప్రాజెక్టుని కూడా సాధించలేదు. శ్రీ ఐ.కె. గుజరాల్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు పంజాబ్‌కి రూ.1500కోట్ల ప్యాకేజీని ఇచ్చారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు, అత్యంత కీలక పాత్ర వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టుని తీసుకురాలేకపోయింది. ప్రాజెక్టులు కట్టాలన్న ఆలోచన ఆ ప్రభుత్వానికి లేకపోవడం వల్లే ఈ దుర్భరమైన పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రామ్ క్రింద, గత ప్రభుత్వం కొన్ని నిధులను సాధించింది. కానీ మీరు గట్టిగా ప్రయత్నంచేసి కేంద్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి ఆరు నుండి 8వందల కోట్ల రూపాయల నిధులను సమకూర్చుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమైందని కూడా తెలియజేస్తున్నాను.

ఆశావహమైన భవిష్యత్ సాక్షాత్కరింపజేయడానికి ప్రాజెక్టులు మొదలు పెట్టారు. కానీ దీనికి కావాల్సిన సిబ్బంది లేరు. ఉన్న సిబ్బంది సరిపోరు. సిబ్బంది నియామకాన్ని ఎప్పుడు జరుపుతారు. సిబ్బంది లేకపోతే, నాణ్యతా లోపాలు జరిగితే మనం ప్రజల ముందు తల దించుకోవాల్సి వస్తుంది. సిబ్బంది నియామకాలను వెంటనే చేయాలని కోరుతున్నాను.

ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ విషయం చాలా ముఖ్యమైంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏ రైతూ భూములను ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాలువ క్రింద, మా జిల్లాలో 20 సంవత్సరాల నుండి నీరు వాడుకొంటున్నారు. కానీ, ఇప్పటికి కూడా రైతులకు నష్టపరిహారం చెల్లించ లేకపోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. క్రొత్త ప్రాజెక్టులు కట్టే దగ్గర రైతులు అనుమాన పడుతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించినప్పుడే భూములు ఇవ్వాలన్న ఆలోచనలో రైతాంగం ఉంది. గతంలో భూ సేకరణ కార్యక్రమం చేపట్టి డబ్బు చెల్లించని పరిస్థితి నేటికి ఉంది. మొన్న ఒకరు సుప్రీమ్ కోర్టు నుండి ఒక డైరెక్షన్ తెచ్చుకొని, ప్రభుత్వ ఆస్తులను వేలం వేయించుకొని సొమ్ము తీసుకొన్నారని పేపర్‌లో వచ్చింది. గతంలో భూమి కోల్పోయి నష్ట పరిహారం పొందని వారందరికి నచ్చ చెప్పి వ్యాజ్యాలను ఉపసంహరింప జేసుకొనే విధంగా చర్య గైకొని నష్ట పరిహారాలు చెల్లించాలని కోరుతున్నాను. దీని నిమిత్తం ఒక ప్యాకేజీ విషయం ఆలోచించాలని చెపుతున్నాను. క్రొత్త ప్రాజెక్టులు కట్టే దగ్గర రైతులకు విశ్వాసం కలిగించే ప్రయత్నం చేస్తేనే భూ సేకరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయగల్గుతారని మనవి చేస్తున్నాను. ఏలేరు భూ సేకరణ విషయంలో జరిగిన అవకతవకలు మనకు తెలుసు. వాటిని దృష్టిలో పెట్టుకొని ఒక పకడ్బందీ వ్యూహంతో భూ సేకరణ కార్యక్రమం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పునరావాస కార్యక్రమం గురించి ఆలోచిస్తే, ఎక్కడెక్కడైతే భూములు సేకరించి రిహాబిలిటేషన్ చేశామో, ఆ కాలనీల్లో ప్రాథమిక సౌకర్యాలు లేవు. 20,30 సంతవ్సరాల క్రితం ఆస్థులు కోల్పోయి, పరాయి ప్రాంతాల్లో బ్రతికే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు ఎల్లంపల్లి శంకుస్థాపన సందర్భంగా ప్రకటించారు. పటిష్టమైన ప్రణాళిక తయారు చేసి, ప్రభుత్వానికి కొంత డబ్బు ఖర్చైనా సరే వారికి మొత్తం విశ్వాసం కల్గించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని మనవి చేస్తున్నాను.

ప్రాజెక్టుల పర్మిషన్ విషయంలో, అన్ని పర్మిషన్స్ రెండు, మూడు మాసాల్లో సంపాదిస్తామని రవి గారు చెప్పారు. మీరు ఒక అధికార బృందాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంతో, పర్యావరణ శాఖతో మొత్తం ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన అవరోధాలను తొలగించడానికి గట్టి ప్రయత్నం ప్రభుత్వం వైపు నుండి చేయాలని మనవి చేస్తున్నాను.

మ. 3.00

ముఖ్యంగా కృష్ణా డెల్టా స్థిరీకరించే ఉద్దేశ్యంతో ఈ రోజు పులిచింతల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. అధ్యక్షా, మా తెలంగాణా రాష్ట్ర సమితి ఎప్పుడూ కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించలేదు. కాకపోతే ఈ రోజు మేము చెబుతున్న విషయం కూడా ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అక్కడ ఉన్నటువంటి సున్నపు రాయి నిక్షేపాలు, పర్యావరణం పరిక్షించడానికి మేము స్థలం మార్పిడి కావాలని కోరుకుంటున్నాము. అదే విధంగా మీరు ఈ పులి చింతల నిర్మాణాన్ని వెంటనే ఎంత వేగంతో ప్రారంభిస్తున్నారో అలాగే తెలంగాణా ప్రజల మనోభావాలను , అభిప్రాయాలను , వారి కోరికలను, ఆశలను, ఆకాంక్షలను మన్నించవలసిన అవసరం ఉంది. ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి ఈ ప్రాజెక్టుల నిర్మాణం ఏక కాలంలో మీరు ప్రారంభించి పూర్తి చేయాలన్న ఆశ, ఆకాంక్షతో తెలంగాణా రాష్ట్ర సమితి ఉందని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత స్థలాన్ని మార్చాలని , కృష్ణా బేసిన్‌లో ఉన్నటువంటి కరువు పీడిత జిల్లా మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలలో మీరు ఇదివరకు ఆలోచన చేస్తున్న నాగార్జున సాగర్ టేల్ పాండ్ గానీ, బీమా ఎత్తిపోతల, కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను నిర్దేశిత కాలంలో, ఏక కాలంలో పూర్తి చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. అదే విధంగా రాజోలిబండ మళ్లింపు పథకం, ఆధునికీకరణ పనులు చేపట్టాలని కోరుతున్నాము. అదేవిధంగా శ్రీశైలం నుంచి ఎడమ కాలువ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు తీసుకుపోతున్నారో అదే కాకుండా ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా సొరంగం ద్వారా నీళ్లు తీసుకుపోయి గ్రావిటీతో ఆ జిల్లాకు నీరు అందించాలని కోరుతున్నాము. ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా ఆ జిల్లా ప్రజలకు మంచి నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో పెట్టిన ప్రాజెక్టులు అన్నింటిలో కూడా అనుమతులు పొందడం, ఎలాంటి జాప్యం లేకుండా అలసత్వం లేకుండా వాటిని త్వరగా తీసుకువచ్చే ప్రయత్నం చేయవలసిందిగా మీకు మనవి చేస్తున్నాను.

అలాగే గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టుల గురించి, దేవాదుల ఎత్తిపోతల , అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, గుత్పా ఎత్తిపోతల పథకం, శ్రీరాంసాగర్ ఫేజ్ –2, శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఇవన్నీ కూడా రెండు సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలపరిమితితో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు మా టిఆర్ఎస్ తరఫున ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదే విధంగా వీటన్నింటినీ కూడా, గోదావరీ ఉపనది , లెండి, పెన్‌గంగ, ప్రాణహిత నదులపై, కూడిన నీటిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం వెంటనే సర్వే పనులు చేపట్టాలని, వీలైనంత తొందరగా చేయాలన్న ఆలోచన మేము చేస్తున్నాము. ఈ మధ్య గత మూడు మాసాల క్రితం శ్రీపాదరావు సాగర్‌గా ఎల్లంపల్లి బ్యారేజ్‌కు ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ వేశారన్న విషయం తమకు తెలుసు. ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కడుతున్న నీటి లభ్యతలో 50 టిఎమ్‌సిల నీరు తగ్గింది . అదే విధంగా క్యాచ్‌మెంట్ ఏరియాలో, అదే విధంగా ఎల్ అండ్ టి లో 10 టిఎమ్‌సిల నీరు తగ్గింది. ప్రాజెక్టులలో ఒక కడెం ప్రాజెక్టు మాత్రమే అన్నిటిలో ఇంట్రాక్ట్ కాలేదు. క్యాచ్‌మెంట్ ఏరియాలో వచ్చిన వాటర్ అన్నారు. నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేది, ఎల్లంపల్లి బ్యారేజ్ లో మనకు లభ్యం అయిన నీరు శ్రీరాంసాగర్ దిగువ ఉన్న క్యాచ్‌మెంట్ ఏరియాలో 63 టిఎమ్‌సిల నీరు మనం సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వానికి మనవి చేసేది ఈ వేళ ఫేజ్ –1 లో ఎల్లంపల్లి బ్యారేజ్ కి మీరు టెండర్సు పిలిచారు. దానితోబాటు ఫేజ్ –2 ను దీనిలో కలిపి ఇ.పి.సి. కింద కెనాల్, డ్యామ్, పైప్‌లైన్ అన్ని పనులూ కూడా ఏక కాలంలో జరిపితే 6 లక్షల ఎకరాలకు నీరు లభించడమే కాకుండా, ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు నీరు వచ్చే పరిస్థితి అనుమానం ఉంది. ఈ నీటితో మూడు నాలుగు జిల్లాల అవసరాలను మనం తీర్చాలి. దీనిని పరిశీలించి, వెంటనే న్యాయం చేయాలి. వెంటనే దీనిని కూడా ఫస్ట్ ఫేజ్‌లో కలిపి 5 సంవత్సరాల ప్రణాళికా కాలంలో పూర్తి చేయాలని తమ ద్వారా మంత్రులను కోరుతున్నాను.

అదే విధంగా ఇప్పటి వరకూ ఇచ్చంపల్లి ప్రాజెక్టుపై, దుమ్ముగూడెం మరియు ఇచ్చంపల్లిపై ప్రభుత్వానికి ఇప్పటివరకూ స్పష్టత లేదు. కారణం – అంతర్జాతీయ వివాదాలలో ఉన్న ప్రాజెక్టులు ఇవి. దీనిని గురించి ఆలోచించాలి. ఆదిలాబాదులో, ఖమ్మం జిల్లాలో సర్వే పూర్తి చేసి పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్న 30 మధ్య తరహా, చిన్న తరహా ప్రాజెక్టులు వెంటనే చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా గోదావరి బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ మిగతా ప్రాజెక్టులతోబాటు చేపడితే తెలంగాణా ప్రజలకు అందరికీ విశ్వాసం కలుగుతుంది. వారికి కూడా కరువు బాధిత, క్షామ పీడిత ప్రాంతాలలో నీటి లభ్యతపై అనుమానాలు తొలగిపోతాయన్న మాట మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా గోదావరి ఉపనదులు, మంజీర నదిపై కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు గతంలో అక్రమంగా ప్రాజెక్టులు నిర్మాణం చేశారు. దాని వల్ల సింగూరు ప్రాజెక్టుకు నీటి లభ్యత పోయింది. దానిపై అనుమానాలు ఏర్పడ్డాయి. ఈ సింగూరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అక్కడి రైతాంగానికి రెండు టిఎమ్‌సిల సాగు నీటిని వాడుకునేందుకు ఇస్తామని ప్రభుత్వం మాట ఇచ్చింది. దానిని పరిశీలించాలని, వారికి ఇచ్చే నీటి కోసం ప్రభుత్వం ప్రయత్నించి, సమస్యను పరిష్కరించాలని మీకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఇది మైనర్ ఇరిగేషన్. సందర్భం కాకపోయినా దీని గురించి నేను చెబుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో చాలా గొలుసు చెరలు ఉన్నాయి. వాటికి సరైన విధంగా 20, 30 సంవత్సరాలుగా మరమ్మత్తులు లేక అవన్నీ హీన దశలో ఉన్నాయి. వాటన్నింటినీ ఇటీవల ముఖ్యమంత్రి గారు మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు మార్చాలన్న నిర్ణయం తీసుకున్నారు. వాటికి సత్వరం నిధులు కేటాయించాలని, మరమ్మత్తు పనులు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

టెండర్ను గురించి మొన్న ప్రతి పక్ష నాయలకులు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. కరీంనగర్ లో ఎస్ఆర్ఎస్‌పి కెనాల్స్ అన్నీ మేము చేశామని చెప్పారు. నేను ఈ సభలో మూడవ సారి వచ్చాను. నాకు జ్ఞాపకం ఉంది. వారి ప్రభుత్వం 1984–89 సంవరత్సరాలలో ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్ –2 కి నిధులు వస్తే వాటిని మురగబెట్టి అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి కేవలం ఒక సంవత్సరం మాత్రమే సమయం ఉంటే దానిని సద్వినియోగం చేయడానికి ఆ ప్రభుత్వం ప్రయత్నం చేశారు. కానీ మీరు చేసింది అలా కాదు. తర్వాత ఇరిగేషన్ ఫేజ్ –3 వచ్చిన సందర్భంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు సహాయం తీసుకు వచ్చారు. చాలా ఘనంగా మేము చేశామని చెప్పారు. ఒక వేళ ప్రతి పక్ష నాయకులకు ఓపిక ఉంటే, నేను నా నియోజక వర్గంలో అది కూడా కమాండ్ ఏరియాలో ఉన్న నా నియోజక వర్గంలో ఉంది . అయ్యా మీ ప్రభుత్వ పర్యవేక్షణలో చేపట్టబడిన కాలవ లైనింగ్ పనులు ఏవిధంగా ఉన్నాయో, ఒకసారి చూసి వద్దాం . టాపులు కూలి పోయాయి. లైనింగ్ చెదిరిపోయింది. మొత్తం టేల్ ఎండ్ ఏరియాలకు డిజైనింగ్ లోని లోపాల వల్ల నీళ్లు రావడం లేదు. ఈరోజు అక్కడ ఉన్నటువంటి రైతాంగం అంతా తల్లడిల్లిపోతున్నారు. అక్రమాలకు అవినీతికి ఆలవాలం అయినటువంటి ఈ ప్రాజెక్టు పనులలో ఈ రోజు మీకు హక్కు అధికారం లేదని , నైతిక హక్కు లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక టెండర్స్ విషయంలో వ్యత్యాసాలు చెప్పారు. ఈ రోజు టెండర్స్ విషయంలో ఎక్కువ మాట్లాడవలసిన అవసరం లేదు. ఇ.పి.సి టర్న్ విధానం అన్నది పాత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాకపోతే హైకోర్టులో జరిగిన వాదవివాదాలలో జరిగిన చిన్న పొరపాటును వారు తప్పుబట్టారు. గానీ ఆ తప్పు ప్రీ క్వాలిఫైడ్ కు నోటిఫికేషన్ చేసినప్పుడు, చేసిన తర్వాత నిబంధనలు సడలించడాన్ని మాత్రమే తప్పుబట్టింది. కానీ మొత్తం నిర్ణయాన్ని , విధానాన్ని ఎక్కడా కూడా తప్పు పట్టలేదని చెబుతున్నాను. ఉదాహరణకు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో చెప్పారు. చాలా సార్లు ఇక్కడ ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. ఫ్లడ్ ఫ్లో కెనాల్ లో గత ప్రభుత్వంలో సుమారు 5, 6 కోట్లతో చేశాము. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఈ రోజు ఈ రూ. 12 కోట్లలో సర్వే

పనులు , స్ట్రక్చర్స్, డిజైన్స్, మెయిన్టెనెన్సు అన్నీ కూడా కలిపి ఉన్నాయి. వాళ్లు ఆ డబ్బు ప్రక్కన పెట్టి అయిదున్నర లక్షల రూపాయలతో చేశాము అంటే ఎవరు నమ్మాలి? వాటిని కూడా కాలువ ఒక కిలో మీటరు కు రూ. 11 కోట్ల10 లక్షల ఖర్చు అయిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.3.10

అధ్యక్షా, ఒక కిలోమీటరుకు 11 కోట్ల 10 లక్షల రూపాయలు ఖర్చు అయినదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ప్రస్తుతం ఎస్.ఎస్.ఆర్. రేట్సు ప్రకారంగా ఈ ప్రభుత్వం పిల్చిన టెండర్సు లోపల 12 కోట్ల 5 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు అయినది మనవిచేస్తున్నాను. వారు గావు కేకలు పెట్టినారు మొబలైజేషన్ అడ్వాన్సుగా కోట్ల రూపాయలు చెలించారని, ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు ముగ్గురు కాంట్రాక్టర్సుకు చెల్లించింది కేవలం 27కోట్ల రూపాయలు అనే మాట ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈ నాడు తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన తెలంగాణా ప్రాంతంలో చేపడుతున్నటువంటి ప్రాజెక్టులన్నీటిని పూర్తి చేయడానికి మీ సంకల్ప బలానికి మేము అందరం కూడా తోడు ఉన్నాము. మీరు ఏదో ఒక కార్యక్రమం మొదలు పెట్టినారు కనుక దానికి మద్దతు ఇస్తామని మనవిచేస్తున్నాను. ఈ ఇచ్చిన అవకాశానికి మీకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Panel Speaker Sir, Irrigation Project tenders have kicked up legal wrangles, political squabbles and business rivalries among contractors in recent weeks. At the same time, other issues relating to this sector, such as expeditious environmental and hydrological (techno-economic) clearances for these projects, funding for their implementation in a time bound manner, inter linking of river basins and their impact on the regional imbalances in the state have also assumed importance.

The statement given by the Hon'ble Minister for Major Irrigation on 07-12-2004 was in English and Telugu. I had requested through the Chair to provide us with a statement in Urdu also. But unfortunately, Sir, till to this date, we are awaiting the Statement of the Hon'ble Minister in Urdu. I hope next time, he would give us in Urdu language. Also Sir, the Statement given on 7-12-2004 is very vague and do not contain any vital details. But the Minister is kind enough to give a list of Rivers in India in a Sanskrit verse and a Telugu poem on classification of good, bad and ugly people, the purpose for which they are given is beyond my comprehension. I think the Hon'ble Minister is interested in the role of 'Yamadharma Raja' to decide as to who is going to hell and who is going to heaven. Sir, the entire Note contains statements like, guidelines prepared, works broken up in convenient packages; staff recruited; special collectors special representatives appointed; teams of expert design engineers constituted; quality control and assurance consultants getting empanelled. But there are no details on these items. Instead of getting information from the Government, we are getting it from Press and Electronic Media.

Speaker Sir, it also looks as if the entire official machinery in the Government involved in these Projects, the contractors, Technical Advisors right from top to bottom seems to be working on political lines and colours. Everybody seems to be interested in their political supporters and not in the projects. Some for the Ruling Party and some for the Opposition, as seen from the Press Reports and that a Proxy War is going on a gigantic scale as there is a 'Khana-Khazana' of Rs.46,000 crores.

Sir, to add to the controversy, there have been three judgments of the High Court relating to the irrigation tenders issue within a span of three weeks. Pronouncing its verdict in the first case on November 16, a single Judge of the High Court dismissed the petition filed by Madhucon Constructions. The Court approved the State Government's action in short listing nine companies for execution of works relating to irrigation projects. The Judge pointed out that exclusion of the petitioner firm was valid because the company did not satisfy the conditions prescribed by the Government for award of works.

In the second case, a Division Bench of the High Court, delivering its Judgment on November 18, stayed finalisation of all tenders relating to irrigation projects and directed the Government to go through the process of empanelment of contractors afresh to execute the works. The Bench was critical of the manner in which the Government waived the prescribed conditions in favour of certain companies and observed that what was done was patently arbitrary, irrational, discriminatory and suffering from malice in law. The judgment was delivered in a public interest litigation questioning the decision of the Government in short listing only nine companies for 21 major irrigation works.

The Bench upheld the Government's policy of short listing firms for executing projects on turnkey basis but faulted the relaxation of rules in favour of certain companies. The Bench noted that seven firms did not satisfy the prescribed conditions relating to registration with Government and ISO certification. The Government's action was taken in haste and was bad in law, the Court observed.

But this was not the end of it. Again, in the third case pertaining to the irrigation tenders, the same Division Bench, in the judgment delivered on December 6, virtually reversed its earlier order. The Bench reviewed the last part of the earlier judgment and gave the nod for 21 packages already awarded by the State Government to nine construction firms. However, in respect of the remaining 30 packages, the Bench held that the Government should consider, alongwith the nine companies, fresh applicants (contractors) in accordance with earlier court orders before short listing them.

Sir, there are few doubts in the minds of the people of the State of Andhra Pradesh. I do not claim that whatever I am saying is right. But I need answers and clarifications to the following from the Hon'ble Minister.

a) Is it not true that the conditions for contractors were changed from time to time.?
b) Is it not true that the contractors submitted fake documents?
c) Is it not true that the Government awarded contracts to companies which were black listed for low quality works?
d) Is it not true that syndicate was formed? The syndicate could have been avoided if smaller packages dividing the works were given.
e) Is it not true that the Government awarded contracts on a war footing when a Public Interest Litigation was pending in the High Court/
f) Is it not true that smaller packages and large number of contractors could have saved money, time and ensured better quality of work.

Whatever the current controversies, there is broader consensus among all political parties on the need for quicker completion of irrigation projects since these are the lifeline of the farmers. At present, only 40 per cent of the gross cropped area is irrigated by the irrigated crops which account for 60 per cent of the State's farm production.

Speaker Sir, almost two thirds of the State's geographical area is backward and drought prone. Apart from Telangana and Rayalaseema regions, north Coastal Andhra also lacks proper irrigation. Out of the total cultivable area of 393 lakh acres in the State, only 293 lakh acres is being cultivated at present. Total irrigation potential is for 217 lakh acres but irrigated area at present is only 133 lakh acres.

Out of the total river water availability of 2,764 tmc, only 1,700 tmc is being utilized. The balance of 1,064 tmc needs to be utilized through the projects under implementation as well as those proposed. On an average, about 3,000 tmc of flood waters go waste into the sea from Godavari alone.

I would like to know when the Hon'ble Minister stands to give a reply to my questions as to how much amount is being spent on Telangana projects only and also the plans of the Government to tap these 3,000 tmc flood waters which is going waste into the sea from Godavari alone.

The successive Governments claimed to have accorded highest priority for the completion of on-going irrigation projects and to secure clearances for the pending projects. In the election manifestos for the recent elections, both the Congress and Telugu Desam promised to expedite the work on all the ongoing projects and complete them within the next five years.
మ.3.20

While the Congress assured to complete all the ongoing and new projects with an outlay of Rs.46,000 crore to create additional irrigation potential of 65 lakh acres in the five year time frame, Telugu Desam too had promised to complete all ongoing projects to create irrigation facility for 25 lakh acres at an outlay of Rs.30,000 crore. However, the people, particularly the farming community that suffered severe hardships in the nine years of Telugu Desam rule, believed the Congress promises rather than reposing their faith in the TDP which failed to fulfil their aspirations during its two terms in power.

Speaker Sir, work was started on several projects during the TDP rule during 1983-89 and again during 1994-2004 but these projects are yet to be completed. Only Jurala has been partially completed while other major projects such as Telugu Ganga, Srisailam Right Branch Canal, A Madhava Reddy canal, Somasila, Vamsadhara Stage-II and Tungabhadra High Level Canal Stage II have been languishing all these years.

Even on the new projects, work has proceeded at a snail's pace, particularly on Sriramsagar Stage-II, Sriramsagar Flood Flow Canal, Bhima, Galeru Nagari, Nettampadu, Kalvakurthy, Veligonda, Handri Neeva Canal which are expected to benefit the parched lands in the backward Telangana and Rayalaseema regions. Godavari Lift Irrigation Project, too, was

not taken up though the foundation stone was laid for it post-haste in a bid to score a political point after Telangana Rashtra Samithi was launched in 2001.

One side, we have Ex Chief Minister who was famous for Janma Bhoomi. He was famously known as Janma Bhoomi Chief Minister. I am sorry . Now, the Chief Minister Dr.Y.S.Rajasekahara Reddy is becoming famous to be known as Bhoomi Puja Chief Minister. In their time, everywhere, we have Janma Bhoomi. Speaker Sir, we need to complete the projects. I do not want to dwell so much on what the previous Government did or did not do. Perhaps, if the TDP had completed the irrigation projects on a war footing, it would not have occupied the opposition benches today. Here, I may add a word caution to the Congress as well. I would like to say that if they do not keep up the promise on the irrigation front, they may have troubled times after four and a half years.

The Congress Government has outlined its priorities and the Statement made by the Government for today's debate on irrigation projects also underscores the importance attached to this critical sector. Certain milestones have also been fixed for the completion of projects such as SRBC and KC canal modernization project. All the ongoing projects as well as new projects on the river Godavari need to be completed, as promised, within five years.

The people in Telangana have suffered gross neglect due to the under exploitation of the vast potential available in the river Godavari. With a view to ensuring full utilization of waters of Godavari for the development of backward areas of Telangana and North Coastal Andhra, the previous Government had set up the Godavari Water Utilization Authority in April 1999. But can anybody explain what purpose did this so-called authority serve in the last five years? Also what has happened to the Report of the said Committee?

The Congress Government's Action Plan for the irrigation sector requires a huge outlay of Rs.46,000 crore over the next five years, that is, about Rs.9,200 crore a year, every year till the financial year 2008-2009. I would like to know from the Hon'ble Chief Minister as to whether he will take the House into confidence and explain in detail how he proposes to raise the resources of this magnitude without adding to the State's huge debt burden?

Speaker Sir, we were told by the previous regime as also by the present one that the Austrian government has evinced interest to provide assistance for taking up major projects on river Godavari - that is, Godavari Lift irrigation, Polavaram, Dummugudem and Yellampalli projects. What is the status of the negotiations on this front? There were some conflicting reports on this issue.

It was also stated that the Austrian Government was insisting on a counter guarantee from the Central Government for this massive loan amounting to Rs.3,500 to Rs.4,000 crore. There was also a report that the technology and terms of funding offered by Austrian Government were not suitable for Andhra Pradesh. I would request the Hon'ble Chief Minister to clarify on this issue.

The Hon'ble Minister for Major and Medium Irrigation has stated that the consortia of Nationalised Banks (ICICI, State Bank Group, NABARD), Central Financial Institutions (L.I.C.) and Foreign Funding Agencies (World Bank, Japanese Bank for International

Cooperation, Department for International Development, U.K., etc.) have expressed willingness to fund the irrigation projects in the State. Exim Bank of the United States is said to have offered a loan assistance of Rs.4,000 crore to Rs.5,000 crore, without insisting on Central Government guarantee.

We are also told that the State Government has approached the World Bank to provide assistance of another Rs.5,000 crore for the construction of nine irrigation projects which have already been cleared by the Central Water Commission. These projects include Janjhavati, Bhima and Pulichintala. A World Bank team that visited the State Capital recently reportedly expressed its willingness to lend Rs.3,000 crore for the irrigation sector, particularly for projects for interlinking of rivers.

Speaker Sir, while we are all for expeditious implementation of all the on going and proposed irrigation projects, we have reservations on the issue of inter -linking of rivers, especially over inter-basin transfer of water from Godavari to river Krishna.

In particular, we would like to caution the Government on two projects for inter-linking of rivers: Ichampally-Nagarjunasagar Project link and Polvaram -Prakasam Barrage link. These two projects are meant for transfer of Godavari water into river Krishna.

There are apprehensions that such inter-basin transfer of river waters could be detrimental to the interests of Telangana region. Some irrigation experts have said that it would be improper to divert surplus Godavari water to Krishna basin on the plea that it is flood water. Experts have also expressed reservations over Rajiv Sagar project to divert Godavari waters to Nagarjunasagar left canal from Dummugudem Lift Irrigation Scheme. Moreover, the State of Karnataka will be entitled to higher share of Krishna waters if inter-basin transfer of water to Krishna barrage from Polavaram is permitted. The Government has to tread the issue very cautiously. Lest, it tramples upon regional sentiments in Telangana.

Another issue that needs expeditious and cautious handling is hydrological environment clearances for the on going and the proposed irrigation projects. I may recall here that Pulichintala Project, apart from raising some inter regional hackles in Telangana, attracted legal intervention from the environment point of view. The State High Court has directed the Government not to undertake any construction work till environmental clearance is obtained.

Speaker Sir, there were also reports quoting the Chief Minister that none of the projects implemented in the past had been launched with environmental clearance and that he had done no wrong in starting the work on Pulichintala project. Sir, here I would like to say that two wrongs do not make one right. If the previous Government did not obtain the clearance, that does not mean that this Government would again go ahead with the same mistakes. The mistakes have have brought them there. The mistake of theirs has brought the Congress here. Sir, in fact, it was claimed that only 6 out of 26 have secured the nine in one clearance from the Central Water Commission covering the hydrology, soil, revenue, cost benefit, design, mechanical, environment and rehabilitation and resettlement aspects. Also, 13 of these projects have no hydrological and techno-economic clearance from the Central Water Commission. Sir, the first thing that was to be done was getting all these clearances. But we could not get the clearances and here we see allegations and counter allegations. I think it would have benefited

all of us had we fought for the clearances and got the clearances before the starting of these projects.

Sir, another important issue is with regard to land acquisition for irrigation projects. This is challenging and time consuming task. The 27 on going projects including the Polavaram entails acquisition of 2,44,394 hectares of land.

మ.3.30

Acquisition of land for an extent of 2,44,394 acres has to be done. However, the Government has acquired only 56,982 acres of land which is 1/5th of the total requirement. A balance of 2,46,437 acres of land ie., 4/5th has to be acquired. This, certainly, is going to pose a serious problem, particularly when the forest land has to be acquired. However, the Government cannot claim immunity from legal scrutiny if its actions are violative of the laws or do not follow proper procedures. The Government has set up a special cell for securing expeditious clearances from the Central Government and its agencies for the pending irrigation projects. The Government has made a political appointment by nominating a former M.P as the representative in New Delhi for the purpose. It would have been better - I would feel everybody would agree with me - if a retired engineer or C.W.C Member had been appointed to handle the matter which is mostly of technical in nature.

The Government is contemplating hydel projects with a total generating capacity of 2,700 M.W at Dummagudem, Singareddipalli, Polavaram, Itchampally and Pulichintala. The power so generated will be used for running various lift irrigation schemes. An irrigation expert viz., T. Hanumantha Rao estimated that 2,800 M.W of power would be required to tap the irrigation potential of River Godavari in the State. Sir, I would like to say a few words before concluding. Mr. Hanumantha Rao also said: "If this power is billed it will make the irrigation too expensive an input for the regions of agriculture. But, where would the State get resources to supply Rs. 6,000 crores worth of free electricity." He said that if viable schemes were not included to generate electricity in the plans for tapping Godavari waters this would lead to add a burden of almost Rs.10,000/- per acre.

Sir, there have been so many doubts which have been raised by political leaders regarding the projects, the contractors and the tenders. I would like to request the Hon'ble Minister through you to clarify. The Hon'ble Minister has gone to the Press stating that on October 26th the State Government has agreed to place files relating to selection of bids for executing the irrigation projects for scrutiny by the political parties including the TDP and the public. Rebutting the criticism by the TDP leaders that huge kickbacks have been paid for awarding contracts the Major Irrigation Minister, Sri Ponnala Lakshmaiah said that the relevant files would be made available at the Office of the Chief Engineer, Major Irrigation for public scrutiny. At the Press conference the Minister said that the methods adopted for the process of selection of bids were fool-proof and transparent. When the Minister has agreed on October 26th why not all the relevant papers, documents, estimates and the tenders placed before the Hon'ble Speakers and let the leaders of all the political parties go and see them. Out of the total projects contemplated let us select one project and let all the Floor Leaders go and see whether the estimates prepared are right or wrong and end the controversy. Let us go ahead with the irrigation projects because the people and the farmers need them. They want speedy completion of the projects but the projects are getting delayed because of the allegations and counter-allegations. It has been really a sorry state of affairs that for the last seven days this House is witnessing allegations and counter-allegations. The more saddening is, I am sorry to say that - the Hon'ble Minister for Finance is not here - when Sri N. Chandrababu Naidu was reading a survey report he (The Hon'ble Minister for Finance) stood up from his seat and went to the Leader of the Opposition and showed a copy of the book and documents at his face. I am cutting across all the political lines and talking as an youngster and a law maker. The people look upon us with a lot of hope and expectation. As an youngster I look upon Mr. K. Rosaiah expecting that I might learn from him and become good legislator like him. It is very disappointing. I hope I am not hurting the sentiments of our senior leaders. But, I hope this practice is not good. Senior man getting up from the seat and what if a junior like me getting up from my seat and going to the Hon'ble Chief Minister and placing papers of my speech on his table. Would it

be nice? The entire House would condemn my act. Anyway, he is a senior man and I would not like to say anything more. He is very senior. He should have graceful retirement. I really admire my father. He reached the age and he had graceful retirement. He never wanted to get excited like him.

Lastly, Sir, with regard to all these issues which have been raised here I hope replies will be given and the request which I have made regarding placing the papers before the Hon'ble Speaker would be considered by the Government. Let all of us would go and see documents of one project if not all the projects. On behalf of our MIM Party I convey my best wishes to the Government headed by the Hon'ble Chief Minister, Dr. Y.S. Rajasekhara Reddy. I pray and hope that after completion of five years we have the projects completed as promised by you because the people look at you with hope, confidence and expectation.

I thank you very much for giving me this opportunity.

శ్రీ జె. క్రిష్ణా రావుః అధ్యక్షా, సాగు నీటి ప్రాజెక్టుల పైన, టెండర్ల పైన గౌరవ ప్రతిపక్ష నాయకులు సుదీర్ఘ ప్రసంగం చేశారుమూడు గంటల పాటు. అందులో ప్రధానంగా పది సంవత్సరాల కాలంలో వారి పరిపాలనలో పదివేల కోట్లు ఖర్చు పెట్టి పది లక్షల ఎకరాలు సాగులోకి తీసుకువచ్చామని చెప్పడం జరిగింది. వారి ప్రసంగం మొత్తం చూస్తే వారి పరిపాలనలో ఈ రాష్ట్రంలో మొత్తం సాగునీటి రంగానికి సంబంధించిన ప్రాజెక్టులను కట్టి ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఉద్ధరించినట్లుగా ఉంది. ఇక వాస్తవ విషయాల్లోకి వెళితే పది సంవత్సరాల్లో పది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది కరెక్టే. అయితే ఈ పది వేలకోట్ల రూపాయలలో గత పది సంవత్సరాల్లోవారు చేసిన అప్పు సమారుగా రు. 50 వేల కోట్లు. అదేవిధంగా ఈ రాష్ట్రానికిఅదనంగా వచ్చిన ఆదాయం సుమారు 50 వేల కోట్ల రూపాయలుంది. అంటే మొత్తం లక్ష కోట్ల రూపాయల్లో వారు ఖర్చు పెట్టింది పదివేల కోట్లు మాత్రమే. ఈ పది సంవత్సరాల్లో వివిధ ఆర్థిక సంస్థల నుంచి వారు తెచ్చిన అప్పులకు చెల్లించిన వడ్డీ సుమారు 30, 35 కోట్లు వుంటుంది. అంటే చెల్లించిన వడ్డీ డబ్బులో కనీసం 20, 30 శాతం కూడా ఖర్చు పెట్టలేదన్నమాట. వారి కాలంలో మొత్తం అన్ని ప్రాజెక్టులజోలికి వెళ్లి వాటి గురించి మాట్లాడవలసిన అవసరం లేదు. ఎందుకంటే అన్నం వుడికిందో లేదో చూడడానికి అన్నమంతా చూడనక్కర లేదు. ఒక్క మెతుకు చూస్తే సరిపోతుంది. అదేవిధంగా వారి కాలంలోప్రాజెక్టుల గురించి మాట్లాడడానికి ఒక్కపాలమూరు జిల్లా తీసుకుంటే చాలు. ఎందుకంటే పాలమూరుఅత్యంత వెనుకబడిన జిల్లా. కాబట్టి అ పాలమూరు జిల్లాను గత ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్నారు. వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లా విషయానికి వస్తే అక్కడ ఎప్పుడో చేపట్టబడినజూరాల ప్రాజెక్టును పూర్తి చేశమన్నారు. కాని అది ఇప్పటివరకూ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టుకు 1980లో స్వర్గీయ అంజయ్య గారు ఫౌండేషన్ వేయడం జరిగింది. తరువాత 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ సుమారుగా17 నుండి 20 సంవత్సరాల కాలం పైగా పరిపాలించింది.

మ.3.40

జూరాల ప్రాజెక్ట్ అంచనా కేవలం రూ.100 కోట్లు మాత్రమే. ఈ 17 సంవత్సరాల్లో అది రూ.600 కోట్లకు పెరిగిపోయినది. అయినా కూడా పూర్తికాలేదు. రూ.100 కోట్ల ప్రాజెక్ట్ ఈ స్థాయికి తీసుకురావటానికి మీకు17 సంవత్సరాల కాలం పట్టింది. అయినా పూర్తికాలేదు. వీరు విజన్, విజన్ అన్నారు. గత శాసనసభలో, ఈ శాసనసభలో కూడా నేను ఉన్నాను. విజన్ అంటే దూరదృష్టి. విజన్ 2020 అంటే మేమనుకున్నాము దూరదృష్టితో ఈ ప్రాజెక్టలను త్వరగా కట్టించి 20 సంవత్సరాల్లో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేస్తారని అనుకున్నాము. కాని వాస్తవానికి చూస్తే విజన్ 2020 అంటే రూ.100 కోట్లు ప్రాజెక్ట్ అయినా కట్టటానికి కనీసం 20 సంవత్సరాలు తీసుకుంటున్నారనే అర్థం స్ఫురింపచేస్తున్నారు.

భీమా ప్రాజెక్ట్ విషయానికొస్తే దీనికి సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లు అన్నీ ఉన్నాయి. అన్నీ ఉండి కూడా 1994 నుండి 2004 వరకు 8 సంవత్సరాల కాలం పట్టింది. కనీసం వారు సర్వేలు కూడా పూర్తిచేయలేదు. టెండర్స్‌గురించి మాట్లాడుతూ గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇ.పి.సి. ఎందుకు అని మాట్లాడారు. నేను టెక్నికల్ పర్సన్‌ను కాదుగాని ఇ.పి.సి. అంటే ఇంజనీరింగ్, మిగిలినదంతా మామూలు కాంట్రాక్ట్‌లో ఉన్నట్లే ఉంటుంది. ఇ.పి.సి. ఎందుకు అనేవారు సర్వేచేయటానికి 8 సంవత్సరాలు ఎందుకు తీసుకున్నారు? అయినా ఇప్పటి కూడా పూర్తికాలేదు.

భీమా ప్రాజెక్ట్‌కు కాంట్రాక్టర్స్ సర్వేచేయవలసిన పరిస్థితి ఏర్పడింది. నిధులు, నీరు ఉండి కూడా మీరు ఎందుకు సర్వే పూర్తిచేయలేకపోయారు? కల్వకుర్తి ప్రాజెక్ట్ విషయానికొస్తే సర్వేచేయటానికి 1989లో సర్కిల్ ఏర్పడింది. 1994వ సంవత్సరంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 1994 నుండి 2004 వరకు అంటే 10 సంవత్సరాల కాలంలో సర్వేలు ప్రారంభమే కాలేదు. 1999 ఎన్నికలకు ముందు మాత్రం హడావుడిగా ఆ ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపనచేసి ఒక రాయి వేశారు. ఆ తరువాత దానిగురించి పట్టించుకున్న పాపాన పోలేదు. మరలా 2004లో ఎన్నికలు వచ్చాయి. 2003 అక్టోబర్, నవంబర్ ప్రాంతంలో ఆదరాబాదరగా టెండర్స్ పిలిచే కార్యక్రమం చేశారు. వీరికి నిజంగా ఈ రాష్ట్రంపైన, రాష్ట్ర రైతాంగంపైన చిత్తశుద్ధి ఉన్నట్లయితే 2001-02 బడ్జెట్‌లో రూ.5 కోట్లు కేటాయించినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. 2002-03లో కూడా రూ.5 కోట్లు కేటాయించినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం రూ.150 కోట్లకు టెండర్స్ పిలిచి బడ్జెట్‌లో కేవలం రూ.15 కోట్లు పెట్టారు. ఏ ప్రాజెక్ట్ చూసినా, నెట్టెంపాడు ప్రాజెక్ట్ చూసినా అదే పరిస్థితి.

గత ప్రభుత్వం ఆనాడు జలయజ్ఞం అన్నారు. వారూ జలయజ్ఞం అన్నారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం, మా గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు కూడా జలయజ్ఞం అంటున్నారు. ఆ జలయజ్ఞానికి, ఈ జలయజ్ఞానికి ఉన్న బేధం ఏమిటంటే, మేము విద్యార్థిగా చదువుకుంటున్నప్పుడు యజ్ఞం, యాగం అంటే ఆకాశగంగను భూమికి తీసుకురావటానికో, పాతాళగంగను భూమిమీదకు తీసుకురావటానికో చేసే పనిని యజ్ఞమన్నారు. కాని గత ప్రభుత్వం ఇంకుడుగుంతలు, జారుడుగుంతలు తీసి యజ్ఞం అనే మాట చెప్పుకొచ్చారు. ఈనాడు నదుల అనుసంధానంచేసే కార్యక్రమం జరుగుతోంది.

1972లో నేను విద్యార్థిగా ఉన్నప్పుడు ఆరోజున మేము చదువుకున్నాము. గార్లాండ్ కెనాల్, డర్టీప్లాన్ అనే మాటను చదువుకున్నాము. 30 సంవత్సరాల్లో విన్నాము తప్ప ఎప్పుడూ చూడలేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ప్రజాప్రస్థానంలో రైతుల దీన పరిస్థితిని చూసి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈరోజు భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానంచేసే కార్యక్రమం చేపట్టటం జరిగింది. రూ.46,000 కోట్లు ఖర్చుపెట్టి 65 లక్షల ఎకరాల ఆయకట్టు డెవలప్ చేయాలని నిర్ణయించటం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి మనం ఎంత ఆయకట్టును డెవలప్ చేసుకున్నామో కేవలం ఈ 5 సంవత్సరాంలో రూ.46,000 కోట్లు ఖర్చుపెట్టి 65 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కార్యక్రమం తీసుకోవటం జరిగింది. ఈ బృహత్ కార్యక్రమం ఈ ప్రభుత్వం చేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని పార్టీలకు అతీతంగా అభినందించవలసిన అవసరం ఉన్నది. నీరెక్కడిది, నిధులు ఎక్కడివి అని మాట్లాడారు.

ప్రతి సంవత్సరం గోదావరినుండి 3000 టి.ఎం.సి.లు అంటే సుమారుగా 3 కోట్ల ఎకరాలకు సరిపోయే నీరు సముద్రంలో కలుస్తుంది. గత ప్రభుత్వానికి వాటిగురించి ధ్యాసగాని, ఆలోచనగాని లేదు. చిత్తశుద్ధిలేక ఎంతసేపు హైటెక్ మాటలు, హైటెక్ విధానాలు. కేవలం పట్నవాసమే వారికి కనపడింది తప్ప పల్లెటూర్లు, పల్లె వాతావరణం వారికి కన్పించలేదు. ప్రభుత్వం వచ్చే 2 సంవత్సరాల్లో కొన్ని ప్రాజెక్ట్‌లు, 5 సంవత్సరాల్లో కొన్ని ప్రాజెక్ట్‌లు పూర్తిచేయాలంటే మనకు ఉన్న యంత్రాంగం తక్కువగా ఉన్నది. మనకు సాంకేతిక పరిజ్ఞానం, అనుకూల వాతావరణం ఉంది. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజెక్ట్స్ చేస్తున్నాము

కాబట్టి, కేవలం ఇప్పుడు ఉన్నటువంటి సాంకేతిక సిబ్బందితో చేయాలంటే అలస్యం అవుతుంది కాబట్టి కేంద్రప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీలో ఉన్న నిపుణులతో సర్వే చేయించి తొందరగా రిపోర్ట్ తీసుకున్నట్లయితే ఈ ప్రాజెక్ట్స్ అన్నింటికీ ఎస్టిమేట్ తయారుచేసుకోవటానికి, త్వరగా పూర్తిచేసుకోవటానికి అవకాశం వస్తుంది.

టెండర్స్‌గురించి, అవినీతిగురించి మాట్లాడారు. అవినీతి విషయానికొస్తే వారికి మాట్లాడే నైతిక అర్హత కూడా లేదు. గత 5 సంవత్సరాల కాలంలో ఏ పేపర్‌లో చూసినా, ఎక్కడ చూసినా మద్యం కేసులు, పనికి బియ్యం, నీరు–మీరు గురించేకాకుండా జన్మభూమి పేరుమీద ప్రభుత్వ భూములను, వేల కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములను అప్పనంగా అతి తక్కువ ధరకు కేటాయించిన కార్యక్రమం జరిగింది. అవినీతి అంటే కేవలం ప్రత్యక్షంగా ఒక వ్యక్తి మరొకరికి డబ్బు ఇస్తున్నట్లు ఎ.సి.బి. పట్టుకుంటే దానిని అవినీతి అనవచ్చు. అవినీతి కార్యక్రమాలు చేసేవారు కనపడేట్లు చేయరు. ఉదయం మాట్లాడేప్పుడు హెరిటేజ్ విషయం వచ్చింది. హెరిటేజ్ ప్రైవేట్ సంస్థ. మీ ప్రైవేటు సంస్థద్వారా మీరు డబ్బులు సంపాదించుకుంటే ఎవరికీ బాధలేదు. ఇక్కడ ఆలోచన చేయవలసిన విషయం ఏమంటే అవినీతా, అసమర్థతా? ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాల మీ పరిపాలనలో ఈ ప్రభుత్వానికి సంబంధించిన సొసైటీలు, డైరీలు మొత్తం కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూశాయి. అదే మీ హెరిటేజ్ సంస్థ, మీ శ్రీమతి భువనేశ్వరీదేవిగారి ఆధ్వర్యంలో లాభాల్లో నడిచింది. దానినిబట్టి వారి సమర్థత అనుకోవాలా, లేక ప్రభుత్వ డైరీ మీ హయాంలో నష్టాలలో నడిచింది కాబట్టి మీ అసమర్థత అనుకోవాలా?

గతంలో పవర్ పర్చేజింగ్ అగ్రిమెంట్స్ విషయంలో కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. లిక్కర్ కుంభకోణంలో మీపై ఎ.సి.బి. కోర్టు ఎంక్వైరీ చేయమని ఆదేశించటం జరిగింది. మీరు హైకోర్ట్‌కు వెళ్లవలసిన అవసరం ఎందుకు వచ్చింది? నిజంగా మీవద్ద నిజాయితీ ఉంటే, నిష్పాక్షికత ఉంటే మీరు ఎంక్వైరీ చేయించుకోండి. మీరే దానిపై స్టే ఎందుకు తీసుకున్నారు? ఏదో బురిదచల్లే కార్యక్రమం చేస్తున్నారు. తెలుగుదేశం నాయకులు చాలామంది టెండర్స్‌లో కానీయండి, మీ బియ్యంరెడ్డిగారిపైన అయితే పుంఖానుపుంఖాలుగా వార్తలు వచ్చాయి. వీరికి ఎక్కడనుండి ఆస్తులు వచ్చాయో నాకు తెలియదు. ఒక వ్యాపారం లేదు, ఒక బ్యాంక్‌లో అప్పు లేదు. కాని ఎలక్షన్స్ వచ్చినప్పుడు కోట్లకు కోట్ల రూపాయలు వరదలాగా ఖర్చుపెడుతున్నారు. అవి ఎక్కడనుండి వచ్చాయో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. కేవలం బురదచల్లే కార్యక్రమం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఈ 5 సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్స్ పూర్తిచేస్తే తెలుగుదేశంపార్టీ అడ్రస్‌లేకుండా పోతుందనే ఆలోచనతో ఏవిధంగానైనా ఈ ప్రాజెక్ట్‌లను అడ్డుకోవాలనే ఆలోచనతో ఒక దుష్టబుద్ధితో ఈ కార్యక్రమం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. మనందరం ప్రజాప్రతినిధులం. ప్రజలు ఓట్లు వేస్తే మనం ఎన్నికైనాము. వారికి మేలుచేసే బాధ్యత మనందరిపైన ఉన్నది.

మ.3.50

మీరందరూ కూడా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసే కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను. నిజానికి మీరు గతంలో స్వర్ణాంధ్రప్రదేశ్ అన్నారు, దాన్ని సాధించడానికి మీనుంచి కాలేదు. నేడు ఈ ప్రభుత్వానికి చేయూతనిచ్చి, ఈ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసే కార్యక్రమానికి మీరు సహకరించండి. నిజానికి మీరు గతంలో మాట్లాడిన స్వర్ణాంధ్రను తీసుకొచ్చే వాతావరణం ఈనాడు వుంది కాబట్టి , మీరందరూ రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గత అసెంబ్లీ సమావేశాలలో సాగునీటి పారుదల శాఖామంత్రి పొన్నాల లక్ష్మయ్యగారు ప్రవేశపెట్టిన వివరణ పత్రానికి, ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన వివరణ పత్రానికి పెద్దగా తేడా ఏమీ లేదు. ఇందులో కొంత అధికంగా ప్రతిపక్షాలపై శాపనార్థాలు పెట్టారు. ప్రతిపక్షాలను విమర్శించే ముందు మంత్రిగారు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం

వుంది. మీపై మీకు నమ్మకం వుందా? ప్రాజెక్టుల మీద ఈ ప్రభుత్వానికి స్పష్టత వుందా? అని అడుగుతున్నాను. నిధుల సమీకరణలో స్పష్టత లేదు, పారదర్శకత లేదు. మీలో మీకు ఐక్యత లేదు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో మీ మంత్రివర్గ సభ్యుల్లో ఏకాభిప్రాయం లేదు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో మీ మంత్రివర్గ సభ్యులే బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఆ విషయం నన్ను కాదు, వాళ్లను అడగండి మీరు. మీ సొంత పార్టీ నాయకులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో మీ పార్టీ మీటింగులో మాట్లాడుకోండి, ఇక్కడ కాదు. మీ ఎంపిలు, ఎంఎల్ఏలు బహిరంగంగా ఎందుకు విమర్శిస్తున్నారు మీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ? ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమంలో ఇంతకు ముందు వేసిన పునాది రాళ్లపై మరొక పునాది రాయి, శంఖుస్థాపనల మీద శంఖుస్థాపనలు చేయడమన్నది ఈ రాష్ట్ర ప్రజల మీద గత ప్రభుత్వం గాని, ఈప్రభుత్వం గాని రుద్దుతున్నటువంటి చర్యలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇళ్లు అలికి, ముగ్గు వేయగానే పండగ కాదు. ఇంత పెద్ద భారీ కార్యక్రమానికి రాజకీయ ఏకాభిప్రాయం లేకుండా చేస్తున్నందుకు నిజంగా మిమ్ములను అభినందిస్తున్నాను. ఇంత పెద్ద కార్యక్రమానికి రాజకీయ ఏకాభిప్రాయం కావలసిన అవసరం వుంది. రాజకీయ ఏకాభిప్రాయం లేకుండా మీరు చేపట్టిన ఈ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడం అసంభవమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టులకు సంబంధించి ఒక మాట అంటున్నారు. మనసుంటే మార్గముంటుందని అంటున్నారు. చాలా సంతోషం . కాని కేవలం మనసుంటే, ధీమా వుంటే సరిపోదు. అందుకు అనుగుణంగా పాలనా యంత్రాంగాన్ని కదిలించాలి. మీరు వేసే ప్రతి అడుగు కూడా ఆలోచించి ముందుకు వేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నాను. మీలా విమర్శించడం నాకు రాదు, నేను డైరెక్ట్‌గా, సూటిగా, నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నాను. అధ్యక్షా, ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రజల్లో అనేకమైన అనుమానాలున్నాయి, అపోహలు ఏర్పడ్డాయి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

చదువొస్తే పత్రికలు చదవండి. మీ ఎంపిలు బహిరంగంగా ఆన్ రికార్డు చెప్పారు, టివి లలో మాట్లాడుతున్నారు. ప్రాజెక్టులపై ఏర్పడిన అపోహలు, అనుమానాలు ఏవైతే వున్నాయో వాటిని ఎప్పటికపుడు తొలగించి ముందుకెళ్లవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ రకంగా చేయకపోతే చాలా ఇబ్బందులు ఏర్పడుతాయి. మీరు చేపట్టబోయే ప్రాజెక్టులలో ఎన్నింటికి సెంట్రల్ క్లియరెన్స్ వుంది? 30 ప్రాజెక్టులకు గాను ఎన్నింటికి సంపాదించారు? కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఎన్ని ప్రాజెక్టులకు వచ్చింది? ఎన్ని ప్రాజెక్టులకు టెక్నికల్ క్లియరెన్స్ వచ్చింది? ఎన్ని ప్రాజెక్టులకు ఫైనాన్షియల్ క్లోజర్ వచ్చింది? టెండర్స్‌కు వెళ్లారు కాబట్టి ఇప్పుడు అడుగుతున్నాను, ఎన్ని ప్రాజెక్టులకు ఫైనాన్షియల్ క్లోజర్ వచ్చింది? స్పష్టం చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. ఎన్ని ప్రాజెక్టులకు ఈరోజు నికర జలాలు వున్నాయో తెలియజేయవలసిన అవసరం వుంది. నికర జలాలు లేకుండా ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఆ ప్రాజెక్టులు ఉపయోగపడవని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎన్ని ప్రాజెక్టులకు ఫారెస్ట్ క్లియరెన్స్ వుంది? అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ఇప్పుడు మీరు తీసుకున్న చర్యలేమిటి? ఎన్ని ప్రాజెక్టులకు అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించిన క్లియరెన్స్‌లను ఈ ప్రభుత్వం సంపాదించిందని అడుగుతున్నాను.

అలాగే ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రాంతీయ అసమానతలున్నాయి. ప్రాంతీయ విభేదాలపై మీ మంత్రివర్గ సభ్యులు కూడా మాట్లాడుతున్నారు. మీ మంత్రివర్గంలోని టిఆర్ఎస్ వాళ్లు అంటున్నారు, మేము కూడా అంటున్నాం . ఈరోజు ప్రాంతీయ అసమానతలు, విభేదాలను తొలగించడానికి ఏవిధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రాజెక్టులకు ప్రభుత్వం ఇంతవరకు ఎంత భూమి సేకరించింది, సేకరిస్తోంది? అందులో పట్టా భూములు ఎంత, ప్రభుత్వ భూమి

ఎంత, అటవీ భూమి ఎంత, సాగుభూమి ఎంత, మెట్టభూమి ఎంత, సన్నకారు రైతుల భూమి ఎంత, చిన్నకారు రైతుల భూమి ఎంత? ఎన్ని గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి, ఎంత జనం నిర్వాసితులు కాబోతున్నారో ఈ ప్రభుత్వం వివరాలు సేకరించిందా? ఈ ప్రాజెక్టులను నిర్మించి ఎన్ని లక్షల ఎకరాలు సాగులోకి తెస్తున్నారు? ఈరోజు టెండర్స్ వరకు వెళ్లారు కాబట్టి వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్ని లక్షల మంది నిర్వాసితులవుతున్నారు? నిర్వాసితులవుతున్న రైతులు గాని, రైతు కూలీలు గాని వీరందరికీ పునరావాసం ఏ రకంగా చేపడతారో స్పష్టం చేయవలసిన బాధ్యత టెండర్స్‌కు వెళ్లక ముందే ఈ ప్రభుత్వం మీద వుంది. ఈరోజు నిర్వాసితులైన వారి పునరావాసం కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు అవుతోంది? అది కూడా తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అదే విధంగా ఈ ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులైన గిరిజనుల పరిస్థితి ఏమిటి? వారికి సంబంధించి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు? నిధుల సమీకరణకు సంబంధించి క్లారిటీ గాని, కాంక్రీట్ ప్రపోజల్స్ గాని ఈ ప్రభుత్వం వద్ద లేకున్నా కూడా ధైర్యంగా ముందుకు పోతున్నందుకు మీ ధైర్యాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. రెండు వేల మెగావాట్ల విద్యుత్పత్తి చేస్తామన్నారు, ఎక్కడ చేస్తారో వివరాలు స్పష్టంగా తెలియజేయాలి . .

సా. 4.00

అధ్యక్షా, కొన్ని ప్రాజెక్టులు రెండు సంవత్సరాలు, కొన్ని ప్రాజెక్టులు ఐదు సంవత్సరములు లక్ష్యముగా పెట్టుకున్నారు. వెల్, చాలా బాగుంది. టైం బాండ్ వుండడం చాలా స్వాగతించవలసిన విషయం. గతంలో మన ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన పొరపాట్ల కారణంగా ఈ రోజు టైం బాండ్ ప్రోగ్రాం పెట్టుకొని ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లడం నిజంగా ఈ సందర్భముగా నేను అభినందిస్తున్నాను. కాని దానికి కావలసిన యాక్షన్ ప్లాన్ ఏమిటి? ఇన్ని ప్రాజెక్టులు ఏకకాలంలో నిర్మించాలంటే ఇప్పుడు వున్న వ్యవస్థ సరిపోతుందా? మీరందరూ కూడా మనస్ఫూర్తిగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఏక కాలంలో కొనసాగించాలంటే ఇప్పుడు వున్న వ్యవస్థ ఏమి సరిపోతుంది? దశాబ్దాలు గడిచినా ప్రాజెక్టులు నిర్మాణం కాని పరిస్థితి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు చూస్తూనే వున్నాము. అందులో మీ పార్టీ ప్రభుత్వం వుంది, ఈ పార్టీ ప్రభుత్వం వుంది, కేంద్రంలో ఆల్‌పార్టీ ప్రభుత్వం వుంది కాబట్టి ఈ వ్యవస్థ అదే. ఈ వ్యవస్థలో ఇన్ని ప్రాజెక్టులు ఏక కాలంలో పూర్తి చేయడానికి మనం ఏమి చేయబోతున్నాము. దానికి తీసుకున్నటువంటి ప్రత్యేక చర్యలు ఏమిటి? ఈ రోజు వివరించవలసిన బాధ్యత మీద్వారా ప్రభుత్వం మీద వుందని నేను కోరుతున్నాను. ఈ రోజున అధికారగణం ఏక కాలంలో ఇన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే మనమేమీ అల్లావుద్దీన్ అద్భుతదీపం కాదు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం కావాలంటే మనం మ్యాజిక్ చేయలేము. దీనికి అనేక రకాలుగా కష్టపడి, అనేక విభాగాలు కష్టపడి పనిచేయవలసిన అవసరం వుంటుంది. ఆ దిశలో మనం ఎంత యాక్షన్ ప్లాన్ చేసుకున్నామో, ఏ రకమైనటువంటి ప్లానింగ్‌తో ముందుకు వెళుతున్నామో ఈ రకంగా నిర్మాణాత్మకమైన సూచనను మీద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను. ఈ రోజు నిధుల సమీకరణ అన్నారు. ముందు ప్రాజెక్టు మొదలు పెట్టడం ప్రారంభించినప్పుడే ఆస్ట్రియా అన్నారు. గౌరవ మంత్రి గారు ఆస్ట్రియా వెళ్లి వచ్చారు. మరి ఈ రోజున పొందుపరచిన పేపర్లో ఆస్ట్రియా మాత్రం కనిపించడం లేదు. ఆస్ట్రియా ఎక్కడకు పోయిందో నాకు తెలియదు. ఈ రోజున భారత ప్రభుత్వం ఎన్ని ప్రాజెక్టులకు కౌంటర్ గ్యారంటీ ఇచ్చింది? ఈ రోజు వరకు యల్.ఐ.సి., నుండి కాంక్రీట్‌గా ప్రపోజల్స్ వర్కువుట్ అయినాయా? అనేక బ్యాంకులు ముందుకు వస్తున్నాయని అన్నారు.ఎన్ని బ్యాంకులు ఇప్పటి వరకు ముందుకు వచ్చాయి? వరల్డ్ బ్యాంకు అసలు అడ్రస్ లేదు. వరల్డ్ బ్యాంకు ఎక్కడకు పోయిందో వాళ్లే చెప్పాలి. గత ఏడు నెలల్లో ఏ సంస్థ ఏ ప్రాజెక్టుకు ఎంతవరకు నిధులు ఇచ్చారో, ఇంతవరకు ఏ రకంగా అంగీకరింప చేశారో మాకు చెప్పవలసిన దానిలో కనీసం మీకైనా అవగాహన వచ్చిందా అని చెప్పి అడుగుతున్నాను. అందులో క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఎంత? అధ్యక్షా, డబ్బులు వుంటేనే ఏమైనా చేయవచ్చు. ఉదాహరణకు జుట్టు వున్న అమ్మ ఏ కొప్పు అయినా పెట్టుకోవచ్చు. అసలు జుట్టు లేకపోతే ఏ రకమైన కొప్పులూ పెట్టుకోలేము. కాబట్టి విగ్గులు పెట్టుకొని ఎక్కువ రోజులు నడిపించలేము. మనకు డబ్బులు వుండాలి, కాంక్రీట్‌గా క్లియరెన్స్ వుండాలి, అప్పుడే ఎన్ని ప్రాజెక్టులు అయినా కట్టుకోవచ్చు. రెండు సంవత్సరాలు కట్టవచ్చు, ఐదు సంవత్సరాలు కట్టవచ్చు, ప్రభుత్వం ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందిగా ఈ

సందర్భముగా నేను అడుగుతున్నాను. డబ్బు వుంటే కొండ మీది కోతినైనా తీసుకురావచ్చును. మనం నీళ్లు ఎక్కడి నుండైనా మళ్లించుకోవచ్చు. కాబట్టి డబ్బుల విషయంలో కాంక్రీట్‌గా, మరింత లోతుగా మీరు ఆలోచన చేసి దానికి సంబంధించినటువంటి నిధుల సమీకరణకు మరింతగా ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గోదావరిలోని 300 టియంసిల నీరు సముద్రంలో కలిసిపోతున్నది కాబట్టి ఆ నీటిని కృష్ణాకు తరలిస్తామని అన్నారు. నిజంగా అది అనేక సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కోరుతుంది. దీనికి సంబంధించి అనేక రకాల ఉద్యమాలు చేశాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు మేము నిరంతరమైన పోరాటం చేశాము. గోదావరి ప్రాజెక్టులకు సంబందించిన గోదావరి నీటిని రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని చెప్పి గతంలో ఉద్యమాలు చేశాము. మీరు కూడా చేస్తున్నందుకు మరొక్కసారి మిమ్ములను అభినందిస్తున్నాను. గోదావరి నది పైన మీరు నాలుగు భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్నారన్నారు కాని ఇందులో ఇచ్చంపల్లి కనిపించడం లేదు. ఎక్కడకు పోయింది ఇచ్చంపల్లి? ఈ రోజు తెలంగాణా ప్రజలకు సంబంధించి స్వప్నం ఏదైతే వుందో మరి ఈ రోజున మీరు తీసుకున్న భారీ ప్రాజెక్టులలో ఇచ్చంపల్లి ఎందుకు పొందుపరచలేదని ఈ సందర్భముగా అడుగుతున్నాను. ఈ రోజున ఇచ్చంపల్లి లేకుంటే తెలంగాణాలోని అప్‌ల్యాండ్ ఏరియాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయి. వారికి త్రాగునీరు, సాగునీరు దొరకకుండా జరిగేందుకు అవకాశం వుంది. కర్నూలు, మెదక్, వరంగల్, నల్గొండ జిల్లాలలోని మెట్ట ప్రాంతాలైన సిరిసిల్ల, వేములవాడ, సిద్ధిపేట, గద్వేల్, చేర్యాల, భువనగిరి మొదలైన ప్రాంతాలకు ఇచ్చంపల్లి ద్వారా చాలా న్యాయం జరిగేటటువంటి అవకాశం వుంది. కాబట్టి ఇచ్చంపల్లి ఎక్కడకు పోయిందని మీద్వారా అడుగుతున్నాను. టేల్‌పాండ్ ప్రాజెక్టు గురించి ప్రభుత్వం అనేక రకాలుగా ప్రపోజల్స్ తయారు చేసింది. ఈ రోజున ఆ ప్రాజెక్టును తీసుకుపోయి ఎక్కడ పెట్టారు? ఏ కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు? ఈ రోజున అది కూడా బయటకు తీయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత బడ్జెట్‌లో మంత్రిగారు ప్రవేశపెట్టిన దానిలో 26 ప్రాజెక్టులకు 46 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. గతంలో వివరణ పత్రంలో కూడా ఇచ్చారు. మంత్రిగారు గతంలో ఇచ్చిన వివరణ పత్రములో, ఇప్పుడు ఇచ్చిన వివరణ పత్రములో తేడా వుంది. ఈ విషయం చాలా తీవ్రమైన విషయం. ఈ రోజు ఇచ్చినటువంటి పత్రం, జరుగుతున్న చర్చ అదే అధ్యక్షా. గతంలో 26 ప్రాజెక్టులకు 46 వేల కోట్లు అన్నారు. మరి ఈ రోజున ఇచ్చినటువంటి దానిలో 30 ప్రాజెక్టులకు 46 వేల కోట్లు అంటున్నారు. సుమారు 30 ప్రాజెక్టులు దశాబ్దాలుగా పెండింగ్‌లో వున్నాయి. మేము నిర్మించబోతున్నామని చెప్పి ఈ ప్రాజెక్టులు రూపొందించారు. మీరు ప్రాజెక్టుల గురించి కాంక్రీట్‌గా, నిర్మాణాత్మకముగా అనేక రకాలుగా ఆలోచించి చేయాలి. ఒక పేపర్ తయారు చేయాలి. నీళ్ల డిపార్టుమెంట్ ఒక్క పేపరు కూడా తయారు చేయలేదు. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఏ రకంగా సంపాదిస్తారో సమాధానం ఇస్తారా? ఇంత టైం బౌండ్ ప్రోగ్రాంలో ఏవిధంగా ప్రాజెక్టులు నిర్మిస్తారు? ఐదు సంవత్సరాలలో 18 ప్రాజెక్టులకు 40 వేల కోట్ల రూపాయల పై చిలుకు పెట్టుబడి అన్నారు. మొత్తం 26 ప్రాజెక్టులకు 40 వేల కోట్ల రూపాయలని అన్నారు.మీరు ఇచ్చిన పత్రములో కొత్తగా నాలుగు ప్రాజెక్టులను జోడించి 46 వేల కోట్ల రూపాయలు అంటే ఎట్లా? ఏమి మంత్రము చేయబోతున్నారు? గుడ్డెద్దు చేలో పడినట్లుంది మీ వైఖరి. ప్రాజెక్టులు కొనసాగినంత పకడ్బందీగా కార్యక్రమాలు కొనసాగడం లేదని తెలియజేస్తున్నాను. దుమ్ముగూడెం లింక్ ప్రాజెక్టు కొత్తగా చేర్చింది. పోలవరం ప్రాజెక్టు, గోదావరి ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి ప్రాజెక్టు ఈ నాలుగు భారీ ప్రాజెక్టులు ముందు మీరు ప్రకటించిన 26 ప్రాజెక్టులలో లేవు.ఈ నాలుగు ప్రాజెక్టులలో ఒక్క పోలవరం ప్రాజెక్టుకే 7,891 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని మీరు ఈ బుక్‌లో రూపొందించారు, అంచనా వేశారు. అదే విధంగా దుమ్ముగూడెం లింక్ ప్రాజెక్టుకు 3,454 కోట్ల రూపాయలు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 4,886 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు. ఒకవేళ ఇచ్చంపల్లి అయితే అదొక నాలుగు వేల కోట్ల రూపాయలు అవుతుంది. ఈ నాలుగు ప్రాజెక్టులకు సుమారు 20 వేల కోట్ల రూపాయల పై చిలుకు డబ్బు ఖర్చు అవుతుంది. 30 ప్రాజెక్టులకు కలిపి 46 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసము? దీని గురించి ఆలోచన చేయవలసిందిగా మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది మీరు తయారుచేసినటువంటి వివరణ పత్రము.అది పూర్తిగా తప్పుల తడకలుగా వుంది. ప్రతిపక్షాన్ని విమర్శించినంతగా మీరు అంకెలకు సంబంధించి, నిధులకు సంబంధించి, విద్యుచ్ఛక్తికి సంబంధించి, నిధుల సమీకరణకు సంబంధించి దృష్టి కేంద్రీకరించలేదని ఈ ప్రభుత్వాన్ని నేను ఆరోపిస్తున్నాను. అసలు ఈ ప్రభుత్వం ఎంత

సీరియస్‌గా వుంది? ఎవరు తప్పుదారి పట్టిస్తున్నారు ఈ అసెంబ్లీని? ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వానికి సంబంధించిన ప్రాధాన్యత ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన విషయాల మీద ప్రభుత్వం దృష్టిని సారించాలని నేను కోరుతున్నాను. మీరు ప్రతిపాదిస్తున్న ఈ 30 ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే మీ ప్రభుత్వ లెక్కల అంచనాల ప్రకారం సుమారు 166 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. మీరు నిధుల సమీకరణ ఎలా తెస్తారు? 66 వేల కోట్లు, 46 వేల కోట్ల రూపాయలు కాదు మీరు మర్చిపోవాలని కోరుతున్నాను. ఇప్పుడు లెక్కలు తీసుకొని 66 వేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ తీసుకొని ప్రాజెక్టులకు అడుగు ముందు వేయవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడి నుండి తెస్తారు ఈ డబ్బులు? ఏదైనా జోలె పడతారా? గౌరవ ముఖ్యమంత్రి గారు దొంగతనం చేస్తామని అంటున్నారు. దొంగతనం చేసినా ఫరవాలేదు, ప్రాజెక్టులు పూర్తి కావడం కోసం దొంగతనం చేసైనా ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రధానమైన విషయం ఏమిటంటే ఈ రోజున అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అన్నారు. ఈ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఎవరు ఇచ్చారు? ఈ ప్రభుత్వమే ఒకరి చేతిలో నుండి ఇంకొకరి చేతిలోకి తీసుకుంది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఈ ప్రభుత్వానికి ఎవరూ ఇవ్వలేదు. కనీసం కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి రాలేదు. పులిచింతల ప్రాజెక్టును కోర్టు ఆపివేసింది. ఈ ప్రాజెక్టు మీద ఎందుకు ఇప్పటికే కోర్టు ఆపివేసింది. ఈ ప్రాజెక్టుల మీద రాష్ట్ర హైకోర్టు ఇప్పటికే మూడు సార్లు జోక్యం చేసుకుంది. నేను ఎందుకు చెబుతున్నానంటే వేసే ప్రతి అడుగూ ఆలోచన చేయవలసిందిగా చెబుతున్నాను కాని మిమ్ములను దెప్పిపొడవడానికో, విమర్శించడానికో కాదు.
సా.410

అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం ఎంతవరకు ఉంటుందని మనం ఆలోచన చేయవలసి ఉంటుంది. ఇంతవరకు ఏ ఏ ఆర్థిక సంస్థలు ముందుకు వచ్చాయి, ఏ రకమైన కంపెనీల సేవలు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యొక్క సేవలు ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసం మన ప్రభుత్వం ఉపయోగించుకుంటుంతో తెలియజేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి రాజ్యసభ సభ్యులు జయరాం రమేష్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేంద్రం నుండి ఈ సాగునీటి ప్రాజెక్టులకు పెద్దగా ఆర్థిక సహాయం ఉండబోదని ఆయన ప్రకటించారు. ఈనాడు ప్రధానమైన సమస్య నిర్వాసితులకు ప్రత్యామ్నాయం. సమాంతరంగా ఈ యొక్క పునరావాస చర్యలు ఈ నిర్వాసితులకు తీసుకోనట్లయితే చాలా ఇబ్బంది వస్తుంది. ప్రాజెక్టులు ఏరకంగా నిర్మిస్తామో, టెండర్లు ఏ రకంగా ప్లాన్ చేస్తామో దానికి సమాంతరంగా ఈ నిర్వాసితులతకు పునరావాసానికి సంబంధించిన చర్యలు తీసుకోకపోతే ఆయా ఏరియాలలో మనము తిరగలేమని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పులిచింతల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఏ విధమైన అనుభవం అయ్యిందో ఒక సారి శాసనసభ్యులు గాని ప్రభుత్వం గాని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఆ రకంగా చేయకపోయినట్లయితే చాలా ఇబ్బందులు వస్తాయి. ఏ ప్రాజెక్టు నిర్మాణం చెయ్యాలన్నా అన్ని రకాల క్లియరెన్సులు, నిధులతోబాటు నిర్వాసితులకు పునరావాసం కూడా అత్యంత ప్రాధాన్యమనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈనాడు మీరు చేస్తున్నటువంటి నిర్వాసితులకు పునరావాసం కల్పించే బడ్జెట్ ఏదైతే ఉందో అది ఒకటికి రెండింతలు అవుతుంది. గతంలో మన అనుభవాలు చూసాము. తినడానికి తిమ్మరాజు, పనికి పోతురాజు లాగా మన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఉంది. అనేక దశాబ్దాలు గడిచినప్పటికీ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకుండా, కోర్టుల చుట్టూ ఇంకా తిరుగుతున్నటువంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిర్వాసితుల పునరావాస విషయంలో అన్ని రాజకీయ పార్టీలు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఏకాభిప్రాయంతో పనులు సాగించినట్లయితే నిర్వాసితుల పునరావాస విషయంలో అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని మనవి చేస్తున్నాను. అన్ని ప్రాంతాల నాయకులను ప్రజల మధ్య ఏకాభిప్రాయానికి కూడ గట్టవలసిన అవసరం ఉంది. ఒంటెద్దు పోకడతో వెళ్లినట్లయితే నిరాశ్రయుల విషయంలో ప్రాజెక్టులు ఆగిపోతాయని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నష్టపరిహారం చెల్లించే విషయంలో అనేక అవకతవకలు జరిగే ప్రమాదం ఉంది. అనేక ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో మధ్య దళారులు ప్రముఖ పాత్ర వహించారు. మనం గతంలో కూడా చూశాము. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకూ చూస్తునే

ఉన్నాము. మధ్య దళారులు ప్రముఖ పాత్ర వహించారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యింది. నిరాశ్రయులకు న్యాయం జరగనటువంటి సంఘటనలు అనేకం చూశాము. కాబట్టి మధ్య దళారుల విషయంలో కూడా సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళ్లవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టు చాలా పెద్ద ప్రాజెక్టు, మన రాష్ట్రంతోబాటు ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సంబంధించినటువంటి భూమి కూడా ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి అంతర్ రాష్ట్ర సమస్యలు, ఈ యొక్క ప్రాజెక్టుల నిర్మాణంలో ఉత్పన్నమయ్యే సమస్యలు ఉన్నాయో వాటిని ఏ రకంగా పరిష్కరిస్తామని మనం ఒకసారి సీరియస్‌గా ఆలోచించుకోవాలి. ఒక్క పోలవరం ప్రాజెక్టు క్రింద లక్షా ఎకరాల భూమి, సుమారు మూడు వందల గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. మూడు వందల ఎకరాలను షిఫ్ట్ చేసేటప్పుడు, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ సంబంధించిన భూమి ముంపుకు గురయ్యే ప్రమాదం ఉన్నప్పుడు మనం ఎన్ని రకాలుగా ప్రయత్నం చెయ్యాలో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా పోలవరం ప్రాజెక్టుకు క్లియరెన్స్ రాగానే కర్నాటకు మనం 35 టి.యం.సిల నీటిని వదలాలి. మనం ఆనాడు బచావత్ అవార్డ్‌లో ఆనాడు ఒప్పందం చేసుకున్నాము. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 5 సంవత్సరాలు పూర్తి అయిన ఆరు సంవత్సరాలు పూర్తి అయినా అంతవరకూ నీరు ఇస్తూనే పోవాలి. ట్రిబునల్‌లో 1997లో మనం పొరపాటు చేసిన కారణంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆ రకమైన తప్పుడు అంగీకారం చేసుకున్నాము. కాబట్టి ఇప్పటికైనా పునరాలోచన చేసి కర్నాటక రాష్ట్రంతో రీ-అగ్రిమెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వెనుకబడిన ప్రాంతాలలో తెలంగాణాలో కాని రాయలసీమలో కాని ఉత్తర ఆంధ్రాలో కాని వారికి నష్టం కలిగిస్తున్నామో, లాభం కలిగిస్తున్నామో ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. ప్రాంతీయ అసమానతలు అప్పుడే ప్రారంభం అయ్యాయి. ఇవి ఏ రకంగా రాకుండా అడ్డుకోవాలో ఆలోచన చెయ్యాలి. ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మాణం చేస్తుంటే వెనుకబడిన ప్రాంతాలలో నిర్లక్ష్యానికి గురైన ప్రజలను ఆదుకోడానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది చాలా సున్నితమైన విషయం. దీనిపైన ఆచితూచి అడుగు వెయ్యాలి. తప్పుడు అడుగు వేసామంటే ప్రాంతీయమైన అసమానతలు, ప్రాంతీయమైన విబేధాలు ఈనాడు ప్రజలలో ఉన్నాయి కాబట్టి నీరు చల్లే నిప్పులా ఉన్నటువంటి ఆ యొక్క విబేధాలను అగ్ని గుండం బద్దలు కాకముందే న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ఆ దిశలో ప్రజలలో కాన్ఫిడెన్స్ తీసుకురావాలని కోరుతున్నాను. ఇక టెండర్ల విషయానికొస్తే, నవగ్రహాల టెండర్స్, నిజంగా ఈ ప్రభుత్వానికి పొరపాటు చేయలేదనే విశ్వాసం ఉంటే, నవంబర్ 18న హైకోర్టు తీర్పు ఇచ్చినా సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్లలేదని అడుగుతున్నాను. ప్రొసీజర్‌లో పొరపాట్లు లేకుంటే ఎందుకు అప్పర్ కోర్టుకి వెళ్లలేదని అడుగుతున్నాను. ధనం మాట్లాడుతుంటే సత్యం మౌనం వహిస్తున్నట్లుగా ఎందుకు ఆ రకంగా వ్యవహరిస్తున్నారో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. హైకోర్టు ఈ ప్రాజెక్టు కట్టొద్దు అంటే సై అంటారు, కట్టండి అంటే సై అంటారు, టెండర్స్ ఇవ్వమంటే అంటే సై అంటారు, పులిచింతల వద్దు అంటే సై అంటారు మనకంటూ కాంక్రీట్‌గా కాన్ఫిడెన్స్ మనలో ఉండాలి, యస్. మేము పొరపాట్లు చెయ్యడం లేదు, ఈ ప్రాజెక్టులను చిత్తశుద్ధితో చేస్తున్నాము, ఈ ప్రాజెక్టుల టెండర్స్‌లో ఏ రకమైన పొరపాట్లు జరగలేదనే విశ్వాసం ఈ ప్రభుత్వంలో ఉండాలి. మీరు పొరపాటు చేశారని ఎక్కడో, ఏ కోశాన్నో మీ మనస్సులో ఉన్నది కాబట్టి, ఎవరో ఏదో చెబితే మీరు తలొగ్గిస్తున్నారని నేను మనవి చేస్తున్నాను. టెండర్లు ప్రారంభమయ్యాకా రూల్స్ మార్చినటువంటి సంఘటన మనం గతంలో ఎప్పుడూ చూడ లేదు. ఇది అత్త సొమ్ము అల్లుడి దానం చేస్తున్నట్లు ఉంది. హైద్రాబాద్‌లో టెండర్స్ చేజిక్కించుకోడానికి అర్థ బలం, అంగ బలం, భుజ బలం ఏ రకంగా విహరించాయో మనందరం చూసినటువంటి నగ్న సత్యం. మనం ఏ రకంగా వ్యవహరిస్తున్నామంటే కొంత మంది గాలి ఉన్నప్పుడే ఆరబెట్టుకునే విధంగా మన వ్యవహారం ఉంది. కాబట్టి టెండర్స్ నడుస్తున్నాయి, డబ్బు మీద డబ్బు వస్తుంది కాబట్టి ఈ రకంగా ఈ టెండర్స్ కొట్టుకుపోవాలని చెప్పి నవగ్రహాలతో కుమ్మక్కై. కొంతమంది రాజకీయ నాయకులు కూడా ఈ రకంగా ప్రయత్నం చేయడం న్యాయం కాదని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు రాజకీయ అండదండలతో టెండర్స్ చేజిక్కుంచుకోవడం సామ దండోపాయలను ఏ రకంగా ప్రయత్నించారో జనం అంతా విసిగిపోయి చూస్తున్నారు. పత్రికా విలేకర్ల మీద పిడుగుద్దులు, కాంట్రాక్టర్ల మీద పిడుగుద్దులు హైద్రాబాద్ నగరంలో ఆఫీసర్లను కూడా కొట్టారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇదే మంచి సవయం. ఆలసించినా ఆశాభంగం, ఈ టెండర్స్ సంధర్భంగా మనం వ్యవహరిస్తున్న తీరు అని

చెబుతున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం తాము చేసిన తప్పులను గ్రహించి, సుప్రీం కోర్టుకు అవసరమైతే వెళ్లాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నాను. ఈ ప్రభుత్వం మూడడుగులు ముందుకెళ్తే ఏడు అడుగులు వెనక్కి వెళ్తుంది. ఈ ప్రభుత్వం ఉచిత విద్యుత్ విషయంలో కాని అనధికార కనెక్షన్ల విషయంలో కాని, గుడిసెకొక బల్బు విషయంలో కాని ఇవన్నీ ఎక్కడికి పోయాయి. పది రూపాయలు సబ్సిడీ ఇచ్చి సరిపెట్టుకున్నారు. ఆస్పత్రులలో యూజర్ ఛార్జెస్ రద్దు చేశామన్నారు. ఇంతవరక పేమెంట్ చేయలేదు. ఆస్పత్రులలో కనీస సౌకర్యాలు లేక అల్లాడిపోతున్నారు. మరటోరియం అన్నారు.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రైతుల కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటే, వారికి సహాయం కూడా అందలేదు. నక్సలైట్లతో చర్చలు ఎక్కడ ఆగిపోయాయో తెలియదు. కనీసం ఉండవలసిన ప్రాథమిక శాఖలకు కూడా మంత్రులను నియమించుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. అడిగితే చిరాకు, అడగకపోతే పరాకుగా ఈ ప్రభుత్వం ఉంది. ఇవన్నీ ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రజలు మనకి ఓట్లేసి వారి సమస్యలను పరిష్కరించమని మనల్ని అసెంబ్లీకి పంపిస్తే, బయటకు రండి చూసుకుందామని ఇక్కడ సవాళ్లు విసురుతుంటే ఎంతవరకూ న్యాయమో ఆలోచించాలని కోరుతున్నాను.
సా. 4.20

టెండర్స్ విషయంలో వచ్చిన ఆరోపణల మీద సమగ్రమైన విచారణ చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

కాంగ్రెస్ పార్టీ జలయజ్ఞం చేస్తుంటే ప్రతిపక్షాలు రాక్షసుల్లాగా అడ్డుకుంటున్నాయని అంటున్నారు. ఇది చాలా అన్యాయం. ఆ విధంగా పోస్టర్స్ వెయ్యడం, ప్రజల వద్దకు వెళ్లడం న్యాయం కాదు. నాకు తెలిసి, ఏ రాజకీయ పార్టీ కూడా ఈ ప్రాజెక్టులను అడ్డుకోదని ప్రతిపక్ష పార్టీ శాసన సభ్యుడిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాక్షసులుగా ఎవరూ అడ్డుకోరు. నేను చెప్పేది ఒకటే. టెండర్స్ ప్రక్రియలో ఎన్నడూ లేని విధంగా గందరగోళం, అవగాహనా లోపం కనిపిస్తోంది. మేము కాదు. మిత్రపక్షాలయిన టి.ఆర్.ఎస్, యు..పి.ఎ ప్రభుత్వంలో మిత్రపక్షాలయిన సి.పి.ఐ, సి.పి.ఎం ల వారు కూడా పొరపాటు జరిగిందని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చెయ్యాలని ఈ ప్రభుత్వాన్ని కోరితే, ఇంత పెద్ద ప్రాజెక్టే, ఏ ఒక్క రాజకీయ పార్టీని కూడా నమ్మకంలోకి తీసుకోడానికి సిద్ధంగా లేరంటే ఎట్లా ప్రాజెక్టులను పూర్తి చేస్తారు? అనేక సమస్యలు వస్తున్నాయి. రాజకీయ పార్టీలతో అవగాహన కుదుర్చుకోవలసిన అవసరం ఉంది. ఏకాభిప్రాయం సాధించవలసిన అవసరం లేదా ఈ ప్రభుత్వానికి? ఈ నవగ్రహాలు ఏవయితే ఉన్నాయో, ఈ రాష్ట్రం పాలిట శని గ్రహాలుగా మారుతున్నాయనేది ఆలోచించాలి. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ప్రతి విషయం వచ్చినప్పుడు తెలుగు దేశం పార్టీని చూపిస్తున్నారు. శ్రీకృష్ణదేవరాయల వారు ఒక వ్యక్తికి పేపర్ మీద గీత గీసి ఇచ్చి, దానిని ఏ విధంగా చిన్న గీతగా చేస్తావు అంటే అతను దాని ప్రక్కన పెద్ద గీత గీశాడు. వీరు గతంలో తప్పులకు పాల్పడ్డారు కనుక మరింత పెద్ద తప్పులు, అవినీతికి పాల్పడుతున్నామనే విధంగా ఆలోచించడం న్యాయం కాదు. ఏదయినా విషయం వస్తే '' మీరేం చేశారంటే మీరేం చేశారు'' అంటూ ఉంటారు. బి.జె.పి, టి.డి.పి పొరపాట్లు చేశారు కనుకనే వారిని ఓడించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఏ విధంగా కూడా పొరపాటు జరగకుండా చూడాలి కానీ ఆ పార్టీ పొరపాట్లను చూపి ఎక్కువ కాలం పరిపాలన చెయ్యలేరు. టి.విలో ప్రజలు చూస్తున్నారు. ప్రజలు క్షమించరు.

(ఇంటరప్షన్స్)

ఈ ప్రాజెక్టుల కారణంగా కోట్లాది రూపాయలు చేతులు మారాయని అంటున్నారు. నేను మహారాష్ట్రకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వెళ్లాను. ఆంధ్ర ప్రదేశ్‌లో టెండర్ల డబ్బులు మహారాష్ట్ర ఎన్నికలలో తిరిగాయని, కాంట్రాక్టర్ల ద్వారా సూట్‌కేసులు

వచ్చాయని, ఆంధ్ర ప్రదేశ్‌లో ఎవరితో టెండర్ అగ్రిమెంట్స్ చేసుకున్నారో, ఆ కాంట్రాక్టర్లు డబ్బులు తెచ్చి మహారాష్ట్ర ఎన్నికలలో ప్రచారానికి ఉపయోగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో చిత్తశుద్ధితో ఉండే అవసరం ఉంది. టెండర్లు, ప్రాజెక్టుల విషయంలో క్లారిటీతో ముందుకు పోవలసిన అవసరం ఉందని కోరుతూ, ముగిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః నా మిత్రుడు కిషన్ రెడ్డికి ఒక సలహా. మిత్రలాభం, మిత్ర బేధం అంటారు. తెలుగు దేశం వారితో కలిసి పోటీ చేసి, సైకిల్‌కు మద్దతు ఇచ్చి, కేవలం ముందు, వెనుక కూర్చుంటే ఇద్దరే మిగిలారు. పది మంది వెళ్లిపోయారు. దయచేసి ఆలోచించి సపోర్ట్ చెయ్యండి. ప్రజలు చూస్తున్నారు. మీరు కూడా ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు కనిపిస్తోంది. దయచేసి అర్థం చేసుకోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. కిషన్ రెడ్డిః ప్రాజెక్టులను పూర్తిగా సమర్థిస్తున్నాము. భవిష్యత్తులో కూడా సమర్థిస్తాము. ఈ టెండర్ల విషయంలో అవినీతి జరగకుండా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని, చిత్తశుద్ధితో ఏకాభిప్రాయ సాధనతో ముందుకు పోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణః అధ్యక్షా, ప్రాజెక్టులు, టెండర్ల విషయంలో అవినీతి జరిగిందని అంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చెయ్యడం చూస్తే, అవినీతి గురించి మాట్లాడే అర్హత ప్రతిపక్షానికి ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

(ఇంటరప్షన్)

గత ప్రభుత్వం రు. 40 వేల కోట్లు అప్పులు చేసి, అనుత్పాదక పథకాల మీద, ప్రజాకర్షణ పథకాల మీద ఖర్చు చేసి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెయ్యకుండా, ప్రజాధనం దోచుకుని, రాష్ట్ర రైతాంగాన్ని, ఇరిగేషన్ ప్రాజెక్టులను, పూర్తిగా నిర్లక్ష్యం చేసినందుకే నేడు వారు అక్కడ నుంచి ఇక్కడికి ప్రతిపక్షానికి వచ్చారు. ఈ రోజున టెండర్లలో అవకతవకలు జరిగాయని గగ్గోలు పెట్టడం, ప్రాజెక్టులను అడ్డుకోవాలనే ప్రయత్నం చెయ్యడం చాలా విచారకరం. గత 9 సంవత్సరాలుగా సాగు నీటి ప్రాజెక్టులకు ఎటువంటి ప్రాధాన్యతనివ్వకపోవడంతో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో లక్షల ఎకరాలు సాగు నీటి విస్తరణను ఈ రాష్ట్రం కోల్పోయింది. రైతుల సంక్షేమానికి నడుం బిగించిన మా ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రాబోయే మూడు నుంచి అయిదు సంవత్సరాల కాలంలో రు. 46 వేల కోట్లతో 26 ప్రాజెక్టులను చేపట్టి 65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే జలయజ్ఞం పథకానికి శ్రీకారం చుట్టారు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః మీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ గారు.

శ్రీమతి డి.కె. అరుణః మేము మద్దతునిచ్చేది కాంగ్రెస్ పార్టీకి.

ఈ జలయజ్ఞం సకాలంలో పూర్తి చెయ్యాలంటే చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు సహకరిస్తే అతి క్లిష్టమైన ఈ జలయజ్ఞ కార్యక్రమం సాధ్యమవుతుంది. మీ ద్వారా ప్రతిపక్ష నాయకులను కోరేది, ఈ ప్రాజెక్టులను అడ్డుకోకండి. గత 9 సంవత్సరాలు వారు కూడా ముఖ్యమంత్రిగా ఉన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో పాలమూరును వారు దత్తత చేసుకున్నారు. ఈ జిల్లా అన్ని రంగాలలో వెనుకబడిన జిల్లా. కరవు జిల్లా. వలసలు పోయే జిల్లా. ఎటువంటి అభివృద్ధికీ నోచుకోకుండా, ఎడారిగా మారిపోయింది పాలమూరు. 1999 ఎన్నికలలో అప్పటి ముఖ్యమంత్రిగారు, ఇప్పటి ప్రతిపక్ష నాయకులు ఎన్నికలు వచ్చిన సందర్భంగా కల్వకుర్తి,

నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులకు ఆదరాబాదరంగా శంకుస్థాపన చేశారు. మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ఎన్నికల వాగ్దానంగా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విషయం మరచిపోయారు. ఆ విషయం వారి దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో మహబూబ్ నగర్ జిల్లా రైతాంగం అంతా మా నాయకత్వంలో పాదయాత్ర ద్వారా అప్పటి ముఖ్యమంత్రిగారిని కలవడం జరిగింది. వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాలు అయింది, చెప్పిన ప్రకారం ప్రాజెక్టులను ప్రారంభించండి, కనీసం ప్రారంభానికయినా నోచుకోనివ్వండి అని కోరాము. అయినా లాభం లేకపోయింది. తరువాత 2004లో ఎన్నికలు వచ్చాయి. అప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన రోజే, అప్పటికప్పుడు హడావుడిగా ఒక జి.వొను ఇచ్చారు. నెట్టెంపాడు ప్రాజెక్టు మీద ఇచ్చారు. 2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే ప్రాతిపదికన గల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆయకట్టును 2 లక్షల ఎకరాల నుంచి 27 వేల ఎకరాలకు తగ్గించి అప్పటికప్పుడు జి.వొనిచ్చారు. శంకుస్థాపన చేశారు. అయినా ప్రజలు వారిని నమ్మలేదు. ప్రజల నమ్మకాన్ని వారు పొందలేకపోయారు. దానికి ప్రజలు ఇచ్చిన తీర్పు, ఈ రోజున ఈ శిక్ష. వారు ఎట్లాగూ మాట నిలబెట్టుకోలేకపోయారు. రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని చిత్తశుద్ధితో ముందుకు పోతున్నారు. ఇందుకు సహకరించాలని ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. అడ్డుకుంటే ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ వారిని క్షమించరు. రైతాంగ వ్యతిరేకంగా మిగిలిపోరాదని ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను.

సా 4.30

ఇక టెండర్స్ విషయానికి వస్తే అవినీతి జరిగింది, అవినీతి జరిగింది అని ప్రతిపక్షం గగ్గోలు పెడుతోంది. ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. టెండర్స్ ఇంకా పనులు ప్రారంభానికి నోచుకోలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో మాకు అర్థం కావడం లేదు. ఈ ఆరోపణలు చూస్తుంటే వారు అధికారంలో ఉన్నప్పుడు వారి యొక్క అనుభవంతో ఈ ఆరోపణలు చేస్తున్నట్లుగా మాకు తోస్తున్నది. టెండర్స్ విషయంలో గత ప్రభుత్వం హయాములో జరిగిన అవినీతి అక్రమాల గురించి పత్రికలలో చదివాము. టిడిపి నాయకులు ఎందరో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. టెండర్స్ ఫారాలు చింపేయడం, టెండర్స్ వేసిన వారిని కొట్టడం ఎన్నో కూడా పేపర్లలో చదివాము. పత్రికలన్నీ కోడై కూశాయి. రాష్ట్రం అంతా కాకపోయినా, మా మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతమంది ఎమ్‌ఎల్‌ఏల గురించి చెబుతాను. '' కంట్రాక్టర్లను బెదిరించి కారు కొనుగోలు – గట్టు భీముడు మాజీ గద్వాల్ ఎమ్‌ఎల్‌ఏ అక్రమాలు – ప్రభుత్వానికి పోలీసు రహస్య నివేదిక. ఈనాడు పేపర్లో వచ్చింది. అదే మాజీ ఎమ్‌ఎల్‌ఏ గారి తమ్ముడు డిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా ఒక్క టెండర్ కాదు రోడ్డు టెండర్ వచ్చినా, రైల్వే టెండర్ వచ్చినా, ఎలాంటి టెండర్ వచ్చినా పోయి టెండర్ ఫారాలు చింపేయడం, దాడి జరపడంలో వారిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. గోపాల్‌దిన్నె టెండర్లకు దేశం నేత రింగు. జూరాల ప్రాజెక్టుకు దేశం ఎమ్‌ఎల్‌ఏ టెండర్. జూరాల టెండర్‌లో మళ్లీ దేశం ఎమ్‌ఎల్‌ఏ జోక్యం. ఎమ్.ఎల్.ఏ నాయకత్వంలో కంట్రాక్టర్ల రింగ్. జూరాల టెండర్స్ పంచుకున్నారు. ప్యాకేజీల వారీగా పంచుకున్న కంట్రాక్టర్లు. సీనియర్ మంత్రి అల్లుడికి ఒక ప్యాకేజీ. అన్ని ప్యాకేజీలకు 4 నుంచి 7 శాతం ఎక్సెస్. జూరాల టెండర్లకు కంట్రాక్టర్ల రింగ్ ఇది ప 'న్నాగం' నివేదిక. అవినీతి కంట్రాక్టర్లకు మంత్రి అండ. ఇంజనీర్లకు పదోన్నతి. జూరాల టెండర్లలో ప్రభుత్వానికి రు.25 లక్షల కుచ్చు టోపీ. జూరాల టెండర్లలో రింగ్, బహిరంగ వాగ్వివాదం. జూరాల టెండర్లలో అక్రమాలు.'' ఇలా ఎన్నో కోకొల్లలు. ఇప్పటివరకు వారు చేసిన అవినీతి అక్రమాల గురించి చెప్పుకుంటూ పోతే మా జిల్లాలో ఎన్నో. బియ్యం మంత్రి గారు చేసిన ఆహార పథకంలో గోలుమాల్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించనక్కర్లేదు. దీని మీద విచారణ జరుగుతోంది. తొందరలో దాని వివరాలు తెలుసుకోబోతున్నాము. ఇలా మీ గత అనుభవాలతో ఇతరులు కూడా మీలాగా ఉంటారని అపోహ పడవద్దు. మీ హయాములో టెండర్లలో జరిగిన అవినీతి అక్రమాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి వీలైతే మీ 9 సంవత్సరాల పాలన అనుభవంతో తగిన మంచి సలహాలు ఇవ్వండి. అందరమూ సహకరిద్దాము. అంతేకానీ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయకండి. మన గౌరవ ముఖ్యమంత్రి గారు 5 సంవత్సరాలలో యావత్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా చూడాలని, ఈ రాష్ట్ర ప్రజలకు ప్రాజెక్టులను ఇవ్వాలని కన్న కలలను నిజం చేయండి. మీ పూర్తి సహకారాన్ని అందించాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల):- అధ్యక్షా, 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రజలు వారికి ఇచ్చిన అవకాశాన్ని ఏ మాత్రం ప్రజోపయోగకరమైన పనులకు ఉపయోగించకుండా కేవలం వాగ్ధానాలకు, ప్రచారానికి, ఆర్భాటాలకు, హైటెక్ సిటీ కేవలం ఉన్నత వర్గాల వారికి మాత్రమే ఉపయోగపడే విధంగా పరిపాలన చేసి సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన దాని యొక్క పర్యవసానమే ఇవ్వాళ వారిని ప్రతిపక్షంలో కూర్చోబెట్టడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వారి పాదయాత్ర సందర్భంగా యావత్ ఆంధ్ర రాష్ట్రంలో సాగునీటి కొరకు నిర్లక్ష్యం కావించబడిన ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పి ఎన్నికల ముందు వారు చేసిన ప్రకటనలు, వాగ్ధానాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీకి అధికారం తీసుకు వచ్చిన సందర్భంగా వెనువెంటనే వారు ఎన్నికలలో చేసిన వాగ్ధానాలకు అనుగుణంగా గత దశాబ్ద కాలం నుంచీ నిర్లక్ష్యం కాబడిన ఈ సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి వృధా పోతున్న నదీ జలాలను ఉపయోగంలోకి తీసుకురావాలి అన్న భావనతో ప్రాజెక్టుల నిర్మాణానికి టెండర్స్ ప్రక్రియ ప్రారంభిస్తూ ప్రతిపక్షం పార్టీ గతంలో తాను చేయని పనిని ఈ కొద్ది కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే చేయడం మొదలు పెట్టింది. వారి ఉనికి కోల్పోతుంది అన్న భావంతో, టెండర్లలో అవకతవకలు జరిగాయన్న ఒక ఆరోపణతో ఈ జల యజ్ఞం అడ్డుకోవాలని చూడడం నిజంగా దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే టెండర్ల ప్రక్రియ చేపట్టడం జరిగిందో ఇది కొత్త విధానం కాదు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా వారు చేపట్టిన ప్రాజెక్టులు ఉదాహరణకు దేవాదుల ప్రాజెక్టు తీసుకున్నట్లయితే ప్రాజెక్టు నిర్మాణం కొరకు వారు చేపట్టిన ప్రక్రియ ఈ ప్రభుత్వం చేపట్టింది. ఇ.పి.సి కొత్త విధానం కాదు. దానికి కావలసిన అర్హులైన కంట్రాక్టర్లను ఎంపిక చేసి వారి మధ్య బిడ్డింగ్ కలిగే విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అందులో పాల్గొన్న కంట్రాక్టర్లు కేవలం ఇద్దరు మాత్రమే ఎంపిక కావడం జరిగింది. ఆ ఇద్దరి మధ్యలో వారు రింగ్ అయ్యే అవకాశం ఉండడంతో మరి కొంతమందిని కంట్రాక్టర్లను పోటీకి తీసుకు రావాలనే ఆలోచనతో కేవలం రిజిస్ట్రేషన్ నిబంధనలు మాత్రమే ఐ.ఎస్.ఓ కానీ, స్టేట్ రిజిస్ట్రేషన్ కానీ, రిజిస్ట్రేషన్ నిబంధనలు మాత్రమే టెండర్లలో పాల్గొనేటువంటి కంట్రాక్టర్లు అందరినీ దృష్టిలో పెట్టుకుని సడలింపు చేశారు. ఇది ఒక కంట్రాక్టర్‌ను దృష్టిలో పెట్టుకుని చేసిన సడలింపు కాదు. టెండర్లలో పాల్గొనే కంట్రాక్టర్లను అందరినీ దృష్టిలో పెట్టుకుని సడలింపు చేస్తే అంతకు ముందు పాల్గొన్న ఇతర కంట్రాక్టర్లతోబాటు మరో 7 మంది కంట్రాక్టర్లు క్వాలిఫై కావడంతో 2 ప్లస్ 7 మొత్తం 9 మంది కంట్రాక్టర్లు ఎలిజిబుల్ అయ్యి బిడ్డింగ్‌లో పోటీ ఏర్పడడం జరిగింది. గతంలో టిడిపి అధికారంలో ఉండగా ఎక్సెస్ పర్సెంటేజ్ 10 శాతం పైన ఇవ్వడానికి కూడా నిబంధనలు రూపొందించుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పరిస్థితుల్లో కూడా 5 శాతానికి మించి ఎక్సెస్ ఇవ్వకుండా ఉండడం ఏదైతే ఉందో నిబంధనలు రూపొందించి పారదర్శకతతో ఈ టెండర్ ప్రక్రియ ఇవ్వడం జరిగింది. ఇదే పారదర్శకతతో ఈ ప్రాజెక్టుల నిర్మాణం ప్రభుత్వం రూపకల్పన చేస్తు ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిని చేపట్టడం జరిగినట్లయితే ప్రతిపక్షం పార్టీ వారి యొక్క ఉనికి కోల్పోతుంది. ఆటంకాలు ఏర్పరచడం కోసం వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. న్యాయస్థానం కూడా మొత్తం నిబంధనలను పరిశీలించి ఎక్కడా కూడా ప్రీ క్వాలిఫైడ్ టెండర్లను తప్పు పట్టలేదు. ప్రీ క్వాలిఫైడ్ టెండర్స్ విధానాన్ని సమర్థిస్తూ, ఏదైతే రిలాక్సేషన్ చేయడం జరిగిందో దానిని గురించి కొంత పబ్లిసిటీ ఇస్తే బాగుంటుందని అనడం జరిగింది. రిలాక్సేషన్ విధానాన్ని పెట్టి టెండర్స్‌లో కంట్రాక్టర్లకు అందరికీ కూడా అవకాశం కల్పించడం జరిగింది. ఈ పరిస్థితులలో ఇప్పటికైనా తెలుగు దేశం పార్టీ వారిని కోరేది మీరు గతంలో మీరు చేయని మంచి కార్యక్రమం ఈరాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే అందరూ ఎదురు చూస్తున్నారు. మరి కృష్ణా నది వట్టిపోయింది. ప్రాజెక్టులో నీరు లేకుండా పోయింది. దీనికి బాధ్యత ఎవరు? మీరు కాదా? ఎగువ ప్రాంతం అయిన కర్నాటక ఆల్‌మట్టి ప్రాజెక్టు నిర్మాణం చేసుకుంటే మీరు కళ్లు మూసుకుని కుంభకర్ణుడిలా నిద్రపోతుంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను మీ దృష్టికి తీసుకువచ్చినా కానీ ఆల్‌మట్టి నిర్మాణం మీరు నిలువరించలేకపోయినందు వల్ల ఇవ్వాళ కృష్ణా నదిలో ఒక్క బొట్టు కూడా నీరు చేరుకునే పరిస్థితి లేక కృష్ణా నది పై ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులు అన్నీ కూడా నిర్వీర్యం అయిపోతున్న విషయం వాస్తవం ఔనా, కాదా?

సా.4.40

ఈనాడు గోదావరి నదిలో కొద్దిగా నీరు వుంది. కానీ ఆయొక్క నీటిని సద్వినియోగం చేసే చిత్తశుద్ధి మీకు లోపించడం వల్ల యిప్పటివరకు గోదావరి నీరు వృథాపోయింది. ఇది తెలంగాణా వాస్తవ్యుల దురదృష్టం . అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని వుంది అన్నట్లుగా , గత పరిపాలకులు గత దశాబ్దంగా గోదావరి నదీ జలాలను ఉపయోగంలోకి తేలేకపోవడం వల్ల తెలంగాణా వెనుకబడి వుండడమే గాక, వేర్పాటు వాదం ఉద్భవించడానికి కారణభూతమైంది. అందుకు వారే బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను. అధ్యక్షా, గోదావరి నదిపై గతంలో, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా వుండగా నిర్మాణం చేయబడిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తెలంగాణా ప్రాంతపు వరప్రసాదం . ఆ ఒక్క ప్రాజెక్టుకు మేము నోచుకున్నాము. మీరు ఆ ఒక్క శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకుండా గోదావరి నదిపై ఒక్క క్యూసెక్ నీరైనా నిల్వ వుంచడం కోసం ఏ ఒక్క ప్రాజెక్ట్ అయినా నిర్మాణం చేశారా? ఆనాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధునికీకరణ చేపట్టడం జరిగింది. దాన్ని ఎగ్జిక్యూట్ చేసిన కాంట్రాక్టర్స్ ఎవరు? నిజమైన కాంట్రాక్టర్స్ ఎక్కడైనా వర్క్‌ను ఎగ్జిక్యూట్ చేస్తున్నారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధునికీకరణ పనులు బినామీ కాంట్రాక్టర్స్‌తో చేయించిన విషయం వాస్తవమా, కాదా అనేది ఆత్మపరిశీలన చేసుకొని చెప్పండని అడుగుతున్నాను. బిడ్‌లో పాల్గొనే అర్హత లేని కాంట్రాక్టర్స్‌కు వర్క్ ఎగ్జిక్యూట్ చేసే అర్హత ఎక్కడి నుండి వచ్చింది? వారి నుండి నాణ్యతను ఎలా ఎక్స్‌పెక్ట్ చేస్తారు? యస్ఆర్‌యస్‌పి మోడ్రనైజేషన్ ఆఫ్ కెనాల్స్ కోసం మీరు రు. 491 కోట్లకు టెండర్స్ పిలిచారు. చెల్లింపులు చేసే సమయానికి అది రు. 630 కోట్లు అయింది. అంటే 28.32 శాతం ఎక్సెస్. మీరు కేవలం అధునికీకరణ, సిమెంట్ లైనింగ్‌పనులు చేయడానికి అంచనాలకంటే 28.32 శాతం ఎక్కువ అంటే రు. 491 కోట్ల నుండి రు.630 కోట్లకు మీరు చెల్లింపులు చేసినట్లుగా రికార్డ్స్ చెబుతున్నాయి. అటువంటి మీరు టెండర్స్‌లోని అవినీతిని గురించి అక్రమాలను గురించి మాట్లాడడం సమంజసమా? దయచేసి ఆలోచించండి. గత తొమ్మిది సంవత్సరాలుగా వారు ఏమాత్రం పనులు చేపట్టకపోవడమే కాకుండా , ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ఆనాడు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం మీ సాన్నిహిత్యంతో తెలంగాణాకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులమందరం ' చలో ఇచ్చంపల్లి ప్రాజెక్ట్' పేరుతో పాదయాత్రలు చేపట్టాము. కాంగ్రెస్‌వారు ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ ఉద్యమం చేపట్టి పోతున్నారని తెలిసి, వారు అంతకంటే ముందే మేము శంఖుస్థాపన చేస్తామని, నిర్మాణం చేస్తామని చెప్పి హెలికాప్టర్‌లో శంకుస్థాపన రౌతులు పెట్టుకొని పోయారు అధ్యక్షా. రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టడానికి నిర్ణయించుకొని, తేదీని ప్రకటించి, శంకుస్థాపన శిలా ఫల కాన్ని నిలపడానికి హెలికాప్టర్‌లో వెళ్లే కార్యక్రమాన్ని రూపొందించుకొని మళ్లీ నాలుగు దినాల్లో అదే రౌతు వాపస్ తెచ్చి యిచ్చంపల్లిని అక్కడే పెట్టారు. ఒక రాష్ట్రప్రభుత్వం శంకుస్థాపన కార్యక్రమం రూపొందించుకున్నప్పుడు దాని సాధ్యాసాధ్యాలు , పూర్వాపరాలు, దాని పరిస్థితి ఏమిటో ఆలోచన చేయవలసిన బాధ్యత ఆ ప్రభుత్వం పైన వుంటుందా, వుండదా? ఇచ్చంపల్లిని పక్కన పెట్టి దేవాదుల పేరు చెప్పారు. ఏదో ఒక ప్రాజెక్ట్ వస్తుంది కదా అని సంతోషపడ్డాము. గుడ్డి వానికి రెండు కళ్లు అన్నట్లు ఇచ్చంపల్లి అవుతేనేమి, దేవాదుల అవుతేనేమి ప్రాజెక్టు వస్తుందని ఆశించాము. రెండు సంవత్సరాల్లో దేవాదుల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి అటు వరంగల్ ఇటు కరీంనగర్ జిల్లాలలో వున్న శ్రీరాంసాగర్ ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించి మీరు అధికారం కోల్పోయేవరకు కూడా ఏమేరకు పనులు ప్రారంభించారు? ఇచ్చంపల్లి, దేవాదుల కాదు ఎల్లంపల్లి అన్నారు. అదృష్టం, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వున్నాయి. యన్‌టిపిసి వాడుతున్న 7 టియంసి వాటర్‌ను నిల్వ చేయడానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎంత త్వరగా చేపడితే అంత మంచిది. యన్‌టిపిసి కోసంవాడే 7 టియంసి నీరు సేవ్ కావడంతోబాటు అదనంగా కనీసం 23 నుండి 63 టియంసి వాటర్ యితరత్రా శ్రీరాంసాగర్ ఎగువ ప్రాంతాలకు లిఫ్ట్ చేసి కరీంనగర్ జిల్లాను సశ్యశ్యామలం చేసే అవకాశం వుండగా , నిర్లక్ష్యం చేసిన కారణంగా సాగునీరు కాదు కదా త్రాగునీటి కోసం ఎన్నో యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి బాధ్యులు తెలుగుదేశం పార్టీ వారు కాదా అని అడుగుతున్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్ట్, దేవాదుల ప్రాజెక్ట్, ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఇవి ఇందిరాగాంధీ గారు ప్రధానమంత్రిగా వున్నప్పటి నుండి ఆశించిన ప్రాజెక్టులు. పెద్దలు పి. వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా వుండగా శంకుస్థాపన చేశారు. దశాబ్దాలు గడిచిపోయాయి. కేవలం ఎన్నికలు ప్రకటించబడుతున్న సందర్భంగా ఏవో పనులు చేస్తున్నట్లు ప్రజలకు చూపెడితే , వారిని ప్రజలు ఆదరిస్తారని శంకుస్థాపన చేశారు. ఎలక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేశారు. మీరు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను కేవలం కిలోమీటర్‌కు రు. 4 కోట్లకే తవ్వాము అని అంటున్నారు. ఉప ప్రతిపక్ష నాయకులు సభలోనే వున్నారు. రికార్డ్స్ పరిశీలించండి. 0 టు 22

కిలోమీటర్స్‌కు టెండర్స్ పిలుస్తే రు. 176 కోట్లతో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టు, 25 కిలోమీటర్స్ వరకు రు. 387 కోట్లు చెల్లింపులు జరిగిన మాట వాస్తవమో కాదో పరిశీలించండి. మీరు రు. 4 కోట్లన్నారు, రు. 6 కోట్లు అన్నారు. చెల్లింపులు జరిగింది పదకొండు కోట్ల రూపాయలు. మీరు మాకు టెండర్స్‌లో జరిగిన అవకతవకల గురించి చెబుతున్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లయితే తప్పకుండా పరిశీలించవలసిందే. నేను కాదనడం లేదు. యట్ ది సేమ్ టైమ్ ప్రాజెక్టులను నెగ్లెక్ట్ చేయకూడదు. గోదావరి పరీవాహక ప్రాంతమైన కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, పార్ట్ ఆఫ్ మెదక్, పార్ట్ ఆఫ్ వరంగల్, వీరందరి హక్కు పూర్తి స్థాయిలో గోదావరి నదీ జలాలను వాడుకలోకి తేవడం . గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికి మేము రుణపడి వుంటాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఎంతో కాలం నిర్లక్ష్యం చేయబడిన తెలంగాణా ప్రాంతపు వెనుకబడిన జిల్లాలకు సాగునీటి రంగంలో అన్ని ప్రాధాన్యతలు కల్పించాలనే ఆలోచనతో టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించబోతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు కేవలం ప్రాజెక్ట్ డ్యాం నిర్మాణం వరకు మాత్రమే టెండర్స్ పిలిచారు. గౌరవ ఆర్థిక మంత్రిగారు సభలోనే వున్నారు. ఎవరికీ మనం వెరువవలసిన పనిలేదు. మీరు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం ఇపిసి ద్వారా 2004-05 ఆర్థిక బడ్జెట్‌లో ఏమాత్రం అవకాశం వున్నా ప్రారంభించి 2005-06 లో అయినా, అంటే రెండు సంవత్సరాల కాలపరిమితిలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి స్థాయిలో చేపట్టి , ప్రాజెక్ట్ నిర్మాణం, కాలువల ద్వారా ఎత్తిపోతల ద్వారా కరీంనగర్ జిల్లా ఎగువ ప్రాంతం, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు ఎగువప్రాంతం , వీటికి నీటిని అందించే విధంగా చర్యలను చేపట్టండి. తెలంగాణా ప్రజలు మీ వెంట వుంటారని మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, మీకు తెలుసు. నేరెళ్ల శాసనసభ్యుడు , టిఆర్‌యస్ పార్టీకి చెందిన లింగయ్య గారు పాదయాత్ర చేపట్టారు అప్పర్ మానేర్ డ్యాం నుండి అసెంబ్లీ వరకు .

( ఇంటరప్షన్స్ )

తెలంగాణా ప్రజలు మీ వెంట వుంటారని మనవి చేస్తున్నాను.

సా.4.50

(అంతరాయం )

మిత్రులు టిఆర్ఎస్ పార్టీకి చెందిన లింగయ్యగారు నర్మాల్‌లోని అప్పర్ డ్యామ్ నుండి అసెంబ్లీ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈవేళ నేరేళ్ల నియోజకవర్గం కాని, సిరిసిల్ల నియోజకవర్గం కాని ప్రత్యేకంగా ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా వచ్చే నీటిని ఉపయోగించుకుని మీరు మన్వాడ ప్రాంతంలో ఎక్కడయితే కట్టాలనుకుంటున్నారో అక్కడ మిడ్ మానేరు డ్యామ్‌ను నిర్మించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు అమల్లో మిడ్ మానేర్ కనపడటం లేదు. దయచేసి గౌరవ భారీ నీటిపారుదల శాఖామాత్యులు గుర్తించుకోవలసింది ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో ప్రాధాన్యత గలది ఈ మిడ్ మానేరు. మిడ్‌మానేరు డ్యామ్ నిర్మాణం చేపట్టగల్గినపుడే కరీంనగర్ జిల్లాలోని ఎగువ ప్రాంతాలైన సిరిసిల్ల, నేరేళ్ల ప్రాంతాలతోపాటుగా జగిత్యాల వంటి ఇతర ప్రాంతాలకు నీరు సులభంగా అందించే అవకాశం ఉంటుంది. మీరు ఇ.పి.సి. విధానం ద్వారా ఏదయితే ఫ్లడ్ ఫ్లో కెనాల్ పనుల కొరకు టెండర్లను పిలవడం జరుగుతున్నదో, అదే విధానం ద్వారా మిడ్ మానేరు డ్యామ్ నిర్మాణ పనులకు కూడా టెండర్లు పిలవండి. వాస్తవానికి ఎల్.ఎం.డి. జీరో వాటర్ క్యాచ్‌మెంట్ ఏరియా. వాస్తవంగా అయితే మీరు 13 టిఎంసిల నీటిని on its own secure చేసుకునే అవకాశం ఉంది. అయితే దురదృష్టం ఏమిటంటే, గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం మూలంగా ఈవేళ ఒక్క చుక్క నీరు కూడా అందులో చేరడం లేదు. .ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టులో నిండిన నీటితో ఎల్.ఎం.డి. ని నింపుకుని, దానిని దిగువ ప్రాంతాలకు తీసుకుని పోయే పరిస్థితి తప్ప, ఎల్.ఎం.డి.ని ఏ విధంగా బలపరచగల్గుతాము, దానిని నీటితో నింపగల్గుతామా లేదా

ఆలోచించాలి. ఎల్లంపల్లితో గాని, ఫ్లడ్ ఫ్లో కెనాల్ వాటర్‌తో కాని మనం మిడ్ మానేరు డ్యామ్‌ను, ఎల్.ఎం.డి.ను నింపుకోగల్గితేనే కరీంనగర్, వరంగల్ జిల్లాలకు ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ 1 వరకు నీళ్లు అందించగల్గుతాము. స్టేజ్ టు ఆల్సో. దురదృష్టం ఏమిటంటే, అసలు ఎల్.ఎం.డి.లో నీరే లేదు. కాని వరంగల్‌లో కాల్వలు తవ్వుకుంటూ పోయారు. ఆ కాల్వలను ఎందుకు తవ్వారో మాకైతే అర్థం కావడం లేదు. ఎవరైనా గాని నీటి నిల్వలను చూసి కాల్వలు తవ్వుతారు. కాని ఇక్కడ నీటి నిల్వలు లేవు. మొత్తం ఎల్.ఎం.డి. ప్రాజెక్టు వట్టి పోయింది. వరంగల్‌లో మాత్రం కాల్వలు తవ్వారు. ఇవ్వాళ ఏమైపోయింది అంటే వరంగల్, కరీంనగర్ జిల్లాల మధ్య తగువు పెడుతున్నారు. ఎస్ఆర్ఎస్‌పిలో ఉన్న వాటర్‌ను మనం ఏ విధంగా ఉపయోగించుకోవాలనే విషయం సమస్యాత్మకంగా మారిపోయింది. కాబట్టి దయచేసి మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ టెండర్ల విధానం ఏదయితే ఉందో, మనం ఎప్పుడయితే ఈ అభివృద్ధి పథంలో పోతున్నామనే నమ్మకం ఉంటుందో, అప్పటి వరకు మనల్ని ఎవరూ ఆపలేరు. ఇవ్వాళ మన అదృష్టం ఏమిటంటే, రాష్ట్ర హైకోర్టు మన విధానాన్ని సమర్థించింది. ఈ విధానం తప్పు కాదని చెప్పింది. ఈ ఇ.పి.సి. విధానం ద్వారా కృష్ణా నది సంగతి మనకు తెలిసి వచ్చింది. మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ముందుగా గోదావరి నది ప్రవాహంతో మీరు ఏ మేరకు గోదావరి పరివాహక ప్రాంతాన్ని పూర్తిగా సాగులోకి తీసుకుని రాగల్గుతాము అనే ఆలోచనతో మీరు ప్రాజెక్టులు చేపట్టండి తప్పకుండా మీరు సఫలీకృతం అవుతారు అనే ఆశాభావా్ని వ్యక్తం చేస్తూ, ఫ్లడ్ ఫ్లో కెనాల్ నిర్మాణం చేపట్టాలని చెప్పి కోరుకుంటున్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు డ్యామ్ మాత్రమే మొదటి ప్రతిపాదనలో పెట్టడం జరిగింది. దయచేసి రెండేళ్ల కాలపరిమితితో మిడ్ మానేరుతోపాటు, ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో మీరు నిర్మాణం చేపట్టే విధంగా ఇ.పి.సి. విధానం ద్వారా కాల్వల ద్వారా కాని, లిఫ్టుల ద్వారా కాని ఇక్కడి ఎల్.ఎం.డి.లో కాని లేకపోతే ఎస్.ఆర్.ఎస్.పి. ఎగువ ప్రాంతాలకు కాని లిఫ్ట్ చేసుకునే విధంగా టెండర్లు పిలవాలని కోరుతున్నాను.

ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో వాస్తవానికి కొన్ని ఇబ్బందులు ఉన్నమాట నిజమే. మేము కాదనడం లేదు. అది అంతరాష్ట్ర ప్రాజెక్టు. ఏదైనా అంతరాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలంటే కొన్ని ఇబ్బందులుంటాయి. ఆ ఇబ్బందుల్ని ఏ విధంగా అధిగమించగల్గుతామో ఆలోచించి, చర్యలు తీసుకోవాలి. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు కూడా అంతరాష్ట్ర ప్రాజెక్టే. అందులో కూడా అంతరాష్ట్ర వివాదాలున్నాయి. అయినప్పటికీ, దాని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని కాల్వల నిర్మాణాన్ని మనం చేపట్టడం జరిగింది. అదే విధంగా ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి అటు మహరాష్ట్ర, ఇటు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతో మీరు మాట్లాడండి. మీరు దానిని 125 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించడం జరిగింది. అవసరమయితే ఎత్తు తగ్గించండి. వాస్తవానికి గోదావరి నది పూర్తి ప్రవాహంతో పోతే, 98 మీటర్ల ఎత్తు వరకు నీరు పోతుంది. కాబట్టి 98 మీటర్ల ఎత్తుతో కట్టినా పరవాలేదు. ఏ మాత్రం అదనపు సబ్‌మర్జన్స్ లేకుండా, ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టినట్లయితే ఎన్నటికైనా ఇక్కడ తెలంగాణ ప్రాంతంతోపాటు, అటు ఇతర ప్రాంతాలు కూడా సస్యశ్యామలం చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీరు దయచేసి, ప్రాధాన్యతా దృష్ట్యా ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం ఈ రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలోపల నోచుకోవాలని చెప్పి మీ ద్వారా నేను వారిని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధ్యక్ష స్థానంలో శ్రీ డి. శ్రీధర్‌బాబు ఉన్నారు)

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారిని, పొన్నాల లక్ష్మయ్యగారిని, ఈ ప్రభుత్వాన్ని 46 వేల కోట్ల రూ.ల వ్యయంతో ఇన్ని నీటిపారుదల ప్రాజెక్టులు చేపడుతున్నందుకు అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందు ఒక సభ్యుడు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలోనే ఇంటర్నల్ క్రిటిసిజమ్ ఉందని చెప్పారు. మీ దృష్టికి ఈ సందర్భంగా తీసుకుని వస్తున్నాను. నిన్ననే స్మృతి ఇరానీ అనే టి.వి. కోడలు ఏమన్నదంటే, నరేంద్ర మోడీ వెంటనే

రాజీనామా చేయాలని లేకపోతే డిసెంబరు 25 నుండి హంగర్ స్ట్రైక్‌లోకి వెళ్లిపోతాను అంది. అయితే సాయంత్రానికల్లా ఆమెను స్నబ్ చేసి, ఆమెను సైలెంట్ చేసేశారు. క్రిటిసిజమ్ అనే దానిని వాళ్లు సీరియస్‌గా తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీలో కాని, గవర్నమెంట్‌లో కాని ఎక్కడి నుండి కానీ క్రిటిసిజమ్ రాలేదు. టెండర్లో నవగ్రహాలు పాత్ర వహిస్తున్నాయని అంటున్నారు. మీ ద్వారా దానిని పూర్తిగా ఖండిస్తున్నాను. ప్రాజెక్టులు త్వరితగతిన కంప్లీట్ కావాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను. అమెరికాలో ఎప్పుడయితే ఒక క్రైసిస్ వచ్చిందో, దానిని అధిగమించడానికి అప్పుడు ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు ఒక డ్యూయల్ పాలసీని తీసుకొని వచ్చి, ఎక్కువ వర్క్‌ను క్రియేట్ చేసి, ఆ దేశాన్ని కాపాడారు. అదే విధంగా ఈ ఆంధ్ర రాష్ట్రంలో క్రైసిస్ వచ్చింది. ఎన్నో సంవత్సరాల నుండి సాగునీటికి, తాగునీటికి ఎక్కడా నీరు దొరకని పరిస్థితి వచ్చింది. అప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌రెడ్డిగారు వెంటనే పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టాలని, నదులను అనుసంధానం చేయాలని చెప్పి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయానికి అనుగుణంగానే టెండర్లను పిలవడం జరిగింది. దీని విషయంపై హైకోర్టుకు పోతే, ఈ ప్రభుత్వ విధానాన్ని, టెండర్ల విధానం సరైనదే అని చెప్పింది. ఎక్కడా హైకోర్టు తప్పు పట్టలేదు. ఇంకొక మిత్రుడు అన్నారు సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లలేదని. సుప్రీంకోర్టులో అప్పీలు చేసినట్లయితే, అక్కడ డిలే అయి, ప్రాజెక్టులు మొత్తం ఆగిపోయే ప్రమాదం ఉంటుంది కాబట్టి, హైకోర్టు తీర్పు ప్రకారమే వెళ్లదామని రాజశేఖర్‌రెడ్డిగారు నిర్ణయం తీసుకున్నారు. నిన్ననే విద్యాశాఖ మంత్రిగారు కూడా చెప్పారు--టీచర్ల రిక్రూట్‌మెంట్ విషయమై 15 నెలల నుండి అక్కడ స్టే అయిపోయిందని. అదే విధంగా ప్రాజెక్టుల విషయంలో కూడా హైకోర్టు జడ్జిమెంట్ మీద సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లినట్లయితే రెండు, మూడు సంవత్సరాలపాటు ఆలస్యం అయి, ప్రాజెక్టులు నిలిచిపోతాయనే ఉద్దేశ్యంతో హైకోర్టు జడ్జిమెంట్ ప్రకారం వీటిని టేకప్ చేస్తున్నందుకు మళ్లీ ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఇక ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయానికి వచ్చినపుడు, ఎల్లంపల్లి ప్రాజెక్టు ఫేజ్ 1ను మీరు ఇప్పుడు ఈ ఫేజ్‌లో పెట్టారు. త్వరితగతిన మొత్తం ప్రాజెక్టును గ్రౌండ్ చేసేసి, నీళ్ల పారేందుకు, సాగునీరు కోసం, ఈ రెండు మూడు సంవత్సరాల్లో వచ్చేటట్లు దీంట్లో ఇన్‌క్లూడ్ చేయాలని చెప్పి మీ ద్వారా గవర్నమెంట్‌కు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మీతో అప్పీలు చేసేదేమిటంటే, మీరు స్పీకర్ స్థానంలో ఉన్నప్పుడు we seek your interference in these proceedings.

సా. 5.00

నా నియోజకవర్గంలో కత్లాపల్లి మండలం రాళ్లవాగు ప్రాజెక్టు వచ్చింది. అప్పుడు యుద్ధ ప్రాతిపదిక మీద స్పీకరు గారు అక్కడ ఉండి, అక్కడ ఉన్న మైనర్ ఇరిగేషన్ మంత్రి చంద్రశేఖర్ గారికి ఫలానా తేదీ లోగా ఇవ్వండి అని ఆదేశం ఇవ్వడం వల్ల ఆ ప్రాజెక్టు వచ్చింది. అటువంటి ఆదేశం మంత్రి గారికి తమరు ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు గ్రౌండు అవ్వడం కాదు. Water should come to the field by this date. ఆదేశం కాకుండా అడ్వయిజ్ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. కత్లాపురం మండలంలో రాళ్లవాగు ప్రాజెక్టు టైంబౌండులో వచ్చింది, అట్లాగే ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టు కూడా రావాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ 9 మంది కాంట్రాక్టర్లు విషయం వచ్చినపుడు I have my own reservations. I would like to submit to the Government through you. ఈ 9 మంది కాంట్రాక్టర్లకి రూ.46 వేల కోట్ల టెండర్లు ఇస్తున్నారు. ఇది మళ్లీ విచారణ చేయాల్సిన అవసరం ఉంది. ఈ 9 మంది కాంట్రాక్టర్లు కూడా నాకు తెలిసినంతవరకూ ఎవరూ పని చేయరట. సబ్ కాంట్రాక్టర్లుకు 15 నుంచి 30 శాతం వరకూ ఇస్తారట. వాళ్లకు కూడా పేమెంటు కష్టంగా ఇస్తారట. అటు సబ్ కాంట్రాక్టర్లు కూడా భయపడుతున్నారు. అంత పెద్ద రేట్లు పెట్టి మనం ఈ 9 మందికి ఇవ్వడం కంటే, దీనిని పునః పరిశీలన చేసి, అందరికీ

అవకాశం వచ్చేటట్లు చేయాలని, ట్రాన్స్‌పరెన్సీ ఉంటే బాగుంటుందని నా మనవి. ఈ 9 మంది కాంట్రాక్టర్లకు రూ.46 వేల కోట్లు పెట్టి, మళ్లీ చిన్న కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు పెడితే స్టేట్ మీద బర్డెన్ పడటం కంటే ఒకసారి మంత్రి గారు దీనిని పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను.

రెండవది, రూ.46 వేల కోట్లు ఎక్కడ నుండి వస్తాయని మిత్రులు టిడిపి వారు, మా బిజెపి వారు అడిగేరు. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వాతంత్ర్యం వచ్చేక ఫండ్సు లేవని, నిధులు లేవని పడిపోలేదు. ఏ గవర్నమెంటూ కూడా. ఫండ్సు గురించి పోలేదు. అయ్యా, డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారూ, నిజంగా మిమ్మల్నీ అభినందిస్తున్నాను. I congratulate him for his bold decision taken. Where there is a will there is a way. ప్రాజెక్టులు మొదలు పెడితే డబ్బులు బరాబర్ వస్తాయి. ప్రాజెక్టులు మొదలు పెట్టేక నడుస్తూ పోతే ఏ బ్యాంకో, సెంట్రల్ గవర్నమెంటో, ఫైనాన్సు ఇనిస్టిట్యూషన్సో ఇస్తాయి. రావని అనుకోవడం పొరబాటు. విల్ ఉంటే ఆ విల్ ప్రకారం ఈ పనులన్నీ కంప్లీట్ చేస్తారని ఈ ముఖ్యమంత్రి గారి మీద, ఈ ప్రభుత్వం మీద నమ్మకం ఉంది.

ఇకపోతే, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ గురించి వచ్చినపుడు, అది మీది నుంచి కిందికి వస్తోంది. దీనిలో కొన్ని అప్‌ల్యాండ్సుకి లిఫ్ట్ ఇరిగేషను పెట్టి మెట్‌పల్లి, బుగ్గారం, ఆర్మూర్, బాల్కొండ కింద జగిత్యాల ఈ ప్రాంతాలకు ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సాగునీరు, త్రాగునీరు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అంతకు ముందు మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు తూములు పెట్టి నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. దీని మీద ప్లానింగ్ అయిందో లేదో తెలియదు. దయచేసి, రిప్లయి ఇచ్చేటప్పుడు ఫ్లడ్ ఫ్లో కెనాల్ లేకపోతే కాకతీయ కెనాల్ ద్వారా అప్‌ల్యాండ్స్ అయిన మెట్‌పల్లి ప్రాంతంలో ఉన్న చెరువులు, కుంటలు నింపాలని మనవి చేస్తున్నాను.

ఇక రిహేబిలిటేషను ప్రాజెక్టు గురించి వస్తే, 35 సంవత్సరాల కింద శ్రీరాంసాగరు ప్రాజెక్టు భూములు తీసుకోవడం జరిగింది. అవి సబ్‌మెర్జి అయిపోయాయి. ఇంతవరకూ 35 సంవత్సరాల తర్వాత కూడా ల్యాండ్ ఎక్విజిషను కాంపెన్సేషను రాలేదు. వాళ్లు ప్రతిసారీ ముఖ్యమంత్రినీ, మంత్రినీ, స్పీకరు గారిని కలుస్తూ వుంటారు. కాని ఈ రిహేబిలిటేషను ప్యాకేజీలో ముఖ్యమంత్రి గారు సైమల్టేనియస్‌గా ప్రాజెక్టు జరుగుతూ వుంటే రిహేబిలిటేషను కూడా తీసుకుంటామని అన్నారు. దయచేసి, అట్లా తీసుకుని రిహేబిలిటేషను ప్యాకేజీ ఇవ్వాలని, భూమి నిర్వాసితులకు ఫెసిలిటీస్ కల్పించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు మేజర్ ఇరిగేషను ప్రాజెక్టుల ప్రస్తావన వచ్చినపుడు ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్స్ ఉన్నాయని అన్నారు. ఎవరితో మాట్లాడేరని అడిగేరు. ప్రభుత్వం ఎవరితో మాట్లాడకుండా ఎట్లా వుంటుంది? చెప్పండి . It has its own plans. Definitely the Government will speak to them. నేను ఒకసారి బహుగుణ గారు తెహ్రీ డ్యాం గురించి కోర్టులో వేసినపుడు ఒక ఇంజనీరు చెప్పేడు, ఈ డ్యాం బందు చేయాలని. మన మిత్రులు చెప్పినట్లు ఇంత అర్జంటా అని. ఒక లాయరు సుప్రీం కోర్టులో చెప్పేడు. ఇంతమంది మినిస్టర్లు, ఇంజనీర్లు ప్లాను వేసేటప్పుడు ఫండ్సు ఎక్కడ నుంచి వస్తాయి, ఎన్వయిరెన్‌మెంట్ క్లియరెన్సు వస్తుందా రాదా, ప్లానింగ్ ఎగ్జిక్యూషన్ ఎట్లా చేయాలి అనే ఆలోచించరా? ఆలోచించే ఉంటారు. Criticism is for criticism sake లా కాకుండా దయచేసి మొత్తం హౌస్ యునానిమస్‌గా ఈ ప్రాజెక్టులను త్వరితగతిని కంప్లీట్ చేద్దామని, అందరం ఏక కంఠంతో ముఖ్యమంత్రి గారిని అభినందిద్దాము. ఈ ప్రాజెక్టులను వెంటనే టేకప్ చేయాలని మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి చేయూత నిచ్చే విధంగా ఒక నిర్ణయం చేద్దామని మొత్తం హౌస్‌కు అపీల్ చేస్తున్నాను.

అధ్యక్షా, పర్టిక్యులర్‌గా మిమ్మలి కోరుతూ అపీల్ చేసేది, ఇక్కడ కూర్చున్న గౌ.స్పీకరు సురేష్ రెడ్డి గారు ఎట్లా అయితే రాళ్లపల్లి వాగు ఫలానా తేదీ లోగా రావాలని చెప్పారో, అదే విధంగా తమరు కూడా ఎల్లంపల్లి ప్రాజెక్టును కంప్లీట్ చేయాలని చెప్పాలి.

అట్లాగే శ్రీపాదరావు ప్రాజెక్టు, చొక్కారావు ప్రాజెక్టులు త్వరిత గతిన కంప్లీట్ కావాలి. All the projects have to be grounded. Either the Minister should spontaneously stand up and say, "Yes. I will complete all the projects very soon." or the Speaker has to come to my rescue directing that all the projects worth Rs. 46,000 crores should be completed within the stipulated time. I once again congratulate and compliment Dr. Y.S. Rajasekhar Reddy, the Hon'ble Chief Minister and Sri P. Lakshmaiah, Minister for Major Irrigation. I also appeal through you all my colleagues to support the great task taken up by this Government to complete these projects within the stipulated time without any hindrance or without any trouble to the Government.

ఛైర్మన్ : సభ్యు లందరూ 5 నిముషాలలో వారి ప్రసంగాలను పూర్తి చేయాలి. సమయం దాటి పోతోంది.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌లో 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్న సంగతి మనకందరకూ తెలిసిందే. అయితే గత ప్రభుత్వం హరితాంధ్రప్రదేశ్‌గా మార్చాల్సిన ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మారుస్తామని, హైటెక్ మాటలు చెప్పి, మోసం చేసి, ఋణాంధ్రప్రదేశ్‌గా మార్చింది. ఆ సమయంలో ఇప్పటి గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునే సదుద్దేశంతో 1500 కిలోమీటర్లు మండుటెండలో పాదయాత్ర చేశారు. ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకున్నారు. వాళ్ల కన్నీళ్లను తుడవడానికి మాట ఇచ్చారు. ' మీ వెంట మేముంటాము, కాంగ్రెసు పార్టీని గెలిపించండి. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే సాగునీటి సమస్యను తీరుస్తాము. రైతుల కష్టాలను తీరుస్తాము, రైతులకు అండగా ఉంటాము' అని.

ఆయన ఇచ్చిన మాట ప్రకారం ప్రజల కష్టాలు తీర్చడానికి అధికారంలోకి రాగానే ఒక పని చేశారు. ఎన్ని కష్టాలు, అడ్డంకులు ఎదురైనా మా మాట నిలబెట్టుకుంటామని, కాంగ్రెసు సంస్కృతి ఏమిటంటే, మాటల ప్రభుత్వం కాదు, ఇది చేతల ప్రభుత్వం అని అంటూ, సాగునీటి సమస్యలు తీర్చడానికి జలయజ్ఞం ప్రారంభించారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని విధాలా కష్టపడుతున్నారు. ఆ సంగతి మన ప్రతిపక్ష నేతలందరికీ కూడా తెలుసు. మీరు ఇప్పుడు హేళన చేశారు. మీరేదో మంచి చేస్తే రాక్షసుల్లా మేము అడ్డు పడ్డామని అన్నారు. ఒక విషయం చెబుతాను. మహబూబు నగరు జిల్లా కరువు జిల్లా. అందులో అమరచింత నియోజకవర్గం అన్నింట్లో వెనుకబడి ఉంది. ఒక విషయం చెప్పాలంటే, వలస జీవులతో మా అమరచింత వెనుకబడి ఉంది. అయితే మీరన్నారు – కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆ రోజులలో మేము రూ.110 కోట్లు పెడితే, మీరు ఈరోజు రూ.411 కోట్లు పెంచారు అని.

సా 5 . 10

నాయకులు ఎక్కువగా చెప్పాలంటే మన అధికారులు, కంట్రాక్టర్లు ఈ ముగ్గురు కుమ్మక్కయ్యారు అన్నారు . కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో అందరూ దాని వ్యయం పెంచారని అన్నారు . దానికి నేను చెప్పేది ఒకటే . నిజంగా ఎవరు రాక్షసులు, ఎవరు అన్యాయం చేస్తున్నారు ? ఎవరు ప్రజలకు మేలు చేస్తున్నారు లేకపోతే దానివలన ప్రజలకు మేలు కలుగుతుందని, మరి స్వార్థంతో ఈ ప్రాజెక్టు కట్టకూడదు, కడితే వాళ్లకు మంచిపేరు వస్తుంది , కాంగ్రెస్‌పార్టీకి మంచిపేరు రా కూడదు అంటే ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోవాలి అన్నారు . నేను చెప్పే విషయాలు, జనార్థన రెడ్డిగారూ, మీరంటే నాకు గౌరవం ఉంది . ఒకసారి నా మాటలు వింటారా ? జూరాల ప్రాజెక్టు వరదవచ్చే రోజులలో ఆ రోజు మీరు 135 రోజులు పేశారు

గానీ, మేము దానిని 75 రోజులుగా కుదించాము . ఎందుకంటే ఈ రోజులలో ఫ్లడ్ చాలా తక్కువగా ఉంటుంది . రెండవ విషయం . జూరాల ప్రాజెక్టుకు పంప్ చేసే నీటి పరిమాణం 330 నుండి 630 క్యూక్కులుగా పెంచడానికి పంపింగ్ మరియు మోటార్ల అంచనా వ్యయం పెరిగింది . దానివలన కాల్వలపై అంచనా వ్యయం కూడా పెరిగింది . అప్పటి ఆయకట్టు 9 వేల ఎకరాల నుండి, జనార్ధన రెడ్డిగారూ, నేను మీ కోసమే చెబుతున్నాను . ఆ రోజు నా గురించి పేపర్లో వేశారు, ఈ రోజు మీకు సమాధానం చెబుతున్నాను . అదనంగా 9 వేల నుండి 40 వేల 250 ఎకరాలు పెంచడం వలన డిస్ట్రిబ్యూటరీ కాలువలు, పిల్లకాలువల అంచనా వ్యయం పెరిగింది . ఈ కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు కిర్లోస్కర్ పంపులు వాడాలని చెప్పారు . కానీ ఇంతవరకు ఆ పంపులు పెట్టిన ప్రతి నిర్మాణం ఫెయిల్యూర్ అయింది . మాకు కావలసింది ఒకటే మా ప్రజలకు మేలు చేయాలి . మేము చేసినవి సక్సెస్ కావాలని ఉండడం వలన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు కూడా ఈ పంప్‌సెట్స్ వాడారు . మేము బి హెచ్ఇఎల్ పంప్స్ కోసం పట్టుపట్టాము . మేము పట్టు పడతాము, సాధిస్తాము . ఎంత వ్యయం అయినాసరే నిర్మాణం చేపట్టి విజయవంతం చేయడానికి మా ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు మాకు మాట ఇచ్చారు . ఇంకొక విషయం నేను చెబుతున్నాను . మాది పేదల ప్రభుత్వం, పేదలకోసం ఎన్ని కష్టాలయినా పడతాము, ఎన్ని త్యాగాలయినా చేస్తాము . ఈ రోజు మీరు నవ్వుతున్నారు కానీ సార్, ఇంత మంచి చేసిన ఈ ప్రభుత్వాన్ని మేము అవహేళన చేశామని మీరే తల వంచుకునేట్లు చేస్తాము . నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎల్ . రాజారావు : అధ్యక్షా, 5 నిముషాలలో ముగించమన్నారు గానీ, ఆ లోపలే నేను ముగించదలచుకున్నాను . ఇంతవరకు విమర్శ, ప్రతి విమర్శల మధ్య సభ్యుల చెవులు చిల్లులు పడిపోయాయి . విని విసిగిపోయారు . నేను మాట్లాడే విషయాలు వినే ఓపిక కూడా లేదని భావిస్తున్నాను . ముఖ్యంగా నూటికి 60, 70 శాతం ప్రజలు మన దేశంలో వ్యవసాయం పైన ఆధారపడి జీవిస్తున్నారు . అయితే వారందరికీ ఈ ప్రభుత్వం, తాగునీరు, సాగునీరు సౌకర్యం అందించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు . చాలా సంతోషం . ఆ విధంగా ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మాపార్టీ తరఫున మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . కాని ఇక్కడ అన్ని ప్రాంతాలకు ప్రాజెక్టుల నిర్మాణంలో గానీ, నిధుల కేటాయింపులో గానీ అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులు నిర్మించితే బాగుండేదని నా తాలూకు అభిప్రాయం . నేను 3, 4 సూచనలు చేసి ముగించదలచుకున్నాను . అయితే ఒకటి, సాగునీటి సదుపాయానికి సంబంధించి రు 46 వేల కోట్లతో నిర్మించబడే 26 ప్రాజెక్టులు మైదాన ప్రాంతాలలో ఉన్నాయి . గిరిజన ప్రాంతాలలో కూడా తీసుకోండి . రైతులు ఉన్నారు . కానీ ఇక్కడ నిర్మించడానికి నిర్ణయించిన ప్రాజెక్టులు ఏదైతే ఉందో అందులో ఒక్కటి కూడా గిరిజన ప్రాంతంలో లేదు . ప్రాజెక్టు నిర్మాణానికి రు 46 వేల కోట్లు ప్రభుత్వం కేటాయిస్తుంది, 5 సంవత్సరాలలో టైం బౌండ్ కార్యక్రమం తీసుకుని దానిని పూర్తి చేయడం కోసం కంకణం కట్టుకుంది . చాలా సంతోషం . గిరిజన ప్రాంతాలకు వచ్చే ఇటువంటి ప్రాజెక్టుల ద్వారా పేదప్రజలు ఏ భూముల మీద ఆధారపడి బ్రతుకుతున్నారో , సాగు చేసుకుంటున్నారో అక్కడ ఈ నీటి ప్రాజెక్టుల ద్వారా వసతి కలిగించడానికి అవకాశం లేదు . అందుచేత మినీ రిజర్వాయర్లు నిర్మించాలి . గతంలో నిర్మించి చెక్‌డ్యాంల మరమ్మతు చేయాలి . కొత్త చెక్ డ్యాంలు, లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలి . దీనికి సంబంధించిన ఐ టిడిఏ పరిధిలో మన ప్రభుత్వం మంజూరుచేసిన నిధులు రు 4 కోట్లు మాత్రమే . ఐటిడిఏ అధికారులతో, జిల్లా కలక్టరుతో, అధికారులతో రైతుల అవసరాలను అధికారుల దృష్టిలో పెడితే నిధులు తక్కువగా ఉన్నాయి కాబట్టి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించలేము , మినీ రిజర్వాయర్లు నిర్మించలేము అంటున్నారు . ఒక మినీ రిజర్వాయరుకు రు 50 లక్షల నుండి రెండు మూడు కోట్ల రూపాయల వరకు వ్యయం అవుతుంది . కానీ ఆ ప్రాంతంలో చెక్ డ్యాంల మరమ్మతుకు నిధులు కేటాయించినవి రు 4 కోట్లు చాలనపుడు కొత్తగా రిజర్వాయర్లు ఎలా నిర్మిస్తారు ? సాగునీటి సదుపాయం విషయంలో ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో తీసుకోకుండా, అన్ని ప్రాంతాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకపోతే ప్రాంతీయ విబేధాలు తలత్తే అవకాశం ఉంది . మా ప్రాంతాలను ప్రభుత్వం విస్మరిస్తుంది అనే ఆలోచలోకి ప్రజలు రావడానికి అవకాశం ఉంది . 26 ప్రాజెక్టులు నిర్మించినపుడు ఏ సామాజిక వర్గాలకు చెందిన భూములకు సాగునీటి సదుపాయం కలుగుతుంది ? 60 నుండి 70 శాతం వరకు ప్రజలు

భూమిలేని రైతు కూలీలే ఉన్నారు . ఇందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఉన్నారు . నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, కేవలం రైతుల గురించే మాట్లాడుతున్నాము . ప్రభుత్వం రైతుల గురించి మాట్లాడుతుంటే భూమి లేని రైతుకూలీలు కూడా ఆనందిస్తున్నారు . మా రైతుల గురించి ప్రభుత్వం చాలా గొప్పగా ఆలోచిస్తున్నది సాగునీరు కల్పించడానికి చాలా ప్రయత్నం చేస్తుంది అని సంతోషిస్తున్నారు . రైతు కూలీలకు సెంటు భూమి కూడా లేదు . అందుకని ఈ ప్రాజెక్టుల పరిధిలో గిరిజనులకు సంబంధించిన రైతులు గానీ, ఎస్‌సి, బిసి భూమి లేని రైతు కూలీలు ఉంటే ప్రాజెక్టుల పరిధిలోని భూములు కొనుగోలు చేసి 5 ఎకరాల చొప్పున భూమి పంచిపెడితే చాలా న్యాయంగా ఉంటుందని మిమ్ములను కోరుతున్నాను . నిర్వాసితులను చేయడం అనే సమస్య చాలా ప్రమాదకరమైనది . నేను పుట్టకముందే పవర్‌సప్లయి చేయడం కోసం ప్రాజెక్టులు కట్టారు . జోలాపుట్, మాచ్‌ఖండ్, సీలేరు డ్యాంలు ఉదాహరణగా తీసుకుంటే, దానివలన రైతుల భూములు నీట మునిగిపోయాయి . భూమి నుండి దూరం అయ్యారు . వారికి భూములు లేవు . కానీ కరంటు మాత్రం తయారయింది . కరంటు తయారయినా ఏజెన్సీ ప్రాంతాలకు కరంటు సదుపాయం లేదు .

సా.5.20

వేలాది గ్రామాలు ఈ రోజు చీకట్లో వున్నాయి. డ్యామ్స్ కట్టారు, కరెంట్ తయారు చేసారు, మైదాన ప్రాంతాల వారికి ఇచ్చారు. ఇక్కడ కరెంట్ వుంది, అక్కడ చీకటి వుంది. ల్యాండ్ ఇచ్చిన వారికి ఏమిచ్చిందీ ప్రభుత్వం ? అందువల్ల మీరు ప్రాజక్ట్‌ల నిర్మాణానికి భూసేకరణ జరిపే ముందు, ఆ గ్రామాలలో నివసించే గిరిజనులకు కాని, షెడ్యూల్డు కులాలకు సంబంధించిన వారికి కాని, వేరే ఎవరికైనా కాని, ప్రత్యామ్నాయమైన జీవనోపాధి అవకాశాలను, ఇతర సదుపాయాలను కల్పించిన తరువాత ప్రాజక్ట్‌లను కడితే మంచిది. లేకపోతే వారు మళ్లీ ప్రత్యామ్నాయంగా భూములు కావాలని, నష్టపరిహారం కావాలని అడుగుతారు. ఆ విధంగా రకరకాలైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం వుంది.

ఆ తరువాత ఈ విధంగా ప్రాజక్ట్‌లు కట్టడం వల్ల భూములు కోల్పోయిన రైతులు భూములు లేక, సరియైన తిండి లేక, నిలువ నీడ లేక, ప్రభుత్వం నాటిన టేకు చెట్లను నరుకుతున్నారు, వారిపై అధికారులు కేసులు పెడతామంటున్నారు. భూములను కోల్పోయిన వారికి భూమి ఇవ్వాలి. చేప బ్రతకడానికి నీరు ఎంత అవసరమో, మనిషి బ్రతకడానికి భూమి అవసరం. అందువల్ల పేద గిరిజన, హరిజన ప్రజలను నిర్వాసితులను చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

1996లో గిరిజన ప్రాంతంలో గనులు వున్న భూములను బిర్లా కంపెనీకి తాకట్టు పెట్టడానికి అప్పటి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. అది చాలా దారుణమైన విషయం. ఆ భూములను తాకట్టు పెట్టి బిర్లా కంపెనీకి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధపడినందువల్ల ఆ ప్రాంతంలో బ్రతుకుతున్న 300 కుటుంబాలు వేరే ప్రాంతానికి వలసలు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఆ రకమైన పరిస్థితులలో ప్రజలు ఉద్యమాలు చేసారు, మేము కూడా ఆందోళనలు చేసాము. 1/70 చట్టం వుంది అక్కడి సంపదను కాపాడడానికి. అక్కడ చట్టం వున్నా ఆ సంపదను అమ్మివేయడానికి అప్పటి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. బలిసిన వాడి బ్రతుకు కోసం లేనివాడి ప్రయోజనాలను పణంగా పెట్టడమనేది చాలా దుర్మార్గమైన ఆలోచన. అందువల్ల ప్రాజక్ట్‌ల నిర్మాణం వల్ల సామాన్యులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

ఇక ప్రభుత్వం కొన్ని ప్యాకేజీలను ప్రకటించింది. రు.1300 కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేసింది, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను ఇస్తోంది. ఆ తరువాత ఆత్మహత్యలు చేసుకున్న వారికి రు.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తోంది. కాని ఏ ప్యాకేజ్ గిరిజన ప్రాంతాలకు వుంది ? రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు పేదరికం అనుభవిస్తున్నారు.. వారికి ప్యాకేజ్ ఎక్కడ వుంది ? పవర్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రాజక్ట్‌లను కట్టారు. ఆ ప్రాజక్ట్‌ల వల్ల గిరిజన ప్రాంతాలలో ప్రజలు నష్టపోయారు. అందువల్ల గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం ఉచితంగా కరెంట్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేయాలి. వారికి ఇండ్లలో కూడా కరెంట్ లేదు.

ఇక మైనర్ ఇరిగేషన్ విషయానికి వస్తే, మినీ రిజర్వాయర్‌లను నిర్మించారు. గిరిజన ప్రాంతాలలో కొత్తగా చెక్‌డ్యామ్‌లను నిర్మించాలి, వున్న చెక్‌డ్యామ్‌లకు మరమ్మత్తులను చేయించాలి. అందుకు నిధులు లేవు. కేవలం రు.4 కోట్లను మాత్రమే ఐ.టి.డి.ఎ.లకు మంజూరు చేయడం జరిగింది. వారికిచ్చిన రు.4 కోట్లెక్కడ, ప్రాజక్ట్‌లను కట్టడానికి కేటాయించిన రు.46000 కోట్లెక్కడ. ఇంత వ్యత్యాసం న్యాయం కాదు. ఆ వ్యత్యాసాలను సరిదిద్దాలి. అన్ని ప్రాంతాలనూ సమాన దృక్పథంతో చూడాలి. పక్షపాతం లేకుండా అన్ని వర్గాల వారికి, అన్ని ప్రాంతాల వారికి సమాన న్యాయాన్ని చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లయితే ఏజన్సీ ప్రాంతంలో కూడా సాగునీటి సదుపాయం కల్పించడానికి అవకాశం వుంటుంది.

ఇక త్రాగు నీటి విషయానికి వస్తే, త్రాగునీటి సదుపాయాన్ని కల్పిస్తామని, అదే విధంగా సాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని ప్రభుత్వం చెబుతోంది. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పాడేరు నియోజక వర్గంలోనే 305 గ్రామాలకు ఈ రోజుకి కూడా ఒక్క బోర్‌వెల్ కాని, వెల్ కాని, ఏర్పాటు చేయలేదు, వారికి ఎటువంటి సదుపాయమూ లేదు. గిరిజన ప్రాంతాలలో సాగునీటి సదుపాయం కల్పించడానికి బడ్జెట్ ఎలొకేషన్‌లో రు.102 కోట్లను కేటాయిస్తున్నామని గత శాసన సభ బడ్జెట్ సమావేశాలలో సభా ముఖంగా తెలియజేసారు. వచ్చేది వేసవి కాలం. త్రాగునీరు లేక ఇప్పుడే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ 305 గ్రామాలలో త్రాగునీరు లేక, స్వాతంత్ర్యం రాక ముందు బురద నీరు త్రాగారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా వారు బురద నీరే త్రాగుతున్నారు. జంతువులూ అదే నీరు త్రాగుతున్నాయి.

అందుచేత బడ్జెట్ ఎలొకేషన్‌లో గిరిజన ప్రాంతాలకు మంజూరు చేస్తామని చెప్పిన రు.102 కోట్ల మొత్తాన్ని వెంటనే మంజూరు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా త్రాగునీటి సదుపాయం, సాగునీటి సదుపాయం కల్పించడానికి, గిరిజన ప్రాంతాలలోని ప్రజలను నిర్వాసితులను చేయకుండా సరియైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని, అన్ని వర్గాల వారికీ మేలు చేయాలని కోరుతున్నాను.

ఏది ఏమైనా ప్రభుత్వం సాగునీటి ప్రాజక్ట్‌లకు సంబంధించి ప్రత్యేకమైన శ్రద్ధ వహించి 26 ప్రాజక్ట్‌లను నిర్మించేందుకు తలపెట్టడం చాలా శుభసూచకం. రైతులకు మేలు చేసే ప్రయత్నమిది. మైదాన ప్రాంతాలలో వున్న వారికి ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్న విధంగానే అన్ని ప్రాంతాల వారికీ అన్ని వసతులూ కల్పించే విధంగా ప్రత్యేకమైన శ్రద్ధను చూపించాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి): అధ్యక్షా, గత వారం రోజుల నుండి ఇరిగేషన్ ప్రాజక్ట్‌ల టెండర్ల మీద డిస్కషన్ జరుగుతోంది. నేను ప్రత్యేకంగా టెండర్ విధానం మీదనే మాట్లాడ దలచుకున్నాను. గత 5 సంవత్సరాల నుంచి నేషనల్ హైవేస్ ప్రాజక్ట్‌లలో ప్రవేశపెట్టిన ఇ.పి.సి. సిస్టమ్‌ను మన రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో కూడా ప్రవేశపెట్టింది. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజక్ట్‌కు ఇ.పి.సి. సిస్టమ్ ద్వారా టెండర్లు పిలవడం, అందులో ఇద్దరు క్వాలిఫై కావడం జరిగింది. ఆ క్వాలిఫికేషన్‌లో కూడా ఒకరిని టెండర్ కండిషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేయలేదని రిజక్ట్ చేసి ఒకే టెండర్‌ను అది కూడా ఎస్టిమేషన్స్ దాటి యాక్సెప్ట్ చేయడం జరిగిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అట్లాగే ఈ రోజున రాజశేఖర రెడ్డిగారు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ.పి.సి. సిస్టమ్‌ను తీసుకుని, అదే సిస్టమ్‌ను మన ప్రభుత్వం కూడా ఫాలో అయితే ఇద్దరే క్వాలిఫై అవుతారు. ఆ విధానంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలను సడలించాలనే ఉద్దేశ్యంతో కొన్ని ఆర్థిక విధానాలతో సంబంధం లేకుండా కేవలం రిజిస్ట్రేషన్ ఒకటి, ఐ.ఎస్.ఎస్.లో రెండు ప్రభుత్వం సడలించడం వల్ల

కాంట్రాక్టర్లు పెరగడం, ఆ రకంగా కాంపిటీషన్ పెరగడం జరిగింది. కాని తెలుగుదేశం ప్రభుత్వం వారు పదే పదే టెండర్లలో గోల్‌మాల్ జరిగింది, ఇంకా సడలించాలని అంటున్నారు. ఆ విధంగా సడలింపు చేసుకుంటూ పోతే ఏ స్టేజ్‌కు అయినా పోవచ్చు.

కాని ప్రభుత్వానికి కొన్ని లిమిటేషన్స్ వుండడం వల్ల ఆ లిమిట్స్‌లో కాంట్రాక్టర్లను సెలక్ట్ చేయడం జరిగింది. ప్రాజక్ట్‌లను సత్వరమే పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో తొందరగా అయ్యే విధానాలను ఆలోచించి ఈ 9 మందినీ సెలక్ట్ చేయడం జరిగింది. కాని ఆ విషయాలలో కోర్ట్‌లను అప్రోచ్ అవడం మనం చూస్తూనే వున్నాము. హైకోర్ట్ ఇచ్చిన జడ్జిమెంట్‌పై సుప్రీం కోర్ట్‌కు వెళ్లవచ్చు కదా అని తెలుగుదేశం వారన్నారు. సుప్రీం కోర్ట్‌కు వెళితే గతంలో కాంట్రాక్ట్ యాక్సెప్ట్ చేయబడిన కాంట్రాక్టర్ నష్టపరిహారం పేరుతో మళ్లీ కోర్టుకు పోయే అవకాశం ఎక్కువగా వుంటుంది. ఆ విధంగా ప్రాజక్ట్‌లు స్టార్ట్ కాకుండా, అవి అట్లానే నిలిచిపోవడానికి, తద్వారా ఈ ప్రభుత్వం అపఖ్యాతి పాలు కావాలని తెలుగుదేశం ప్రభుత్వం కోరుకుంటూ వుండడం, కేవలం నీటి పారుదల ప్రాజక్ట్‌లు పూర్తికావడం పట్ల తెలుగుదేశం ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి ఏమిటనేది తెలియజేస్తోందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.
సా.5.30

ఒకవేళ మనం సుప్రీం కోర్ట్‌లోఅప్లై చేస్తే కం ట్రాక్టర్స్‌కి విరుద్ధంగా వెళితే, దాదాపు ఈ మూడు నెలల నుండి జరుగుతున్నవన్నీ కూడా చూస్తే మేము ఏ ప్రాజెక్ట్ మీద కాన్సన్‌ట్రేట్ చేయ్యలేము. కాబట్టి ఒకవేళ కోర్ట్‌కి వెళితే కాంట్రాక్టర్స్‌కి విరుద్ధంగా వస్తే వారు ఖచ్చితంగా కాంపెన్‌సేషన్ పేరుతో మళ్లీ కోర్ట్‌కి వెళ్లితే ప్రాజెక్టులు అయ్యే పరిస్థితిలో కూడా కంప్లీట్ అయ్యే పొజీషన్ లేకుండా ఉండడం కోసం తెలుగుదే శం పార్టీ పదే పదే ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. అలాగే చంద్రబాబునాయుడుగారు ఎన్నో ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఎంత అవినీతి జరిగిందనే దానిని ఒక్కసారి తెలుసుకోవలసిన బాధ్యత వారికి ఉంది. గత ప్రభుత్వ కాలంలో 1999లో ఉత్తర్వు నెం:23 ప్రవేశపెట్టి 2ఎన్ఎన్–బిఅని పెట్టుకుంటూ, టర్నోవర్ మొత్తాన్ని అలాగే ఇప్పుడున్న కంపెనీలను తీసుకొని ఆన్‌గోయింగ్‌ని ఒక చోట మైనస్ చేసుకుంటూ, పోవడంతో ఒకరు లేక ఇద్దరు తప్ప ఎక్కడా క్వాలిఫై కాలేదు.

అసలు గత 5 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని టెండర్స్‌ని ఆర్ అండ్ బి కానీ, ఇరిగేషన్‌నికానీ, పంచాయితీరాజ్‌నికానీ ఏ పని తీసుకున్నా కేవలం ఒకరిద్దరు క్వాలిఫై అవ్వడం జరిగింది. దానికి కారణం ఈ.పి.సి. సిస్టం లేకపోవడం, పదే పదే పారదర్శకతను ప్రవేశపెట్టి కంట్రాక్టర్స్ తింటారని తెలుగుదేశం ఒక్కసారి ఆలోచించి ఆ మైనస్ విధానాన్ని రద్దు చేస్తూ, కాంట్రాక్టర్స్‌కి ఎక్కువ అవకాశం కల్పించి అవినీతి జరగకుండా చూసే అవకాశాన్ని ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వం కోల్పోయింది. ఈ రోజున ఈ.పి.సి., సిస్టం వల్ల నిర్ధిష్టమైన కాలంలో ప్రాజెక్ట్ పూర్తి చేయడంవల్ల ప్రాజెక్ట్‌కాస్ట్ ఎంతో తగ్గే అవకాశం ఉంది. అలాగే అప్పుడు పాత సిస్టంలో శ్రీశైలం సెకండ్ పవర్‌హౌజ్‌ని మూడు, నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని అనుకున్నా మనం పెట్టుకున్న సిస్టంలో 12 సంవత్సరాల పాటు ఎస్కలేషన్ పేరుతో 400 శాతం హెచ్చిందన్న సంగతి సభా దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే, ఆ రోజున దాదాపు రు.160 కోట్ల ఎస్టిమేట్ అయితే రు.660 కోట్ల పైన పేమెంట్ చేశారనీ, అది రివైజ్డ్‌తోనూ, ఎస్కలేషన్‌తోనూ ఆ ప్రాజెక్ట్‌ని ఎంతో డిలే చేసి కాంట్రాక్టర్‌కి అధిక మొత్తం ఇచ్చే అవకాశం ఉండింది.

కానీ ఇప్పుడు ఉన్న ఈ.పి.సి. సిస్టంలో వర్క్‌ని పూర్తి చేసే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు త్వరగా పూర్తి అయితే రాజశేఖర రెడ్డిగారికి ఎక్కడ కీర్తి దక్కుతుందోనని తెలుగుదేశం పార్టీవారు పదే పదే అడ్డం తగులుతూ ఈ సిస్టంని మార్చాలని కోరడం పాత విధానంలోనే టెండర్స్‌ని పెట్టాలని పదే పదే కోరడం భావ్యం కాదు. 'అవుకు' టెండర్ వర్క్‌లో కూడా తెలుగుదేశం పదే పదే 10 శాతం ఇచ్చామని చెబుతున్నారు. ఒక్కసారి రేట్లు చూసినట్లయితే, అవుకు టెండర్‌లో దాదాపు 10 శాతం పేరుతో 38 శాతం నామినేషన్ ఎక్సెస్ ఇచ్చారు. కొమ్మిరేలువారికి 10 శాతం, అడ్మినిస్ట్రేషన్ ఛార్జీలకు 10 శాతం, పవర్ ఛార్జీల పేరుతో 8 శాతం దాదాపు 30 శాతం ఎక్సెస్ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చారు.

ఇప్పుడు ఈ.పి.సి వల్ల టైమ్ బౌండ్ తో వర్క్ పూర్తి అవ్వడం కాకుండా, ప్రాజెక్ట్ త్వరగా కావడం, ప్రాజెక్ట్ కాస్ట్ కూడా మళ్లీ తిరిగి ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ.పి.సి సిస్టం వల్ల మనం ప్రొసీడ్ అవుతున్న ఈ సిస్టం వల్ల రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి ఎంతో కీర్తి, ఆదాయం వస్తుంది. ఆ విషయాన్ని మర్చిపోరాదు. ఎస్కలేషన్ సిస్టం వల్ల మనకు డిలే అయిన శ్రీశైలం ప్రాజెక్ట్ వల్ల అంటే 1995లో పని పూర్తి అయితే, హైడల్ సిస్టంలో దాదాపు ప్రతీ రెండు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ కాస్ట్ మొత్తం వస్తుంది. ఆ విధంగా, 1995లో ప్రాజెక్ట్ పూర్తి అయితే, ఈ రోజున ప్రాజెక్ట్ కాస్ట్ డబుల్ కాస్ట్ విద్యుత్ ద్వారా వచ్చి ఉండేది. ఆ విధంగా ప్రభుత్వం ఎస్కలేషన్‌తో కంట్రాక్టర్ రివైజ్డ్ రేట్స్ ఇస్తూ, ప్రాజెక్ట్ డిలే చేసిన విధానం ఒక్కసారి తెలుగుదేశం ప్రభుత్వం గుర్తు చేసుకోవాలి.

గత హయాంలోని కాంట్రాక్ట్ సిస్టంని ఈ రోజున ఉన్న ఈ.పి.సి. సిస్టం గురించి మాట్లాడుతూ, సభ దృష్టికి తెలుపుతూ చంద్రబాబునాయుడుగారు పదే పదే స్పీకర్‌దృష్టికి తెస్తూ, వీటన్నింటిని టేబుల్ ముందు పెడితే రుజువు అవుతుందని అంటున్నారు. కానీ సబ్ కాంట్రాక్టర్‌కి 20 శాతం ఇచ్చి తెచ్చుకుంటున్నారని అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో చూస్తే, 40, 50 శాతం ఇవ్వడం జరిగింది. అవన్నీ రుజువుతో ఉన్నాయి కాబట్టి 20 శాతం ఈ కాంగ్రెస్‌వారు తెచ్చుకుంటే, 40, 50 శాతం అంటే వారు ఎంత తిన్నారు. ఒక్కసారి అది గుర్తు చేసుకోవాలని అంటున్నాను. ఈ ఈ.పి.సి సస్టంవల్ల ప్రభుత్వానికి ఎంతో ఆదాయం వస్తుంది. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః అధ్యక్షా, నేను కేవలం 10, 15 నిమిషాలు మాత్రమే మాట్లాడతాను. నాకు సందేహాలు, ధర్మ సందేహాలు కలిగాయి. సందేహాలకు మంత్రిగారు సమాధానం ఇవ్వాలి. ధర్మ సందేహాలకు ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వాలి. దేవాదుల ప్రాజెక్ట్‌లో ఈ.పి.సి. మేము ప్రవేశపెట్టామని చెబుతున్నారు. దేవాదుల ఈ.పి.సి కండీషన్స్ వారు ఫాలో అయ్యారాఅని అడుగుతున్నాను. మనం పెట్టేప్పుడు టోటల్‌గా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ తయారుచేసి మొత్తం పూర్తిగా గ్లోబల్ టెండర్స్‌ని పిలిచి ఆ టెండర్స్ వచ్చిన తరువాత అన్నీ వెరిఫై చేసిన తరువాత ఆ పారదర్శకతతో దీనిని ఇవ్వడం జరిగింది. ఆప్‌కాస్ట్‌వారితో ఎస్టిమేట్స్ తయారు చేయించడం జరిగింది.ఇదీ ప్రభుత్వ సంస్థ . తెలుసుకోమని వారికి చెబుతున్నాను.

ఈపిసి కూడా ఒక్కటే అనేది ఒక్కసారి గౌరవ సభ్యులు తెలుసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను. నా సందేహాలకు వస్తే, ప్రీ క్వాలిఫైడ్ ఇందులో ఆహ్వానించారు. ఇద్దరు మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఇంకొకరికి రిలాక్సేషన్ ఇచ్చారు. మంత్రిగారు చెప్పాలి. ఈ రిలాక్సేషన్ ఇచ్చినప్పుడు ఏమయినా లీగల్ ఒపీనియన్ తీసుకున్నారా, అడ్వకేట్ జనరల్‌ని సంప్రదించారా, వీలుందా లేదా అనేది ప్రభుత్వం కనీస ధర్మంగా ఆలోచన చేయాలి. ఏమయినా లీగల్ అడ్వైజ్ తీసుకున్నారాఅని మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ నా సందేహాన్ని నివృత్తి చేయమని అడుగుతున్నాను.

I would like to cite a judgment of the Supreme Court. A judgment was delivered in Civil Appeal No. 4921/2000 dated 15-1-2001 by Sri Syed Shah Mohammed Quadri and S..M. Punkan,. West Bengal Electricity Board is the appellant and Patel Engineering Co. Limited and others, respondents. దీనిలో కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఆర్టికల్ 14. Global tenders, instructions given to bidders to be complied with scrupulously. Relaxation or waiver of rule unless so provided under ITB would impair fair rights. Relaxation or exemption of a rule or condition unless so provided under. Instructions given to bidders by the State or its agencies in favour of one bidder would create justifiable doubts in the minds of other bidders would impair the rule of transparency and fairness and provide room for manipulation to suit the whims of the State agencies in picking and choosing a bidder for awarding contracts as in the case of distribution, bounty or charity. Such approach should always be avoided. Where power to relax or waive a rule or condition exists under the rules, it has to be done strictly in compliance with the Rules,

adherence to instructions given to bidders or rules in the best principle to be followed which is also in the public interest.
సా.5.40

2001వ సంవత్సరంలో సుప్రీం కోర్టు క్లియర్‌గా చెప్పింది. రిలాక్స్ చేసే విధానానికి మీరు ఏ అడ్వకేట్ జనరల్‌ని అడిగిన, లీగల్ ఒపీనియన్ తీసుకున్నా వారు అప్పుడే సరిగా అడ్వైజ్ చేసే వారు. ఈ విషయంలో కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలి. నాకు ఒక సందేహం వచ్చింది. 51 ప్యాకేజీలు. తొమ్మిదింటిని పిలిచారు. 30 రోజుల గడువు ఇచ్చారు. 51 ప్యాకేజీలకు ఎంపిక చేసిన నవగ్రహాల వద్ద ఉన్న టెక్నికల్ అసిస్టెన్స్ ఎంత? ఎంత మంది సిబ్బంది ఉన్నారు. మీరేవిధంగా 30 రోజుల్లో ఈ 51 ప్యాకేజీలకు ఎస్టిమేట్స్ తయారు చేశారని అడుగుతున్నాను. దీన్ని బట్టి చూస్తే, ఈ 51 మంది కూర్చొని లాట్స్ తీసుకొని, నీవు 3,4 సైట్ సీయింగ్ చేయి, నీవు మరో మూడు, నాలుగు సైట్ సీయింగ్ చేయి అని అనుకొని , ఆ తరువాత టెండర్లు వేసుకొనే విధానానికి ఒకవేళ పాల్పడితేనే ఇదంతా అవుతుంది కదా. మీరు డీటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఒకటైనా చేశారా? లాట్స్‌లో వేసుకొన్నారా ? లేదా? ఏ విధంగా కాంపటీషన్ క్రియేట్ చేశారని చెప్పుకొంటున్నారు. 30 రోజుల సమయాన్ని ఇచ్చి, 51 ప్యాకేజీలకు ఏ విధంగా ఎస్టిమేట్స్ తయారుచేసుకొన్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నాకు కొన్ని ధర్మ సందేహాలు కలుగుతున్నాయి. మీ ద్వారా ఒక కాపీ ముఖ్యమంత్రి గార్కి, ఒక కాపీ ఆర్థిక శాఖ మంత్రి, పెద్దలు రోశయ్య గార్కి, మరో కాపీ మంత్రి లక్ష్మయ్య గార్కి పంపిస్తున్నాను.

(డా. నాగం జనార్ధనరెడ్డి గారు కొన్ని ప్రతులను అధ్యక్ష స్థానంలో ఉన్న ఛైర్మన్ శ్రీ డి.శ్రీధర్‌బాబు గార్కి అందజేశారు.)

ఇక్కడ వీరు సమాధానం చెప్పి, రాష్ట్ర ప్రజల అనుమానాలు నివృత్తి చేయగల్గుతారా? ఈ నవగ్రహాలపై కోర్టులో కేసు పెడితే 8.10.2004నాడు హైకోర్టు ధర్మాసనం, ఒకటవ క్యాటగిరి పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దాంట్లో ఏమి చెప్పారంటే, Award of contracts if any, would be subject to the result of the Writ petition అని క్లియర్‌గా చెప్పింది. మీరు టెండర్లు ఓపెన్ చేశారు. 20వ తేదీ నుండి 51వ ప్యాకేజీస్‌కి 21 ప్యాకేజీలు అవార్డు ఇస్తూ అగ్రిమెంట్ చేశారు. ఇది కోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించడం కాదా. దీనికి అధికారులు బాధ్యులా ? మంత్రి గారు బాధ్యులా? ముఖ్యమంత్రి గారు బాధ్యులైన వారిపై చర్య తీసుకొంటారా? మంత్రి గారు బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తారా? ముఖ్యమంత్రి గారు వారిని డిస్‌మిస్ చేస్తారా? అధికారులపై ఏ చర్య తీసుకొంటారు? ఇది కంటెంప్ట్ ఆఫ్ కోర్టు క్రింద రాదా? వచ్చినప్పుడు ఎట్లా అలౌ చేశారు. ప్రభుత్వాన్ని గుడ్డిగా నడిపిస్తారా? కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉంటే, 21 ప్యాకేజీలకు ఎందుకు అగ్రిమెంట్ చేశారు. ఇదంతా కాంట్రక్టర్స్‌తో కుమ్మక్కైనట్లు కాదా? atleast agreement చేశారు. ఒకవేళ అవార్డు ఇచ్చారనుకొంటే, దీంట్లో subject to the disposal of the Writ Petition అని క్లాజ్ పెట్టాల్సింది. దాన్ని ఎందుకు పెట్టలేదు. ఇది clear గా connivance with the contractors అని ప్రూవ్ చేస్తోంది.

( అంతరాయం )

సభలో ముఖ్యమంత్రి గారు లేరు. అదిగో ఫైనాన్స్ మినిస్టర్ గార్కి అర్థమయినట్లుంది. ముసి ముసి నవ్వులు నవ్వు తున్నారు. ఒకవేళ సి.ఎమ్. గారు పోతే, ఆ సీటు అవతలకు మారుతుందేమో అని....

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, ఆయన మొదట సందేహం అన్నారు. ఆ తరువాత ధర్మ సందేహం అన్నారు. ఆరోపణలు మాత్రం తాను చేసినట్లు, తాను చూసినట్లు ఇక్కడ మాట్లాడుతున్నారు. సరే. వీరడుగుతన్న వాటన్నిటికి సమాధానం చెపుతాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- ఇవి చూసేవి కావు. అగ్రిమెంట్స్ ఎందుకు చేశారో చెప్పండి. అగ్రిమెంట్‌లో చేసింది వాస్తవం కాదా. ఈ క్లాజ్ పొందుపరచింది వాస్తవం కాదా. కండీషనల్ అవార్డు, అగ్రిమెంట్ ఎందుకు చేయలేదు. నన్ను తప్పు పట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. లక్ష్మయ్య గారూ ఇది మంచి పని కాదు. హై కోర్టులో పేరా 49 followed by అడీషనల్‌గా జడ్జిమెంట్ ఇచ్చారు. ఈ రెండు జడ్జిమెంట్స్ ఒకేసారి ప్రనౌన్స్ చేశారు. కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత in toto implement చేయాలి కదా. చేయకుండా ఫ్రష్‌గా pre qualificationకి fresh గా బిడ్ పిలిచారు. కానీ క్యాన్సిల్ చేయమని చెప్పినా 21 ప్యాకేజీల్లో చెప్పింది కాన్సిల్ చేయకుండా ఉంచారు. దీని మతలబేమిటి? దీని వెనుక ఉందేమిటి? ఇవి మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. దీనికి మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు, ఎవరు బాధ్యులో ప్రజలకు సరిగా చెప్పాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు ఎందుకు చెప్పాలంటే, 21 ఫ్యాకేజీలను క్యాన్సిల్ చేయకుండా, అలాగే పెడితే, ఏవరూ రారని అనుకొన్నారా? క్వాలిఫైడ్ బిడ్ లో పిలిస్తే ఎవరు రారు అనుకొన్నారు. కానీ ఆఖరు తేదీ అయిన 2వ తేదీ నాడు 16 మంది వచ్చారు. ప్రభుత్వం బెంబేలెత్తి పోయింది. కాంట్రాక్టర్ నవగ్రహాలను కోర్టుకి పంపి ఆర్డరు తీసుకొన్నారు. ఆర్డర్ పాజిటివ్‌గా వస్తుందని, ఒకవేళ క్యాన్సిల్ చేసి ఉంటే, మళ్లీ 21 ప్యాకేజీలు ఎట్లా పునరుద్ధరిస్తున్నారో కోర్టుకి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీకు ఉంది. మీరు, మీ అడ్వకేట్ జనరల్ కానీ కోర్టుదృష్టికి తీసుకురాలేదు. రెండవ క్యాటగిరికి, మొదటి క్యాటగిరికి 21శాతం ఏదైతే వ్యత్యాసం ఉందో, దాన్ని కోర్టు దృష్టికి ఎందుకు తీసుకురాలేదు. రూ.1300 కోట్ల ధనాన్ని ప్రభుత్వం ఎందుకు వృధాగా నష్టపోతోంది. కాంట్రాక్టర్లు లాభ పడుతున్నారు. దీనిని అరికట్టడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదు. దీని భావమేమిటి తిరుమలేశా. ఆ తిరుమల వెంకటేశ్వరుడే చెప్పాలి. వీరి నోటి నుండి సమాధానం వస్తుందని నేను అనుకోవడం లేదు.

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- జనార్ధనరెడ్డి గారు ధర్మ సందేహాల లిస్ట్ నుండి మాకు ఒక ధర్మ సందేహం వచ్చింది. ఏలేరు కుంభకోణంలో పోతినాయుడు కూడా కోర్టుకి వెళ్లారు. వార్ని ఎవరు పంపించారు. మీరు పంపించారా? జనార్ధనరెడ్డి గార్ని చెప్పమనండి. ఆయన పోతినాయుణ్ణి కోర్టుకి పంపిస్తే మిగతా వార్ని పంపించినట్లు ఔతుంది.

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- మా కన్నా లక్ష్మీనారాయణ గార్కి పెద్ద సందేహం వచ్చింది. ఈ సమయంలో వారు మాట్లాడడం ధర్మమా? అయ్యా మీరు దొంగలు అంటే, ఆ దొంగ తనం చేసింది ఎవరు? అంటే ...... ఇది 46 వేల కోట్లకు సంబంధించింది. లక్ష్మీనారాయణ గారూ, కోర్టు ఇంటీరియం ఆర్డర్ ఇచ్చింది.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

అధ్యక్షా, మీరు సభలోకి వచ్చారు. నాకు సంతోషంగా ఉంది. ఎందుకంటే, మీరు మాకు ఎక్కువ సేపు మాట్లాడడానికి అవకాశం ఇస్తారు.

మిస్టర్ స్పీకర్ :- జనార్ధనరెడ్డి గారు, హౌజ్ చాలా క్వయట్ గా నడుస్తుంటే ఎవరు మాట్లాడుతున్నారో అని వచ్చాను. You have really surprised me. Please keep it up.

డా. ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా,కన్నా లక్ష్మీనారాయణ గార్కి సందేహం వచ్చింది. హై కోర్టులో ఆర్గ్యుమెంట్స్ అయిపోయాయి. జడ్జిమెంట్ రిజర్వు చేశారు. తొందరపడి అగ్రిమెంట్ ఎందుకు చేసుకొన్నారన్నదే ధర్మ సందేహం. అవార్డు పాస్ చేసుకొన్నారు. దీనికి సమాధానం చెప్పమనండి. ఆయన ఏదేదో మాట్లాడుతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- సబ్జక్టు విషయంలో, టెండర్ల విషయంలో , సందేహం వచ్చి అడిగి, అంతటితో ఆపితే సరిపోతుంది. కానీ, మీరు కోర్టుకి పంపించారంటే... గతంలో ఏలేరు కుంభకోణంలో పోతినాయుడు కోర్టుకి వెళ్లినప్పుడు మీరు పంపించారా? అప్పటి ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే, మా సెక్రెటరీ సంతకం పెట్టమంటే, నేను పెట్టానని అన్నాను. మీరు అడిగిన దానికి సమాధానం చెపుదామనే చెపుతున్నాను. మీ ధర్మ సందేహంలో, మీరు పంపించారా అంటేనే, నేను అడుగుతున్నాను.

సా. 5.50

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో ఈ విషయం చర్చకు వచ్చింది. అప్పుడు వారు సందేహాలు అడిగారు. మేము జవాబు ఇచ్చాము. అప్పుడు మా ప్రభుత్వం ఉన్నప్పుడు వాళ్లు అడిగారు. ఈ రోజు నేను ఒకటే అడుగుతున్నాను. చిన్న చిన్న విషయాలు అడుగుతున్నాను. కోర్టులో ఒకసారి ఆర్గ్యుమెంట్ కు, జడ్జిమెంట్‌కు కొన్ని రోజులు పడుతుంది. అవి ఇంతింత లావు పుస్తకాలు, వాల్యూమ్స్ ఉంటాయి. వాటిని ఎలా చూసారో, అధికారులూ మంత్రులూ అందరూ రాత్రికి రాత్రి మొత్తం వాటిని నిద్రలో చూశారేమో, కంప్యూటర్ పెట్టుకుని చూశారేమో? మెదడులో కంప్యూటర్ పెట్టుకుంటే అవుతుంది కానీ లేకపోతే కాదు. మరి వారు ఎలా చూశారో. ఎందుకు అంత తొందరపడి ఒకటి రెండు దినాలలో అవార్డులు ఎలా చేశారు? ఎందుకు చేశారు? వారికి టెండర్స్ ఎలా ఇచ్చారు? ఇది కక్కుర్తి కాదా? ఎలా సార్? దీనికి సమాధానం చెబుతారా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా..

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : I am not yielding.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, టెండర్లలో నాకు సందేహం వచ్చింది. వారికి ధర్మ సందేహం వచ్చినట్లుగా నాకు కూడా సందేహాలు వస్తున్నాయి. టెండర్స్‌లో మంత్రికి గానీ, గవర్నమెంటుకు గానీ సంబంధం ఉంటుందా? టెండర్సును ఆఫీసర్సు చూసుకుంటారా? లేక వారే చూస్తారా? అంటే , మీ ప్రభుత్వంలో మీరు ఏమైనా టెండర్సు వెరిఫై చేశారా? మీరూ, మీ ముఖ్యమంత్రి గారూ కూర్చుని టెండర్సును ఎలాట్ చేశారా? అప్పుడు మీరు ఎలాట్ చేసి ఉంటే చెప్పండి . నిజానికి టెండర్సు విషయాలను ఆఫీసర్లు చేస్తారా, మంత్రులు చేస్తారా సమాధానం చెప్పండి.

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : దీనికి మంత్రి గారు సమాధానం చెప్పాలి. చీఫ్ విప్ కాదు. చీఫ్ విప్‌కు ఏమీ సంబంధం లేదు. మేము మంత్రిగా ఉన్నాము. ఆయన ఎప్పుడూ మంత్రిగా లేరు. సార్, ఇక్కడ ప్రత్యేకత ఉంది. ప్రతి విషయం ముఖ్యమంత్రి గారి ఆఫీసులోనే టోటల్‌గా మానిటర్ చేసింది. టెండర్సు ఎన్ని వచ్చాయి, ఎన్ని పోయాయి, ఎన్ని క్వాలిఫికేషన్ ప్రకారం వచ్చాయి. క్వాలిఫై అయ్యాయి, ఎన్ని క్వాలిఫికేషన్ ప్రకారం రాలేదు అన్నవి మొత్తం సి.ఎమ్. ఆఫీసులో చేసినప్పుడు, సి.ఎమ్. కు సంబంధం లేదు అంటే ఎలా? తర్వాత , కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నా, వాటిని ధిక్కరించి ఆ 21 ప్యాకేజీలకూ, అవార్డు ఇచ్చి అగ్రిమెంట్ చేసిన వారు ఎవరు? పోనీ అధికారులా? అయితే వారికి ఏమిటి శిక్ష? వారిని శిక్షించకుండా వట్టిగా వదలి పెడతారా? నిజానికి ఆ రోజు ఈ 21 ప్యాకేజీలకు అగ్రిమెంటు చేసుకోకుండా ఉండి ఉంటే, ఈ రోజు అవి కూడా క్యాన్సిల్ అయ్యేవి. మరి ఇవి క్యాన్సిల్ కాకుండా అడ్డుకున్నది ఎవరు? దీని వెనుక ఉన్నది ఎవరు? దీని వెనుక ఉన్నవారు ఎవరు? తర్వాత దానికి బాధ్యత వహించక తప్పదు. ఈ రోజు కాదు రేపు సుప్రీం కోర్టే ఆ విషయం చెబుతుంది. ఈ వేళే నేను చెబుతున్నా. మీ ముఖ్యమంత్రిని విడిచిపెట్టం . పాపం జనార్థన రెడ్డి 20 మెడికల్ కాలేజీలు ఇస్తే మీరు వెనుకబడి ఏమీ అనకుండా సస్పెన్షన్ చేయించారు. ఈ రోజు మీరు.. .. ఏలేరు స్కాం, వేల కోట్ల రూపాయల స్కాం గురించి చెబుతున్నారు. తర్వాత మీరు బాధ్యత వహించాల్సిందే. బాధ్యత వహించి మంత్రి గారు రాజీనామా చేస్తారా అని అడుగుతున్నా. లేకపోతే అక్కడి

అధికారులను డిస్మిస్ చేస్తారా? దాదాపు రూ. 1300 కోట్ల ప్రజాధనం కంట్రాక్టుల పాలు కాకుండా సుప్రీం కోర్టు వాళ్లు కాపాడతారా? లేదా? నిజంగా మీకు చిత్త శుద్ధి ఉందా? ఉంటే నిరూపించుకోండని చెబుతున్నాను. ఈ రోజు నాకు తెలుస్తుంది సార్. ఈ కాంట్రాక్టర్స్ పక్షాన, కంట్రాక్టర్స్ పోయి కేవియేట్ వేశారు. అంటే ప్రభుత్వం కూడా వేసిందని పేపర్లో వచ్చింది ఎవరిని ఉద్ధరించడానికి ఈ కేవియేట్ వేసింది. కాంట్రాక్టర్సను ఉద్ధరించడానికా? ఆ విషయం ప్రజలకు చెప్పాలి. చెప్పక పోతే ప్రజలు చూస్తున్నారు. రోశయ్య గారూ, మీరు నవ్వుతున్నారు.

ఇంకోటి – నేను నిన్నటి నుంచి బయటకు పోకుండా ఇక్కడే ఉండి వింటున్నాను. మా సి.పి.ఎమ్. మిత్రులు మాట్లాడారు. వారు టెండర్సు రద్దు చేయమని చెప్పారు. మొత్తం ల్యాండ్ ఎక్విజిషన్ అయిన తర్వాత పనులు ప్రారంభించాలని వారు చెప్పారు. అంటే వాళ్లు కూడా అడ్డు పడుతున్నట్టా? వారు అభివృద్ధి నిరోధకులా? వారు ప్రాజెక్టులకు వ్యతిరేకమా? సి.పి.ఐ తరఫున వెంకట రెడ్డి గారు మాట్లాడారు. ఆయన ఒక ధర్మ సందేహం వెలిబుచ్చారు. కొమిరెడ్డి రాములు, బిజెపి వారు, ఎమ్.ఐ.ఎమ్. వారు కూడా సందేహాలను వెలిబుచ్చారు. వారంతా సూటిగా కొన్ని ప్రశ్నలు వేశారు. వాటన్నింటికీ సమాధానాలను ఖచ్చితంగా ఈ ప్రభుత్వం చెప్పాలి . ఇన్ని పార్టీలు అడిగినప్పుడు , అనుమానాలు వ్యక్తం చేసినప్పుడు వారికి సమాధానం ఇవ్వక తప్పదు. టి.ఆర్.ఎస్ కూడా కొన్నిటిలో తమ అనుమానాలను ఎక్స్ప్రెస్ చేసింది. మీకు పారదర్శకత ఉంటే, నిజంగా మీకు దీనిలో ప్రమేయం ఏమీ లేకపోతే అడిగిన ప్రతి ప్రశ్నకూ జవాబు చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రికి, మంత్రి గారికి ఉంది . లేకపోతే ప్రజలు క్షమించరని నేను మనవి చేస్తున్నాను. ఫైనల్గా ఈ పార్టీలోని కొందరు పెద్దలు చెప్పారు. మీ పార్టీకి చెందిన మీ ఎమ్.పి . ఒకరు పేపర్లో ఎడిటోరియల్ రాశారు. అందులో దుర్యోధనుడితో పోల్చారు. రూ. 10 వేల కోట్ల ధన కైంకర్య యజ్ఞం అన్నారు. ఒకసారి ఆ ఎడిటోరియల్ చదువుకోండని చెబుతున్నాను.

ఈ రోజు చివరకు నా రిక్వెస్టు ఒకటి. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే నేను అడిగిన ధర్మ సందేహాలకు , ప్రశ్నలకు సరైన సమాధానం మీరు ఇవ్వాలి . ఆ సమాధానం రావాలంటే మీరు ఇచ్చే సమాధానం నిజమా కాదో తెలుసుకోవాలంటే మీరు ఈ టెండర్సు యొక్క మొత్తం రికార్డులను తెచ్చి స్పీకరు ముందు ఉంచాలి. మొత్తం అన్ని పార్టీల వారు చూసే విధంగా అవకాశం కల్పించాలని నేను డిమాండు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు కంక్లూడ్ చేయండి.

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : సార్, ఇప్పుడు మా జిల్లాలో మేము చేసిన ప్రాజెక్టుల గురించి వారు ఏమేమో చెప్పారు. 1989 సంవత్సరంలో కల్వకుర్తి లో లిఫ్ట్ ఇరిగేషన్కు 13 స్టేజిల లిఫ్ట్ ఇరిగేషన్ చేయాలి అన్నారు. సార్, ఈ రాష్ట్రంలో మేము గౌరవంగా చెప్పుకుంటాము. చంద్రబాబు నాయుడు గారు ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు ఈ నాడు రాష్ట్రంలో తీసుకు వచ్చారు. ఆ టెక్నాలజీ ఈ నాడు మాకు ధైర్యం వచ్చింది. 100 మీటర్స్ ఒక్కటే సారి 4, 5 ఫీట్ డయామీటర్ గల పంపులను చూస్తే మాకు ధైర్యం వచ్చింది. అక్కడికి పోయి చూసిన తర్వాత కల్వకుర్తికి మేము దీనిని పెట్టమని పట్టుపట్టి ముఖ్యమంత్రిని ఒప్పించి మా పనులు ప్రారంభించడం జరిగింది. అవి వచ్చిన తర్వాత ఈ నాడు దేవాదుల గానీ, ఆ టెక్నాలజీ చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిగా 100 మీటర్స్ లిఫ్ట్ ఇరిగేషన్ ఈ విధంగా తెచ్చింది, నీళ్లు ఇచ్చింది మేమే. ఆ ఘనత చంద్రబాబు నాయుడి గారికే దక్కిందని మనవి చేస్తున్నాను.

( అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

ఎందుకు మస్తుగా మాట్లాడతారు? దాని తర్వాత మేము ఈ జిల్లాలో .... వారు ప్రతి సారీ ఇలా మాట్లాడతారు. అన్నిటికీ అడ్డం అంటారు. నేను సూటిగా అడుగుతున్నాను. మీరు ఈ నాడు భూమి పూజలు చేశారు. ఫౌండేషన్స్ వేశారు. ఒక సారి కూడా మేము అక్కడకు పోయి ప్ల కార్డులు పెట్టి అడ్డం పడటం లేదు. మంచి చేస్తే సహకరిస్తామని మేము చెప్పాం . కానీ మీరు చేస్తున్నది ఎలా ఉందో చూడండి. మన సోదరీమణి నేను తలవంచుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. జనార్ధన రెడ్డి ఎన్నడూ తప్పు చేయలేదు. తలవంచుకునే పరిస్థితి రాదు. నేను ఇన్ని మంత్రి పదవులు చేశాను. అన్ని ఫైల్స్ వాళ్ల దగ్గరే , ఈ ప్రభుత్వం వద్దే ఉన్నాయి. నేను ఏ ఒక్క పొరపాటు అయినా చేశానా? నా తప్పు ఇది అని చూపండని మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ రోజు బియ్యం బియ్యం అని మాట్లాడతారు. గతంలోనే నేను చెప్పాను. ఈ రోజు ఈ ప్రభుత్వానికి చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారే నాకు పేరు పెట్టారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారిని నేను అడుగుతున్నాను. నాకు పేరు పెడతామని అన్నారే. మీరు జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేసుకోండని అన్నాను. మరి ఎందుకు పెట్టలేక పోయారు? ఈ రోజు నన్ను అడగవలసిన అవసరం ఏమి ఉంది? ఒక్క గింజలో అయినా నేను ఫ్రాడ్ చేసినట్లు నాపై వస్తే , నేను రాజీనామా చేస్తానని ఆరోజు చెప్పాను, ఈ రోజూ చెబుతున్నాను. ఈ ధన కైంకర్యం పేర, అంటే ఈ జల యజ్ఞం పేరు మీద ఈ ముఖ్యమంత్రి గారు చేస్తున్న ధన కైంకర్య యజ్ఞంలో ముఖ్యమంత్రి గారు ఎన్ని వేలాది కోట్ల రూపాయలను కైంకర్యం చేశారు? ఎన్ని వేలాది కోట్ల రూపాయల ముడుపులు అన్నవి బయట పడకపోవు. నేను ఖచ్చితంగా చెబుతున్నా. మేము వాటిని బయటపెట్టే తీరుతాం . ఈ నోట్లు మింగేటువంటి ముఖ్యమంత్రిని ప్రజలు .....

( అధికార పక్షం నుంచి అంతరాయం )

MR. SPEAKER: Please take your seat. Janardhana Reddy garu please conclude. Any unparliamentary words will be expunged. You have to be restraint. Have you concluded? Please conclude now.

సా. 6.00

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, సిపిఐ (ఎం) మిత్రం పక్షం టెండర్సు రద్దు చేయమన్నారు. టెండర్సు రద్దు చేసి పారదర్శకంగా టెండర్సు పిలవాలి, పిల్చినప్పుడు మాత్రమే న్యాయం జరుగుతుంది. నా ప్రశ్నలకు ముఖ్యమంత్రిగారు సమాధానం ధర్మ సందేహాలకు ఇవ్వాలి . సందేహాలకు మాత్రం మంత్రిగారు ఇస్తే సరిపోతుంది అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కోట్ల సుజాతమ్మ (డోన్): అధ్యక్షా, గౌరవనీయులైన జనార్ధనరెడ్డిగారికి ఒక చిన్న మాట చెబుతున్నాను. నేను ఆయన పేరు పెట్టి అనలేదు. ఈ రోజు ముఖ్యమంత్రిగారిని మా పార్టీని అవమానం చేస్తున్నారు. ప్రాజెక్టులు కట్ట లేరని అంటున్నారు. ప్రాజెక్టులు కట్టి చూపిస్తామని ఆ రోజు మీరు తలదించుకుంటారని అన్నాను. తప్ప వేరే విషయం అనలేదు. ఎవరెవరు అయితే మమ్ములను విమర్శిస్తున్నారో వాళ్ల అందరికి నేను చెబుతున్నాను.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి(రామన్నపేట): జనర్దానరెడ్డిగారు చాల మంచి వారు. అంటే ఆయన మాట్లాడితే అన్నం తిన్నట్లు వుండదు, బియ్యం బుక్కినట్లు ఉంటుంది అంతే తప్పా వేరే ఉండదు.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మిమ్ములను చూసి మీకు వారికి ఏమి స్నేహమో కాని వట్టి రిమార్కు చేశారు తప్పా ఇంకా ఏమి లేదు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: అధ్యక్షా, ఒక నానాడు వుంది Much ado about nothing. ఏమి లేని దగ్గర గలటా సృష్టించడం అది కూడా ఒక పెద్ద ఆర్టు వుంది. ఒక వారం రోజుల నుంచి అంతా ఏమి సాధించారో నాకు ఇప్పటివరకు ఏమీ అంతు పట్ట లేదు. ఏమి మాట్లాడారో దాని గురించి మాట్లాడినా ఈ అంభడాలు ఎవరి మీదనో దేని కోసం ఇంతవరకు నాకు ఏమి ఇది కాలేదు. మీకు తెలుసు bus burnt lesson learnt ఒక సూక్తి కాని వీళ్లకు ఇంకా ఎప్పుడు వస్తుందో నాకు అయితే అర్థం కాలేదు. 6 మాసాలు కాలేదు. ఎప్పుడు వీళ్ల ఎంత ఆత్రుత అంటే అబ్బబ్బా వాళ్లకి చచ్చే పని అవుతుంది . వాళ్లకి ఇప్పుడే తొందర కాదు.ఈ తొందర ఇప్పుడు కాదు సాధారణంగా వచ్చే ఎన్నికల కంటే 6 మాసాలు ముందే ఎన్నికలు పెట్టి వారు తొందరబాటులో పాపం వాళ్లు పదవి భ్రష్టులు అయిపోయినారు. పాపం వాళ్లకి నా సంతాపం తెలుపుతున్నాను. ఇప్పుడు 46 వేల కోట్ల రూపాయలు దేనికి పెడుతున్నట్లు అంత డబ్బులు ఎక్కువ అయ్యా లేకపోతే ఇక్కడ ఉన్నాయి తీసుకొనివస్తున్నారా? ముఖ్యమంత్రిగారు ఆయన ధైర్యం ఏమిటో నానా తంటాలు పడి 46 వేల కోట్ల రూపాయలు 26 ప్రాజెక్టులు కడుతున్నారు అంటే అయ్యా మీరు చేసిన నిర్వాకం వల్లనే, మా చెడు వాకం కాదు. కారణం ఏమి అంటే రైతులు ఆత్మహత్యలు దేనికండీ పంటలు లేక కదా? అది మీదే కదా?

(అంతరాయం)

వాళ్లు ఇప్పటి నుంచి కాదు ఇది కేవలం వారికి ఏది దొరికినా ఒక సాకుగా తీసుకొని ప్రభుత్వాన్ని బదలాం చేయాలి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నం తప్పితే ఇంకా వేరే లేదు. ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డిగారు ప్రమాణం చేసిన దగ్గర నుంచి ఇదే తంతు వీరిది. ఆ రోజు రైతులకు ఉచిత విద్యుత్ అంటే ఆ వీరు చేస్తారులే అని మాటలు అన్నారు. ఉచిత విద్యుతే చేశాము. 1400 కోట్ల రూపాయలు రుణాలు మాఫి చేశాము. బకాయిలు మాఫి చేశాము. ఇప్పుడు మళ్లీ డ్వాక్రా మహిళలకు 25 పైసలకు వడ్డీకి ఇస్తున్నాము. రైతులకు క్రాపు లోన్సు ఇస్తున్నామా లేదా? ఇవి అన్ని చూస్తు వుంటే మీకు కళ్లు కుట్టి మళ్లి రాజశేఖరరెడ్డిగారు 10 సంవత్సరాలు ఎక్కడ ఉంటాడో తపన తప్పితే మీకు అంతకంటే ఏమి లేదు. మీకు ఇంకొకటి నేను చెబుతున్నాను. ఒక వార్నింగ్ ఏమంటే ఈ ప్రాజెక్టులు పూర్తి అయ్యేవరకు రాజశేఖరరెడ్డిగారి రాజ్యం ఇక్కడ ఉంటుంది. మీరు కోర్టుకు పోతే మరి లేటు చేస్తే ఎక్కువ కాలం అయనే ముఖ్యమంత్రిగా వుంటారు. అది ప్రమాదం మీకు చుట్టుకుంటుంది. దానిలో జాగ్రత్తగా ఆలోచించాలని చెబుతున్నాను. అయ్యా ఇది హైకోర్టులో రాగానే నవగ్రహాలు మహాసంబరపడిపోయారు. అది ఏమి అయిపోయింది ఆఖరికి వాళ్లకి ఏమో లైన్ క్లియర్అయినది పచ్చజండా మీరు తీసి నవగ్రహాలకు ఇవ్వడం జరిగింది.ఇది బాగుంది, తరువాత తమరి పని ఏమైనది అండీ సారాయి మత్తులో తమరు మునిగి 550 కోట్ల రూపాయలు స్వాహాచేస్తే సుప్రీం కోర్టు అష్టదశగ్రహాల మీద ఇచ్చింది. ఇది నవగ్రహాలు అయితే అది అష్టదశగ్రహాలు మీరు చేసిన నిర్వాహకం ఇది. తప్పు మాది, మేము ప్రభుత్వానికి రాగానే మీరు చేసిన పనులు మీద ఎంక్వైరీ చేస్తే బాగుండేది. రాజశేఖరరెడ్డిగారికి ఎందుకు చంద్రబాబునాయుడుగారు అంటే అభిమానం లేకపోతే మేము తిట్లు తినడం ఏమిటండీ మీరు చేసిన వాటికి రోజు మిమ్ములను తిట్టించవచ్చు. ఎన్నో ఉన్నాయి మీ మీద మీరు అర్థం చేసుకోవడం లేదు. మొదలే తప్పు అయినది మరి టెండర్లు ఎందుకండీ, టెండర్లు పెట్టి దీంట్లో తిన్నారని తిట్టుంచుకోవడం ఎందుకు? చంద్రబాబునాయుడుగారు మాకు పూర్వ స్నేహితుడే , మాదగ్గర నుంచి వెళ్లి పోయినారు. ఇల్లటం పోయినాడు కదా, తల్లిగారి ఇల్లే కదా? మేము ఆయనతో మాట్లాడి అయ్యా చెడ్డ పేరు రాకుండా ఎట్లా అంటే, ఈజీగా చెప్పేవాడు ఒక చిట్కా. టెండర్లు వద్దు రహస్యంగా నామినేషన్ మీద ఇవ్వండీ మీకు 200 శాతం ఇచ్చినా అడిగే వాడు ఉండడు. ఎందుకు ఇవి అన్నీ అట్లానే జరిగినాయి. ఫ్లై ఓవర్సు అన్ని మీరు ఇచ్చింది ఎట్లా? ఇవి అందరికి తెలుసు కాబట్టి ఇవి అన్ని కూడా అనవసరంగా చేయడం జరిగింది. మీరు ఇప్పుడు వరద కాలువ గురించి 11 కోట్ల10 లక్షల రూపాయలకు మేము ఇస్తే 12 కోట్ల 5 లక్షల రూపాయలకు మీరు ఇస్తున్నారు అన్నారు, మీరు ఇచ్చిన నాటికి మేము ఇచ్చిన దానికి , అయితే అప్పటికి ఇప్పటికి తేడా ఏమిటండీ, సంవత్సర, సంవత్సరానికి ఎక్స్‌లేషన్ ఉండదా అండీ మీకు తెలియదా? అంతే కాకుండా ఇది పెట్టిన దాని నుంచి ఇప్పుడు పూర్తిగా ఇ.పి.సి. అంటే అది మొదలు పెట్టిన దగ్గర నుంచి 5 సంవత్సరాలు లోపల పూర్తి చేయాలి 5 పైసలు అడగడానికి వీలులేదు. 2 సంవత్సరాల వరకు మెయిన్‌టైన్ వాళ్లుచేయాలి. ఏదన్నా చేయకపోతే అంత భారం వారే వహించాలి.

ఇది బాగా లేదా? నచ్చ లేదా? మీకు , కీర్తి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని మీకు కండ్ల మంట తప్పితే ఇంకోకటి ఏమి వుంది మహానుభావులారా చెప్పండి మీరు.

సా.6.10

మీ హయాంలో విద్యుచ్ఛక్తి డిపార్ట్‌మెంట్‌లో ఒక సంవత్సరానికి, మరుసటి సంవత్సరానికి ఖర్చు ఎంతగా పెరిగిందో ఒక్కసారి చూడండి. 1996-97 నుండి 1998-99 వరకు చెబుతున్నాను. మొదటి సంవత్సరంలో రూ.1083 కోట్లు ఖర్చుపెట్టి 220 కె.వి. సబ్‌స్టేషన్లు 9 కట్టారు. 132 సబ్‌స్టేషన్లు 8 కట్టారు. మరుసటి సంవత్సరానికి రూ.1099 కోట్లు ఖర్చుపెట్టి, అంటే ఇంకా కొంత ఎక్కువగా ఖర్చుపెట్టి ఒక్క 220 కె.వి. సబ్‌స్టేషన్ కట్టారు. మొదటి సంవత్సరం 9 కడితే తరువాత ఒకటి మాత్రమే కట్టారు. అందరూ వినాలి. 220 కె.వి. సబ్‌స్టేషన్ ఒక్కటి ఇంత ఖర్చుపెట్టి కట్టారు. అయ్యా, ఇవన్నీ ఎవరు తిన్నట్లు? ఇది మీకు జ్ఞాపకం రాదా? మేము మర్చిపోతామా? మిమ్మల్ని ఎప్పటికీ వదిలిపెట్టం. జనార్దనరెడ్డిగారు చాలాచాలా మాట్లాడుతున్నారుగాని మీరు ఇలాగే ప్రవర్తించినట్లయితే మీ మీద ఉన్న పాత వ్యవహారాలన్నీ ప్రజలముందుకు తీసుకుపోవలసి ఉంటుంది. చంద్రబాబు అంటారు, ''ప్రాజెక్ట్‌లు అయితే మాకు కావాలి, టెండర్స్ వ్యవహారం బాగోలేదు'' అంటారు. ప్రాజెక్ట్‌ల ముచ్చట అటుపెట్టి టెండర్స్ విషయం మాట్లాడండని అంటున్నారు. ఇదెక్కడి వ్యవహారం? పూర్వం ఒక పెద్ద మనిషి అతి పవిత్ర హృదయంతో భగవంతుని ప్రార్థించారు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: ఇవన్నీ పిట్టకథలు. పిట్టకథలు చెబుతారు ఏమిటి సర్?

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. ఇప్పటిదాకా మాట్లాడారు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: సర్, ఒక్క సెకండ్. మేము కూడా ఒక్కసారైనా చెప్పాలి కదా సర్.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: ఒక పెద్ద మనిషి............ జనార్దనరెడ్డిగారూ, .......... (అంతరాయం)

డా. ఎన్. జనార్దనరెడ్డి: ఇది పురుషోత్తమరెడ్డిగారి బొమ్మ సర్. పేపర్లో వచ్చింది.

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: బయట ఒకటి, లోపల ఒకటి అనేవాడిని కాదు. నేను ఇప్పటికీ ఏమంటున్నానంటే తెలంగాణావారు అందులో లేరు, తెలంగాణావారికి కూడా అందులో స్థానం కల్పించమని అంటున్నాను. ఎంతోమంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ మనకు ఉన్నారు. చిన్నచిన్న బిడ్స్‌చేసి వారికి కూడా పనులు ఇవ్వమంటున్నాను. దాంట్లో ఏమీ తప్పులేదే. అది తప్పు మరేమైనా ఉన్నదా? ప్రభుత్వాన్ని విమర్శించేట్లుగా ఉందా? ఒక పెద్దమనిషి భగవంతునివద్దకు వెళ్లి అతి పవిత్రమైన హృదయంతో, నిర్మలమైన హృదయంతో ఆయన కోరిందేమంటే, ''నా కూతురు సుమంగళిగా శాశ్వతంగా ఉండాలి, నా అల్లుడు దుర్మార్గుడు కాబట్టి చచ్చిపోవాలి'' అని అడిగాడట. ఇదెక్కడిది? టెండర్స్ పెట్టవద్దంట, ప్రాజెక్ట్స్ కావాలంట.

చంద్రబాబుకు ప్రాజెక్ట్స్ మీద చాలా ప్రేమ ఉంది. ఆరోజు చంద్రబాబు ప్రాజెక్ట్లను ఎందుకు చేపట్టలేదు? ఆరోజు ఎప్పుడు చూసినా నీరు-మీరు, ఇంకుడుగుంతలు. మనకు పెద్దపెద్ద ప్రాజెక్ట్లు అవసరంలేదని, నీరు-మీరుతోనే సరిపోతుందని అన్నారు. నీరు-మీరు ఏమైనది? మనం ఎక్కువ మద్యం షాప్స్‌పెట్టి నీరు-బీరు చేశారు. ఆ రోజుల్లో ఉన్న స్లోగన్ ఏమంటే ''నీరెందుకు దండగ, బీరుండగ దండిగ.'' ఇది తప్ప మనమేమీ చేయలేదు. మీరు నీరు ఎక్కడ తెచ్చారు? 1998-99లో 45,38,000 హెక్టార్లలో సేద్యం ఉండగా 2002 నాటికి 10 లక్షల హెక్టార్లలో సేద్యం తగ్గిపోయింది. తమరు చేసిన నిర్వాకం ఇదే. మీరు చెప్పుకోవటానికి ఏమైనా ఉందా? మీరెందుకు ధైర్యంచేస్తున్నారు? కొన్ని రోజులు ఆగరాదండి. ప్రజలకు మీ మీద సింపతీ రావచ్చు. మేము కాదు, మేధావి అయిన ఎ.బి.కె. ప్రసాద్ ఏమన్నారు? ''టెండర్ల అవినీతిలో దేశం ఘనత.'' ''ప్రాజెక్ట్లు అన్నీ పూర్తిచేయాలన్న తపనకొద్దీ రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం చేసే కొన్ని నిర్ణయాలు హడావుడిగా జరిగినా నిర్ణయాల వెనుక లక్ష్యాన్ని ప్రజలు అర్థంచేసుకున్నారు. కాని దేశం నాయకుల తీరు ఇళ్లు కాలుతుంటే బొగ్గులు ఏరుకున్న చందంగా ఉన్నది '' అని అన్నారు. అబ్బ , ఎంత గొప్ప విషయమంట. మీకు ఇంతకంటే కితాబు ఎవరు ఇచ్చారో చెప్పండి. ''ఏది టెక్నికల్, ఏది కాదు'' ఎ.బి.కె. ప్రసాద్ వ్రాశారు. కొంచెం వినండి. ''చంద్రబాబు తొమ్మిదేళ్ల పాలనలో దేశం ప్రభుత్వం పెక్కు సందర్భాలలో ఎలాంటి టెండర్స్ పిలవకుండానే, వ్యక్తిగత స్థాయిలోనే అనేక కాంట్రాక్ట్స్, కొనుగోళ్లు కుదిరాయి. చాపక్రింద నీరులాగా జరిగిపోయాయి. ఇందుకు వేరే దాఖలాలు అక్కరలేదు. మద్యం కొనుగోళ్ల కుంభకోణం, ఏలేరు కాలువ నిర్మాణానికి భూసేకరణ పేరిట జరిగిన భూముల కుంభకోణాలే నిదర్శనం.'' ''గుట్టురట్టు చేసిన డి.ఎఫ్.ఐ.డి.'' ''ఈ కుంభకోణాల వెనుక నడచిన తతంగాన్ని పూసగుచ్చినట్లు వివరించిన సంస్థ వేరే కాదు స్వయాన ప్రపంచబ్యాంక్ అనుబంధ సంస్థ అయిన డి.ఎఫ్.ఐ.డి. అది దేశం పనితీరును, తాను ఇచ్చిన నిధులు ఖర్చు అవుతున్న తీరుగురించి రాష్ట్రంలో జరిపిన ప్రత్యేక సర్వేలో............''

(అంతరాయం)

ఏ డెవలప్‌మెంట్ రీత్యా చూసినా ''ఆంధ్రప్రదేశ్ 2002'' నివేదిక నిర్మొహమాటంగా పూసగుచ్చినట్లు వర్ణించింది. ఆ నివేదికలో చంద్రబాబు పాలన ఎలా నడిచిందో ఇలాగ ఉంది. ''చంద్రబాబు తన అదుపాజ్ఞలలో పనిచేయని సంస్థలకు అధికారాలు, వనరులు దాఖలపరచకుండా చేస్తున్నారు. ఇండియాలో ఇతరచోట్ల ఋణాలు ఇచ్చే ఋణసంస్థలు, డోనర్స్ సరాసరి రాష్ట్రప్రభుత్వ స్థాయిలో శాఖాపరంగా ఉన్న సంస్థలతో చర్చలు జరుపుతుండేవి. కాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఋణదాతలు ఒకే ఒక వ్యక్తితో, ముఖ్యమంత్రితో మాత్రమే లావాదేవీలు నడుపవలసి వస్తుంది. ఈ ప్రభుత్వ యాజమాన్యపు పూచీ అనేది దాదాపు మృగ్యం. ప్రభుత్వ పథకాలు సాధించిన విజయాల పేరిట క్రింది, మధ్య స్థాయి అధికారులు సమర్పించిన లెక్కలన్నీ గోరంతలు కొండంతలుగా చేసి చూపేవే. వీటిపైన అదుపు, ఆజ్ఞ ఏమీ లేదు.'' అయ్యా, ఇది ఎవరో కాదు చెప్పింది. మేమెవరమో చెబితే మీరు ఎగరవచ్చుగాని జనార్దనరెడ్డిగారూ, .................... (అంతరాయం)

డా. ఎన్. జనార్దనరెడ్డి: సర్, నా పేరు తీసుకున్నారు. ఇప్పుడైతే మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. ఒక్క నిమిషం సర్.

MR. SPEAKER: I will come back to you later. Let him complete. కూర్చోండి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: అధ్యక్షా, చెరువులో ఏదో పడ్డట్లు, ఏమిటండీ ఇది? ఇవన్నీ పేపర్లో వచ్చాయి. వీరి నిర్వాకంగురించి ఇంత పెద్ద కథ ఉంది.

డా. ఎన్. జనార్దనరెడ్డి: ''ధన యజ్ఞ కైంకర్యం'' అనే వార్త పేపర్లో వచ్చింది.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: ఇప్పుడు వీరి సిద్ధాంతకర్త ఎవరండీ? మైసూరారెడ్డిగారు. వారు మావద్దనుండి వెళ్లిపోయినవారే. ''నాగార్జునసాగర్, కృష్ణాడెల్టా, కె.సి. కెనాల్ ఆయకట్టులను వరుసగా తెలుగుదేశం ప్రభుత్వం రెండు

సంవత్సరాలు ఎండగట్టింది. మరొక సంవత్సరం సక్రమంగా ఆపరేట్ చేయనందువల్ల శ్రీశైలం జలాశయంవద్దనున్న పవర్‌ప్లాంట్ కొట్టుకునిపోయే ప్రమాదకర పరిస్థితులు సృష్టించి కోస్తా జిల్లాల్లో వరదలకు కారణభూతమైన అసమర్ధ ప్రభుత్వం ఇది. తన వైఫల్యాలను ప్రకృతి మీదకు నెట్టి ప్రజలను మోసగించే ప్రయత్నం చేసిన ప్రభుత్వం ఇది.''
సా.6.20

ఇటువంటి పరిస్థితి కాంగ్రెస్ పార్టీ చరిత్రలో లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ వారు నిర్మించిన ప్రాజెక్టులను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేని ప్రభుత్వం ఇది అధ్యక్షా.............

డా. ఎన్ జనార్ధన రెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా.............మనం చర్చిస్తున్నది ప్రాజెక్ట్స్ అండ్‌టెండర్స్ మీద. కాని వాళ్లు 98లో అది....... ఆ తరువాత ఇది........ అని ఏవేవో సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. మేము పురుషోత్తమ రెడ్డి గారిని సూటిగా ఒకటే అడుగుతున్నాము. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల నిర్మాణంపనులను అప్పగిస్తున్న నవగ్రహాలన్నీ బ్లాక్ లిస్టులో వున్నవేనని, పని చేయని వారికి ప్రభుత్వం పనులు ఎలా అప్పగించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నల్లగొండ జిల్లా, రామన్నపేట శాసనసభ్యుడు శ్రీ ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి ఆదివారం నల్లగొండ జిల్లా మోత్కూరు విశ్రాంతి భవనంలో విలేకర్లతో మాట్లాడుతూ అన్నారు. నవగ్రహాలలో ఒకరైనా తెలంగాణా వారున్నారా అని ప్రశ్నించారు. ఒకవైపు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డికి బేషరతుగా పూర్తి మద్దతు ప్రకటిస్తూనే ఈ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ఆయన అనుసరిస్తున్న విధానాలపై పరోక్షంగా దాడి చేశారు. టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పు తరువాత అధికార్లు అనుసరించిన విధానాలపై వేలెత్తి చూపుతూ మాట్లాడిన మొదటి వ్యక్తి విజయవాడ ఎమ్. పి. లగడపాటి రాజగోపాల్ కాగా మరో వ్యక్తి ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి............

డా. జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారు కొత్తగా శాసన సభకు వచ్చిన వ్యక్తి కాదు. తొమ్మిది సంవత్సరాలు మంత్రిగా పని చేశారు. గతంలో కూడా శాసనసభ్యునిగా వున్నారు. ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటి సర్? ఈ శాసనసభ ఆయన ఒక్కరి కోసం కాదు. వారు ముందు బెంచీలో కూర్చొని అరుస్తూ వుంటే ఎలా సార్? దీనిని మీరు కంట్రోల్ చేయాలి సర్. వారు మాట్లాడుతున్నప్పుడు మేము చాలా శ్రద్ధగా విన్నాము. కానిఒక సీనియర్ శాసనసభ్యులైన పురుషోత్తమ రెడ్డి గారు మాట్లాడుతున్నప్పుడు ఒక బఫూన్‌మాదిరిగా, ఒక జోకర్‌మాదిరిగా కామెంట్స్ చేస్తుంటే మంచిగా వుంటుందా? ఈ విధంగా మాట్లాడుతూ మా జిల్లా గౌరవం తీస్తున్నారు. ఇది పద్ధతి కాదు. మీరు దీనిని కంట్రోల్ చేయాలి సర్. కంట్రోల్ చేయకపోతే సభ సరిగా నడవదు. ఇది పద్ధతి కాదు సర్. యు హేవ్ టు కంట్రోల్ సర్.దయచేసి మీరు సభను మీరు కంట్రోల్ చేయండి సర్.
(బఫూన్ అని, జోకర్ అని మాట్లాడినందుకు తెలుగుదేశం సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మాట్లాడసాగారు.)

MR. SPEAKER: I am expunging it.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ఆయన డాక్టరేట్ తీసుకున్నారు. అంటే మందుల డాక్టర్ కాదు. పి హెచ్ డి. డాక్టర్ అని చెబుతున్నారు కాని ఎక్కడ డాక్టరేట్ తీసుకున్నారో తెలియదు. కాని ఆయన బఫూన్ అని మాట్లాడడం సమంజసమేనా? ఆయనకు మంత్రి పదవి రావడం లేదని పూర్తిగా మతి చలించి వున్నారు. అందుకే పూర్తిగా ముఖ్యమంత్రి గారి దృష్టిని ఆకర్శించాలని ఈ విధంగా మాట్లాడుతున్నారు. I can teach lessons to such fellows. నేను మాట్లాడిన దాన్లో ఎక్కడైనా తప్పు వుంటే సంబంధించిన వాళ్లు మాట్లాడతారు. ఇదేమిటి సర్, ఇంత విచ్చలవిడిగా మాట్లాడడం ? ఇలా మాట్లాడడానికి ఆయనకు ఎవరిచ్చారు అధికారం? నేను మాట్లాడిన దాన్లోతప్పు ఏదైనా వుంటే చెప్పమనండి.

MR. SPEAKER: Please take your seat. Please get into the subject now.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః మైసూరా రెడ్డి గారు చెప్పింది మీరు అధికారంలోకి వస్తే తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా ఐదేళ్లలో కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు నీళ్లిస్తామని, అలాగే గాలేరు, నగరి మొదటి దశనుమూడేళ్లలో పూర్తి చేస్తామని, అదేవిధంగా తుంగభద్ర సామర్థ్యాన్ని పెంచిఆయకట్టు ద్వారా సక్రమంగా నీళ్లిస్తామని చెప్పారు. ఇప్పుడు మేము చేస్తున్నవేఅప్పుడు ఆయన అన్నారు. ఇప్పుడు మీవైపుకు వచ్చాక ఏ విధంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారంటున్నారు. ఇక్కడ వుంటే ఒక తీరు అక్కడ వుంటే ఒక తీరు మాట్లాడతారా? సీతాపతి అంటే చాపే గతి అన్నారు. ఈ సీతాపతి గారిని ఎవరండీ మేము తీసుకొచ్చామా? ఎవరు తీసుకొచ్చారండీ? సీతాపతిని చంద్రబాబు గారే తీసుకొచ్చారు. అప్పుడేమో మంచివాడన్నారు. ఇప్పుడేమో మంచివాడు కాదా? అంటే తాను మునిగింది గంగ, ఇతరులు మునిగింది తుంగ నా? మీ దగ్గరున్నప్పుడు మంచివాడు, సమర్థుడు, నీతిపరుడు, ఇక్కడికి వస్తే సమర్థుడు కాకుండా అవినీతిపరుడు అయిపోతాడా? అనడానికి ముందు కొంచెమైనా ఆలోచించాలని అనిపించదాండీ? ఇక నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు. ముగిస్తాను.

రాజశేఖర రెడ్డి గారిని, చంద్రబాబు గారిని నేను చాలా కాలం నుంచి చూస్తున్నాను. నేను మంత్రిగా వున్నప్పుడు వారిద్దరూ యూత్ కాంగ్రెస్‌లో వుండేవారు. అప్పట్లో రాజశేఖర రెడ్డి గారి తండ్రి రాజారెడ్డి గారికి బైరైటీస్ వుండేవి. నాకు ఎక్సైజ్ తోపాటు మైన్స్ శాఖ కూడా వుండేవి. నేను వచ్చిన తరువాత కొన్ని బైరైటీస్ లీజ్‌కు ఇవ్వడం జరిగింది. అప్పటికి రాజశేఖర రెడ్డి గారు రాజకీయాల్లో లేరు. అప్పటికే ఆయన ఆస్తిపరుడు. చంద్రబాబు గారు ఏ విధంగా వుండేవారండీ?మరి ఇప్పుడుఎట్లా వున్నారండీ?

(అంతరాయం)

మనం ఇక్కడ ఏదైనా మాట్లాడితే ఎట్లా కోపంగా మాట్లాడారో చంద్రబాబు గారు. వేల కోట్ల రూపాయలు తిన్నారు మీ ముఖ్యమంత్రి గారు అని? మనం ఈ విధంగా నువ్వు ఇంత తిన్నావు, ఆయన ఇంత తిన్నాడు అని ఇలా మాట్లాడుకుంటుంటే ప్రజల దగ్గరకు మనం పోయినప్పుడుమనల్ని ఊంచుతారు(ఉమ్మిస్తారు) రాజకీయనాయకులంటేనే లంచగొండి వారని అవినీతి పరులని ప్రజలల్లో చెడ్డపేరుంది. అందుకే ఎంత కాలమండీ ఈ విధంగా అందర్నీ అనడం? అందువల్ల రాజకీయ నాయకులు రాజకీయాల్లోకి రాకముందున్న ఆస్తులేమిటి? రాజకీయాల్లోకి వచ్చిన తరువాత వున్న ఆస్తులేమిటి అన్న లెక్కలు తీయించవలసిన అవసరముంది. స్పీకర్ గారూ, దయచేసి ఆ వివరాలు తీయించండి. దీనిని మాత్రం తప్పకుండా చేయాల్సివుంది. అందుకే ప్రజల్లో మన మీద అపనమ్మకం ఏర్పడింది. రాజకీయనాయకులు లంచగొండులనే పేరు వచ్చింది. ఈ అపనమ్మకాన్ని మనం దూరం చేయాల్సిన అవసరముందని మనవిచేస్తున్నాను.ఇక పెద్ద ప్రాజెక్టులు బాగానే వున్నాయి. మీడియం ప్రాజెక్టులకు మరియు చిన్న తరహా ప్రాజెక్టులకు కూడా ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరముంది. మేజర్ మరియు మీడియమ్ ఇరిగేషన్ మంత్రి గారు మా తెలంగాణా వారే. అదేవిధంగా మైనర్ ఇరిగేషన్ మంత్రి గారు కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన వారే. కాబట్టి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణా ప్రాంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని సత్వరమే పూర్తి చేయడంలో శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. తెలుంగాణా ప్రాంత ప్రాజెక్టులకు అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలను సేద్య యోగ్యం చేయాలని కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, శాసన సభ సమావేశాలలో ఈ మధ్య కాలంలో ఒక షార్ట్ డిస్కషన్ పైన ఆరు రోజుల పాటు మనం డిస్కస్ చేసుకుంటున్నాము. ఆరు రోజుల తరువాత ఈ రోజున సాయంత్రం ఆరున్నర గంటల సమయానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. చాలా మంది మిత్రులు మాట్లాడారు. ముఖ్యంగా ఏదైనా ప్రధాన అంశం చర్చకు వచ్చినప్పుడు ఎక్కువగా ప్రతిపక్షానికి అవకాశం ఇచ్చి, ఆ ప్రతిపక్షం ఏమి చెబుతుందో, వారి వాదనలో ఎంత సత్యముందో, దానిని ఏ విధంగా సరిచేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఆలోచన చేయవలసిన అవసరముంది.
సా.6.30

కాని ఇక్కడ వాతావరణం ఇంకొక రకంగా వుంది. ప్రతిపక్షం ఏమి చెప్పినా మీరు ఏమి చేశారు, మీ పరిస్థితి ఏమిటి అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయో తప్ప దాంట్లో వున్న వాస్తవాలు ఏమిటి, అవాస్తవాలు ఏమిటని తెలుసుకునే ప్రయత్నం ప్రభుత్వం గట్టిగా చేస్తున్నట్లుగా నాకు కనిపించడం లేదు. అయినా మాధర్మం మేము నిర్వహిస్తాం . ప్రజల తరపున మాకున్నటువంటి సందేహాలను, మాకున్నటువంటి అనుభవంతో మీముందు పెట్టదలుచుకున్నాం . దయచేసి ప్రభుత్వం తరపున వాళ్లు వీటికి సరైన సమాధానం ఇస్తారని నేను భావిస్తున్నాను.

ఈ ప్రధానమైన అంశంపై చర్చలోకి వెళ్లేముందు ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. ఈ ప్రభుత్వం ఎన్నికలలో గెలిచిన తర్వాత తనయొక్క పాలసీ క్రింద సాగునీటికి మేము అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని చెబుతూ వచ్చారు. సహజంగా ఒక రాజకీయ పార్టీ ఏదైనా ఒక సబ్జెక్ట్‌ను తీసుకుని, ఎన్నికలలో తాను ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకోవాలని తాపత్రయపడడంలో తప్పు లేదు. ఆవిధంగా మీరు సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ కూడా పూర్తి చేస్తామని చెప్పి ఒక కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఇదేదో బడ్జెటు సెషన్‌లో చాలా కార్యక్రమాలలో ఒక కార్యక్రమంగా వుంటే మనం ఏదో ఒక సెషన్‌లో దాన్ని మాట్లాడుకునేవాళ్లం . కాని ఈనాడు అతి పెద్ద ప్రధానాంశంగా, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, ఎప్పుడూ లేని విధంగా ఒక ప్రయత్నం మీరు చేయదలుచుకున్నారు. తప్పనిసరిగా మీ ప్రయత్నం దిగ్విజయం కావాలని మేము కూడా కోరుకుంటున్నాం . ప్రాజెక్టులు పూర్తి కావాలని, ప్రాజెక్టులు రావాలని మేము కోరుకుంటున్నాం . అయితే ఇక్కడ వున్న వారందరూ కూడా యావత్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే, యావత్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే సభ ఇది. ఈ సభలో చర్చ జరుగుతున్నపుడు ఖచ్చితంగా మౌలికమైన అంశాలను కూడా మనమందరమూ ఆలోచించవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ఇది మామూలుగా, ఆశామాషీగా తీసుకునే సబ్జెక్ట్ మాత్రం కాదని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను . ఎందుకంటే భారతదేశ స్వాతంత్ర్య అనంతరం ఇంతవరకు దేశంలో రూ.88వేల కోట్లతో మనం యావత్ భారతదేశానికి ప్రాజెక్టులు కట్టాం . కాని ఈనాడు ఒక ప్రభుత్వం ధైర్యం చేస్తోందో, తెలిసి చేస్తోందో, తెలియక చేస్తోందో తెలియదు గాని మొత్తం ప్రాజెక్టులన్నింటినీ రూ. 46వేల కోట్లతో ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని చెబుతోంది. రూ. 46వేల కోట్లని వాళ్లు అంటున్నారు గాని, నా దృష్టిలో రూ. 60, 70 వేల కోట్లవరకు అవుతుంది. ఇది తప్పనిసరిగా రికార్డులో వుండాలని నేను ముందే చెప్పదలుచుకున్నాను. రూ. 60, 70వేల కోట్ల వరకు అవుతుంది. ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మన ముందుకు వస్తున్నారు. దాంట్లో లోతుకు వెళ్లే ముందు కొన్ని మౌలికమైన ప్రశ్నలకు జవాబు చెప్పాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఏదైనా ప్రాజెక్టు నిర్మించేటపుడు ముందు మూడు విషయాల మీద లోతుగా ఆలోచన చేయాలి. నీళ్లున్న దగ్గరే ప్రాజెక్టులు కడతాం . Water availability is the most important aspect here. మనకు నీటి లభ్యత ఏమేరకుందో ఆలోచన చేయాలి. నీటి లభ్యత వున్న తర్వాత ఏ ప్రాంతంలో మనం ప్రాజెక్టు కట్టాలి, నీటి లభ్యత వున్న ప్రాంతాలలో మనం ఏవిధమైన ప్రాజెక్టులు తీసుకోవాలి, అది ఏఏ ప్రాంతాలకు ఏవిధంగా ఉపయోగపడుతుంది, అదే విధంగా ప్రాజెక్టుల డిజైన్స్, క్లియరెన్స్‌లు ఎలా వుండాలనే తదితర అంశాల గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. నీరున్న చోట్లల్లా ప్రాజెక్టులు కడతామంటే సాధ్యం కాకపోవచ్చు . ఆవిధమైన అంశాలను కూడా పరిగణ లోకి తీసుకోవాలి. మూడవది–ఫైనాన్సెస్. ఇన్ని వున్న తర్వాత డబ్బు లేకపోతే మీరు ప్రాజెక్టులు నిర్మించడం సాధ్యం కాదు. కనుక ఫైనాన్సెస్ చాలా ముఖ్యం . అయితే ఈరోజు ముఖ్యమంత్రిగారిని, లేకపోతే ప్రభుత్వంలో వున్న పెద్దలు ఎవరు మాట్లాడినా, ఇంతకు ముందు కొంతమంది శాసనసభ్యులు మాట్లాడినా అందరూ ఒకటే చెబుతున్నారు. ఒక దివ్యమైన ఆలోచన వచ్చింది, ఎక్కడి నుంచి వచ్చిందో, ఏమి ధైర్యంతో చెబుతున్నారో గాని ముఖ్యమంత్రిగారు మాత్రం ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని చెబుతున్నారు. ఎవరో బయట తెలియని వ్యక్తులో, ఇంకొకరో ఆవిధంగా మాట్లాడితే నేను అంగీకరిస్తాను. శాసనసభలో శాసనసభ్యులుగా, శాసనకర్తలుగా వున్న మనం, ఈనాడు బడ్జెటు పాస్ చేయవలసిన వాళ్లం, మన అనుమతి లేనిదే రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని పరిస్థితికి

కారకులమైన మనం, ఏదో రకంగా తెలియనట్లుగా మాట్లాడడమన్నది దురదృష్టకరం . ఖచ్చితంగా మనం తెలుసుకోవలసిన అవసరం వుంది. ఇన్ని ప్రాజెక్టులు కడుతున్న మనకు వచ్చే నిధులేమిటి? ఈ శాసనసభలో ఏవిధంగా మనం నిధులను సమకూర్చుకోదలుచుకున్నాం, మనం ఏవిధంగా వీటిని కంప్లీట్ చేయదలుచుకున్నామో ఆలోచన చేయాలి కదా! ఇదేదో రాజశేఖర్ రెడ్డిగారి సొంత కార్యక్రమం కాదు. ఇది యావత్ మనందరికీ సంబంధించిన కార్యక్రమం . కనుక మీరు నిధులు ఏవిధంగా తీసుకొస్తారు, ఏవిధంగా నిధులను సమీకరిస్తారో చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాడు సభలో అనుభవం వున్న పెద్దలు రోశయ్యగారున్నారు. నేను వారిని ఎప్పుడు కలిసినా ఒకటే అడుగుతుంటాను, మీదగ్గరకు ఫైళ్ళ్ వస్తున్నాయా, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చినపుడు మీరు చూస్తున్నారా అని చాలాసార్లు రోశయ్యగారిని కలిసిన చోట్లల్లా అడుగుతుంటాను. ఎందుకంటె మాకు కొన్ని అనుమానాలున్నాయి, వాటిని నివృత్తి చేయవలసిన అవసరం వుంది. There is something called financial discipline in the country as well as in the State. మీరు ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఫైనాన్సెస్ ఏవిధంగా ప్రొవైడ్ చేయబోతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. ఈనాడు రూ. 46వేల కోట్లు కావాలని రఫ్‌గా చెబుతున్నారు, అది లైన్ ఎస్టిమేటో, ఏమి ఎస్టిమేటో, ఆ 46 వేల కోట్లకున్న శాంక్టిటీ ఏమిటో మాకు ఇంతవరకు అర్థం కావడం లేదు. గతంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రూ. 46 వేల కోట్లతో 30 ప్రాజెక్టులు కడతామని చెప్పారు. తర్వాత రూ. 46 వేల కోట్లతో 26 ప్రాజెక్టులని చెప్పారు. అసలు ఆ 46 సంగతేంటో ఎవరికీ తెలియదు. ఫైనాన్స్ డిపార్టుమెంటుకేమైనా తెలిస్తే తెలియాలి. లేకపోతే వాళ్లకు అడ్వయిజ్ చేస్తున్న వారికైనా తెలియాలి. ముఖ్యమంత్రిగారికి ఆ ఫిగర్ ఎలా వచ్చిందో చెప్పవలసిన అవసరం వుంది. రూ. 46వేలకోట్లకే మనం ఈనాడు ఖచ్చితంగా నిలబడి వున్నా ఈ ఫైనాన్సెస్‌ను ఎక్కడి నుంచి మోబలైజ్ చేయదలుచుకున్నారో చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నా దగ్గర గవర్నర్స్ అడ్రస్ వుంది. ఫస్ట్ ఈ గవర్నమెంటు రాగానే గవర్నర్ అడ్రస్‌లో చెప్పారు, మేము ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని చెబుతూ ప్రాజెక్టులను కూడా మెన్షన్ చేశారు. ఆ తర్వాత బడ్జెటు స్పీచ్‌లో కూడా ఇదే ప్రాజెక్టుల గురించి మెన్షన్ చేశారు. అప్పుడు నేనన్నాను, ఇంత పెద్ద డిబేట్ జరుగుతోంది, దీనికి సంబంధించి చాలా వివరాలు కావాలని అడిగితే, ఇది కోర్టులో వుంది, ఛాలెంజెస్ చేసుకున్నామన్నారు. ఆ తర్వాత రోశయ్యగారు చెప్పారు , లేదు అసెంబ్లీలో మాట్లాడుకుందామన్నారు. ప్రభుత్వం తరపున మేమే డిబేట్ ఇనీషియేట్ చేస్తామని పెద్దలు చెప్పారు. కనుక సహజంగానే చాలా విషయాలు చెబుతారేమో, వాళ్ల స్టేటుమెంటులో చాలా విషయాలు మన ముందుకు వస్తాయని మేము ఊహించాం . కాని స్టేటుమెంటులో ఏముంది? మీరు గత ఏడెనిమిది నెలల క్రితం ఏదైతే చెప్పారో అదే మాట ఈనాడు స్టేటుమెంటులో చెబుతున్నారు. కాకపోతే ఆ స్టేటుమెంటును సీతాపతి గారు వ్రాసిచ్చారో, శర్మగారు వ్రాసిచ్చారో తెలియదు గాని దానికి నీళ్లు గంగేచ, యమునేచ, గోదావరేచ అని యాడ్ చేశారే తప్ప ఫైనాన్సెస్ గురించి చెప్పడం లేదు. మీరు ఎక్కడి నుంచి ఈ ప్రాజెక్టులకు ఇంతవరకు ఫైనాన్సెస్ మోబలైజ్ చేశారు? ఇప్పటికే ఏడు నెలల కాలం అయిపోయింది. ఈ ఏడు నెలల కాలంలో ఏడు ప్రాజెక్టులకు ఒక ఏడు వేల కోట్లు తెచ్చామని, లేకపోతే ఏడు వందల కోట్లు తెచ్చామని ఒక్క విషయమైనా ఇందులో మెన్షన్ చేశారా? అని అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టులన్నింటికి క్లియరెన్స్ కావాలి. ఈ ఏడు నెలల కాలంలో ఒక్క ప్రాజెక్టుకైనా మీరు క్లియరెన్స్ తేవడానికి కనీసం ఎఫర్ట్స్ ఏమైనా పెట్టారా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ఈ విషయం గురించి ఎంతో సీరియస్‌గా డిస్కస్ చేస్తున్నాం ఇక్కడ, కాని ఈనాటి వరకు మీరు ఒక్క ప్రాజెక్టుకు సంబంధించిన ఫైనాన్సెస్ గురించైనా మాట్లాడారా? ప్రాజెక్టు ఫైనాన్సెస్‌కు నాలుగైదు సోర్సెస్ వుంటాయి. ఎక్సటర్నల్ సోర్స్ వుంటుంది, వరల్డ్ బ్యాంక్, జెబిఐసి, ఎక్సటర్నల్ గవర్నమెంట్స్ సోర్స్, ఇంకా గవర్నమెంటు ఏజన్సీస్, అదే విధంగా బ్యాంక్స్ నుంచి సోర్సెస్ వున్నాయి. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏజన్సీస్ నుంచి గాని, ఎల్ఐసి గాని ఇతర ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుంచి మనం ఫైనాన్సెస్ తెచ్చుకుంటుంటాం . ఆ తర్వాత మన ఓన్ బాండ్స్ ద్వారా, అదే విధంగా బడ్జెట్ క్రింద కొంత ఫైనాన్సెస్ ఏర్పాటు చేసుకుంటాం . ఇవి తప్ప మీరు ఎక్కడి నుంచి తీసుకొస్తారు? ఏదో చేస్తాం, ఎక్కడినుంచో తెస్తామంటే ఎక్కడి నుంచి తెస్తారు? ఈ శాసనసభకు, ఈ రాష్ట్ర ప్రజలకు మీరు ఏవిధంగా నిధులు తీసుకొస్తారో చెప్పకుండా ఏదో రకంగా తీసుకొస్తాం, ప్రాజెక్టులు

కట్టేస్తామంటే ఎలా నమ్ముతామో ఒకసారి ఆలోచన చేయాలి. దాని మీద వివరణ కోరుతున్నాను. ఈరోజు ఎక్స్టర్నల్ ఏజన్సీస్‌గాని, వరల్డ్ బ్యాంకు గాని, జెబిఐసి గాని, మీరు అడిగినటువంటి ఆస్ట్రియన్ గవర్నమెంటుగాని, మీరు చెబుతున్న ఎగ్జిమ్ బ్యాంకు గాని వీటి నుంచి ఫైనాన్సెస్ తీసుకొస్తామని ఈరోజు ఒక రకంగా, రేపు ఒక రకంగా మాట్లాడుతున్నారు. First of all, the officers those who are listening to my speech, please kindly advise this Government.

సా.6.40

చరిత్రలో ఎప్పుడైనాసరే ప్రాజెక్ట్‌లకు ఏ క్లియరెన్స్ లేకుండా ఏ రాష్ట్రంలో, ఏ దేశంలో ఇచ్చారో తెలియచేయాలో కోరుతున్నాను. ఏ ఏజన్సీ అయినా ఆల్ క్లియరెన్స్ లేకుండా ఇచ్చిందేమో తెలియచేయాలి. ఆ తరువాత విషయం ఇంటర్నల్ ఫైనాన్సెస్. గవర్నమెంట్ ఇండియాగాని, వారి ఏజన్సీస్‌గాని లేక బ్యాంక్స్‌గాని, ఇవన్నీ ఎటువంటి అనుమతులు లేకుండా బ్యాంక్స్‌లు, ఎల్.ఐ.సి. మొదలగు సంస్థలు ఎటువంటి క్లియరెన్స్‌లేకుండా ఏవిధంగా ఆర్థిక సహాయం చేయగలరో తెలియచేయాలని కోరుతున్నాను. బాండ్స్‌ద్వారా నిధులు సేకరిస్తామని అంటున్నారు. ఈమధ్య కాలంలో నేను జైరామ్ రమేష్‌గారి స్టేట్‌మెంట్ చూశాను. గౌరవ ముఖ్యమంత్రిగారు, మిగిలినవారు మాట్లాడుతూ తాము బాండ్స్ రైజ్ చేస్తామని చెప్పారు. అధ్యక్షా, బాండ్స్ రైజ్ చేయాలంటే దానికి కొన్ని పారామీటర్స్ ఉన్నాయి. మేము కూడా బాండ్స్ రైజ్‌చేయటానికి ఎటెంప్ట్ చేశాము. ఎంత కష్టపడ్డా రూ.400 కోట్ల కంటే ఎక్కువ రాలేదు. అది కూడా ఎప్పుడు వచ్చింది? There is a thing called rating. AAA+ ఉన్నప్పుడే రూ.400 కంటే ఎక్కువ మొబిలైజ్ చేయలేకపోయాము. అటువంటి బాండ్స్‌కు లిమిటేషన్ ఉన్నది. Beyond certain thing, you cann't go. దీనిని కూడా అర్థంచేసుకుంటారని, ఆలోచన చేస్తారని భావిస్తున్నాను.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకోకుండా, ఎటువంటి క్లియెరెన్స్ లేకుండా మేము ఎక్కడనుండైనా తీసుకువస్తామని మీరు ఏదైతే మాట్లాడుతున్నారో ఏవిధంగా తెస్తారు? సంవత్సరానికి మనం రూ.9,000 నుండి రూ.10,000 కోట్లు ఖర్చుపెట్టాలి. ఇందుకుగాను ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.4000 కోట్లు మాత్రమే పెట్టారు. నేను మంత్రిగారి స్టేట్‌మెంట్ చదివాను. దాంట్లో వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి మూడురెట్లు ఎక్కువపెడతామని ఏదో ఒక మాట చెప్పారు. ఆయన చూశారో, చూడలేదో లేక మరెవరు వ్రాసిఇచ్చారేమోగాని మూడు రెట్లంటే మరో రెండు నెలల్లో ఇదే సభలో బడ్జెట్ పై మాట్లాడబోతున్నాము. అంటే మంత్రిగారు దాదాపు రూ.10,000 కోట్లుగాని, రూ.15,000 కోట్లుగాని వచ్చే బడ్జెట్‌లో పెట్టబోతున్నామని చెబుతున్నారు. అది ఏవిధంగా చేయగలుగుతారో, అది ఏవిధంగా సాధ్యమో రెండు నెలల తరువాత ఇదే సభలో మాట్లాడదాము. మనకు ఈనాడు ఉన్న బడ్జెట్ ఎంత, ఎంతవరకు ఎడిషనల్‌గా ప్రొవైడ్‌చేయగలుగుతారు, ఉన్న లిమిటేషన్స్ ఏమిటి అనేవి తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆ విషయాలు స్పష్టంచేయాలని కోరుతున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏజన్సీస్, అదర్ ఏజన్సీస్ నుండి ఫైనాన్సెస్ మీరు తీసుకోదలస్తే అందుకు గవర్నమెంట్ గ్యారంటీ కావాలి.

ఈనాడు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కేకాకుండా హౌసింగ్‌కు, మరి ఏ ఇతర కార్యక్రమానికైనా ఆర్థిక సహాయం పొందాలంటే గవర్నమెంట్ గ్యారంటీ కావాలి. ఈరోజు మీరు మాట్లాడారు. రూ.500 కోట్లు ఆర్.ఐ.డి.ఎఫ్. నుండిగాని మరి ఏ ఇతర సంస్థనుండిగాని తీసుకువస్తున్నామన్నారు. దానికి కూడా గవర్నమెంట్ గ్యారంటీ కావాలి. గవర్నమెంట్ గ్యారంటీకి ఏదైనా లిమిటేషన్ ఉన్నదా? లిమిటేషన్ ఉన్నది. అన్‌ఫార్చ్యునేట్‌గా మొన్న జరిగిన పార్లమెంట్ మెంబర్స్ సమావేశంవరకు ముఖ్యమంత్రిగారికి ఈ విషయం తెలుసో లేక తెలియదో అనే విషయం రీసెంట్‌గా నేను పేపర్లో చూశాను. There is something called a limitation to guarantee. 9% జి.ఎస్.డి.పి.కంటే ఎక్కువగావెళ్లి మీరు ఇష్టానుసారంగా బ్యాంక్ గ్యారంటీ తెచ్చుకోగలరా? ఆ విషయం కూడా చెప్పాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుండి నేరుగా తీసుకువస్తామని

అంటున్నారు. ఇంతవరకు స్పెసిఫిక్‌గా ఒక్క రూపాయికైనా కేంద్రప్రభుత్వంనుండి మీరు ప్రామిస్ తీసుకోగలిగారా? They themselves are in a problem. వారు కూడా 1.5% జి.ఎస్.డి.పి.కి మించి ఎక్కడనుండి ఫైనాన్సెస్ తెస్తారో వివరణ ఇవ్వాలి.

ఫైనాన్సెస్ టైఅప్ లేకుండా, ఫైనాన్సెస్ ఎక్కడనుండి తెస్తారో తెలియకుండా అగమ్యగోచరంగా టెండర్స్ పిలుస్తున్నారు. ఒకవేళ ప్రాజెక్ట్స్‌గురించి ఎఫర్ట్స్‌పెడితే అది వేరే సంగతి. 7, 8 నెలలు అవుతున్నది. ఏ ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా ఇంతవరకు ఈ ప్రభుత్వం టైఅప్ చేసుకోలేదు. ఫైనాన్సెస్ ఎక్కడనుండి వస్తాయో తెలుసుకోకుండా అగమ్యగోచరంగా, ఆదరాబాదరాగా టెండర్స్ ఈనాడు పిలవటమేకాకుండా పిలిచినవారందరికీ కూడా టెండర్స్ అవార్డ్ చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో తెలియచేయాలి. దీని వెనకాల ఏమేమి ఉన్నదో మీరు ఆలోచించాలి. ఈ రోజు మీరు కాంట్రాక్ట్స్ అవార్డ్ చేస్తున్నారు. అడ్వాన్సెస్ ఇచ్చేస్తున్నారు. అధ్యక్షా, మన ప్రాజెక్ట్‌లు ఆకాశంలో కడతామా? ప్రాజెక్ట్‌లు భూమి మీదే కడతాము. ఇంతవరకు ల్యాండ్ ఎక్విజిషన్ జరగలేదు. ల్యాండ్ ఎక్విజిషన్ లేకుండా, ల్యాండ్ ఓనర్ మీకు ల్యాండ్ హేండోవర్ చేయకుండా, కాంట్రాక్టర్‌కు ఆ ల్యాండ్ ఇవ్వకుండా అడ్వాన్స్‌లు ఇచ్చిన తరువాత మీరు ప్రాజెక్ట్‌లు కడతామంటే సాధ్యమా? ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో గతంలో మనమెన్ని బాధలుపడ్డామో తెలిసిన విషయమే. అక్కడి రైతాంగం, అక్కడ ఉన్న నాయకులు, అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే ఈ ల్యాండ్ ఎక్విజిషన్ అంత సులభమా? ఎన్నిసార్లు ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్స్‌పెట్టినా ఎంతవరకు మనం సక్సెస్‌ఫుల్‌గా చేసుకోగలిగాము? ఈ విషయంలో మనకు ఒక చరిత్ర లేదా? ఈ రోజు క్రొత్తగా ప్రాజెక్ట్‌లు కడుతున్నామా? ల్యాండ్ ఎక్విజిషన్ పరిపూర్ణంగా చేయకుండానే ఈరోజు కాంట్రాక్ట్స్, అడ్వాన్సెస్ ఇచ్చేశాము. రేపు వారు ఆర్బిట్రేషన్‌కు వెళతారు. అయ్యా, ఈనాడు ప్రభుత్వం మాకు ల్యాండ్ హేండోవర్ చేయలేదు, అందువల్ల మేము కంప్లీట్ చేయలేకపోయాము, నాకు ఇచ్చిన 5% అడ్వాన్సెస్ కూడా ఖర్చులక్రిందే పోయాయంటే మీరు సమాధానం చెబుతారా? ఏమాత్రం క్లారిటీలేకుండా ఈ ప్రాజెక్ట్‌లను చేపడుతున్నారనేది మా అభియోగం మాత్రమే కాదు సత్యం కూడా. ఇక్కడ మనం శాసనసభలో కూర్చుని నువ్వెంత, నేనెంత అనుకోవటం కాదు. నేను దొంగ, నువ్వు దొం గ అనుకోవటం కాదు. ఇంతపెద్ద వ్యవహారం చేసినప్పుడు బేసిక్ ఫండమెంటల్స్‌గురించి మాట్లాకుంటున్నామా అనేది నాయొక్క ఉద్దేశ్యం. దానిని మీరు క్లారిఫైచేయాలి.

అధ్యక్షా, మన డిపార్ట్‌మెంట్‌కు ఒక చరిత్ర ఉన్నది. At the most Rs.1500 crores to Rs.2000 crores వర్క్స్ మాత్రమే వీరు చేయగలరు. ఎట్టి పరిస్థితుల్లో ఇది రూ.3,000 కోట్లకు మించదు. మనకు ఉన్న మెషినరీ ఆవిధంగా ఉన్నది. కాని మీరు ఇచ్చిన విధానం ప్రకారం ఈరోజు రూ.10,000 కోట్లకు మించి ఖర్చుచేయాలి. 6, 7 నెలలు అయిపోయింది. మీకు ఇంకా ఉన్నది నాలుగున్నర సంవత్సరాలు మాత్రమే. ఒకవేళ మీరనుకున్నట్లు సహాయంవచ్చి డబ్బు అందినప్పటికీ ఈ ప్రాజెక్ట్‌లను మీరు అనుకున్న సమయంలోపల క ంప్లీట్‌చేయగలరా? మనకున్న మిషనరీ ఆ పని చేయగలదా? దీనికి జవాబు చెప్పాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఫైనాన్సెస్ ఒకవైపు ప్రాబ్లమ్‌గా ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న స్టేట్‌మెంట్స్, వారు క్రియేట్ చేస్తున్న గందరగోళ పరిస్థితి మరోలా ఉంది. దానివల్ల ప్రాంతాలలో అనేక రకమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈనాడు కృష్ణానది తీసుకుంటే మనకు ఉన్న బచావత్ అవార్డ్ ప్రకారం 811 టి.ఎం.సి.లు మనం వాడుకోవాలి. అయితే 1100 టి.ఎం.సి.లవరకు వెళ్లిపోయాము. మనకు ఉన్న ప్రాజెక్ట్స్‌కానీయండి, ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్‌లు కానీయండి, మరే ఇతర ప్రాజెక్ట్‌లు కలుపుకుంటే 1100 టి.ఎం.సి.లవరకు మనం వెళ్లిపోయాము. ఎక్కడకు వెళ్లినా మనం ఎనౌన్స్ చేసుకుంటూ ముందుకుపోతున్నాము.

వాటర్ ఎవైలబిలిటిపైన కూడా మీరు జవాబుచెప్పాలి. వాటర్ ఎవైలబిలిటి ఎట్లా తీసుకువస్తారో చెప్పలేదు. కృష్ణానదిపైన మీరు తీసుకువస్తున్న ప్రాజెక్ట్స్ మూలంగా కృష్ణాజలాలను ఆల్‌రెడి ఉపయోగించుకుంటున్న ఆయకట్టులో గందరగోళ పరిస్థితి ఏర్పడుతున్నదనే సంగతి మీరు గుర్తించాలి. మీరు చేస్తున్న విధానాలవల్ల ఈనాడు నిజాంసాగర్‌కు ఏగతి పట్టిందో అదే గతి

నాగార్జునసాగర్ క్రింద ఉన్న కృష్ణా డెల్టాకు కూడా పడుతుంది. మన ఇష్టానుసారంగా ఎటుపడితే అటువైపు విషయాన్ని మళ్లిస్తున్నాము. దీనిలో మీరు ఆలోచించవలసిన విషయం ఉన్నది. మనం ఎడిషనల్ ఏమి ఇఫర్ట్స్ పెడుతున్నాము? ఒకవైపు మరలా కమిటి కూర్చోబోతున్నది. దానిపైన రేపు సిట్టింగ్స్ జరగబోతున్నాయి. మన వాదనను ఏవిధంగా దాం ట్లో విన్పించబోతున్నాము? నా సలహా ఏమంటే మనకు ఉన్న బచావత్ అవార్డ్‌ను దృష్టిలో పెట్టుకుని రేపు వచ్చే డిస్ట్రిబ్యూషన్‌లో కూడా అవుటాఫ్ సెటిల్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. రాజకీయంగా కర్ణాటక, మహారాష్ట్రలలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది. రాజకీయంగా సెటిల్‌మెంట్ చేసుకోవటమే మనకు శ్రేయస్కరం తప్ప మనం అనవసరంగా ఇతర విషయాలలోకి వెళ్లినట్లయితే లేనిపోని సమస్యలు వస్తాయి. రెండవ ప్రధానమైన విషయం ఏమంటే గోదావరి నదిలో ఈనాడు వాటర్ ఉన్నది. 1480 టి.ఎం.సి.ల వాటర్ ఎవైలబిలిటి ఉన్నది. దాంట్లో ఆల్‌రెడి 740 టి.ఎం.సి.ల నీటిని ఎగ్జిస్టింగ్ ప్రాజెక్ట్స్ క్రింద వాడుకుంటున్నాము. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కానీయండి, అదేవిధంగా గోదావరి డెల్టా కానీయండి, ఇతర ప్రాజెక్ట్‌లు కానీయండి, వీటన్నింటి క్రింద 740 టి.ఎం.సి.లు వాడుకుంటున్నాము.
సా 6.50

ఇక మిగతా అన్నీ కూడా ఈ రోజు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు. 115 టి.యం.సిలు మనకు ఇంకా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు మనం ఈనాడు పెట్టుకున్నాము. రిమైనింగ్ మనకు వున్నటువంటి 600 టియంసిలు వున్నాయో, ఏవైతే మనం ఈ 600 టియంసిలు ప్రతి ప్రాజెక్టు వారీగా కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్లంపల్లి కానివ్వండి, గోదావరి లిఫ్ట్ కానివ్వండి, ఆ తరువాత ఇచ్చంపల్లి గానివ్వండి, మనకు వచ్చేటటువంటి పోలవరం గాని, దుమ్ముగూడెం కానివ్వండి ఈ విధంగా అన్నీ కూడా మనం ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకున్నాము. ఆ విధంగా ప్రాజెక్టులన్నీ చేపట్టాలనే దృఢ సంకల్పముతో మనం వున్నాము. ఇటువంటి సందర్భములో ఇటువంటి కొత్త ఆలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది. దుమ్ముగూడెం నుండి మనం 200 టియంసిలు మేము కృష్ణాకు తీసుకువెళతాము. ఇక్కడి దుమ్ముగూడెం నుండి టోటల్ 200 టియంసిల వాటర్, 198 టియంసిలు అని రాశారు. బాటా కంపెనీ వారు రాశారు. ఎందుకంటే 200 టియంసిలు కాదని 198 టియంసిలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చేశారు. ఆరున్నర వేల కోట్ల రూపాయలు అవుతుందని అడ్మి నిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. దుమ్ముగూడెం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు ద్వారా ఖమ్మంలో కొద్ది ప్రాంతానికి సాగునీటిని ఇవ్వాలని మా ప్రభుత్వం భావించింది. ఈనాడు కొత్తగా ఎప్పుడూ, ఎవరికీ రాని ఆలోచన ఎలా వచ్చిందో ఒకసారి ఆలోచన చేయండి. దుమ్ముగూడెం నుండి మొత్తం డైవర్షన్ స్కీం తీసుకొని పోయి ఐదు లిఫ్ట్‌లు అధ్యక్షా, ఇక్కడ చాలామంది మంత్రులు వున్నారు. ఏ విధంగా ఈనాడు ఈ యొక్క ప్రాంతాల గురించి మాట్లాడే మంత్రులు వున్నారు. వీరు రిపోర్టును ఎంతవరకు చదివారో నాకు తెలియదు గాని దుమ్ముగూడెం డైవర్షన్ స్కీం గురించి 200 టియంసిల గోదావరి నీళ్లను తీసుకొని వెళ్లి ఐదు లిఫ్ట్‌ల తరువాత నాగార్జునసాగర్ నీళ్లను తీసుకొని పోయి టేల్‌పాండ్‌లో వేసి అక్కడి నుండి లిఫ్ట్ చేసి నాగార్జునసాగర్‌కి తెస్తామని చెప్పి ఒక బృహత్తర ఆలోచన రాజశేఖర్ రెడ్డి గారికి వచ్చింది అంటే మరి ఈ 200 టియంసిలు మీరు ఎక్కడి నుండి మలిపిన తరువాత ఏ ప్రాజెక్టు మీరు ఇందులో కట్ చేయదలచుకున్నారు? తెలంగాణాలో ఏడు జిల్లాలు వున్నాయి. అదే విధంగా గోదావరి బెల్ట్ లోపల మొత్తం క్యాచ్‌మెంట్ ఏరియా 77వేల హెక్టార్ల క్యాచ్‌మెంట్ ఏరియాలో గోదావరిలో 63 వేల హెక్టారులు తెలంగాణాలోని ఏడు జిల్లాలలో ఈ క్యాచ్‌మెంట్ ఏరియా వుంది. 84% of Godavari catchment area in Andhra Pradesh belonged to seven districts of Telangana. ఈ డిస్ట్రిక్ట్స్‌లలో కొన్ని ప్రాజెక్టుల కోసం మనం అన్నీ కూడా ఏర్పాటు చేసిపెడితే ఈనాడు ఏ ప్రాజెక్టును డ్రాప్ చేసి 200 టియంసిల వాటర్‌ను మీరు కృష్ణా డెల్టాకు మార్చదలచుకున్నారో మీరు జవాబు చెప్పాలని కూడా తెలియజేస్తున్నాను. ఈనాడు వున్న మంత్రులలో టిఆర్‌యస్ పార్టీకి చెందిన మంత్రులు చాలా మంది వున్నారు. నా తెలంగాణా, నా తెలంగాణా అని చెప్పే మహానుభావులు మంత్రివర్గములో వుండి ఈ యొక్క దుమ్ముగూడెం ఎట్లా శాంక్షన్ చేశారో మీరు కూడా జవాబు చెప్పవలసిన అవసరం వుంది. తమరు తెలియజేయవలసినదేమిటంటే ఏ ప్రాజెక్టును మీరు డ్రాప్ చేసి మీరు ఈ 200 టియంసిలను మీరు అక్కడ కన్వర్ట్ చేయదలచుకున్నారు. నిజంగా మీరు ఆ ప్రాంతానికి సాగర్ నుండి, కృష్ణా నుండి, ఒకవేళ గోదావరి నుండి కృష్ణాకు తీసుకువెళితే

ఆల్‌రెడీ మనకు వున్న బచావత్ ట్రిబ్యునల్ లోపట క్లియర్‌కట్ అవార్డ్‌లో వుంది. ఎప్పుడైతే 80 టియంసిలు మనం పోలవరం కట్టిన తరువాత మీరు కృష్ణాకు డైవర్ట్ చేస్తామన్నారో అదే టైంలో చాలా క్లియర్ కట్‌గా అవార్డ్‌లో చెప్పారు. 45,35 ప్రకారంగా ఖచ్చితంగా మనకు అక్కడ పోతుంది. 30 టియంసిల వాటర్ ఆటోమాటిక్‌గా వెళ్లిపోతుంది. మీరు కాదు, రేపు మరలా ఏదైనా అవార్డ్‌లో చూడబోతున్నారు. మరలా ఎప్పుడైతే గోదావరి నుండి 200 టియంసిల కృష్ణాకు ఒకవేళ మార్చినట్లయితే ఇంకొక 100 టియంసిల వాటర్ అక్కడ అప్పర్ ఏరియాలో ఇవ్వవలసిన పరిస్థితులు మనకు ఏర్పడినట్లయితే మనకు వున్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమి కావాలి? శ్రీశైలం తరువాత క్రింది ప్రాంతానికి అసలు నీళ్లు వస్తాయా? ఒకసారి మీరు ఆలోచన చేశారా? మీరు ఆలోచన చేయాలని చెప్పి తెలియజేస్తున్నాను. ఖచ్చితంగా ఇటువంటిది జరిగినట్లయితే నాగార్జునసాగర్, నిజాంసాగర్‌లాగా అది ఎండిపోయే పరిస్థితిని ఈ ప్రాజెక్టు తెస్తుంది. ఎప్పుడైతే గ్రావిటీ మీద వున్నటువంటి నీళ్ల మీద ఆధారపడిన ఏడు జిల్లాలలో, కృష్ణా క్రింద ఆధారపడి వున్న రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైతుంది. ఒక్కొక్క దగ్గర నాలుగు లిఫ్ట్‌లు, ఐదు లిఫ్ట్‌లు వేసిన తరువాత ఒక్క టియంసి వాటర్ కెపాసిటీ వున్న టెలిపాండ్‌లో 200 టియంసిలు అక్కడకు తీసుకువెళ్లి, అక్కడి నుండి లిఫ్ట్ చేసి రివర్సబుల్ టర్బయిన్స్ ద్వారా నాగార్జునసాగర్‌లో వేస్తామని చెప్పేదానికి ఎవరు చర్చించారు, ఎవరిని అడిగారు, ఏ ఎక్స్‌పర్ట్‌ను అడిగారు? ఏ సీతాపతిరావునో, మీ శర్మనో, వారు మహామేధావులా? ఇంతకు ముందు పురుషోత్తం రావుని అడుగుతున్నారు. మీరే పెట్టారు సీతాపతిని, మీరే పెట్టారు పురుషోత్తమరావుని చెప్పి. అవును, మేమే పెట్టాము సీతాపతిరావుని. కాని అతనికి లిమిటేషన్స్ వున్నాయి ఆ రోజులలో. ఎక్సెప్ట్ అతనికి వున్న ఎస్టిమేట్స్‌ను చెక్ చేయడం తప్ప ఈ విధంగా విచ్చలవిడిగా మేము వదిలిపెట్టలేదు. ఈనాడు మీ ప్రభుత్వం వదిలిపెట్టింది. ఆయన చేసిందే వేదం. ఆయనే కాంట్రాక్టర్లతో మాట్లాడడం, ఆయనే టెండర్లు ఫైల్ చేయడం, ఈ విధంగా ఇష్టానుసారంగా చేస్తున్నటువంటి అధికారిని, అతని ఆలోచనే ప్రభుత్వ ఆలోచనగా తీసుకుంటున్నటువంటి అధికారిని ఇక్కడ పెట్టుకొని అతను చెప్పింది ఆడింది ఆటగా, పాడింది పాటగా మీ ప్రభుత్వం చేస్తుంది. ముందు ఆ సంగతిని తేల్చమని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

( అధికారపార్టీ సభ్యుల నుండి అంతరాయం )

చెప్పండి సార్, వాళ్లను మాట్లాడమని చెప్పండి సార్.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ): అధ్యక్షా, ఆఫీసర్లు చెప్పింది వేదమని అంటున్నారు, ఇది తప్పు. శర్మ, సీతాపతిరావుని గాని అడ్వయిజ్ కొరకు గాని, పాలకులు చేసే ప్లానింగ్ ప్రకారం నడుస్తుంది. దీనికి దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ మీ ప్రభుత్వం అధికారుల ప్రభుత్వమని అన్నారు.

( అంతరాయం )

అధికారులు చెప్పినట్లు ఆడింది మీ ప్రభుత్వం. ఆ రోజులలో మంత్రులు కాని, ఎంఎల్ఏలకు కాని ఏమీ ప్రాధాన్యత లేనట్లు మొత్తం అధికారుల మీదే నడిపిస్తున్నట్లు మీరే చాలాసార్లు చెప్పడం జరిగింది. ఈ రోజున ముఖ్యమంత్రి గారు అందరితో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. నాలుగురోజుల తరువాత మీకే తెలుస్తుంది. ఇప్పటివరకు డబ్బులే లేవని చెప్పిన దేవేందర్ గౌడ్ గారు ఇప్పుడేమి అంటున్నారు అంటే టెండరు విధానానికి వచ్చారు. మొన్నటిదాకా డబ్బులు లేంది ప్రాజెక్టులు ఎలా కడతారు అని చెప్పారు. దేవేందర్ గౌడ్ గారూ, మీరు ఒకసారి ఆలోచించుకొని చెప్పండి. శర్మ, సీతాపతిరావుని మీరు పెట్టారు. వారు ఎలాంటివారో ముందు ముందు మీకు తెలుస్తుంది తప్ప ఇలా లేనిపోని విధంగా అధికారుల మీద బ్లాక్‌మెయిల్ చేయడం మంచి పద్ధతి కాదు. ఇప్పుడైనా నిజాలు తెలుసుకోండి. ఆరునెలల్లో మీకు నిజాలు తెలుస్తాయి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నేను అనవసరంగా వెంకట రెడ్డి గారి గురించి మాట్లాడదలచుకోలేదు. అతనికి వున్న లిమిటేషన్స్ అతనికి వున్నాయి. పాపం అతని బాధ అతనికి వుంది. అందరికీ తెలిసిందే ఆ బాధ. అందువలన అతని గురించి ఎక్కువ

మాట్లాడదలచుకోలేదు. ఆఫీసర్లతో ఎంత దగ్గరగా వుంటే అంత మంచిది అతనికి, అందుకోసం ఏమైనా మాట్లాడుకోవచ్చు. సూటిగా నేను ఒక ప్రశ్న వేయదలచుకున్నాను. మార్నింగ్ రైజాగ్ డైరీ గురించి వీళ్లందరూ గోల పెట్టారు. ఎవరు ఆ డెయిరీకి పర్మిషన్ ఇచ్చారు. రిటైర్డ్ అయిన వాళ్లను ఎట్లా పెట్టుకుంటారు, ఇప్పుడు సీతాపతి రావుని ఎట్లా పెట్టుకున్నారు? జీవో వున్నప్పుడు రిటైర్డ్ అయిన ఆఫీసరుని ముఖ్యమంత్రి గారు ఎట్లా కంటిన్యూ చేస్తున్నారు? మీరు అందరినీ తీసేసారు. దేశంలో వున్న ప్రతి ఒక్కరినీ తీసివేసి, అతని ఒక్కడిని మాత్రం ముఖ్యమంత్రి గారు పెట్టుకున్నారు. ఎందుకు పెట్టుకున్నారు?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రిటైర్డ్ అయిన సీతాపతి ఒక్కడే కాదు, కృష్ణం నాయుడు కూడా ఉన్నాడు. ఒకసారి చూస్తే రిటైర్డ్ అయిన ఆఫీసర్ ఎంత కాలం నుండి ఉన్నాడు? ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో? వాళ్ల నాయకుడికి కృష్ణం నాయుడు ఏమి అవుతాడో ఒకసారి చూడండి. ఇప్పుడు వాళ్లకు ఉన్నటువంటి ఆఫీసర్లకు సంబంధించిన చర్చలు తప్ప, మీకు సంబంధించినటువంటి అధికారులు వచ్చినప్పుడు అదేదో మేము అడిగామని కాదు రిటైర్డ్ అయిన వాళ్లు ఉండడం వల్ల అనేక రకాలైన అనర్థాలు ఉన్నాయని చెబుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నేను గౌరవ ముఖ్యమంత్రి గారి నోటితో వినదలచుకున్నాను. అతని దగ్గర ఉన్న బ్రహ్మాండమైన క్వాలిఫికేషన్స్ ఏమిటో కాని, మీరు మొత్తం డిపార్టుమెంట్‌తో సహా హేండోవర్ చేసి, కాంట్రాక్టర్లను సెలెక్ట్ చేయడానికి, టెండర్లు ఫైనలైజ్ చేయడానికి, గైడ్‌లైన్స్ ప్రిపరేషన్ చేయడానికి, ఈ ప్రాజెక్టులకు ఇటునుండి అటు, అటు నుండి ఇటు ఇష్టానుసారంగా మాట్లాడడానికి Today, I can challenge this Government. ఈ డిపార్టుమెంట్ మొత్తం కాంట్రాక్టర్ల చేతిలో వెళ్లిపోయింది. వాళ్లే డిసైడ్ చేసి, వాళ్లే మాట్లాడి ఏ జీవో కావాలంటే ఆ జీవో మీరు చేస్తున్నారు. దీనికి మధ్యవర్తి సీతాపతి అని మీరు మరచిపోవద్దు. ఇటువంటి వ్యక్తి ఎక్కడైనా సరే ఈ విధమైన గందరగోళం సృష్టించి రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేస్తున్నారో, ఏ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో, ఇటువంటి వ్యక్తిని వేరే దేశంలో అయితే ఉరి తీసేవారని తెలియజేస్తున్నాను. అంత ఘోరమైన వ్యక్తిని పెట్టుకుని ఇంకా మీరు సపోర్ట్ చేసే పరిస్థితిలో ఉన్నారు. చెప్పదలచుకుంటే ఇంకా చాలా ఉన్నాయి. want to go on record. లిమిటేషన్ ఉంది. There is a time limitation, other wise I can quote many things. అతను చేస్తున్న చాలా వండర్స్ మీకు తెలియజేస్తాను.

(అంతరాయం)

అధ్యక్షా, వీనిపైన నేను మాట్లాడేది ఒక విషయం. మీరు ఇప్పుడు ప్రతి వ్యక్తికి మైక్ ఇచ్చినా నేను అభ్యంతరం చెప్పను. నా వాదన నాకు ఉంది. నేను అన్యాయంగా, ఇదేదో పట్టిగా ఇక్కడ మాట్లాడడానికి రాలేదు. You go through it. టెండర్ల వ్యవహారంలో గాని, ఈ యొక్క గందరగోళాల విషయాలలో ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద నేను పెద్ద ఎక్కువగా పోలేదు. ఎందుకంటే ఏదో అవుతుంది, ఏదో జరుగుతుంది. రోజు,రోజుకు ఏమి జరుగుతుందో నా ఆర్గ్యుమెంట్‌లో చెప్పినట్లుగా ఈ ప్రాజెక్టులు చేయగలుగుతారా? The Government is not just limited to a person. The Government belongs to every body.

రా.7.00

అధ్యక్షా, ప్రభుత్వంగా మనం ఇది చేయగలుగుతామా అని ఒకసారి ఆలోచించాలి. మనకు కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. నేను అన్నీ కూడా టోటల్‌గా కన్విన్స్ అయిన తరువాత మీ ముందు పెడుతున్నాను. టెండర్స్‌లో జరిగిన కార్యక్రమాలలో కొన్ని మౌళికమైన విషయాలు మీ ముందు పెట్టదలచుకున్నాను. రాజకీయంగా శాసనసభలో చాలా మంది చాలా మాట్లాడుతాము. కాని ఫండమెంటల్‌గా కొన్ని విషయాల మీద జవాబు చెప్పవలసిన అవసరం ఉంటుంది. గవర్నమెంట్ ఎగ్జిక్యూట్ చేయబోతుంది. కనుక వీటి పైన జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని నేను నొక్కి చెబుతున్నాను. ఈనాడు ప్రాజెక్టుల విషయానికొస్తే, టెండర్స్ వ్యవహారానికి వచ్చినట్లయితే, దీంట్లో మనం కొద్దిగా ఆలోచన చెయ్యాలి. చాలా మంది పెద్దలు, చాలా మంది మిత్రులు రకరకాల విషయాలు మాట్లాడారు. కొంతమంది మమ్మల్ని విమర్శించడానికే చాలా సమయం తీసుకున్నారు. మీరు ఏమి

చేశారన్నారే తప్ప ఇప్పుడు జరుగుతున్నటువంటి ఈ టోటల్ వ్యవహారం ఏదైతే ఉందో, దానిని లోతుగా విశ్లేషణ చేసినట్లయితే, నేను పొద్దున నుండి ఇక్కడే కూర్చున్నాను, చాలా మంది మాట్లాడారు, అవన్నీ వింటూ కూర్చున్నాను . ఏ ఏ స్పీకర్ ఏమి మాట్లాడాడో నేను విన్నాను. చాలా లోతుగా వెళ్లి ఈ విషయాన్ని గ్రహిస్తారనే నమ్మకం ఉంది. మనం పొలిటికల్ లైన్స్ తీసుకున్నాము. మీరు ఒక లైన్ తీసుకున్నారు, మేము ఒక లైన్ తీసుకున్నాము, మధ్యలో ఉన్న మిత్రపక్షం ఒక లైన్ తీసుకుంది, పొలిటికల్ లైన్స్ లోనే వెళ్లిపోయాం మన అందరం కూడా. చాలా మందికి ఇక్కడికి వచ్చే అవకాశం లేదు కనుక, వారికి చాలా అనుమానాలు ఉన్నాయి, వాటిని నివృత్తి చేయవలసిన అవసరం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈనాడు హోల్ థింగ్ అంతా కూడా ఇ.పి.సి సిస్టమ్ క్రింద ఎంటైర్ కాంట్రాక్ట్ ఇచ్చామని అంటున్నారు. దేశంలో ఏ ఒక్క గవర్నమెంట్ ఇన్ని ప్రాజెక్టులు ఎక్కడా తీసుకోలేదు. For the first time, we are attempting it. ఇ.పి.సి క్లియర్ కట్‌గా ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్. ఏదైనా ఒక ప్రాజెక్టు చేపట్టినప్పుడు టోటల్ ఇంజనీరింగ్, నా దగ్గర కావలసిన సామర్థ్యం లేదనప్పుడు, వరల్డ్ వైడ్‌గా ఆలోచించి కొన్ని లిమిటెడ్ ప్రాజెక్టులకు ఇచ్చారు. ఎలాంటి ప్రాజెక్టులకి ఇస్తారనే దాని మీద మనం ఆలోచించాలి. మీ డిపార్ట్‌మెంట్‌లో నాలెడ్జ్ లేకపోతే, టెక్నాలజీ లేకపోతే ఒక కొత్త టెక్నాలజీ ఈనాడు వచ్చింది. దేవాదులు కానివ్వండి, ఇవన్నీ చాలా పెద్దఎత్తున లిఫ్ట్ చెయ్యాలి. మీ దగ్గర టెక్నాలజీ లేకపోవచ్చు, మెషినరీ లేకపోవచ్చు, మీకంటే బాగా ఆలోచన చేసే అనేక రకాలైన టెక్నాలజీ బయట వచ్చాయి. ప్రపంచంలో అనేక విధాలుగా అందుబాటులోకి వచ్చాయి. అలాంటప్పుడు వాళ్లకు అవకాశం ఇవ్వాలని, ఇలాంటి స్పెషలైజ్డ్ ప్రాజెక్టుల కోసం ఈ ఇ.పి.సిని కనుకున్నారు. ఆ స్పెషలైజ్డ్ ప్రాజెక్టులకే ఈనాడు ఇస్తున్నారు. ఇ.పి.సిలో ఇచ్చినటువంటి కాంట్రాక్ట్‌లలో టోటల్‌గా వాళ్లే ఎస్టిమేట్ వేసుకుంటారు, టోటల్ ఇంజనీరింగ్ చేస్తారు, డిజైన్ చేస్తారు ఇవన్నీ చేసిన తరువాత కావలసిన ఎక్విప్‌మెంట్ ప్రొక్యూర్ చేసుకుంటారు, తరువాత కన్‌స్ట్రక్షన్ చేస్తారు. That is called E.P.C. మనం ఈనాడు ఇచ్చినటువంటి ప్రాజెక్టుల గురించి ఒకసారి ఆలోచించాలి. మనం ఈనాడు ఇచ్చినటువంటి ప్రాజెక్టులను ఒకసారి ఆలోచించాలి. ప్రీ క్వాలిఫికేషన్‌లో ఏమి అనుభవం ఉంది. అనుభవం ఉన్న వ్యక్తి లేని వ్యక్తికి కొంత వ్యత్యాసం ఉండాలి. అనుభవం లేని వ్యక్తి ఒక వేళ ప్రాజెక్టులు తీసుకున్నట్లయితే అతను కంప్లీట్ చేయజాలడు కనుక ఖచ్చితంగా ఏదో ఒక క్వాలిఫైడ్, అనుభవం ఉన్నటువంటి వ్యక్తులను సెలక్ట్ చెయ్యాలని, ప్రీ క్వాలిఫికేషన్ తెచ్చామని అంటున్నారు. ఓ.కె అంతవరకు మేము ఒప్పుకుంటాము. ఆ అనుభవం ఉన్న వ్యక్తులను పిలిచినప్పుడు, మీకు ఉన్నటువంటి 30 ప్రాజెక్టులున్నాయే, అవి ఒకే టైప్‌లో ఉన్నాయా? కనీసం దీనినంతా డివైడ్ చెయ్యాలి. ప్రాజెక్టులంటున్నాము, కాలువలు ఉన్నాయి, డ్యామ్స్ ఉన్నాయి అదే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి, పెద్ద పెద్ద లిఫ్ట్స్ పెట్టాము, బ్రహ్మాండమైన లిఫ్ట్స్ పెట్టాము. ఆ విధంగా మనకు ఉన్నటువంటి అక్విటెన్సెస్ ఉన్నాయి. వీటికి కూడా రకరకాల వర్క్స్ ఉన్నాయి. ఈనాడు మీరైనా ఎక్సర్‌సైజ్ చేసారా? నేను అన్నట్లుగా ప్రి క్వాలిఫికేషన్ ఉన్నప్పుడు కాలువలు త్రవ్వడానికి కాలువల ఎక్స్‌పీరియన్స్ అడుగుతాము, డామ్స్ కట్టే వాళ్లను డామ్స్‌లో ఎక్స్‌పీరియన్స్ అడుగుతాము, లిఫ్ట్ ఇరిగేషన్‌లో పెద్ద పెద్ద పైపులు వేయాలి కనుక అనుభవం ఉన్న వ్యక్తులను తీసుకొని ఆ విధంగా మనం బ్యాచ్ క్రింద తయారు చేస్తాము. వీళ్లు ఏమి చేశారు? కాలువలు త్రవ్వే వాళ్లను, లిఫ్ట్ ఇరిగేషన్ చేసే వాళ్లను ఎవరైనా ఫరవా లేదు, 400 కోట్లు టర్న్‌ఓవర్ చేయగలిగితే అందరూ రండి అన్నారు. ఆ విధంగా వీళ్లందరూ ఏ వర్కో ఏమిటో తెలియకుండా వచ్చారు. 30 ప్రాజెక్టులు ఉన్నాయి మాకు, 400 కోట్ల టర్నోవర్ ఉన్న వ్యక్తులు రండి అంటే కాలువలు త్రవ్వే వాళ్లు వచ్చారు, ప్రాజెక్టులు కట్టే వాళ్లు వచ్చారు, లిఫ్ట్ ఇరిగేషన్ చేసే వాళ్లు వచ్చారు, రోడ్లు వేసే వాళ్లు వచ్చారు. ఈ మహానుభావులంతా వచ్చారు. మాకు 400 కోట్లు ఉంటే చాలంటే వీళ్లు వచ్చారు. కాలువలు త్రవ్వే వాళ్లు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకున్నారు, లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకుంటే వీళ్లకు ఏ అనుభవం ఉంటుంది, ఏ అనుభవాన్ని మీరు పరిగణనలోకి తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. మీరు ఎందుక బైఫర్కేట్ చేయలేకపోయారు? ఏ పనికి తగ్గట్లుగా ఆ పనికి మీరు డివైడ్ చెయ్యకుండా, ఆ డివిజన్‌లో నా దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్‌కి లిఫ్ట్స్ ఉన్నాయి, ఈ లిఫ్ట్స్‌లో ఎవరికైతే అనుభవం ఉందో వారు చెయ్యాలి తప్ప, ఎవరైనా సరే వచ్చి అప్లై చేసుకోమంటే, మీ దగ్గరకు వచ్చి అప్లికేషన్స్ ఇచ్చారు. అప్పుడు ఎలాంటి కండిషన్స్ పెట్టారంటే, వంద కోట్లకు పైగా ఉన్న వాళ్లు ఎవరైనా సరే, ఒక బ్యాచ్ క్రింద పెట్టారు. ఐదు వందలు కాని, వెయ్యి కాని, ఐదు వేలు కాని ఎవరైనా సరే వంద కోట్లు దాటిపోతే మీరందరూ ఒక బ్యాచ్ క్రింద క్యాటగిరీ 1 అన్నారు. వంద కోట్లు బిలో ఉంటే క్యాటగిరీ 2 అన్నారు. క్యాటగిరీ 1ని పిలిచారు. ఆ క్యాటగిరీ 1లోని

గంప అంతటనీ ఏ మాత్రం కూడా స్పెషలైజేషన్ లేకుండా, మీరు దీనిని ఏ విధంగా ప్రి క్వాలిఫికేషన్ అంటారు? ఏ క్వాలిఫికేషన్‌తో వీళ్లను తీసుకొచ్చారు. డాక్టర్స్‌ని తీసుకొచ్చి పశువుల డాక్టర్స్ అంటారు, పశువుల డాక్టర్స్‌ని తీసుకొచ్చి డాక్టర్స్ అన్నట్లుగా ఏ విధంగా ప్రీ క్వాలిఫికేషన్ అంటారో జవాబు చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, క్లియర్ కట్‌గా ఇంటర్నేషనల్‌గా ఇ.పి.సిలో ఒక అండర్‌స్టాండింగ్ ఉంది. గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఇంజనీరింగ్ యొక్క గైడ్ లైన్స్ ఉన్నాయి. ఇ.పి.సి ఎప్పుడూ భూమిలో అండర్ గ్రౌండ్‌గా ఉన్న వర్క్స్‌ను మీరు చేపట్టొద్దు అని ఎందుకంటే భూమిలో ఏముందో ఎవరికి తెలియదు. రాయి అండొచ్చు, మట్టి ఉండొచ్చు, ఏదైనా ఉండొచ్చు కనుక తెలియని దాని మీద మీరు ఏ విధంగా ఇ.పి.సిని పెలుస్తారు? మీ దగ్గర ఎస్టిమేట్స్ లేవు, మీరు దీని మీద లోతుగా వెళ్లిన పరిస్థితి లేదు. కాలువ త్రవ్వుతుంటే ఏముందో తెలియదు అలాంటి దానికి మీరు ఇ.పి.సి పెడితే చెర్లో బర్రెలను కూర్చోబెట్టి కొమ్ములకు బేరం పెట్టారంట! చెర్లో బర్రెలను కూర్చోబెట్టి వాటి కొమ్ములను చూపించి, కొమ్ములు బాగున్నాయి ఇది ఇన్ని పాలిస్తాది, అన్ని పాలిస్తుంది అని చెప్పి బేరం పెట్టినట్లుగా భూమిలో ఏముందో తెలియకుండా టెండర్స్ ఇవ్వాలని చెప్పి కోరారు. ప్రీ క్వాలిఫైడ్ అని వచ్చిన వ్యక్తులకు మీరు ఎన్ని రోజులు టైం ఇచ్చారు. ఎవరైనా సరే, ఆరేడు రోజులలో తీసుకుపోయి ఒక నెలలో టోటల్‌గా టెండర్ వెయ్యాలని చెప్పారు. జనార్ధన రెడ్డి గారు చెప్పినట్లు ముప్పై ప్రాజెక్టులు మీరు చేస్తున్నారు. మీ ప్రాజెక్టులన్నీ పెద్ద ప్రాజెక్టులు, అన్నీ ఇంపార్టెంట్ ప్రాజెక్టులు. మీ దగ్గర 9 మందిని మీరు వెరిఫై చేసిన తరువాత కనీసం వాళ్లు వెళ్లి ఆ 30 ఏరియాలను తిరగాలి కదా! టెండర్స్ వేసేవాడు దేనికి టెండర్స్ వేస్తున్నాడో వెళ్లి చూసుకోవాలి కదా! ఒక కాలువకు టెండర్ వేసేటప్పుడు కాలువలో నీళ్లు లేకుండొచ్చు, టెండర్ వేసేటప్పుడు రాయి ఉందో, మట్టి ఉందో, చూసుకొని టెండర్ వెయ్యాలి కదా! ఎవరైనా డ్రిల్ వేసిన తరువాత ఆ డ్రిల్లింగ్ ల్యాండ్ ఉన్న చోట డ్రిల్ చేసి ఒక అవగాహనకి వస్తారు కదా! These are the normal practices, which anybody can do it. కాని ఎంత మంది కాంట్రాక్టరకు ఆ ప్రాంతానికి వెళ్లి ఇది చూసుకునే సమయాన్ని మీరు ఇచ్చారు? ఎంత మంది వెళ్లారు? మీరు ఒక హోటల్‌లో కూర్చొని... పత్రికలలో వచ్చింది. మీరందరూ కూడా గ్రూపులుగా ఏర్పడి నీకు రెండు ప్రాజెక్టులు, నీకు రెండు ప్రాజెక్టులని. ప్రపంచంలో ఎక్కడైనా ఏ ప్రభుత్వమైనా సరే why contracts? నేను చేయజాలను ప్రభుత్వపరంగా, నా దగ్గర మెషినరీ లేదు, నా దగ్గర వ్యవస్థ లేదు కనుక కాంట్రాక్టర్‌కి ఇస్తాము. ఇచ్చినప్పుడు ప్రిన్సిపల్ ఏమిటి? ఎవరు తక్కువకు నువ్వు అనుకున్న క్వాలిటీ ప్రకారం ప్రాజెక్టు చేస్తారో, వాళ్లకు ఇవ్వాలి. That is the basic fundamental principle of the contract. ఇది ప్రిన్సిపల్. కనుక అలాంటప్పుడు పోటీని మనం క్రియేట్ చేసుకొని నువ్వు ఏ విధంగా ప్రాజెక్టులను కడతావో ఆలోచించి 30 ప్రాజెక్టులు ఇంపార్టెంట్ పే. 40-50 వర్క్స్‌కి 51 బిడ్స్‌కి, 7 ప్యాకేజీలకు 9 మంది కాంట్రాక్టర్లను సెలక్ట్ చేశారు. ఎక్కడైనా సరే పది మందితో సరిపోయే దానికి వంద మందిని పిలుస్తారు కాని ఇక్కడేమో వంద మందిని తీసుకొని పది మందితో పని చేయిస్తున్నారు. ఇది కాంపిటీషన్ అంటామో లేక పంచుకొని తినుడు అంటామో! మీరే చెప్పాలి.

రా.7.10

అధ్యక్షా, మూడు రోజుల క్రితం నర్మదా వ్యాలీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. లోయర్ నర్మదా ప్రాజెక్ట్ గురించి మహారాష్ట్ర గవర్నమెంట్ వారు ఇచ్చారు. సిమిలర్ వర్క్.. ఇలాంటి పరిస్థితులలో వాళ్లు ఏమి చేశారో చూడండి. ఏ విధంగా కేర్ తీసుకున్నారో ఒక సారి చూడండి. అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు, గ్లోబల్ టెండర్స్ ఇచ్చారు, గ్లోబల్ టెండర్స్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కాంట్రాక్టర్లకే ఇచ్చారు. ఇన్ని వేల కోట్ల రూపాయలతో చేస్తుంటే, భారతదేశంలో, ప్రపంచంలో ఉన్న వాడు చాలా మోటార్లు పెట్టాలి. టెక్నికాలిటీస్‌కి సంబంధించినటువంటి ప్రాజెక్టులు ఉన్నాయి. ఎవరు కాంట్రాక్ట్ చేస్తే మనకెందుకు? నువ్వు కాంట్రాక్ట్ చేస్తే, నీ బంధువు కాంట్రాక్ట్ చేస్తే ప్రాజెక్ట్ మంచిగా ఉంటుందా? బయట వాళ్లు చేస్తే ప్రాజెక్టు బాగుండదా? కనుక ఎంతమందిని నువ్వు ఇన్‌వైట్ చేసి ఎంత కాంపిటీషన్‌ను క్రియేట్ చేస్తే ఆ విధమైన కాంపిటీషన్‌లో మనకు లెస్ టెండర్స్ వస్తాయి. పనులు బాగా జరుగుతాయి అనే అనుభవం మనకు తెలియదా? 70 రోజులు ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ఇచ్చిన తరువాత కాంట్రాక్టర్‌కు సఫీషియంట్ టైం ఇచ్చారు. వాళ్లు వెళ్లిన తరువాత మీరు ప్రాజెక్ట్ అంతా వెరిఫై చేసుకోండి, ఎస్టిమేట్స్

అన్ని చూసుకోమన్నారు, కోట్ చేయమన్నారు. ఆ తరువాత వాళ్లు ఫైనలైజేషన్‌కి ఒక నెల తీసుకుంటామన్నారు. మీరు మొత్తం 9 మంది కాంట్రాక్టర్స్‌కి అవార్డ్ చేసి రెండు రోజులలో ఆగమేఘాల మీద మొత్తం అందరికీ అవార్డ్ చేస్తామన్నారు. ఎందుకంటే! చెబుతున్నాను. సీతాపతి గారి గురించి హిస్టరీ క్రియేట్ చెసారు. ఎక్కడైనా చరిత్రలో సూపరింటెండెంట్ అఫ్ ఇంజనీర్ ఇచ్చిన దానిపైన చేస్తామా ! ఏదైనా అవార్డ్ చేస్తే వాళ్ల యొక్క ఏరియాకి వెళ్లిన తరువాత అగ్రిమెంట్ చేసుకుంటారు. ఇక్కడేమో ఒక ఎస్.ఇ ఇచ్చిన రికమండేషన్స్ మీద, కనీసం హెడ్ అఫ ది డిపార్ట్‌టమెంట్ చూడకుండా మీరు కాంట్రాక్ట్ అవార్డ్ ఆగమేగాల మీద చేసి పడేస్తున్నారే, ఇంక ఇ.పి.సి ఏమిటి? ఒక డ్యామ్ ఎట్లా ఉండాలి, ఒక ప్రాజెక్ట్ ఎట్లా ఉండాలి? ఎస్టిమేట్స్ అతను వేసుకుంటాడు, కరెక్ట్ వేసాడా లేదా, అనుకున్న డిజైన్ ప్రకారం ఉందా లేదా, ఇవన్నీ వెరిఫై చేయకూడదా? రెండు రోజులలో ఇన్ని ప్రాజెక్టులను వెరిఫై చేసే తెలివితేటలు మీకుంటే, బ్రహ్మను మించిన తెలివి మీకుంటే మీరు ఏమి చేస్తారో మాకు అర్థం కావడం లేదు. ఈనాడు పోలవరంను తీసుకుందాము, రైట్ వే మెయిన్ కెనాల్‌ను తీసుకుందాము. I am giving one example.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడే దాంట్లో each and every point రాసుకోమనండి. రాసుకొని జవాబు చెప్పమనండి. అంతే కాని, మధ్యలో ఏదో చెప్పి డిస్ట్రబ్ చేసి కూర్చుండ పెట్టి ఇది ఇంతటితో ఆగిపోతుందనుకుంటే చాలా పొరపాటు. ఈనాడు నేను ఒకటే అడుగుతున్నాను. మహాతెలివిపరులున్నారు. మీ ఆఫీసర్స్ ఉన్నారే, మీరందరూ బుర్రపెట్టి ఆలోచన చేసారే! ఈనాడు ఒక కెనాల్ ఉంది. పోలవరం రైట్ మెయిన్ కెనాల్ తీసుకుందాము. ఏడు ఫీట్లు వేశారు. ఇ.పి.సిలో టెండర్ పిలిచారు. అన్నింటికీ ఇ.పి.సి అన్నారు. అయితే, ఇ.పి.సిలో కాంట్రాక్టరే డిజైన్ చేసుకోవాలి, కాంట్రాక్టరే తన యొక్క కారీయింగ్ కపాసిటీ నీళ్లు చెప్పారు. 15 వేలు, 16 వేల క్యూసెక్కులు అంటున్నారు. 70 వేల క్యూసెక్కులంటున్నారు, పదివేను, పదహారు క్యూసెక్కుల నీళ్లు పోవడానికి కాలువ త్రవ్వమని చెప్పారు. ఏడు మంది ఆ కాలువను తీసుకున్నారు. ఏడు డిజైన్లు ఇస్తే, కాలువ పరిస్థితి ఏమి కావాలి? ఒకరు విడ్త్ ఎక్కువ ఇవ్వొచ్చు, ఒకరు డెప్త్ ఎక్కువ ఇవ్వొచ్చు దానికి ఆ విధంగా ఇస్తే, మీ యొక్క పరిస్థితి ఏమి కావాలి? వాళ్లే డిజైన్ చేసుకోవాలి, వాళ్లే ఎస్టిమేట్స్ వెసుకోవాలి. ఈ యొక్క కాంట్రాక్ట్స్ ప్రకారంగా ఆ విధంగా ఇచ్చినట్లయితే ఈ కాలువ పరిస్థితి ఏమి కావాలి? లేదు, మేము కరెక్ట్‌గా చూసి ఇస్తామంటారు, చూసి ఇస్తే, ఎందుకు వాళ్లకు ఇ.పి.సిలో ఇవ్వాలి. ఎస్టిమేట్స్ డిజైన్ మీ దగ్గర ఉన్నట్లయితే మీరు వాళ్లకు మీరు వాళ్లకు ఇదే కాంట్రాక్ట్‌తో స్వంత డిజైన్ అని చెప్పి 12% ఇస్తున్నారు. 12% you are giving for that purpose. 12 శాతం ఎందుకు ఇస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మీ ఇష్టానుసారంగా చేసుకుంటూ, కాంట్రాక్టర్స్‌ను పిలిస్తే రాత్రికి రాత్రే వీళ్ల దగ్గరకు వచ్చి డిపార్ట్‌మెంట్‌లో ఉన్నట్టి ఆ యొక్క so-called ఎస్టిమేట్స్ అన్ని తీసుకొని దానిని బేస్ చేసుకొని టెండర్స్ ఇచ్చారు, తప్ప వీళ్లు ఎవరు సర్వే చేసారు? చెప్పండి లక్ష్మయ్య గారూ, ఏ కాలువకు వెళ్లి మీ యొక్క కాంట్రాక్టర్ సర్వే చేసి ఈ విధంగా కావాలి అని చెప్పిన కాంట్రాక్టర్ ఎవరు? ఈనాడు వాళ్లు ఇచ్చినటువంటి టెండర్స్‌ను బట్టి అవార్డ్ చేసుకుంటూ పోతే ......

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, వారు మాట్లాడుతూ మమ్మల్ని సమాధానం చెప్పమన్నారు. సమాధానం చెప్పే సమయం కోసం వేచి చూడకుండా ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి సమస్యకు, ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతాను. దయచేసి ఆరోపణలు వద్దు. ఈ ఆరోపణలు ఏ విధంగా ఉన్నాయంటే, మొత్తం తనే అధ్యయనం చేసినట్లుగా మేమంతా గుడ్డిగా చూస్తున్నట్లుగా చిత్రీకరించి ప్రజలకు చెప్పడానికి, ప్రజలను మభ్య పెట్టడానికే గాని మరొకటి కాదు. తప్పులు చెప్పే అలవాటు వాళ్లకి ఉంది. మేము ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం చెబుతాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, సభ ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ముఖ్యమంత్రి గారికి రేపు ఖచ్చితంగా whole day ఇవ్వండి. పాపం మంత్రి గారు ఏమి చేస్తారు? ఆయన సంగతి నాకు తెలుసు. మీరు ఇవ్వండి. మేము అబ్జక్ట్ చెయ్యము. 5 గంటలు కాదు 5 రోజులు ఇవ్వండి , జవాబు చెప్పమనండి. మేము అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి తప్ప, ఏదో

గంగేచ, యమునేచ  అని చెప్పి తప్పించుకునే విధంగా , రాక్షసులు, కొమ్ములు పెట్టుకున్నారు, దుర్మార్గులు అని ఈ విధంగా మాట్లాడొద్దండి. సరుకు లేని వారు ఈ విధంగా మాట్లాడుతారు. ఫండమెంటల్‌గా నేను కొన్ని ఇశ్యూస్ రెయిజ్ చేసాను. వాటికి జవాబులు చెప్పాలి. ఈనాడు మీరు పవిత్రులో, అపవిత్రులో .....

MR. SPEAKER: Devender Goud garu, you address the chair.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సరుకు ఉందో లేదో రేపు సమాధానం వింటే గాని  తెలియదు. అనవసరంగా ఎందుకు మాట్లాడుతారు? మీ సరుకు ఏమిటో మాకు తెలుసు. గత 9 సంవత్సరాల నుండి, ఇంత నాలెడ్జ్ ఉందే, ఇంత బాగా మాట్లాడారే, గత 9 సంవత్సరాల నుండి  ఏమి చేసారు? ప్రతి ప్రశ్నకు సమాధానమిస్తాము. మీ సానుభూతి మాకు అక్కర లేదు.

(అంతరాయం)

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, పాయింట్ అఫ్ ఆర్డర్.

(శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నీకు కూడా ఎవరిని అడిగినా ఊరికే ఒక ప్రాజెక్ట్ ఇచ్చేస్తారు చెప్పు. )

MR. SPEAKER: What is your point of order?

రా 7.20

SRI KOMIREDDY RAMULU: I am on rule 281. Sir, I really respect Mr.Devender Goud Garu. He made a lengthy speech. It is more like a public speech than a speech to be made in Assembly. Rule 281 says: "No allegation of defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned." A defamatory statement was made by him against one Mr.Seethapathy and one Mr.Sarma. They cannot defend themselves inside the House. They cannot come here. We expect that the remarks that Seethapathy has to be hanged somewhere and whatever remarks made against Sarma, to be expunged. It should not have been said like that. I leave to the Hon'ble Speaker to decide.

(Interruptions)

Let me complete. ఈ టెండర్స్ మీద ఏమి జరుగుతోందంటే 'ప్రిన్సిపల్ ఆఫ్ కంట్రాక్ట్' అంటే గవర్నమెంట్ ఎప్పుడైతే చేయలేదో అప్పుడు కంట్రాక్టర్స్‌కు ఇస్తారు. ఎవరైతే తక్కువ కోట్ చేస్తారో వారికే ఇస్తారు అన్నది దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు. నిజం అండీ. అది పూర్వపు విధానం. ఈ అసెంబ్లీలో జరిగింది. నేను ప్రొసీడింగ్స్ చదివాను. బోధన్ నుంచి మొలాసిస్ తీసుకుపోవడానికి టెండర్స్ కాల్‌ఫర్ చేశారు.

(అంతరాయం)

Yes, I am telling it. నేను అసెంబ్లీ డిబేట్స్ చదివాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రాములు గారూ Please complete your point.

శ్రీ కొమ్మిరెడ్డి రాములు:- ఆ టెండర్స్‌లో ఏముందంటే మొలాసిస్ రోజూ 50 లారీలు తీసుకుపోయి మొత్తం రాష్ట్రం అంతా సప్లయ్ చేసేదానికి ఉంది. దానికి ఆయన ఒక్కటే పైసాకు ట్రాన్స్‌పోర్ట్ చేస్తాము అని ఒక్కటే పైసాకు కోట్ చేశారు. ఇది పాజిబిలిటీ ఉంటుందా? రు.46 వేల కోట్ల ప్రాజెక్టును మొత్తం 50 లారీలు తీసుకువెళ్లడానికి ఒక్కటే పైసాకు ఎట్లా చేస్తారు?

One Mr.Ram Gopal Reddy, a member raised in this House long long ago. ఒక్క పైసా కోట్ చేశారు. ఆయనకు టెండర్ ఇచ్చారు. అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ హయాములో జరిగింది. లోయస్ట్ టెండర్ అంటే రోజుకు 50 లారీల మొలాసిస్

ట్రాన్స్‌పోర్ట్ చేయాలి. ఒక్కటే పైసాకు తీసుకున్నారు. 50 లారీలల్లో ఆయన 25 లారీలు అమ్ముకునేవారు. డబ్బులు సంపాదించేవారు. అట్లా టెండర్స్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు తక్కువ కంట్రాక్టర్లు పెట్టిన తరువాత ఇవ్వవద్దు అని ఇంటర్నేషనల్ కంట్రాక్టర్లలో డిసైడ్ అయింది.

(అంతరాయం)

MR.SPEAKER. Please complete.

SRI KOMIREDDY RAMULU: Mr. Maruthi is here. Let him tell, Sir. Let us take the technical opinion. 9 మందికి ఇచ్చారు అన్న దానిలో I have my own opinion. లోయస్ట్ టెండర్ అంటే రు.46 వేల కోట్ల వర్క్‌కు టెండర్ అదే కొమ్మిరెడ్డిరాములు వేస్తే ఇచ్చేవారా? He was also a Chief Engineer. Let him give his opinion, Sir.

MR. SPEAKER: I have to decide who has to speak. Please take your seat. You made your point clear.

SRI KOMIREDDY RAMULU: I leave it to the wisdom of Mr.Devender Goud and request the Chair that the remarks made against Mr.Seethapathy and Mr.Sarma may be withdrawn.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, గౌరవనీయులు , డెప్యూటీ లీడర్, తెలుగు దేశం పార్టీ వైండప్ స్పీచ్ చేస్తున్నారు.

MR.SPEAKER: There is no winding up.

SRI D.SRINIVAS: Whatever it is, he is welcome to speak. ఆయనకు ఉన్న అనుమానాలు కానీ, సలహాలు కానీ వారికి నిర్భయంగా చెప్పే అధికారం ఉంది. దానిని ఎవరూ ఆపలేరు. ప్రభుత్వం వైపున ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారు, ఇతర మంత్రులు, సంబంధిత అధికారులు కూడా దానిని వాచ్ చేస్తున్నారు. ఒక సీనియర్ మాజీ మంత్రి, ఒక సీనియర్ నాయకుడు అసెంబ్లీలో మాట్లాడుతున్నారు కనుక దానిలో వాస్తవాలు ఏమి ఉన్నాయో వాటిని పరిశీలించాలి, ఆలోచన చేయాలి అనే ఉద్దేశ్యంతో అందరం కూడా స్వాగతిస్తున్నాము. వారు మాట్లాడే సందర్భంలో ''ఈ మంత్రిది ఏమీ లేదు, ఈయనది ఏముంది, సరుకు లేదు, ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతారు, రాములు గారు మీరు పోయి అడగండి ఒక ప్రాజెక్టు ఇచ్చేస్తారు అనడం '' it is totally unparliamentary. ఇలా మాట్లాడడం ఏమీ బాగాలేదు. మాట్లాడవలసిన వ్యవహారం కాదు.

(Interruptions)

MR.SPEAKER: Plaese take your seats.

శ్రీ డి. శ్రీనివాస్:-వారు రెస్పాన్సిబుల్ డెప్యూటీ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా మాట్లాడుతున్నారు. ఇంతవరకూ ప్రజలు అందరూ వింటున్నారు. వాస్తవం ఔనా, కాదా అని సంబంధిత మంత్రి గారు కానీ, ముఖ్యమంత్రి గారు కానీ, మంత్రులు కానీ వారు ఇంటర్విన్ అయ్యి ఏ రకంగా జవాబు చెప్పాలో వారు చెబుతారు. వారు జవాబు చెప్పాలి కదా? One side his version is going on. Whether it is right or wrong, I am not disputing. You have every right to speak exactly what you like to speak. మీకు ఉన్న ఒపీనియన్ మీరు చెప్పండి. మంత్రులను కించపరచే విధంగా, ముఖ్యమంత్రి గారిని అంత చులకనగా మాట్లాడే విధంగా ఏమిటి? రాములు గారిని ఉద్దేశించి మీరు కూడా పోయి అడగండి మీకూ ఒక ప్రాజెక్టు ఇస్తారు అని అనడం బాగోలేదు. దయచేసి రెస్పాన్సిబుల్‌గా మాట్లాడండి. You have every right to criticize. మీరు క్రిటిసైజ్ చేయవచ్చు. మీకు అధికారం ఉంది. తప్పకుండా వాస్తవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రండి. దానిలో మిమ్ములను ఆటంకపరచడం లేదు. దయచేసి I would like to request the Hon'ble Member to withdraw them. మంత్రి గారి పైన, ముఖ్యమంత్రి గారి

పైన ఏ కామెంట్స్ అయితే చేశారో I would like him to withdraw them. మీరు చెప్పేది చెబుతున్నారు. చెప్పండి. టెక్నికల్ సబ్జెక్ట్ కనుక అందరూ సుదీర్ఘంగా వింటున్నారు. దానిని అవకాశం తీసుకుని చెప్పండి. దానికి జవాబు చెబుతారు. ఈ ప్రభుత్వం ఈ రోజున ఒక నిర్దుష్టమైన సంకల్పం తో ప్రాజెక్టులు చేయాలని ముందుకు పోతోంది. దానికి తగిన సూచనలు ఇవ్వండి. తప్పకుండా ఒప్పుకుంటారు కానీ అనవసరమైన కామెంట్స్ వద్దు.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు:- స్పీకర్ సర్. దేవేందర్ గౌడ్ గారు చాలా సీనియర్ నాయకుడు. చాలా చక్కటి సలహాలు ఇస్తారు, చాలా చక్కగా వివరిస్తారు అని నేను అనుకుంటూ ఉంటే ఆయన ఇంత కాలం మంత్రిగా చేసి మంత్రి గారు సమాధానం చెప్పేవరకు వెయిట్ చేయకుండా – సరుకు అంటే ఏమిటండీ అసలు? అటువంటి మాటలు మాట్లాడే విధానం మంచిది కాదు. రెండవది – ఆయన నీతి గురించి, నిజాయితీ గురించి పదే పదే మాట్లాడుతున్నారు. అలిపిరి సంఘటనలో ఆనాడు ముఖ్యమంత్రి గారు ప్రమాదంలో ఇరుక్కుంటే అర్జెంట్‌గా క్యాబినెట్ మీటింగ్ పెట్టి తెల్లవారే సరికి ముఖ్యమంత్రి అవుదాము అనుకుని ప్రయత్నం చేసింది ఆయన. స్వతహాగా ఆయన టైమ్‌లో ఉగ్రవాదం జరిగింది. అనేక తప్పులు జరిగాయి. ఆయన హోమ్ మంత్రిగా ఉండగా రాష్ట్రంలో ఎన్నో తప్పులు జరిగాయి. గుణపాఠం చెప్పి ఇంటిదగ్గర కూర్చోబెట్టారు. అయినా ఊరికే రెచ్చిపోయి అందరినీ కించపరచే విధంగా, సమాధానం కోసం చూడకుండా మాట్లాడుతున్నారు. అంటే వినేవాళ్లు లోకువా? ఆయన వాడే భాష బాగోలేదు. ఆయన హుందాతనం బాగాలేదు. స్పీకర్‌గా మిమ్ములను, మీ చైర్‌ని అవమానపరుస్తున్నా మేము ఓపిక పట్టాము. ఆయనకు సరుకు లేదు అంటే వారేమైనా గతంలో ఎమ్.ఎల్.ఎ కాక ముందు సరుకు వ్యాపారంలో ఉన్న అనుభవంతో మాట్లాడుతున్నారా? ఏమిటి?

డా. నాగం జనార్ధన్ రెడ్డి:- ఒకసారి పోలీసు స్టేషన్‌లో ఉన్న కేసుల విషయం కూడా మాట్లాడమనండి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఇంకా ఎవరైనా మాట్లాడితే కూడా మాట్లాడించండి సర్. నాకు ఏమీ అభ్యంతరం లేదు. మా దురదృష్టమో, మా కర్మో కానీ రామ్మోహన రావు గారితో మేము నేర్చుకోవాలి ఇక్కడ మర్యాదల గురించి. ఆయన వద్ద ఇక్కడ వ్యవహారాల గురించి నేర్చుకునేది ఉంది. నేర్చుకునేది ఉంటే తరువాత నేర్చుకుంటాము. కానీ దీనిని మీరు అంతా పక్కదారి పట్టిస్తే I am not prepared. I will speak what I want to speak. నా మైండ్‌లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయడానికి దయచేసి మీరు ముందుకు రావాలి. ప్రతి రోజూ మనం శాసన సభలో మాట్లాడుకుంటున్నాము. జోకులు వేసుకుంటున్నాము. మనం అన్నీ చెప్పుకుంటున్నాము.

శ్రీ నాయని నర్సింహారెడ్డి:- అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- నర్సన్నా, నీకు ఏముందయ్యా? దుమ్ముగూడెంలో 200 టిఎమ్‌సిల గోదావరి నీళ్ల తీసుకుపోయి మొత్తం ప్రాజెక్టులు మూసివేసిన నీకు సీతాపతి గురించి, ముఖ్యమంత్రి గురించి కోపం వస్తున్నదా? ఎల్లంపల్లి ప్రాజెక్టు ఒక్క డ్యామ్ లేకుండా పోలవరానికి కాలువలు తవ్వుతున్నారు. అక్కడ ఉన్నటువంటి --

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, గౌడ్ గారికి పూర్తిగా విషయాలు తెలియకపోతే అడగండి. క్లారిఫై చేస్తాము. దుమ్ముగూడెం నుంచి సాగర్‌కు లిఫ్ట్ చేయాలనుకుంటే 200 టి.ఎమ్.సి ల నీరు they are only surplus water. పూర్తిగా తెలియకపోతే అడగండి. మేము క్లారిఫై చేస్తాము. ఊరికే మీకు తెలిసిన అర ఇన్‌ఫర్మేషన్, పాతిక ఇన్‌ఫర్మేషన్ పట్టుకుని వారినీ,

నీరనీ అనడం బాగాలేదు. కొంచెం గౌడ్ గారు రిస్ట్రెయిన్‌తో మాట్లాడేవారు. We are here to reply. We know that we are answerable to the House. We will definitely answer every smallest and minutest detail which you are asking for.

(చప్పట్లు)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– మా ధర్మ సందేహాలు కూడా పంపించాము.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి చాలా ధన్యవాదాలు. అతి కీలకమైన అంశం. దుమ్ముగూడెం డైవర్షన్ అంత ఈజీగా కాదు.

(అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. You first listen to me. మీరు విన్న తరువాత చెప్పండి. వారు మాట్లాడుతుంటే మేము ఏమీ అనలేదు కదా?

రా . 7 . 30

ఒకటి కాదు, రెండు కాదు సార్, 200 టిఎంసి ల వాటర్ దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ డైవర్షన్ స్కీము మీరు ఏదైతే చెబుతున్నారో , ఈ రోజు ఎక్కడయినా సరే నేషనల్ వాటర్ పాలసీ గానీ, ఎక్కడయినా మీకు తెలియంది కాదు . అది ఏ క్యాచ్‌మెంట్‌లో ఉందో, ఎక్కడి నుండి వాటర్ మార్చి డైవర్ట్ చేయదలచుకున్నారో ముందు ఆ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఉన్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలి . 60 శాతం వాటర్ ఆ పరీవాహక ప్రాంతానికి ఇచ్చిన తరువాత అది ఫ్లడ్ వాటర్ గానీ, ఎస్యూర్డ్ వాటర్ గానీ డైవర్ట్ చేయాలనే విషయం ముఖ్యమంత్రిగారికి తెలియకపోతే నేను ఏమీ చేయజాలను . ఒకవైపు 7 జిల్లాల్లో త్రాగడానికి నీళ్లు లేవని, వ్యవసాయానికి నీళ్లు లేవని, ఉన్న గోదావరిపైన ఆశతో, ఈనాడు వస్తుంది, రేపు వస్తుంది అని ఆశలు పెట్టుకుని చూస్తున్న జనానికి నీళ్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారికి ఆలోచన రాదు గానీ దుమ్ముగూడెం డైవర్ట్ చేసి నీళ్లు తీసుకుని పోతానని బ్రహ్మాండమైన ఆలోచన చేస్తున్నాను అని అంటున్నారంటే నర్సింహా రెడ్డిగారూ, దీనికి ముందు సమాధానం చెప్పండి . దేవాదులకు 5 టిఎంసి ప్రాజెక్టులలో ఏ క్రిటీరియా పెట్టారు ? రెండు సంవత్సరాలు . ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు తీసుకుని పోయి 5 సంవత్సరాలలో పెడతారా ? దాదాపు ఒక స్టేజికి తీసుకుని పోయినదానిని అందులో పెడతారు . ? దేవాదుల 5 టిఎంసి ప్రాక్టికల్‌గా మేము అది ఎక్స్‌పర్‌మెంటల్‌గా చేయదలచుకున్నపుడు 5 టిఎంసి దేవాదుల, 150 టిఎంసి ప్రాణహిత నుండి డైవర్ట్ చేసి ఎల్లంపల్లిలో కలిపి అక్కడనుండి తీసుకుపోడానికి అవకాశం ఉంది . దీనిని స్టడీ చేయడానికి అవకాశం లేదా ? వెనుకబడిన ప్రాంతాలకు నీళ్లు ఇవ్వడానికి ఓపిక లేదు If it is flood water, give it to this area first. ఈ ఫ్లడ్ వాటర్ ఈ ప్రాంతానికి ఇవ్వకుండా తీసుకుని ఫ్లడ్ వాటర్ అని చెప్పి ఎస్యూర్డ్ వాటర్ తీసుకుని పోదలచుకున్నపుడు నాగార్జున సాగర్ ఎట్లా ఇస్తారు ? ఆ నీళ్లు తీసుకుని పోయి ఇదే వాటర్ ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు . నరసింహా రెడ్డిగారు ఏదో మాట్లాడుతున్నారు, ఆయనను ఒకసారి మాట్లాడమనండి . ఆయన సంగతి చెబుతాను .

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : కొడంగల్ అడ్రసు లేకుండా చేసి మాధవరెడ్డి కెనాల్‌కు అన్యాయం చేసింది, తెలంగాణాకు అన్యాయం చేసింది ఎవరు ? దేవేందర్ గౌడ్ ముఖ్యమైన పోస్టులో ఉండి తెలంగాణాకు ఏమిచేశారు ? లెఫ్ట్‌కెనాల్ సొరంగాలు అడ్రస్ లేకుండా చేశారు, తెలంగాణాకు అన్యాయం చేయలేదా అని అడుగుతున్నాను .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి ః అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఆయన డిమాండ్స్ ఏమి ఉన్నాయో చెప్పమనండి . అడిగిన తరువాత let him be emotional. Let him ask the Ministers first. Let him get clarifications. Then he can get emotional. స్టేట్‌మెంట్ చేస్తున్నారో, క్వశ్చన్ అడుగుతున్నారో మీరే చెబుతున్నారో మాకేమీ అర్థం కావడంలేదు .

SRI PONNALA LAXMAIAH: It is very bad.

MR.SPEAKER: Let him speak. Please complete Devender Goud Garu. Please come to the point. I have to close the Debate now.

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ డెసిషన్ మూలంగా నర్సింహా రెడ్డిగారు మిగతా వాళ్లు ఏదో మాట్లాడుతున్నారు, వాళ్లకు ఈ విషయాలు సరిగా తెలుసో తెలియదో, చదివారో చదవలేదో ఈ డైవర్షన్ గురించి కానీ, నర్సింహా రెడ్డిగారూ, మీరు తెలంగాణా గురించి మాట్లాడుతున్నారు కదా ? ఈ 200 టిఎంసి ప్రాజెక్టు సంగతి ఎట్లా తీసుపోతున్నారో 5 నిముషాలు దాని గురించి చెప్పండి . నేను మాట్లాడకుండా వెళ్లిపోతాను . నువ్వు చెప్పిన తరువాత నేను చెబుతాను .

MR.SPEAKER: No challenges here. Please take your seat. Yes, Devender Goud Garu please conclude.

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః ఒక సామెత ఉంది అధ్యక్షా, కుక్క ఎప్పుడయితే ఒక బొక్క నములుతూ ఉంటుంది . దవడ కొట్టుకుపోయి రక్తం కారుతున్నా ఆ బొక్కను అదేవిధంగా నములుతూ భ్రమలో ఉంటుంది . రక్తం బొక్కనుండే వస్తుందని ఆనందపడుతుంది . ఈ రోజు మీ పరిస్థితి ఆరకంగానే ఉంది . పదవులకు ఆశపడి వస్తున్న ప్రమాదం ఏమిటో, రాష్ట్రంలో ఏమి జరుగుతుందో ఆ ప్రమాదం తెలుసుకోకుండా ఆనందపడుతున్నారు, మీరొక దిక్కు, మీ నాయకుడు ఒక దిక్కు, అదెవచ్చె ఇదె వచ్చె తెలంగాణా అని ఈ రోజు వెనుకబడిన ప్రాంతాలు మునుగుతున్నాయి, కృష్ణా, గోదావరి మునుగుతుంది . అది వదిలిపెట్టి ఓహో అని అరుస్తారేమిటి అధ్యక్షా ?

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి ః 9 సంవత్సరాలు పరిపాలించి మీ ప్రభుత్వం తెలంగాణాకు ఏమిచేసింది ?

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః నేను చేసినదాంట్లో సగం నువ్వు చేస్తే ఘనుడివే . 7 మాసాలయింది . నువ్వు 7 పైసలు చేయలేదు ఈ ప్రాంతానికి, పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు . ఇపిసి గురించి మాట్లాడుతున్నారు . మొత్తం ఇపిసిలో ఎప్పుడయినా సరే మేము మాట్లాడినప్పుడు ఈ ఇపిసిని మేమే ఇన్వెంట్ చేసినట్లు , ఇపిసి చేశారు కనుక మేము మొత్తం ఇదే చేయదలచుకున్నాము అని మాట్లాడుతున్నారు . ఒకటే డైరెక్ట్‌గా ఈ ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను . దేవాదుల మేము చేసినదానికి మీరు మిగతా ప్రాజెక్టులకు దేవాదుల సిస్టంలోనే మీ ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందా అని అడగదలచుకున్నాను . Similar condition. గ్లోబల్ టెండర్‌కు వెళ్లి వెబ్‌సైట్‌లో పెట్టాము . ఎస్టిమేట్ చేయించాము . తరువాత సఫిషియెంట్ టైం ఇచ్చి టెండర్లు కాల్‌ఫర్ చేశాము . 17 మంది అప్లయి చేసుకుంటే షార్ట్‌లిస్ట్ చేశాము . మీరు మీదగ్గర ప్రాజెక్టు ఎస్టిమేట్ ఉంటే ఇదే ఇపిసిలు ఏదైతే మాట్లాడుతున్నారో కనీసం కాలువలకు టెండర్లు పిలిచి ఇపిసిలు ఇచ్చారా ? వాటి పరిస్థితి ఆలోచించండి . I have the proof. ఈనాడు మీరు మాట్లాడుతున్నారు, మీదగ్గర ఏమీ జరగలేదు అని . ఎంత గందరగోళం చేశారు అనేదానికి ఉదాహరణ పోలవరం రైట్ బ్యాంక్ కెనాల్ ఒరిజినల్ ఎస్టిమేట్ కాస్ట్ రు 161 కోట్లకు టెండర్లు వేశారు . 14 . 80 కిలోమీటరు నుండి 38 .19 అని చెప్పి వేశారు . దానికి రు 161 కోట్లు ఎస్టిమేట్ వేసి ఒరిజినల్ సోకాల్డ్ లైవ్ ఎస్టిమేట్ అంటున్నారో ఆ ఎస్టిమేట్స్ మీ దగ్గర పెట్టుకుని టెండర్స్ కాల్ చేసినపుడు మొత్తం రు 236

కోట్లకు టెండరు వచ్చింది . వీళ్లకు అనిపించింది 5 శాతం ఎందుకు ఇవ్వాలి అని . ఇపిసికి సంబంధించి వరల్డ్ బ్యాంకులో నిధులు తీసుకున్నపుడు మా గవర్నమెంట్ మీద ఒక విమర్శ వచ్చింది, 150 శాతం ఎక్సెస్ ఇచ్చామని వచ్చినపుడు ఎపి - II లో ఎక్స్ట్రా వచ్చిందని ఆ సిస్టంను డిస్మ్యాటిల్ చేశాము . టెండర్లలో మార్పులు చేర్పులు చేసి అనేకమైన రిఫాంస్ అందులో తెచ్చాము . ఇపిసిలు వేసిన కంట్రాక్టరు ఎంత ఎక్సెస్ వేశారో తెలియదు . ఎందుకంటే కంట్రాక్టరు ఆయనే ఎస్టిమేట్ వేయాలి . ఆయన ఎస్టిమేట్ వేసిన దానిపై ఆయన కోట్ చేస్తారు . ఇంత విచిత్రమైన దానిపై ఇపిసిలు ఏదైతే మాట్లాడుతున్నారో ఇఫ్ if you want me to complete, I will complete.

శ్రీ జి విజయ రామారావు : చాలా సందర్భాలలో కృష్ణానది గురించి దేవేందర్ గౌడ్‌గారు చెబుతున్నారు .
రా.7.40

అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. కృష్ణా నదిలో మనకు 810 టిఎంసిల అలొకేటెడ్ వాటర్ ఉంటే, దాదాపు 1100 టిఎంసిల నీటిని మనం వాడుకుంటున్నామని ముందుగా ఆయన చెప్పడం జరిగింది. అయితే ఈ 1100 టిఎంసిల నీటిని కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని దాటించి, పెన్నా నది పరివాహక ప్రాంతానికి ఇరిగేషన్ కొరకు తరలించారు. ...

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

ఆ విధంగా తరలించి, ఇక్కడ తెలంగాణా ప్రాంతంలోని నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీరు లేకుండా చేస్తున్నారు. దానికి మనమందరం ఇక్కడ సాక్ష్యమే. పది, పదిహేను సంవత్సరాల పాటు ఉన్నాం అక్కడ. అప్పుడు మాట్లాడని దేవేందర్ గౌడ్‌గారు, ఇప్పుడు గోదావరి నదీ జలాలను తరలిస్తున్న సందర్భంగా మీరు ఇంత తీవ్రంగా రియాక్ట్ అవుతున్నారు, ఎంత స్పందిస్తున్నారు. ఈ స్పందన మొదటి నుండి ఉండి ఉంటే, తెలంగాణాకు ఇంత నష్టం జరగకపోయేది సార్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వారు పూర్తిగా అర్థం చేసుకోలేకపోతే, నేనేమి చేయజాలను. నేను మొదటి నుండి కూడా క్వశ్చన్ రేయిజ్ చేస్తున్నది ఒక్కటే. పోలవరం రైట్ కెనాల్ నుండి గోదావరి నీటిని కృష్ణా నదికి డైవర్ట్ చేయడానికి మీరు ఆల్‌రెడీ స్కీమ్ ప్రకటించారు. అదే విధంగా మరో 200 టిఎంసిల నీటిని అయిదు లిఫ్టుల తరువాత తీసుకొని పోయి, టేయిల్‌పాండ్‌లో వేసి, అక్కడి నుండి నాగార్జున సాగర్‌లోకి వేస్తామని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ఈ విధంగా మొత్తం 280 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణాలోకి డైవర్ట్ చేసిన తరువాత, రేపు వచ్చే అవార్డు లోపల మనం ఖచ్చితంగా 100 నుండి 150 టిఎంసిల వాటర్ కృష్ణా నదిలో తక్కువ అయితే, రేపొద్దున అస్యూర్డ్ వాటర్ విషయంలో సమస్య రావచ్చు. ఈరోజున అస్యూర్డ్ వాటర్‌తో హాయిగా కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. కాని మీరు చేస్తున్న ఈ పని వల్ల రేపు ఏమవుతుందో ఆలోచించారా? అప్పుడు చరిత్రలో ఏ విధంగా మిగిలిపోతారో ఆలోచించారా? మొత్తం ఎండిపోయిన పనులు చేసిన పెద్ద మనుష్యులుగా అవుతారా? టేయిల్‌ఎండ్ ప్రాంతాల్లో ఎన్ని విధాలుగా ఇది సమస్యలు సృష్టిస్తుందో మీకు ఇప్పుడు అర్థం కాకపోయినా, రేపు అయినా అర్థం చేసుకుంటారు.

అధ్యక్షా, ఒక ఎగ్జాంపుల్ చెప్పదలచుకున్నాను. ఈ టెండర్ల వ్యవహారం ఏ విధంగా జరిగింది అంటే, 161 కోట్ల రూ.లకు ఎస్టిమేట్ అంటే, 236 కోట్ల రూ.లకు ఎప్పుడయితే టెండర్లు వేశారో, ఆ టెండర్లు విప్పిన వెంటనే 236 కోట్ల రూ.లు కనపడగానే, మనం 5 పర్సెంట్ ఎక్సెస్ ఇవ్వగానే ఇంత వచ్చింది, ఇది ఎక్కడ బయట పడుతుందో అని చెప్పి, రాత్రికి రాత్రి ఆ ఇంజనీర్లను పిలిచి, ఎస్టిమేట్స్‌ను రూ. 225 కోట్లకు బూస్ట్ చేసిన మాట వాస్తవమా కాదా? నా దగ్గెర రికార్డు ఉంది మీకు చూపిస్తాను. మొత్తం కాలువ యొక్క క్లాసిఫికేషన్ ఛేంజ్ చేశారు. మట్టి ఉన్న దానిని, రాయి ఉందని చూపించి, మొత్తం ఎస్టిమేట్స్‌ను మార్చిన మహానుభావులు, మీరు వెరిఫై చేయకుండానే, రెండు రోజుల్లో అన్ని టెండర్లు వెరిఫై చేశారా సార్? ఇ.పి.సి.లో మీరు డిజైన్

వెరిఫై చేయలేదా? ఉదాహరణకు చెపుతాను నేను ఒక చిన్న ఇల్లు కాని గుడిసె కాని కట్టుకోవాలనుకుంటే, కంట్రాక్టరును పిలిచి నాకు రెండు రూముల గది, ఒక బాత్‌రూమ్ కట్టించమని చెపుతాము. కట్టిన తరువాత ఆ రెండు గదులకు పది గజాలు వేశాడా, మూడు గజాలు వేశాడా, రెండు గజాలు వేశాడా అని వెరిఫై చేస్తామా లేదా? రెండు రూములు ఉన్నాయి కదా అని అది గుడిసెలాగా ఉన్నా మనం డబ్బులు ఇస్తామా? నీకు ఏ రకంగా గదులు కావాలో చెప్పి చేయించుకుంటావా లేదా? అది కూడా వెరిఫై చేయకుండా రెండే రెండు రోజుల్లో మీరు అవార్డు చేసిన సంగతి కరెక్టు కాదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా ఆగమేఘాల మీద ఇంజనీర్లను పిలిచి, మొత్తం ఎస్టిమేట్స్ ఛేంజ్ చేసిన సందర్భంలో వాటన్నింటిని ప్రూవ్ చేస్తాను. అందుకే చెపుతున్నాను, బయటి రాష్ట్రాలకు చెందిన అయిదు మంది టెక్నికల్ పర్సన్స్‌తో టెక్నికల్ ఎవాల్యుయేషన్ చేసేందుకు ఇంజనీర్లతో ఒక టీమ్ వేయండి, వెరిఫై చేద్దాము, మీరు ఇచ్చిన ప్రాజెక్టులు, మీరు ఇచ్చిన కంట్రాక్టులు ఖచ్చితంగా మనం ఒకసారి ఎస్టిమేట్స్ వెరిఫై చేయమని చెప్పండి. చేసి దాంట్లో ఏమైనా లోపాలు ఉన్నాయా లేదా చూడండి. ఏ లోపం లేకుండా అన్ని ఎస్టిమేట్స్ కరెక్టు అంటే, నేను ఈ సభ నుండి రిజైన్ చేసి వెళ్లిపోతాను. మీ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగా చేస్తారేమో చెప్పండి. ఖచ్చితంగా చెపుతున్నాను అధ్యక్షా, ఈనాడు పోలవరం గురించి మాట్లాడుతున్నారు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి మాట్లాడుతున్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి ఇక్కడ గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 11 కోట్ల రూ.లు ఇచ్చారని చూపుతున్నారు. అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని పెద్దవాగు దగ్గర 60 కోట్ల రూ.లతో ఒక మేజర్ స్ట్రక్చర్ కట్టడానికి అవసరం పడితే, దానిని తీసుకొని వచ్చి ఇందులో కలిపి అధికారులు మీకు చూపుతున్నారు. కిలో మీటర్‌కు 11 కోట్ల రూ.లుగా వేసారంటే దానిని ఎట్లా నమ్ముతారు? ఆలోచన చేయండి. పోనీ మేమే తప్పుడు ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నాము, నువ్వే కరెక్టు అనుకుందాము, ఈ రోజే జరిగిన విషయాన్ని మీకు చెప్పదలచుకున్నాను. క్యాటగిరి 1 లో మీరు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు టెండర్లు పిలిచారు. క్యాటగిరి 2 లో కూడా ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు టెండర్లు పిలిచారు. అదే పని, అదే డిజైన్, అదే కాలువ. ఒక కాలువకేమో 5 పర్సెంట్ ఎక్సెస్ ఇస్తారా, పోటీ లేని దగ్గర, ఇంకొక కాలువకు క్యాటగిరిలో 2 లో అదే పని, అదే డిజైన్ , ఎక్కడయితే పోటీ వచ్చిందో అక్కడ 21 పర్సెంట్ లెస్ వచ్చింది. దీనికేమి జవాబు చెపుతారు? మీరు రింగ్‌గా ఫార్మ్ కావడానికి అవకాశం ఇచ్చి, కంట్రాక్టర్లందరినీ ఒక దగ్గరకు చేర్చి, ఏయే కంట్రాక్టులు ఎవరెవరు తీసుకోవాలో మీరే డిసైడ్ చేసి, దానిని మళ్లీ సబ్ కంట్రాక్టులుగా ఎవరికి ఇవ్వాలో మీరే రికమెండ్ చేసి, క్యాటగిరి 1 లో తీసుకున్న కంట్రాక్టర్లు 30 శాతం డబ్బులు తీసుకుని ఈరోజున ఇంట్లో కూర్చొని సబ్ కంట్రాక్టుకు ఇస్తుంటే, కళ్లప్పగించి చూస్తూ ఉండాలా? ఒకసారి ఆలోచించమని తెలియచేస్తున్నాను. ఇది వాస్తవమా కాదా అని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. ఇక్కడ ఇదే సభలోని కొంత మంది కంట్రాక్టర్ల దగ్గరకు వెళ్లి సబ్ కంట్రాక్టులు తీసుకుంటున్నారా లేదా? నేను నోటీసు ఇవ్వలేదు కాబట్టి వారి పేర్లు చెప్పడం లేదు. వాళ్ల దగ్గరకు వెళ్లి 20,30 శాతం కమీషన్లు ఇచ్చి, సబ్ కంట్రాక్టుకు తీసుకుని పనులు చేయడానికి మీరు సిద్ధపడుతున్నారా లేదా? అది వాస్తవమా కాదా? కనుకనే తెలుగుదేశం పార్టీగా చెపుతున్నది, ఖచ్చితంగా ఇందులో 1300 కోట్ల రూ.లు మిస్‌యూజ్ జరిగింది. నేను బేస్ లేకుండా మాట్లాడటం లేదు. ఆ విధంగా క్యాటిగిరి 2 లోపల ఏవయితే టెండర్లు 21 పర్సెంట్ లెస్‌కు వచ్చిందో, క్యాటగిరిల 1 లో 5 పర్సెంట్ ఎక్సెస్ ఇచ్చారో, ఆ డిఫరెన్సు గురించే మేము ఈనాడు ఖచ్చితంగా చెపుతున్నాము. ఈ 5 వేల కోట్లరూ.ల పనుల్లోనే ఇంత గందరగోళం జరిగితే, ఇక ఆ 46 వేల కోట్ల రూ.ల పనుల్లో ఎంత జరుగుతుందో ? మీరు ఈ రోజున పనులు అప్పగించకుండానే అడ్వాన్సులు ఇచ్చేస్తున్నారు. వాళ్లను ఉసిగొల్పుతున్నారు. వాస్తవానికి కంట్రాక్టర్లకు పని ఏమిటో తెలియదు, భూమి ఎక్కడ ఉందో తెలియదు, ఏ పనిచేయాలో ఇప్పటి వరకు తెలియదు. కాని మీరు మాత్రం అడ్వాన్సులు ఇచ్చేస్తున్నారు. మొబిలైజేషన్ ఆఫ్‌ఫండ్స్ కింద 5 పర్సెంట్ ఇచ్చేస్తున్నారు, రేపు మెషినరీకి అని మరో 5 పర్సెంట్ ఎక్సెస్ ఇస్తారు. అధ్యక్షా, రోశయ్యగారు నాకు చెప్పాలి --ఎంత ఖర్చు అయింది. ఇప్పటి వరకు కేటాయించిన ఈ 4 వేల కోట్ల రూ.ల బడ్జెట్‌లో నాకు తెలిసి రెండు వేల కోట్ల రూ.లు మాత్రమే ఇప్పటి వరకు ఖర్చు అయింది. ....

(కాదు వేయి కోట్ల రూ.లే అని తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు అన్నారు )

మా వాళ్లు వేయి కోట్లే అంటున్నారు. నా దగ్గర మెషినరీ లేదు, నా దగ్గర ఫైనాన్స్ డిపార్టుమెంట్ లేదు. నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం వేయి నుండి రెండు వేల కోట్ల రూ.లు ఖర్చు అయింది. మిగిలిన డబ్బులు ఏమయ్యాయి? మీరు వేసిన ఎత్తుగడల్లా,

46 వేల కోట్ల రూ.లకు పరుగెత్తి, పరుగెత్తి వెళ్లి మీరు టెండర్లను ఫైనలైజ్ చేసేసి, ఈ మిగిలిన రెండు వేల కోట్ల రూ.ల్లో 5 పర్సెంట్ చొప్పున తలా ఇంత పంచేసుకుని, ఇక తరువాత ఏమి చేయదలచుకున్నారు? మీరు అనుకున్న పనులు అవుతాయి అని అనుకుంటున్నారా? ఒక కంట్రాక్టరేమో బావి తవ్వుతాడు, ఇంకొక కంట్రాక్టరు సిమెంట్ తీసుకొని వచ్చి వేస్తాడు. కాని దానికి కావలసిన ఫండ్స్ అరెంజ్‌మెంట్స్ లేవు. కాని మీరు ఇక్కడ మాత్రం అడ్వాన్సులు ఇవ్వడానికి పరుగెత్తి పరుగెత్తి ఇచ్చేస్తున్నారు. ఈనాడు మీరు ఏదో అనుకుంటున్నారు, హైకోర్టు మమ్మల్ని తప్పు పట్టలేదు, మేము చాలా బాగా చేశామని చెప్పింది అని హైకోర్టు ఆర్డర్‌ను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారు. ఆ జడ్జిమెంట్‌కు రాంగ్ ఇంటర్‌ప్రిటేషన్స్ ఇస్తున్నారు. దానిని మీ దృష్టికి తీసుకుని రాదలిచాను.......

(అంతరాయం )

మీరే అంటున్నారు. మేము చెప్పడం లేదు. ఈ 46 వేల కోట్ల రూ.ల అంచనాలతో ప్రాజెక్టులను మీ ఇష్టానుసారంగా ఆగమేఘాల మీద .......

(అంతరాయం )

సార్, ఒక ఇంపార్టెంట్ ప్రాంతాన్ని తీసుకుని, ఆ ప్రాంతానికి ఒక నాలుగైదు ప్రాజెక్టులు తీసుకోమనండి. దాని ప్రకారం టెండర్లు పిలిచి, అవార్డు చేసే విధంగా ఒక సిస్టమ్యాటిక్‌గా పనులు అప్పగిస్తూ, ముందుకు వెళ్లమని చెపుతున్నాము. మేమేమి ప్రాజెక్టులను ఆపమని, ప్రాజెక్టులను కట్టవద్దని చెప్పడం లేదు. Be systematic., First of all, నువ్వు విపరీతమైన వడ్డీ రేట్లకు డబ్బులు తెస్తున్నావు. అయితే తెస్తున్న ఆ డబ్బులన్నింటిని నీళ్లు లేని దగ్గర ప్రాజెక్టులు కట్టడానికి ఖర్చు పెడుతున్నారు. ఆ విధంగా ప్రాజెక్టులు వచ్చిన తరువాత, నీరు లేక అవన్నీ non-performing assets గా తయారయ్యే ప్రమాదం ఒకవైపు ఉంది, రెండవ వైపు మీరు తెచ్చిన డబ్బు విషయంలో కనీసం కేర్ అయినా తీసుకోవాలి కదా! కనీస జాగ్రత్తలు అయినా తీసుకొని వడ్డీకి తెచ్చిన ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెట్టమని మా యొక్క ఆర్గ్యుమెంట్.

రా.7.50

అధ్యక్షా, ఈనాడు జడ్జిమెంటు గురించి వాళ్లేదో మాట్లాడుతున్నారు. జడ్జిమెంటులో క్లియర్‌కట్‌గా operative పోర్షన్ చదువుతాను. The judgment is very clear. We are of the view that the action of the respondent in waiving the essential prequalification conditions in favour of seven bidders qualifying them as pre qualified tenders is wholly arbitrary, irrational, discriminatory and suffering from malice of law. And for that reason, the selection of seven bidders to be placed on the select list of short list prequalified tenders is bad in law. This is the judgment given by the High Court. అయితే హైకోర్టు ఈ జడ్జిమెంటు ఇచ్చాక అపుడు అక్కడ ఆర్గ్యుమెంటు జరుగుతున్నపుడు ఆల్‌రెడీ మేము ఆత్రపడి కొందరికి టెండర్సు ఇచ్చామని, కాంట్రాక్టులు ఆల్‌రెడీ అవార్డు చేశామని, ఈ పరిస్థితి ఏమిటని అడగటం జరిగింది. Nothing doing మీరు ఇవ్వడానికి అవకాశం లేదు, అని మొదట్లో హైకోర్టు వారు చెప్పారు.

తరువాత మా జనార్దన రెడ్డి గారు చెప్పారు. ఆయన స్టైయిల్లో నేను చెప్పలేను గాని, చాలా స్పష్టంగా వారు అర్థం అయ్యేలా చెప్పారు. ఆఘమేఘాల మీద వీళ్లు అనుకున్నారు – ఎవరొస్తారులే చూద్దాం అనుకున్నారు. ఇంత మంచి బ్రహ్మాండమైన అవకాశం ప్రపంచంలో ఏ ఏరియాలో ఉంటుంది? కూర్చున్న చోటే కాగితం ఇచ్చి, నాకు అనుభవం ఉంది అని ఆ కాగితం వేస్తే, 30 శాతం మిగిలే పని. వెయ్యి కోట్ల పని చేస్తే 300 కోట్లు హాయిగా కూర్చున్న చోటే, ఏ పనీ చేయకుండానే వచ్చేస్తుంది. అందువల్ల చాలా మంది వచ్చేశారు. 16 మంది దిగేరు. ఏదో జరుగుతోంది ఇందులో. మాకు కూడా ఇస్తారు అని అనుకున్నారో లేదో వచ్చేశారు. 7 రోజుల టైము ఇస్తే ఎవడు వస్తాడు అనుకున్నారు. కాని ఎప్పుడయితే టైము దొరికిందో చాలా మంది వచ్చేశారు. ఎప్పుడైతే ఎక్కువ మంది వచ్చేశారో ఇమీడియెట్‌గా ఆ కాంట్రాక్టర్లను ముందుకు తోశారు – కోర్టుకు పొండి, మేము మీకు అవార్డు చేసిన పరిస్థితి చెప్పండి అని. వాళ్లేం చెబుతారు? మేము పనులు మొదలు పెట్టేశాము, మొబిలైజేషను చేసుకున్నాం,

ఖర్చులు అయిపోయాయి అని. కోర్టు జడ్జిమెంటు ఇచ్చి అవార్డు చేసి, 15-20 రోజులు కూడా కాలేదు. ఇంకా భూమికి కూడా పోలేదు. పోలవరం పోలేదు, పోచంపల్లీ పోలేదు. పనులు స్టార్ట్ అయిపోయాయి, అయ్యా, మేము నష్టపోయాము అని అంటే పాపం నష్టపోతున్నారని వాళ్లను వదలివేసి, కొత్త వాటికి అందరకూ అవకాశం ఇవ్వాలని అన్నారు. దీనిని ఎంత ఇంటర్‌ప్రెటేషన్ చేశారని? కోర్టు మాకు ఫేవరబుల్‌గా చెప్పిందని, మేము చెప్పింది కరెక్టు అయిందని చెప్పారు. ఎప్పుడూ కూడా కోర్టులు వాళ్ల సబ్జెక్టు మేటర్ ఎంతవరకో అంత వరకే పరిమితం అవుతారు. వీళ్లు మిస్‌లీడ్ చేశారు. ప్రీక్వాలిఫికేషన్ సబ్జెక్టు ఒకటే కోర్టు ముందుకు వెళ్లింది. దీని మీదనే వాళ్లు జడ్జిమెంటు ఇచ్చారు.

వీళ్ల ఎడ్వకేట్ జనరల్ ఏం చేస్తున్నారా టైములో? అయ్యా, 16 మంది ఎక్స్‌ట్రా వచ్చినపుడు ఆ యొక్క బాధ్యత ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు, ప్రభుత్వంలో ఉన్న వాళ్లు ఇంకా ఎక్కువ మంది వస్తే, పోటీ ఎక్కువ అయితే, ఆల్‌రెడీ కేటగిరీ-2 టెండర్సు కాల్‌ఫర్ చేశాం అప్పటికే, 20 నుంచి 40 శాతం లెస్ వచ్చాయి, కనుక ఎక్కువ పోటీ వస్తుంది కాబట్టి దీనిలో తక్కువ రావడానికి అవకాశం ఉంటుందని తెలిసి కూడా దానిని ప్రొటెక్టు చేసి, అక్కడే అబ్జెక్షను చేసి వుంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీ అడ్వకేట్ జనరల్ బ్రహ్మాండంగా ఉంటారు. సి.ఎం. గారి దగ్గరకు ఉరికి వచ్చి, స్వీట్సు తినుకుంటూ, సంతోషపడిపోతూ వుంటారు. ఇది ఎవరి కోసం పని చేస్తున్న గవర్నమెంటు? కాంట్రాక్టర్ల కోసం పని చేస్తున్న గవర్నమెంటా? లేకపోతే ప్రజాధనాన్ని కాపాడవలసిన గవర్నమెంటు ఇలా బాధ్యతా రాహిత్యంగా ఉంటే ఎలా?

MR.SPEAKER: Please conclude Devender Goud Garu. Please conclude now. I am closing the Debate now.

SRI T.DEVENDER GOUD: Sir, this House is entitled to know. ఇక్కడ ఈ హౌసుకు అడ్వకేట్ జనరల్ గారిని పిలిపించండి. Tomorrow you call him. ఆయన కోసం కూడా ఇక్కడ సీటు ఉంటుంది. జవాబు రేపు చెబుతామంటున్నారు కాబట్టి, tomorrow you can summon him. The Hon'ble Speaker can summon the Advocate General. He got the seat also. ఈ ధర్మ సభలో అడ్వకేట్ జనరల్ గారిని పిలిపించండి. We will ask him. ఏమి సమాధానం చెబుతారు? We would like to know about his opinion in this case. You summon the Advocate General.

కనుక అధ్యక్షా, మేము ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని మేము ఒకటే కోరాము. మీ యొక్క ఫైల్సు అన్నీ చూస్తామని అన్నాం. ఇది ఏమైనా తప్పా? ఒక రెస్పాన్సిబుల్ అపోజిషన్ పార్టీగా మేము అడిగేము. ఇంత పెద్ద వ్యవహారం జరుగుతోంది. చూపించండి, అన్నాము. దాని మీద మాట్లాడలేదు. తరువాత ఛాలెంజి చేసి, అన్నారు. ఎక్కడంటే అక్కడ ఎప్పుడంటే అప్పుడు రెడీ అన్నారు. మేము చూపిస్తాము అన్నారు. మేము రెడీ అన్నాము. ప్రెస్ క్లబ్‌కు వస్తారా, జూబ్లీ హాలులో కూర్చుందామా, ఫైల్సును చూద్దాము అన్నాము. అంతలోనే లేదు లేదు nothing doing కోర్టులో ఉంది, రేపు అసెంబ్లీలో మాట్లాడదాం అన్నారు.

ఈరోజు అసెంబ్లీలో డిబేట్ అవుతోంది. ఇన్ని అనుమానాలు మీ ముందు పెట్టాము. ఈ రోజు కూడా రిక్వెస్టు చేస్తున్నాము. Let the Government places the files before you. దీనికి ఈ హౌసు క్లోజ్ అయ్యే ముందు మీ ముందు ఫైల్సు పెట్టమని చెప్పండి . అందరు ఫ్లోర్ లీడర్సు కూర్చుందాము. మేము ఒక్కరమే కాదు. మా ఎలిగేషనల్లా క్లియర్‌కట్‌గా ఇన్‌ఫర్మేషనుతో మాట్లాడుతున్నాము. మీ వాళ్లందరూ దొంగ లెక్కలు వేశారు. మీ వాళ్లందరూ రాంగ్ ఎస్టిమేట్స్ వేశారు. మీ వాళ్లందరూ ఇష్టానుసారంగా బిహేవ్ చేశారు. టెండర్సులో మొత్తం గోల్‌మాల్ జరిగిందనే విషయం మీ ముందు మేము ప్రూవ్

చేస్తాము. ఇందులో తప్పేముంది? రూ.46 వేల కోట్లుకు సంబంధించిన కాంట్రాక్టు వివరాలు ఈ హౌసు ముందు పెట్టడంలో తప్పేముందో ఆలోచించండి. మేము చెబుతున్నాము. ఎన్నోసార్లు మనం ఫైల్సు పెట్టాము. ఆ విధంగా ఫైనలైజ్ చేసిన వన్నీ మీ ఛాంబరులో పెట్టమని కోరుతున్నాము. ఈ నాడు టెక్నికల్ ఎక్స్‌పర్టులతో ఒక కమిటీ కానిస్టిట్యూట్ చేయమని చెబుతున్నాం. మొత్తం వ్యవహారంలో ఏ ప్రాజెక్టు అయినప్పటికీ ఎస్టిమేట్ వేయిద్దాము. సోకాల్డ్ మీరు చెబుతున్న లైన్ ఎస్టిమేట్ బేస్ చేసుకుని 5 శాతంతో కాంట్రాక్టు ఎలా గోల్‌మాల్ చేశారో, అది వెరిఫై చేద్దాము. ఛాలెంజి చేస్తున్నాము. ఈ రోజు నిజంగా ఎస్టిమేట్సులో పొరబాటు లేదని, ఈ టెండర్సు రీకాల్ చేస్తే వెయ్యి కోట్ల రూపాయలకు తక్కువ కాకపోతే నేను ఈ సభ నుంచి రిజైన్ చేస్తాను. మీ ముఖ్యమంత్రి గారు రిజైన్ చేస్తారేమో అడగండి . From the TDP party, we will take the responsibility. వెయ్యి కోట్ల రూపాయలు ఖచ్చితంగా ఎక్కువ రోజులు కూడా కాదు, just two months లో ప్రొసీజర్ అంతా కూడా మనం అనుకున్న పద్ధతిలో ఎస్టాబ్లిష్డ్ ప్రొసీజర్ ప్రకారం వెడదాం. గ్లోబల్ టెండర్సు పిలుద్దాం. ఆ విధంగా పిలిచాక వెయ్యి కోట్ల రూపాయలు తగ్గకపోతే మేము రాజకీయంగా వెళ్లిపోతాము. Let the Chief Minister accept the challenge. ఈ విషయాలపై స్పష్టమైన జవాబు ఇవ్వాలి. ఏదో తప్పించుకుపోయే విధానంలో మాట్లాడే పద్ధతిని అవలంభించవద్దని తెలియజేసుకుంటూ, అందుకే మేము అడిగాము, సుప్రీం కోర్టుకు వెడదామని. పోతే పోయాయి, 20 కోట్లు. కాని, ఈ కాంట్రాక్టులో వెయ్యి కోట్లు మిగులుతాయి. దాని కోసం ముందు చర్య తీసుకోవాలని, దానికి డిమాండు చేస్తూ, అన్నిటికీ జవాబు చెప్పాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

MR.SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 15th December, 2004.

(Then the House adjourned at 7.58 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 15th December, 2004.)